XI

1

19th November, 1981
(Thursday)
28 Kartika, 1903 S. E.

THE ANDHRA PRADESH
Legislative Assembly Debates
OFFICIAL REPORT

CONTENTS

PAGES

Answers to Questions. .. 1
t Notice Questions and Answers. .. 30
a Answers to Questions. .. 48
ers under Rule 329:
: (1) Parading of a lady without clothes in Chalamada Village, Medak. .. 60
; (2) Cheating by the Convenient Financing Company Ltd., Hyderabad. .. 61
ing Attention to Matters of Urgent Public Importance:
(1) Pendency of cases in the High Court .. 64
(2) Looting of cash and gold etc., in Choodi village, Kurnool. .. 67
(3) Collection of more irrigation Taxes from farmers under lift irrigation Schemes. .. 68
s Laid on the Table. .. 71
ers Placed on the Table:
Report of the M.R. Pai's Committee.

PRINTED BY THE CHAIRMAN OF PUBLICATIONS COMMITTEE, THE ANDHRA PRADESH LEGISLATURE

THE

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

PRINCIPAL OFFICERS

Deputy Speaker: .. Sri A. Eswara Reddy.

Panel of Chairmen: .. 1. Smt. D. Indira.
2. Sri B. Gnanaprakasam.
3. Sri C. Narayana Reddy.
4. Sri G. Mallikarjuna Rao.
5. Sri Poola Subbaiah.
6. Sri P. Janardhan Reddy.

Secretary: .. Sri E. Sadasiva Reddy.

Joint Secretary: .. Sri D. L. Narasimham.

Deputy Secretary: .. Sri M. Ramanadha Sastry.

Assistant Secretaries : 1. Sri S. Purnananda Sastry.
2. Sri d. Ghouse Khan.
3. Sri T. L. Balaram.
4. Sri M. Viswanatham.
5. Sri J. V. Ramana Murthy.
6. Sri P. Bashaiah.
7. Sri A. V. G. Krishna Murthy.
8. Sri M. V. Hanumantha Rao.
9. Sri K. Seshaiah.

Chief Reporter: Sri Habeeb Abdur Rahman.

CONTENTS—(Contd.)

PAGES

Presentation of the Report of the Committee on Welfare of Backward Classes. .. 75

Messages from the Chairman Legislative Council. .. 76

Government Bills:

(1) The A.P. Appropriation (No. 3) Bill, 1981. .. 76

(2) The A.P. Appropriation (No. 4) Bill, 1981 .. 76

(3) The A.P. Payment of Salaries and Pensions and Removal of Disqualifications (Second Amendment) Bill, 1981. .. 108

(4) The Sri Krishnadevaraya University Bill, 1981. .. 109

(5) The A.P. Sugarcane (Regulation of Supply and Purchase) Amendment Bill, 1981. .. 121

(6) The A.P. Khadi and Village Industries Board (Amendment) Bill, 1981. .. 130

(7) The A.P. Slum Improvement (Acquisition of Land) Amendment Bill, 1981. .. 158

(8) The A.P. Town Planning (Extension and Amendment) Bill, 1981. .. 162

THE

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

OFFICIAL REPORT

Twelveth Day of the Ninth Session of the

Andhra Pradesh Legislative Assembly

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Thursday, the 19th November, 1981.

The House met at Half-past Eight of the Clock.

(MR. DEPUTY SPEAKER IN THE CHAIR)

ORAL ANSWERS TO QUESTIONS.

Payment of Huge Amounts to the contractors by the Supervisor of Kothagudem Municipality

101—

*8578—Sri M. Yerraiah Reddy, Smt Mallu Swarajyam and Sri M. Omkar :—Will the Minister for Municipal Administration be pleased to state:

(a) whether it is fact that Sri Z.A Zakaraiah, Supervisor at the Municipality of Kothagudem in Khammam district, worked as incharge Municipal Commissioner from August, 1980 to February, 1981 while discharging his duties as supervisor;

(b) whether it is a fact that during his tenure as incharge Municipal Commissioner, he had ordered for payment of bills to the tune of Rs.4,00,000 (Four Lakhs) to the contractors on road works for which he was the Supervisor;

(c) whether such order for payment of bills is justified ; and

(d) if not, the action taken against him ?

పట్టణాభివృద్ధి సంబంధ శాఖ మంత్రి (శ్రీ ఎన్. ఆళ్వార్ దాసు) :—(ఎ) వీరికు వర్క్స్ సూపర్ వైజరు శ్రీ జడ ఎ.ఎ. సిద్దికి గారికి 31-7 1980 నుండి 28-1-1981 దాకా కొత్తగూడెం నోటిఫైడు ఏరియా కమిటీ కమీషనరు పదవి పూర్తి అదనపు చార్జి అప్పగించడం జరిగింది.

(బి) నోటిఫైడు ఏరియా కమిటీలో జరిగిన రోడ్డు పనులకు గాను ఆయన రూ. 4,98,499 మేరకు బిల్లులు చెల్లించారు.

(సి) అవునండీ.

(డి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు

---

*An asterisk before the name Indicates confirmation by the Member,

శ్రీ ఎం. ఓంకార్ :—సూపర్ వైజరుగా వున్న రోజుల్లో ఆయనా, కంట్రాక్టర్లు కుమ్మక్కు అయి బిల్లులలో అవకతవకలున్నాయని ఫిర్యాదులువున్నా ఆయన ఇన్‌చార్జి కమీషనర్ గా వున్న కాలంలో వాటిని అధికారయుతంగా పాస్ చేయించుకున్నాడు ఇది చట్ట రీత్యా సమ్మతమైనా అవకతవకలున్నాయని తనపై ఫిర్యాదులు వున్నప్పుడే తనే ఆర్డర్స్ పాస్ చేయడం ఎంతవరకూ సమర్థనీయమో పరిశీలించి ఇప్పటికైనా దీనిని పునరాలోచిస్తారా ?

శ్రీ ఎస్. అళ్వార్ దాస్ :—ఫిర్యాదుల విషయం నాకు తెలియదు. రూల్స్ పొజిషన్ ఏమిటంటే కమీషనర్ లేనప్పుడు పై పెయిడ్ ఆఫీసరును ఇన్‌ఛార్జి. మొదట మేనేజరును పెడితే ఆయన నేను ఎక్కువ జీతం తీసుకుంటున్నాను కనుక నన్నే ఇన్‌చార్జిగా పెట్టాలని పిటిషన్ పెట్టుకుంటే దానిని డైరెక్టర్ ఆమోదించాడు. రూల్స్ ప్రకారం ఆయనను ఫుల్ ఎడిషనల్ ఇన్‌చార్జిగా పెట్టారు. కమిటి పని చేయకపోవడంవల్ల కమిటి అధికారాలు కూడా ఆయనకు బదిలి చేస్తూ జి.ఓ. ఇస్సూ చేశారు. వారు చేసిన పని ఆ ప్రకారం సవ్యంగా వుంది.

శ్రీ ఎం. ఓంకార్ :—చట్ట రీత్యా వున్న అధికారాన్ని నేను ప్రస్తావించడం లేదు. చట్ట రీత్యా వారికి అధికారం వుంది. కాని తన హయాంలో తాను స్వయంగా చేసిన ఎస్టిమేట్స్‌లో, సూపర్ వైజ్ చేసిన పనులలో అవకతవకలున్నాయని ఫిర్యాదులు వచ్చిన సందర్భంలో ఆయనే బిల్లులు మంజూరు చేయడం ఎంతవరకూ భావ్యంగా వుంటుంది ? ఎంతవరకూ సమంజసంగా వుంటుంది ?

శ్రీ ఎస్. అళ్వార్ దాస్ :—సత్యులు పొరపాటి గురించి అడుగుతున్నారు వాల్యుయేషన్ ఆఫీసర్‌ను పంపించాను, ఆయన అన్ని వర్క్స్ సవ్యంగా జరిగాయని రిపోర్టు ఇచ్చారని డైరెక్టరుగారు చెబుతున్నారు. ఆయన వర్క్స్ అయినా నరే, ఆయన ఎక్కువ జీతం డ్రా చేస్తున్నాడు కనుక ఆయననే రూల్స్ ప్రకారం పెట్టవలసి వచ్చిందని డైరెక్టరు చెప్పారు. పొరపాటి విషయం చూస్తే వారు చేయడం మంచిది కాకపోయినా మరో దారి లేకపోయిందని మనవిచేస్తున్నాను

శ్రీమతి ఎమ్. స్వరాజ్యం :—డబ్బు దుర్వినియోగం అయినదని ఫిర్యాదులు వచ్చినప్పుడు తిరిగి విచారణ జరిపిస్తారా ?

శ్రీ ఎస్. అళ్వార్ దాస్ :—7 లక్షల 98 వేలు 1979లో శాంక్షన్ చేశాము, ఆ డబ్బు ఖర్చు పెట్టకపోతే ఖర్చు పెట్టాలని నేను వ్రాశాను. వాల్యూయేషన్ ఆఫీసర్‌ను పంపాము, అంతా సవ్యంగానే జరిగిందని వారు రిపోర్టు ఇచ్చారూ అని డైరెక్టరుగారు తెలిపారు. ఇందులో ఏదైనా పొరపాటు జరిగి వుంటే ఇన్వెస్టిగేషన్ జరుపవచ్చు. వారు ఫిర్యాదు చేస్తే ఐ విల్ సెండ్ ఇట్ ఫర్ వెసనరి ఇన్వెస్టిగేషన్ ఎగైన్.

Abolition of Tungabhadra Board

102—

*8657 (Q).—Sarvasri Ch. Rajeswara Rao, Poola Subbaiah and D. China Mallaiah :—Will the Minister for Major Irrigation be pleased to state :

(a) whether the Chairman of Karnataka Irrigation Advisory Board suggested to Karnataka Government for the abolition of Tungabhadra Board on the ground that it had out-lived its usefulness ;

(b) whether the Government are aware that cultivators of Andhra Pradesh under low level canal and R. DS. had suffered as a result of the Karnataka Government ; and

(c) the measures contemplated to redress the difficulties faced by peasants of our State in this regard ?

పెద్ద తరహా నీటి పారుదల శాఖా మంత్రి (శ్రీ జి. వి. సుధాకరరావు):-

(ఎ) అవునండీ. కర్ణాటక నీటి పారుదల సలహా మండలి చేసిన సిఫారసులను కర్ణాటక ప్రభుత్వం పరిశీలిస్తున్నదని తెలియవచ్చింది.

(బి) ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తమకు కావలసిన నీటిని తుంగభద్రా డాం నుండి తీసుకొంటున్నది. ఆంధ్రప్రదేశ్ పరిహద్దులో దగవ కాలువలోని 785 క్యూసెక్‌ల నీటిని పూర్తిగా విడుదల చేసినప్పటికి రెండు రాష్ట్రములోను అనధికృతంగా నీటి పారుదల చేసుకుంటున్నందున కావలసిన మేరకు నీరు తీసుకుంటున్నందుకు దిగువ కాల్వ క్రింద ఆర్. డి. ఎస్. క్రింద గల ఆయకట్టు రైతులు తమ చిట్ట చివరి ఆయకట్టు భూములకు పూర్తి నీటి సరఫరాను పొందడం లేదనే సంగతి ప్రభుత్వానికి తెలుసు.

(సి) నీటి సరఫరా పూర్తిగా చేయటానికి అనావృష్టి పరిస్థితులలో నిలుపు పైరులను కాపాడేందుకు ఎక్కువ నీటిని విడుదల చేయడానికి తుంగభద్రా బోర్డు అధికారులకు వారికే నిమిత్తం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకొంటున్నది. నీరు సక్రమంగా పంపిణీ జరిగేలా చూడడానికి అనధికృత నీటిపారుదలను అరికట్టడానికి కాల్వపై గాజిగి పూట గస్తీ ఏర్పాట్లు చేయాలని తుంగభద్రా బోర్డు చైర్మన్‌ను ఆదేశాలను జారీ చేశారు. దిగువ కాల్వ క్రింద ఆయకట్టుకు తగినంత నీరు సరఫరా చేయడానికి గాను క్యాలెన్సింగ్ రిజర్వాయర్లు నిర్మించాలని కూడా సంకల్పించారు.

(ఇ) సి హెచ్. రాజేశ్వరరావు :— మంత్రిగారి సమాధానంలో మాకు కలిగిన అనుమానం, సందేహం నిజమేనని అంగీకరించారు. అటువంటి పరిస్థితులలో తుంగభద్రబోర్డు రద్దు కాకుండా చూడటానికి మన ప్రభుత్వం కర్ణాటక ప్రభుత్వంతోనూ, కేంద్రప్రభుత్వంతోనూ తీసుకోవలసిన, తీసుకున్న ఇదమిద్దమైన చర్యలు ఏమిటి?

(ఈ) జి. వి. సుధాకరరావు :— నేను సమాధానంలో మవవి చేసినట్లు మనకు రావలసిన నీరు రావడం లేదు.. దానికి కారణాలు సమాధానంలో చెప్పడం జరిగింది. అయితే తుంగభద్రబోర్డు వారితో మనకు ప్రత్యేకంగా సంబంధం ఏమీ లేదు, దీని గురించి పదే పదే తుంగభద్రబోర్డు చైర్‌మన్‌కి

వ్రాయడం జరుగుతున్నది. అనాథరైజ్డు కల్టివేషన్ జరుగుతున్నది. మనకు రావలసిన నీరు రావడం లేదు అని ప్రభుత్వం భావిస్తున్నది. కర్నాటక ప్రాంతంలో కూడా ఇదేవిధంగా.....

(శ్రీ ఎం. ఓంకార్ :— మేము అడిగిన ప్రశ్న ఒకటి. వారు సమాధానం చెబుతున్నది మరొకటి. తుంగభద్రబోర్డు రద్దు కాకుండా మన ప్రభుత్వం గట్టిగా ప్రయత్నిస్తుందా అని ప్రశ్న అడిగారు. ఈ మధ్య పి.ఎ.సి. కమిటి తుంగభద్ర డామ్‌ను దర్శించడం జరిగింది. ఈ సమస్య అక్కడ చర్చకు వచ్చినప్పుడు అధికారులలో సుముఖత వుంది. ఉభయ రాష్ట్రాల మధ్య సంబంధాలు మంచిగా వున్నాయి. అటువంటప్పుడు బోర్డును వుంచటానికి సీరియస్‌గా కృషి చేస్తారా?

(శ్రీ జి.వి. సుధాకరరావు :— చేస్తాము.

(శ్రీ పి. సుబ్బయ్య :— తుంగభద్ర బోర్డు యొక్క కాలపరిమితి, దాని ప్రయోజన కాల పరిమితి చాటిపోయింది కనుక కర్నాటక ప్రభుత్వం ఆ బోర్డును రద్దు చేయవలసి-దనీ, అది అక్కరలేదని అన్నారా? దానికి మన ప్రభుత్వం ఆక్షేపణ తెలిపిందా? కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చిన జవాబు ఏమిటి? మన ప్రభుత్వం కూడా రద్దు కావాలని కోరుతున్నదా?

(శ్రీ జి. వి. సుధాకరరావు:— ఇరిగేషన్ ఎడ్వైజరి బోర్డులో ఈ ప్రస్తావన వచ్చింది. అక్కడ మన ప్రభుత్వం మన అభిప్రాయం తెలపడం జరగలేదు. పత్రికలలో వచ్చిన సమాచారాన్ని ఆధారం చేసుకొని మన ప్రభుత్వం కర్నాటక ప్రభుత్వానికి ఈ విషయం తెలుపుతూ వ్రాయడం జరిగింది. అయితే కర్నాటక ప్రభుత్వం మనకు ఎలాంటి సందేశం పంపలేదు. కేవలం పత్రికలలో వచ్చిన ఊహాగానాల వల్ల, ఇరిగేషన్ ఎడ్వైజరిబోర్డులో అనుకున్నదానివల్ల మనం ఇలాంటి నిర్ణయానికి రావడం ఉచితంకాదు. మనం ఈ సమస్య గురించి కర్నాటక ప్రభుత్వానికి వ్రాసినప్పటికీ వారు సమాధానం ఇవ్వలేదంటే వారు ఒక నిర్ణయానికి వచ్చినట్లు లేదు. వారు నిర్ణయానికి రానప్పుడు, మనం వ్రాసిన దానికి సమాధానం ఇవ్వనప్పుడూ మనమంతట మనమే కేంద్రానికి వ్రాసి ఒక సమస్యను సృష్టించడం ఉచితం కాదని అనుకుంటున్నాము. యుటిలిటి గురించి ఆలిండియా ఇరిగేషన్ మినిస్టర్స్ కాన్ఫరెన్స్ జరిగినప్పుడు కర్నాటక ఇరిగేషన్ మినిస్టరు చినబసప్ప గారితో టూకిగా మాట్లాడాను. అనవసరంగా ఎడ్మినిస్ట్రేషన్‌కు భర్పు అవుతున్నది. తుంగభద్ర సిబ్బంది, మీ మా అధికారం లేకుండా స్వాహా చేస్తున్నారు. దానిని రద్దు చేసి వేరే ఏర్పాట్లు చేస్తే ఎట్లా వుంటుందని అనధికారికంగా ఏవో మాట్లాడుతున్నప్పుడు అన్నాను. ఆ విషయం అధికారికంగా చర్చించలేదు కనుక ఇక్కడ చెప్పవలసిన విషయంకాదు. ఈ విషయం మీరు మాకు వ్రాస్తే దాని గురించి మేము ఆలోచిస్తాము అని చెప్పాను. ఈ సంభాషణ అంతా ఏదో మాట్లాడుకుంటున్నప్పుడు మాటల మధ్య వచ్చింది కాని అధికారికంగా జరిగిన చర్చ కాదు.

(శ్రీ పి. సుబ్బయ్య :—కర్నాటక కన్సరన్సు మినిస్టరు అవిధంగా తమ అభిప్రాయాన్ని వెలిబుచ్చినప్పుడు మనమే ఒక ప్లేటుమెంటు ఇవ్వటానికి అభ్యంతరం ఏమిటి?

(శ్రీ జి. వి. సుధాకరరావు: --వారు ఏమీ వ్రాయలేదు. పత్రికలలో వచ్చిన వార్తల బట్టి మనమే వ్రాయడం జరిగింది. నిజంగా కర్నాటక ప్రభుత్వమే ఒక అభిప్రాయానికి వస్తే, దానిపల్ల మనకు ఇప్పటికంటే ఎక్కువ మేలు జరిగే అవకాశమే వుంటే అది కూడా ప్రభుత్వం ఆలోచించవచ్చు. ఒక వేళ తుంగభద్రబోర్డును రద్దు చేసి దాని స్థానంలో ఏదైనా మంచి అల్టర్నేటివ్ సలహా వారు ఇస్తే అది పరిశీలించటానికి మనకు అభ్యంతరం వుండకూడదని భావిస్తున్నాను.

(శ్రీ నరసింహారెడ్డి (సంగారెడ్డి) :—తుంగభద్రబోర్డుకు ఎంత కాలం కాల పరిమితి నిర్ణయించబడింది? ఏ పక్షంగా కర్నాటక ప్రభుత్వం దానిని రద్దు చేయటానికి అవకాశం వున్నదా? ఆర్ డి.ఎస్, కెనాల్ క్రింద 86 వేల ఎకరాలకు నీరు అందకుండా భూములు ఖాళీగా వున్నాయి. దాని గురించి ఏమి ఆలోచిస్తున్నారు?

(శ్రీ జి. వి. సుధాకరరావు:—తుంగభద్రబోర్డు 1958వ సంవత్సరంలో హైదరాబాదు, కర్నాటక, మద్రాసు రాష్ట్రాల ప్రభుత్వాలతోనూ, ఆ తరువాత హైదరాబాదు, కర్నాటక, ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వాలతోనూ, 1966 తరువాత కర్నాటక, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలతోనూ కలిసి కేంద్రప్రభుత్వం ఏర్పాటు చేసింది. అందులో కేరళ ప్రభుత్వ మెంబరును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మెంబరును నామినేట్ చేయడం జరిగింది. దాని కొరకు కాలపరిమితి అన్నది ఏమీ లేదు. ఆ బోర్డు స్థిరముగా వుండేది. రాజోళిబండ గురించి అడిగారు. రాజోళిబండ క్రింద ఆయకట్టులో కేవలం 64 పర్సంటు చెమ్చుకుంటూ బ్రతుకుకుంటూ సాగు అవుతున్నది. 86 పర్సంటు ఆయకట్టుకు సరైన నీరు అందడం లేదు. సాగు అవడం లేదు. దానికి కారణాలు ఆపే పైపాగస్తులు. రాజోళిబండ రెండు మూడు మైళ్లు కర్నాటకలో ప్రవహిస్తున్నది. మిగతాది మహబూబ్‌నగర్‌లో వుంటున్నది. రెండు మూడు మైళ్లు నీరు వృధా చేస్తున్నాను, కట్టలు అవి తెగిపోయి. సరైన నీరు రావడం లేదు. కాబట్టి కర్నాటక ప్రభుత్వానికి యిచ్చిన సూచన ఏమంటే ఒక సూపర్వయిజరును ఒక జూనియర్ యింజనీరును యిస్తాము, మీరు ఆ ప్రకారమే యివ్వండి, వారిద్దరు అక్కడ ఆంధ్ర సరిహద్దులో ప్రవహించే నీటి నుండి రావలసిన టి.యం.సి. నీటిని కొలిచి యివ్వడం జరుగుతుందని. అంటే వారినుండి సమాధానం రాలేదు. అది తీర్చడినప్పుడు నీరు రాజోళిబండ క్రింద ఎక్కడైతే ఆంధ్ర ప్రాంతములో ప్రవహిస్తుందో రావలసిన 640 క్యూసెక్స్ వస్తుంది. మనకు 771 రావలసి వుంది. అందుకొరకు అక్కడ యీ ఏర్పాటు చేసుకున్నట్లయితే మద ప్రదేశములో ప్రవహించేదాని నుండి క్యూసెక్స్ కొలుచుకోవడానికి వీలుంటుంది. 8-50 a.m.

Allocation of Funds under D. P. A. P- Programmes

103—

*8126 Q.–Sri V. Sivaramakrishna Rao:—Will the Minister for Rural Development be pleased to state:

(a) whether it is a fact that the total allocation of funds various blocks in the State under D. P. A. P. and IRDP progr mmes are not fully utilised for 1979–80 and 1980-81; and

(b) if so, the reasons thereof?

గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ వై. ఎస్. రాజశేఖర రెడ్డి) :- (ఎ) అనావృష్టి పీడిత ప్రాంతాల కార్యక్రమం, ఏకీకృత గ్రామీ అభివృద్ధి కార్యక్రమాలు ఎప్పుడూ నిరంతరాయంగా కొనసాగే కార్యక్రమాల అనుమంతించబడిన వార్షిక ప్రణాళిక వ్యయాలు ఎప్పటికప్పుడు రాష్ట్ర వ్యయభత్ కేంద్ర వ్యయభత్వం 50:50 నిష్పత్తి వద్దతిలో నిధులను విడుదల చేస్తాయి. ఆ ముగిసిపోని నిధులు. ఆర్థిక సంవత్సరం చివర విడుదల చేయబడిన నిధు సర్వ సాధారణంగా ఆ తర్వాత వచ్చే పని ఆదుగులోనే వుపయోగించబడుతాయి ఎందువల్ల నంటే అదుపునసరించి పాడి పశువులు, కోళ్లు మొదలైన లభ్యమైనపుడే ఆ నిధులు వుపయోగించాలి వ్యవసాయం కూడా ఆదునను ఆ జరిగే స్వభావం కలిగి వుంటుంది కాగా ఆర్థిక సంవత్సరం వారీగా నిధు విడుదల చేయబడుతాయి.

1979–80 ఆర్థిక సంవత్సరంలో రూ. 114.00 లక్షలు అనావృష్టిపీడ ప్రాంతాల కార్యక్రమం కింద కేటాయించగా జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ మొత్తాన్ని పూర్తిగా వినియోగించుకొన్నాయి. ఏకీకృత గ్రామీణ అభివ కార్యక్రమం కింద కేటాయింపు రూ. 1319.60 లక్షలు కాగా జిల్లా గ్రామీ అభివృద్ధి సంస్థలు రూ. 744.20 లక్షలు వినియోగించుకొన్నాయి. 1979– లో ఖర్చు కాక మిగిలివున్న మొత్తం రూ. 555.40 లక్షలు 1980– ఆర్థిక సంవత్సరంలో రూ. 1140 60 లక్షలు అనావృష్టి పీడ పాంతాల కార్యక్రమం కింద కేటాయించగా జిల్లా గ్రామీణ అభివ సంస్థలు 1981 మార్చి ఆఖరు వరకు రూ. 1098.68 లక్షలు మొత్తా వినియోగించుకొన్నాయి. ఏకీకృత గ్రామీణ అభివృద్ధి కార్యక్రమం కి కేటాయింపు రూ. 1645.00 లక్షలు కాగా 1981 మార్చి ఆఖరువరక రూ. 1656.07 లక్షల మొత్తాన్ని జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థలు వినియో గించుకొన్నాయి.

(బి) అనావృష్టి పీడిత పాంతాల కార్యక్రమం ముఖ్యంగా ప్రాంతీ అభివృద్ధి కార్యక్రమం. అయితే, ఏకీకృత గ్రామీణ అభివృద్ధి కార్యక్రమ సంస్థాగత వరపతిలో ముడివున్న అనుభోక్త వర కార్యక్రమం. అనావృష్టి పీ పాంతాల కార్యక్రమం కింద పనులను పూర్తిచేయడానికి ఎక్కువకా పట్టుంది. కాంతులు రుణాలు ఇవ్వడం ద్వారా ఏకీకృత గ్రామీణ అభివ కార్యక్రమంలో తగినంతగా పాల్గొనకపోవడం, మేలురకం పాడి పశువు గొర్రెలు మొదలైనవి. దొరక్కపోవడం కాము ముందుచేసిన అప్పు కట్టనందువల్ల చిన్న, పేద రైతులు గుణం పొందేటందుకు అనర్హులవడం, మో సదుపాయాలు అన్ని చోట్లా ఒకే విధంగా లేకపోడం అనేది ఏకీకృత గ్రామీ అభివృద్ధి కార్యక్రమాలలో లోటుపాట్లకు ముఖ్య కారణాలు. విడుదల చే

మొత్తాలు మురిగిపోయేదికావు. కనుక ఆ మొత్తాలను ఆ తదుపరి సంవత్సరంలో ఆయా అదుపులలో సంస్థలు పూర్తిగా ఉపయోగించుకొంటాయి. 1982 మార్చి వాటికి ఈ సంవత్సరంలో చేసిన కేటాయింపులు క్రిందటి సంవత్సరంలో ఖర్చు కాగ మిగిలి ఉన్న నిధులు వినియోగించడం జరుగుతుంది. ఈ కార్యక్రమాల నిర్వహణను మెరుగుపరచేటందుకు నియత కాలిక సమావేశాలు, అనేక సమీక్షలు కూడా జరుపబడుతున్నాయి. గ్రామీణ అభివృద్ధి కార్యక్రమాలను బహువిధ రంగాలలో అత్యంత శీఘ్రగతిని అమలు చేస్తున్న రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్ ఒకటి.

శ్రీ వి శివరామకృష్ణారావు:—అధ్యక్షా, ఇప్పుడు మినిస్టరుగారు రిప్లయిలో అన్నారు ఐ. ఆర్. డి. పి. కార్యక్రమాల్లో బ్యాంకుస్ కోఆపరేషను లేనందున నిధులు మిగిలిపోతున్నాయి 550 కోట్లు 79-80 లో మిగిలినవి, అయితే అవి మురిగిపోయేవి కావు అన్నారు. బ్యాంక్స్ కోఆపరేట్ చేసే దానికి ఏమి యాక్షను తీసుకుంటారు? ఏ సంవత్సరానికిక్కడ ఆ సంవత్సరం నిధులు ఖర్చు పెట్టడానికి పరిపాదన ఏమిటి?

శ్రీ వై. ఎస్. రాజశేఖరరెడ్డి:—బ్యాంకులు కోఆపరేట్ చేయడానికి చాలా చర్యలు తీసుకుంటున్నాము స్టేటు లెవలులో కోఆర్డినేషను మీటింగులు పెట్టి హెడ్ ఆఫీసులద్వారా యింకా ఎక్కువగా పాల్గొనవలసిందిగా అదేశాలు యివ్వడం జరిగింది జిల్లా లెవలులో బ్లాకు లెవలులో ఎక్కడెక్కడైతే బ్యాంకులు వున్నవో ఆ బ్యాంకు అధికారులకు అనుకూలంగా వుండేట్లు చేసి రూరలు క్రెడిటు ఏర్పాటు చేయడానికి ఆ బ్యాంకు అధికారులను గ్రామాల్లోకి తీసుకవచ్చి డి.పి.ఎపి. కి సంబంధించిన అధికారులను బ్యాంకు అధికారులను ఒక చోట కూర్చుండబెట్టి బెనిఫిషియరీస్‌ను ఐడెంటిఫై చేసి కావలసిన రుణాల కార్యక్రమము త్వరగా జరపడానికి చర్యలు తీసుకుంటున్నాము.

శ్రీ పి హెచ్. రాజేశ్వరరావు:—ఇంటిగ్రేటెడ్ రూరల్ డెవలప్‌మెంటు కార్యక్రమాల్లో మనం యిస్తున్న డబ్బుకు తప్పనిసరిగా బ్యాంకుల సహాయం వుంటే తప్ప ముందుకు పోవడం లేదు. అన్ని రాష్ట్రాలలో అదే అనుభవం జరుగుతోంది. బ్యాంకులు ముందుకు రావడం లేదు.మంత్రులు ముఖ్యమంత్రిగారు స్టేటు లెవలులో మరి జిల్లా స్థాయిలో కలక్టర్లు ఎన్నిసార్లు ఆదేశాలు, సలహాలు యిచ్చినప్పటికి, ముఖం ముందు అంగీకరించడం ఆచరణలో నిరాకరించడం జరుగుతున్నది. దాని మీద కేసు తయారు చేసి మనం అనుభవాన్ని క్రోడీకరించి కేంద్ర ప్రభుత్వానికి వ్రాసి రిజర్వు బ్యాంకు ద్వారా మెడ్యూలు బ్యాంకులు తప్పనిసరిగా తగు కార్యక్రమాలు—యింత పర్సంటేజ్ ఐ.ఆర్.డి పి. క్రింద ఖర్చు పెట్టాలనే నిబంధన తయారు చేసి—వారి నెత్తిన పెడుతారా?

శ్రీ వై. ఎస్. రాజశేఖరరెడ్డి:—ప్రభుత్వం డి.పి.ఎ.పి. క్రింద జిల్లాలకు యిచ్చిన టార్గెట్సు ప్రకారం ప్రతి బ్యాంకుకు టార్గెట్సు ఫిక్స్ చేసి ఖర్చు పెట్టించడం మంచిదని కోఆర్డినేషను మీటింగులో చెప్పడం జరిగింది. రిజర్వు బ్యాంకుకు ఎడ్రసు చేయడానికి ప్రయత్నం చేస్తాము.

(శ్రీ) కె. వి. ఈశ్వరి :—ఐ. ఆర్. డి. పి. మూలంగా వచ్చే లోన్సు స్టేటు పరిధిలో వుండే బ్యాంకుల నుండి యివ్వడం జరుగుతోంది. కేంద్ర ఆధీనములో వున్న షెడ్యూల్డ్ బ్యాంకులు సహకరించడం లేదు. అందుకని మీరు కేంద్ర ముతో సంప్రదించి ఏదైనా ఆ బ్యాంకులు రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోకి వచ్చేటట్లు వుత్తర్వులు వచ్చేటట్లుగా మీరు కల్పించే పరిస్థితిని కల్పిస్తారా ?

9-00 a.m.

(శ్రీ) ఎన్. రాఘవరెడ్డి :. ఐ.ఆర్ డి.పి. సెలెక్టు చేసిన వాటిని బ్యాంకులు ఇవ్వడం లేదు. వారు సెలెక్టు చేసే పద్ధతి కూడా చాలా కష్టం వచ్చిన పద్ధతిలో ఉంటున్నది. శాసన సభ్యులకు ఆ ఐ.ఆర్.డి.పి. లో పాత్రనిధ్యం ఇచ్చే అవకాశం ఇస్తారా ? బ్యాంకులు ఇవ్వడం లేదు కనుక ఫైనాన్షియల్ కార్పొరేషను ఒకటి ఏర్పాటుచేసి దానిద్వారా మీరు సెలెక్టు చేసిన వారికి అప్పులు ఇచ్చేట్లు చూస్తారా ;

(శ్రీ) వై. ఎస్. రాజశేఖరరెడ్డి:—డిస్టిక్టు లెవెల్ కమిటీలు ఉన్నాయి.ఈ సంవత్సరాల క్రిందట వాటిని వేయడం జరిగింది. అవి సరిగా పనిచేయడం లేదు. అందులో చాలా మంది నాన్‌ఆఫిషియల్ మెంబర్సు అటెండు కావడం లేదు. వాటిని మళ్ళీ రివైజు చేయడం జరుగుతుంది. కొత్త నాన్‌ఆఫిషియల్ మెంబర్సును వేయడం జరుగుతుంది. ప్రతి జిల్లాలో శాసన సభ్యులను, సమితి అధ్యక్షులను వాటిలో ఇన్‌వాల్వు చేయడం జరుగుతున్నది. ఫైనాన్సియల్ కార్పొరేషను అనేది ఏర్పాటు చేయడం చాలా పెద్ద విషయం. ఉన్నటువంటి ఫైనాన్సియల్ ఇనిస్టిట్యూషన్సు ద్వారా వీలైనంత కోఆపరేషను తీసుకొనడానికి ఆలోచన చేయాలి కాని కొత్తగా ఫైనాన్సియల్ కార్పొరేషను ఏర్పాటు చేయడం సాధ్యం కాదు. ఆ ఉద్దేశం రాష్ట్ర ప్రభుత్వానికి లేదు.

(శ్రీ) పూల సుబ్బయ్య : —మేము బ్యాంకర్సు మీటింగుకు కూడా హాజరు అయ్యాము. ఐ.ఆర్.డి.పి., డి.పి ఎ పి. లకు కూడా మేము హాజరు అయినాము. ఐ.ఆర్.డి.పి. ఫండ్సు బ్లాక్‌కు సంవత్సరానికి ఇంత అని కేటాయిస్తే దానిని అనుసరించి మా బడ్జెటు కూడా మేము సవరించుకుంటామని వారు అంటున్నారు. ఐ ఆర్.డి.పి., డి.పి ఎ.పి. ఫండ్సు లేనప్పుడు మా బడ్జెటు ముందు ఖర్చు అయిపోతున్నదని వారు అంటున్నారు మీరు ఇస్తామని అంటారు బ్యాంకుల ద్వారా. ఇది కష్టం, మేము ఇవ్వలేమని వారు చెబుతున్నారు. కనుక బ్లాక్‌కు ఇంత ఐ.ఆర్.డి.పి. ఫండ్సుఉన్నాయని బ్యాంకులకు తెలియజేస్తే వారుసవరించుకొని చేస్తారు. ఇవ్వడానికి సిద్ధంగా ఉంటారు ఆ విధంగా ప్రభుత్వం ఆలోచన చేస్తుందా?

(శ్రీ) వై. ఎస్. రాజశేఖర రెడ్డి:—ఈ సంవత్సరం ప్రతి బ్లాక్‌కు 6 లక్షల రూపాయలు ఖర్చు పెట్టడం జరుగుతున్నది వచ్చే సంవత్సరం 8 లక్షలకు పెంచడం జరుగుతుంది. దానిప్రకారం బ్లాక్ అధికారులకు, ఐ.ఆర్ డి.పి. అధికారులకు, బ్యాంకు అధికారులకు చెప్పడం జరుగుతున్నది. ఆ విధంగా టార్గెట్స్ తీసుకొని చేయడం జరుగుతున్నది.

(శ్రీ) బి. సమ్మయ్య:—క్లస్టర్ స్కీము క్రింద దారిద్ర్యపు రేఖకు క్రింద ఉన్న బెనిఫిషియరీస్ను ఐడెంటిఫై చేసి అప్పులు ఇచ్చే కార్యక్రమంలో ఐ.ఆర్.డి.పి., డి.పి.ఎ.పి. వారు ఇన్వాల్వ్డ్ అయి ఉన్నారు అంతకుముందు అప్లికేషన్సు ఇచ్చినటు వంటి రైతులు చాలామంది ఉన్నారు. అయితే ఈ క్లస్టరు స్కీమువల్ల వారి అప్లికేషన్సు అన్నీ కన్సిడర్ చేయకుండా పోతున్నాయి. అందుచేత క్లస్టర్ స్కీముతోబాటు అంతకుముందు రిసీవ్ అయిన అప్లికేషన్సును కూడా కన్సిడర్ చేస్తారా?

(శ్రీ) వై. ఎస్. రాజశేఖర రెడ్డి:—అన్ని అప్లికేషన్సు కన్సిడర్ చేయడం జరుగుతుంది. బ్యాంకు అధికారులకు అనుకూలంగా ఉంటుందని క్లస్టర్ స్కీము పెట్టడం జరిగింది. క్లస్టర్ స్కీము పెట్టడంవల్ల మార్కెటింగు ఫెసిలిటీస్ బాగా ఉంటాయి. అంతకుముందు పెట్టినవి కూడా కన్సిడర్ చేస్తున్నాము.

Submission of Interim Report by Minorities Commission

104—

*8043 (k) Q—Sarvasri G. Vedantha Rao, and B. Machendar Rao :—Will the Chief Minister be pleased to state:

(a) whether the minorities Commission submitted an interim Report:

(b) if so, when and what are its recommendations;

(c) whether the Government has taken any action upon these recommendations; and

(d) if not, the reasons therefor?

(శ్రీ) ఇ. అయ్యపురెడ్డి (ముఖ్యమంత్రిగారి తరపున) :— (ఎ) రాష్ట్ర మైనారిటీ కమిషను 1-5-1979 నుండి 30-4-80 కాలానికి మొదటి వార్షిక నివేదికను సమర్పించింది. (ఇది తాత్కాలిక నివేదిక కాదు)

(బి) కమీషను 5-5-1980 తేదిన తన నివేదికను సమర్పించింది. ఆ నివేదికలో చేసిన సిఫార్సుల వివరాలు సభా సమక్షంలో వుంచడం జరిగింది.

(సి) కమీషను చేసిన సిఫార్సులు కొన్ని అల్ప సంఖ్యాక వర్గాలకు కల్పించిన రాజ్యాంగ రక్షకులకు, ప్రభుత్వ విధానానికి సంబంధించినవి కూడ వున్నాయి. కనుక వాటిని ప్రభుత్వం సన్నిహితంగా పరిశీలిస్తున్నది.

(డి) ఈ ప్రశ్నకు తావు లేదు.

STATEMENT LAID ON THE TABLE OF THE HOUSE. GIST OF THE RECOMMENDATIONS MADE BY THE A. P. MINORITIES COMMISSION IN ITS FIRST ANNUAL REPORT

1. In G.O.Ms.No. 905, Education Dt. 21-9-1976 orders were issued directing the constitution of a selection committee of five (5) members to select teachers in private aided colleges consisting of two representatives of management, two representatives of the

University and two representatives of the Director of Higher Education, pending the constitution of a College Service Commission. Action should not be taken under this G.O. so far as the institutions run by minority communities are concerned as it violates the Constitutional safeguard provided in Article 30(1) of the Constitution.

2. In G.O.Ms. No. 104, Education Dt. 30-1-1978 orders were issued directing that the transfer of teachers to schools under the same management from one district to another district should be made with the prior approval of the Joint Director of School Education and transfers within the district were to be with the approval of the District Educational Officer. In view of the provision in Article 30 (1) of the Constitution, this direction is not valid and it should not be made applicable to institutions run by minorities

3. The Proceedings issued by the Director of Higher Education directing that the rule of reservation should be followed while making admissions to Degree and Junior Colleges, should not be made applicable in respect of the institutions run or managed by the minority communities and that the orders contained in the relevant G.O. should be reviewed.

4. The Scheme of introducing vocational courses under Pilot Project should be extended to the Anwarul-Uloom College, Hyderabad to obviate any charge of discrimination under Article 30 (2) of the Constitution.

5. Grant-in-aid should be sanctioned to Anwarul-Uloom College which started B.A. and B.Com. Sections in Urdu medium at the instance of the Government on promise of sanction of grant-in-aid by the Government, as was done in the case of Vivek Vardhini College which started B.A. and B.Com. courses in Marathi Medium, Anwarul-Uloom College should also be sanctioned grant-in-aid to avoid discrimination.

6. The existing list of Backward classes adopted by the State Government should be enlarged so as to include such of those Muslim Christians, Sikhs and Parsees who are economically poor, that is those whose income does not exceed Rs. 8000/ per annum.

7 There should be representation to Minority Communitees on the Governing bodies of various State Government Undertakings Corporations and Autonomous Bodies.

8. The statutory benefits given to Scheduled Castes should be extended to Christians of Scheduled Caste origin even after conversion

9. The provisions of Section 5 of Andhra Pradesh (Telangana area) Public Security Measures Act,1951 for imposing collective fines on

inhabitants of distributed areas should be invoked for effectively dealing with communal trouble.

10. The provisions of the "Freedom of Religion Bill" then pending before Parliament constituted infraction of freedom of religion as it offended the religious freedom guaranteed by Article 25 (1) of the Constitution and should not, therefore, be supported.

11. The administration of the Wakf properties should be reviewed after the reorganisation of the Wakf administration.

12. The Government should deal judiciously with the complaint that no advocate belonging to minority communities has been selected as District and Sessions Judge during the last 25 years.

13. The age of retirement of Government officials should be increased from 55 to 58 years as this would allay apprehensions among minority communities.

14. "Good Friday" should be declared as a general holiday along with "Birthday of Prophet Mohammed". Since the Government declared "Birthday of Prophet Mohammed" as a general holiday, "Good Friday" should also be declared as a general holiday.

15. The State Minorities Commission should be given statutory powers for effective functioning.

(శ్రీ జి. వేదాంతరావు:—మైనారిటీ కమీషను యొక్క నివేదిక సమర్పించి చాలా సంవత్సరంపైన అయింది. అందులో ఉన్నటువంటి రిక మెండేషన్స్‌లో షెడ్యూల్డు కాస్ట్‌నుంచి కన్వర్టెడ్ క్రిస్టియన్స్‌గా మారినటువంటి వారిని కూడా షెడ్యూల్డు కాస్టుగా పరిగణించాలని ఒక రిక మెండేషను చేసారు. దాని మీద ప్రభుత్వం ఏమి చర్య తీసుకుంటుంది?

(శ్రీ ఇ. అయ్యపు రెడ్డి :—మీరు చెప్పింది రికమండేషను నెంబరు 6 కదా Sir, Social Welfare Department is examining it. If we accept it, the same will be sent to the Central Government also. I think so far as Scheduled Caste people who have been converted as Christians, almost all the benefits which the S. Cs are enjoying are also being now confered on them.

(శ్రీ బి. మశ్చీందర్ రావు :—ప్రభుత్వం పరిశీలనలో ఉందని చెబుతున్నారు. పరిశీలన ఎప్పటికి పూర్తి అవుతుంది? ఎప్పటికి పబ్లిష్ చేస్తారు? మారిన క్రిస్టియన్సును షెడ్యూల్డు కాస్టుగా పరిగణించాలని ఒక రిక మెండేషను చేసారు కదా. దాని ప్రకారం చేస్తారా? ముస్లిమ్సును కూడా బ్యాక్‌వర్డు క్లాసెస్‌లో కలుపుతున్నారా?

(శ్రీ ఇ. అయ్యపు రెడ్డి :—ఎగామినేషనులో ఉంది. ఇందులో కాన్‌స్టిట్యూషనల్ ఇస్యూస్ ఇన్‌వాల్వ్ అయి ఉన్నాయి. నాకు తెలిసినంతవరకు కన్వర్టెడ్ క్రిస్టియన్స్ For all practical purposes the converted

Christians are also being confered the same benefits as Scheduled Castes people. Muslims, Christains, Sikhs whose income is below Rs. 8,000/-per annum must also be treated as Backward Classes. అని సిఫారసు చేసారు. అది కూడా సోషల్ వెల్ఫేరు డిపార్టుమెంటు ఎగ్జామిన్ చేస్తున్నది. చాలా సిఫారసులు అమలులోకి వచ్చాయి.

شری سلطان صلاح الدین اویسی -- کیا گورنمنٹ نے کوئی نیا کمیشن بنایا ہے - کیونکہ ۲۶ - جولائی کو پریس کانفرنس میں چیف منسٹر صاحب نے اعلان کیا تھا کہ نیا بنایا جائیگا -

Sri E. Ayyapu Reddy:—Sir, on 28th July we have constituted a new Commission with Sri Asif Pasha as Chairman.

شری سلطان صلاح الدین اویسی - جسٹس انصاری کی صدارت میں پہلے ایک کمیشن بنایا گیا تھا جس نے دو رپورٹس دی تھیں - اس رپورٹ کے وصول ہونے کے بعد چیف منسٹر صاحب نے اسکی بنا' پر ۲۶ - جولائی کو ایک پریس کانفرنس میں ایک نیا کمیشن بنانے کا اعلان کیا جس پر جسٹس انصاری نے استعفی دے دیا -

Sri E. Ayyapu Reddy:—Sir, I do not know. This is a separate question. I have also to inform you that almost all the recommendations have been accepted and new Commission was constituted on 28th July, with Sri Asif Pasha as Chairman for a term of two years and this Commission is now functioning.

شری سلطان صلاح الدین اویسی — جسٹس انصاری نے جو استعفی پیش کیا اسکی ایک فوٹو اسٹاٹ کاپی میرے پاس ہے آپ ایوان کو غلط باور کرا رہے ہیں -

Sri E. Ayyapu Reddy :— Sir, he is asking about Minority Finance Commission and that is a separate question.

شری سلطان صلاح الدین اویسی — مائناریٹی فینانس کمیشن کا ذکر کرنے سے کیا حاصل - جب پہلے کے کمیشن کی رپورٹ آئی تو چیف منسٹر صاحب نے اعلان کیا کہ ایک اور کمیشن بنایا جائیگا جسکی بنا' پر انھوں نے استعفی دیدیا -

Mr. Dy. Speaker :— The Minister said he is not aware of it.

Sri E. Ayyapu Reddy :— The question is simple. It is about the recommendations of the Minority Commission and as to what action was taken by the Government. But he is asking something different and totally different one-with reference to the statement made by the C.M. in regard to the resignation and I am not aware of it.

شری سلطان صلاح الدین اویسی ۔ پھر انھوں نے استعفی کیوں دیا ۔

شری ایپو ریڈی ۔ مجھے معلوم نہیں ۔ یہ سپریٹ کوئسچن ہے ۔

شری سلطان صلاح الدین اویسی ۔ ان کے استعفی کی قوٹو اسٹاٹ کاپی میرے پاس موجود ہے ۔ آپ چیف منسٹر صاحب کو بچانا چاہتے ہیں اس لئے غلط بات کہہ رہے ہیں ۔

Sri E. Ayyapu Reddy :— There are 15 recommendations made by Mr. Ansari. Almost every one of them has been examined and all those recommendations which can be implemented have already been implemented. There is absolutely no difficulty with regard to that. If the hon. Members want a reference to any one of the recommendations made, he can put questions.

شری سلطان صلاح الدین اویسی ۔ آپ نے ان کے رکمنڈیشن کو قبول نہیں کیا اس لئے انھوں نے استعفی دے دیا ۔

شری ایپو ریڈی ۔ ان کے رکمنڈیشن امپلمنٹ کردئے گئے ۔

ڈاکٹر آر ۔ ایم ۔ منوھر ۔ ان کے رکمنڈیشن امپلمنٹ کردئے جاچکے ہیں ۔

شری سلطان صلاح الدین اویسی ۔ میں سنا تھا کہ سینا میں پلے بیک سنگرس ہوئے ہیں منسٹرس کے لئے بھی پلے بیک سنگرس ہیں ۔

Sri E. Ayyapu Reddy :— You cannot call him a playback singer. He is entitled to speak as much as you are entitled to.

Sri M. Venkaiah Naidu :— The point is whether a member of the House can reply to another member on behalf of a Minister.

Mr. Deputy Speaker :— He is not replying. Since there is a communication gap, he wanted to intervene.

Sri M. Venkaiah Naidu :— The Hon'ble Minister was speaking in English and the hon. Member is also speaking in English. What is the communication gap ?

Dr. R.M. Manohar :— He is not able to understand English; so I am speaking in Urdu.

Mr. Deputy Speaker :— If you want any particular clarification you write to me so that I will direct the Minister concerned to reply.

(Sri Owaisi passed on a photostat copy to the Deputy Speaker).

Creation of Post of Addl. Advocate General in the High Court

105—

*8692-Q-Sri M. Omkar:—Will the Minister for Law be pleased to state:

(a) whether there is any proposal to create a Post of Additional Advocate General to cope with the ever increasing number of cases in the High Court;

(b) if so, whether the said post will be set apart for a distinguished woman at the Bar; and

(c) if not, the reasons therefor?

(న్యాయ శాఖమంత్రి) (శ్రీ ఇ. అయ్యపురెడ్డి:—

(ఎ) లేదు.

(బి) ఉత్పన్నం కాదు.

(సి) ఉత్పన్నం కాదు.

9-10 a. m. (శ్రీ ఎం. ఓంకార్ :—ఇప్పుడున్నటువంటి ఎడ్వకేటు జనరల్ గారు ఎంత కాలం నుంచి ఉంటున్నారు?

(శ్రీ ఇ. అయ్యపురెడ్డి :—చాల కాలం నుంచి ఉంటున్నారు. ఆయన మొత్తం చీఫ్ మినిష్టర్ల అందరి కాన్‌ఫిడెన్సుని ఎంజాయి చేస్తున్నారు.

(శ్రీ ఎం. ఓంకార్ :—సిల్వర్ జూబిలీ డైమండ్ జూబిలీ రెండూ కూడా పూర్తి అయ్యే కాలం వచ్చిందాండి?

(శ్రీ ఇ. అయ్యపురెడ్డి :—దానికి లిమిటేషన్ అంటూ కాన్‌స్టిట్యూషన్‌లో ఏమీ పెట్టుకోలేదు. లిమిటేషన్ ఒకటే ఒకటి. అతను గవర్నమెంటు యొక్క కాన్‌ఫిడెన్సు ఎంజాయ్ చెయ్యాలి.

(శ్రీ ఎం. ఓంకార్ :—అర్హత కలిగినటువంటి వారు అనేకమంది ఉండగా ఒకరిని మాత్రమే 20 ఏళ్ళు, 30 ఏళ్ళు కొనసాగించడం ఏమిటి?

(శ్రీ ఇ. అయ్యపురెడ్డి:—ఇటీజ్ ఫ్యూర్ క్వశ్చన్ ఆఫ్ కాన్‌ఫిడెన్సు. మీరు ఎవరినైనా డాక్టరుని పెట్టుకుంటే, న్యాయవాదిని పెట్టుకుంటే అతను మీ ఫేమిలీ డాక్టరుగానో, ఫేమిలీ న్యాయవాదిగానో ఉండే అర్హత ఉంటుంది. తప్పక విధిగా చేంజి చేయవలసిన అగత్యం ఏమీ లేదు. మీ దృష్టిలో ఎవరైనా ఉంటే చెప్పండి.

(శ్రీ ఎం. ఓంకార్ :—మీ పేరు చెబుతాము అంటే మీరు మంత్రి అయి కూర్చున్నారు.

NAGARJUNA FERTILISERS PLANT AT KAKINADA

106—

*8774-Q.—Sri G. Mallikarjuna Rao:—Will the Minister for Major Industries be pleased to state:

(a) the time by which the Nagarjuna Fertilisers Plant at Kakinada will be established;

(b) the stage at which it stands at present; and

(c) the amount spent for the same so far?

పెద్ద తరహా పరిశ్రమల శాఖా మంత్రి (శ్రీ ఎం. కాగారెడ్డి):— (ఎ) ప్రస్తుతం వెంటనే దాన్ని ప్రారంభించడానికి ప్రభుత్వం తగిన పరిస్థితిలో లేదు. ప్రాజెక్టును ప్రతిపాదించిన వారిలో ఒకరైన గోవాలోని మెసర్స్ జువారీ అగ్రో కెమికల్స్ లిమిటెడ్ ప్రస్తావించిన అంశాలను పరిష్కారం కోసం భారత ప్రభుత్వానికి వ.వడం జరిగింది. ఏమైనప్పటికి పని ప్రారంభమైన తేదీ నుండి ఆ ప్లాటు 39, 42 నెలల్లో ఉత్పత్తి చేయడం ప్రారంభించవచ్చును.

(బి) నాగార్జున ఫర్టిలైజరు ప్రాజెక్టుకు రాష్ట్ర ప్రభుత్వంతో సహ ప్రతిపాదకులైన మెసర్స్ జువారి అగ్రో కెమికల్ లిమిటెడు చైర్మను, మెస్సర్స్ నాగార్జున ఫర్టిలైజర్సు, కెమికల్స్ లిమిటెడు ఈక్విటీలో తన కంపెనీ పెట్టుబడి పెడుతుందనీ, ప్రాజెక్టు అమలును మేనేజిమెంటు చేఃడుతుందనీ తెలియజేశారు. అయితే, ప్రస్తుతమున్న పరిస్థితుల్లకు బదులు ప్రాజెక్టు నిర్వహణను, ఒక పరిష్యాతి గాంచిన అంతర్జాతీయ కాంట్రాక్టరుకు నిర్ణీతకాలధరల ప్రాతిపదికపై అప్పగించాలన్నారు. నాగార్జున ఫర్టిలైజర్స్, కెమికల్స్ లిమిటెడులో ఈక్విటీగా తగు పరిమాణంగా ప్రయివేటు పెట్టుబడిని ఆకర్షించాలనే ముద్దేశంతో ఎస్.ఎఫ్.సి.ఎల్., జడ్.ఎ.సి.ఎల్. కు పెట్టుకొన్న దరఖాస్తులో కేంద్ర ప్రభుత్వ రిబేన్సను ధరల మాత్రానికి మార్పులను కూడా ఆయన కోరారు. జడ్.ఎ.సి.ఎల్. కోరికను కేంద్ర ప్రభుత్వానికి తెలియజేయడమైనది.

(సి) నాగార్జున ఫర్టిలైజర్సు, కెమికల్స్ లిమిటెడు 1981 ఆగస్టు ఆఖరువరకు అమ్మోనియా/యూరియా ప్రాజెక్టపై రూ. 714.55 లక్షలను ఖర్చుచేసింది.

(శ్రీ కె. గోవిందరావు :— జువారీ కంపెనీవారు మొదట అంగీకరించినటు వంటి షరతులకు భిన్నంగా దానివి టరమ్‌కి పోగ్రెజ్టుగా మార్చడానికి ప్రయత్నం చేసిన మాట వాస్తవమా, అది మనకు చాల డిస్‌ఎడ్వాన్‌టేజియస్‌గా ఉంటుంది అనే మాట వాస్తవమా ? బల్గేరియన్ గవర్నమెంటుతో కొలాబరేషను కోసం ఏదైనా ప్రయత్నం చేస్తున్నారా ?

(శ్రీ ఎం. కాగారెడ్డి :— ఇప్పుడు ఈ షరతులతో మార్పు ఏమీ రాలేదు. బల్గేరియా విషయం నాకు ఏమీ తెలియదు. అటువంటిది ఏమైనా ఉంటే గోవిందరావు గారిని కనుక్కొని ఆ ప్రయత్నం చేస్తున్నాను.

(శ్రీ జి. మల్లికార్జునరావు :—ఇప్పుడు మొతటి ప్రశ్నకి జవాబు చెబుతూ ఇప్పటితో ప్రారంభించే అవకాశము లేదు అని చెప్పారు. మరల వెంటనే 80, 40 నెలలలో ఉత్పత్తికి రావచ్చు అని చెప్పారు. దీని స్థానంలో అంటే నాగార్జున

ఎరువుల ఫ్యాక్టరి స్థానంలో వేరే పొగిశహన్ తయారు చేసే ఫ్యాక్టరీ స్థాపించాలి అనే నిర్ణయం తీసుకున్నట్లు చేవరులో వచ్చింది. అది నిజమేనా ?

(శ్రీ ఎం. భాగారెడ్డి — మొదట స్థాపించే పరిస్థితిలో లేము. ఒకవేళ అని ప్రారంభం అయితే 89 నుండి 42 నెలలలో పని పూర్తి అయి పొగిడహన్‌కి పోవచ్చును అని నేను చెప్పాను. ఈ ఫ్యాక్టరి స్థానంలో ఇంకో ఫ్యాక్టరీ అని అన్నారు. అది నిజం కాదండి. డయమొఫాస్ పిగ్మేంట్ చేయించేందుకు అది వేరే ఉంది. అది దీని బదులు కాదు.

(శ్రీ ఎం. స్వామి :— వాగార్జున ఫెర్టిలైజరు అనే పేరును గోదావరి ఫెర్టిలైజరుగా మార్చాలనే ప్రతిపాదన ఏమైనా ఉన్నదా ?

(శ్రీ ఎం. భాగారెడ్డి :— అధ్యక్షా, అది ఆలోచనలో ఉన్న మాట వాస్తవమే గాని దానిలో పెద్ద మార్పు ఏమీ లేదు. నేను ఇది కొంచెం డిటేల్డుగా చెప్పాలని అనుకుంటున్నాను. 1978 లో పావాలెస్ కంపెనీ ప్రయివేటు సెక్టారులో ఫెర్టిలైజరు ఫ్యాక్టరీ పెట్టాలనే దృష్టితో వారు స్టార్టు చేశారు. 1978 వచ్చే వరకు ఈ ఫ్యాక్టరీ, మనకు ఇప్పుడు ఏదైతే లైసెన్సు ఇచ్చారో అది ప్యూయల్ అయిల్ బేస్డ్ ఫ్యాక్టరీ. అయితే వారికి ఆయిల్ హైక్ అయినందువల్ల ధరలు పెరిగినందువల్ల ఎస్టిమేట్సు ఎక్కువ అయినందువల్ల 1978 లో వారు ప్రభుత్వాన్ని ఎప్రోచ్ అయ్యారు. మీరు కూడా ఈ క్విటే మేరు పార్టీసిపేట్ చేయండి చేస్తేగాని మేము చేయలేము అంటే అప్పుడు 1978లో ప్రభుత్వము పిక్చరు లోనికి వచ్చింది. కొన్ని రోజులు అయిన తరువాత పావాలెస్ అందులో నుంచి తప్పించుకున్నారు. గవర్నమెంటు కొంత డబ్బు ఖర్చు పెట్టింది కాబట్టి గవర్నమెంటు కేంద్ర ప్రభుత్వాన్ని కన్సల్టు చేయడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం యొక్క ఈక్విటీలో పని చేసేటటువంటి కంపనీస్ ని కూడా కన్సల్టు చేయడం జరిగింది. తరువాత ఐ. డి. బి. ఐ మెయిన్ ప్రైవాన్షియర్, ఈ వాగార్జున ఫెర్టిలైజర్. వాళ్ల వాళ్ల ఎడ్వయిజ్ మీద కోప్రమోటరుగా వాళ్లను పిలిచి వారితో మాట్లాడితే ఈ కండిషన్ మీద మేము ఒప్పుకుంటాము అని వారు ఒక ఎగ్రిమెంటుకి రావడం జరిగింది. అండర్ స్టాండింగుకి రావడం జరిగింది.

9-20 a. m. తర్వాత యీ మధ్యలో రెండు, మూడుసార్లు కేంద్ర ప్రభుత్వంతోకాని, కేంద్ర మంత్రితోకాని యీ ఫెర్టిలైజర్ ఫ్యాక్టరీని తొందరగా కావాలనే ఉద్దేశ్యంతో నేను అమెరికాకు వెళ్ళినప్పుడు ప్రపంచ బ్యాంకుతోను ఐ. ఎఫ్. డబ్ల్యుతోను మాట్లాడడం జరిగింది. వారందరూ చెప్పిన ప్రకారంగా యీ మధ్యనే జువారీ కెమికల్ లిమిటెడ్ వారు వచ్చి ముఖ్యమంత్రిగారితో మాట్లాడడం జరిగింది. ఆయన కొన్ని కండిషన్స్ పెట్టి యీ రిజెక్షన్ ప్లైస్ ఫార్ములా ఫిక్స్ చేయమని ఫిక్సెడ్ బేసిస్ మీద కాంట్రాక్ట్ చేసుకోవాలనే ఉద్దేశ్యంతో ఆక్టోబరు 80 వ తేదీన కేంద్ర ప్రభుత్వానికి వ్రాయడం జరిగింది.

(శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :— ఈ మొత్తం వ్యవహారం చూస్తూంటే నేను ఎం.ఎల్.ఏ. అయిన తర్వాత యిది మూడుసార్లు చర్చకు వచ్చింది. ఇద్దరు ముఖ్యమంత్రులు మారినారు. దీనిలో స్టేట్ గవర్నమెంటు యొక్క ఆర్థిక

యొక్కువగా కనపడుతోంది. జువారీ ఆగ్రో కెమికల్స్ లే సావాలి అనే సమస్య కకుండా యెవరినో ఒకరిని పెట్టుబడి పెట్టిన వారిని తీసుకొని వచ్చి మనము యీ ప్రాజక్టును తెచ్చుకోవాలనే దృక్పథం యీ రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్నట్లు కనపడడం లేదు. ఏదో సమాధానం యివ్వడం, యేదో కేంద్రంతో చర్చిస్తున్నాము, కేంద్రం దృష్టిలో ఉందని చెబుతున్నారు. మీరు పర్సనల్ యింట్రస్టు తీసుకొని కేంద్రం యొక్క అధికారులతో మాట్లాడి యీ నాగార్జున ఎరువుల ఫ్యాక్టరీ మన స్టేట్ సెక్టారులో ఆగ్రో యిండస్ట్రీస్ డెవలప్‌మెంటు కార్పొరేషన్‌కు అప్పగించే ఆలోచన ప్రభుత్వానికి ఉందా? ఎందుచేతనంటే వాళు తెలిసినంతవరకు దానికి జువారీ కెమికల్స్ లిమిటెడ్ వారు ఖర్చు పెట్టేది రూ. 20 కోట్లు, వారు అడిగిన కన్సెషన్స్ యొక్కువ. అందుల్ల మనకు యేమాత్రం ఉపయోగం ఉండదు కనుక దానిని మన స్టేట్ సెక్టార్‌లో ఆగ్రో యిండస్ట్రీస్ డెవలప్‌మెంటు కార్పొరేషనుకు అప్పగించడానికి ప్రభుత్వం పరిశీలిస్తుందా?

శ్రీ ఎం. బాగారెడ్డి :—అధ్యక్షా, రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడూ కూడా నిర్లక్ష్యం చేయలేదు. నేను కూడా పర్సనల్‌గా యెన్నోసార్లు డిపార్టుమెంటల్ ఆఫీసర్స్‌ను ప్రయివేటు సెక్టారులో యెవరయినా చేస్తారా? అని అందరితో మాట్లాడడం జరిగింది. ఆ విషయంలో అపోహ అవసరం లేదు. అయితే ఆగ్రో యిండస్ట్రీస్ వారు వస్తారని చెబుతున్నాడు. దీనికి 99 కోట్ల రూపాయలు యీక్విటీ కేపిటల్ కావాలి. మన ఆగ్రో యిండస్ట్రీస్ కాని, ఎన దగ్గర ఉన్నటువంటి రైతులు యెవరయినా కావాలనుకుంటే వారి దగ్గర నుంచి 92 కోట్ల రూపాయలు షేర్ కేపిటల్ వసూలు చేయాలంటే సాధ్యం కాదు. ఇది చాలా పెద్ద ప్రాజక్టు కాబట్టి యెవరయినా అనుభవం ఉన్నవారు ముందుకు వస్తే ఐ.డి.బి.ఐ ఫైనాన్స్ చేస్తాను అంటున్నది.

శ్రీ పి. జనార్ధనరెడ్డి :—ఇప్పుడు మన ప్రభుత్వం దీనికి ఏడున్నర కోట్లు ఖర్చు పెట్టింది జువారి కెమికల్స్ లిమిటెడ్ తీసుకున్నది. దీనివల్ల మనకు యెంతో నష్టం వస్తోంది. ఈ రిజెక్షన్ ఫైగ్రిస్ ఫార్ములా విషయాల మీద కూడా మాకు అనుమానం ఉంది. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వంతో యేకీభవిస్తున్నాను. ఈ జువారీ వారికి అనుకూలంగా యేదో నామినల్ ధరకు యిస్తామని ఒప్పందాలు చేసికొని మన స్టేట్ గవర్నమెంటు నుంచి యిత పెట్టుబడి పెట్టి లాభం లేదు మీరు ఆ విధంగా జువారి వారికి యిచ్చే బదులు ఇంకా యెవరికైనా యిచ్చి రిజెక్షన్ ఫైగ్రిస్ ఫార్ములా మీద యివ్వకుండా మన మార్కెట్ ఫైగ్రిస్ మీద యిచ్చేటట్లు వ్యవహరించుకోవాలి.

శ్రీ ఎం. బాగారెడ్డి :—ఈ రిజెక్షన్ ఫైగ్రిస్ ఫార్ములా రివిజను రాష్ట్ర ప్రభుత్వం చేతులలో లేదు. అది కేంద్రప్రభుత్వం చేయాలి. మాకు జువారీకి యివ్వాలనే ఉద్దేశ్యం లేనేలేదు. మాకు యెవరైనా ఒకటే. కాని ఢిల్లీలో ఒకరితో మాట్లాడితే రాజస్థాన్ ఫెర్టిలైజెర్ ఒకాయన కావాలని వాళ్ళకి యిచ్చి వారు. కాని వారిని యిన్‌వైట్ చేస్తే రాలేదు. కనుక యిది అందరితోను మాట్లాడి చేసినదే.

(శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—ఇప్పుడు ప్రభుత్వం ఏడున్నర కోట్లు రూపాయలు ఖర్చు పెట్టింది. ఇప్పుడు యీ ఖర్చు జూవారీ వారికి కడతారా? లేక వారికి దానంగా అప్పగించడమేనా ?

(శ్రీ ఎం. భాగారెడ్డి :—గౌరవసభ్యులు రాఘవరెడ్డిగారు చెప్పినట్లు దీనికి ఏడున్నర కోట్లు రూపాయలు ఖర్చు అయిన మాట వాస్తవమే. కాని యీ ప్రాజక్టులో జూవారి వారి చాలా పెద్ద మొత్తం ఖర్చు అయింది.

(శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—అయితే యీ ఏడున్నర కోట్ల ఖర్చు వారికే కడతారా, లేక వసులుతారా?

(శ్రీ ఎం. భాగారెడ్డి :—వదిలే సమస్య లేదు.

(శ్రీ కె.వి. పతి :—ప్రయివేటు రంగంలో యీ ఫ్యాక్టరిని యేర్పాటు చేస్తామని బిర్లా వారు ముందుకు వచ్చే దీనికి మన ప్రభుత్వం యెటువంటి ప్రోత్సాహం యివ్వలేదు. అటువంటి ప్రోత్సాహం యిస్తే బిర్లా వాళ్ళు దానిని యేర్పాటు చేస్తారనే వార్త ఉంది. ఆ విధంగా దానికి ప్రోత్సాహం యిస్తారా?

(శ్రీ ఎం. భాగారెడ్డి :—జూవారి ఇంపెనీ వారు ఆడిగిన కండిషన్స్ యే వైతే ఉన్నాయో వాటిని గురించి కేంద్రప్రభుత్వానికి కనసరెన్స్ మినిష్టరుకు అక్టోబరు 80న లెటరు వ్రాయడం జరిగింది.

(శ్రీ జి. నర్సిభార్జునరావు :—గత సమావేశంలో లిక్కో వారితో సంప్రదిస్తున్నామని వారి కొలాబరేషన్‌తో చేస్తామని అన్నారు అది యేమి అయింది?

(శ్రీ ఎం. భాగారెడ్డి :—లిక్కో వారితో సంబంధించింది డయోమాఫానిస్ ఇది కాదు. వారు బిల్లాజిక్ బేవ్ కాం ని అడిగారు. క్వశ్చన్ నెం 107 కి చాలా పెద్ద ఆన్సరు ఉంది. చదవమంటే చదువుతాను

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—చదవనవసరం లేదు. దీనిని రేపటికి టేబుల్ మీద పెట్టించండి

(శ్రీ ఎం వెంకయ్యనాయుడు :—బిల్లావారిగా అడిగినప్పుడు రిప్లయి తయారు చేసి ఉంటే దానిని టేబుల్ మీద ముందే పెట్టించి ఉండాలి. దీనిని రేపు టేబుల్ మీద పెట్టించండి

(శ్రీ ఇ. అయ్యపురెడ్డి :—అట్లాగే రేపు టేబుల్ మీద పెట్టిస్తాను.

Misappropriation Charges Against V. O. of Chilakaluripet 108—

*8034-(N) Q.—Sri K. Satyanarayana, Smt. G. Dhana Suryavathi and Sri M. Omkar:—Will the Minister for Revenue be pleased to state;

(a) whether it is a fact that misappropriation charges were proved before the District Collector against the Village Officer of Chilakaluripet in Guntur district :

(b) if so, whether the orders of removal were passed on 7-2-1981 by the District Collector;

(c) if so, the action taken in this regard; and

(b) whether the Government issued any stay orders against the said orders; and if so, the reasons therefor?

(శ్రీ ఇ. అయ్యపురెడ్డి :—(ఎ) చిలకలూరి పేట గ్రామ మున్సబుపై డబ్బు దుర్వినియోగంతో పాటు ఇతర ఆరోపణలకు సంబంధించి చేయబడిన కొన్ని ఆరోపణలను గురించి నరసరావు పేట రెవిన్యూ డివిజనల్ అధికారి విచారణ జరిపారు.

(బి), (సి) :—నరసరావు పేట రెవిన్యూ డివిజనల్ అధికారి గ్రామ మున్సబును ఉద్యోగం నుండి సస్పెండు చేయాలని శిఫారసు చేస్తూ ఉత్తరువు చేశారు.

(డి) గ్రామ మున్సబు రెవిన్యూ డివిజనల్ అధికారి ఉత్తరువుల చెల్లుబడిని సవాలు చేస్తూ పునర్ పరిశీలన నిమిత్తం ప్రభుత్వానికి ఒక అర్జీని దాఖలు చేశారు. ప్రభుత్వం 1969. ఆంధ్రప్రదేశ్ (ఆంధ్ర ప్రాంతపు) గ్రామాధికార్ల సర్వీసు నియమావళిలోని 75—ఎ నియమపు 2వ ఉపనియమం క్రింద తమకు లభ్యమైన అధికారాలను పునస్కరించుకొని సస్పెన్షను ఉత్తరువుల అమలును ఆపివేస్తూ ఉత్తరువు చేసింది పునఃపరిశీలన అర్జీపై తుది నిర్ణయం జరిపే లోగా యథాపూర్వస్థితి కొనసాగాలని ఆ ఉత్తరువులో చేర్చడమైనది.

(శ్రీ కె. సత్యనారాయణ :—ప్రభుత్వం ఆ గ్రామాధికారిని సస్పెండ్ చేయించిన మాట నిజమేనా ? ఆ పై విషయం విచారణ పూర్తి అయిందా ? ఆ విచారణ పూర్తి అయితే దాని ఫలితం యేమిటి ?

(శ్రీ ఇ. అయ్యపురెడ్డి :—విలేజి మునిసిఫ్, నాకు తెలిసినంతవరకు, రెవిన్యూ డివిజినల్ ఆఫీసరు ఇచ్చిన సస్పెన్షన్ ఉత్తరువును క్వాష్ చేస్తూ రివిజన్ పిటిషన్ ప్రభుత్వానికి పెట్టుకున్నారు, అది రద్దు చేశారు. 9-30

(శ్రీమతి జి. ధనసూర్యవతి :—ఎందుకు రద్దు చేశారు ?

Sri Shivrao Shetkar;—Sir, I am not pressing my Question No. 109.

(Opposition Members stood up to speak)

Mr. Deputy Speaker:—He has asked the question. Now something has been done, so he is satisfied.

Sri M. Venkaiah Naidu:—We would like to know what has been done.

Mr. Deputy Speaker:—Your names are not there.

Sri M. Venkaiah Naidu:—Need not be.

Sri Poola Subbaiah:—Point of Order. Sir,

Mr. Deputy Speaker:—There is no point of order during the question hour

(శ్రీ పూల సుబ్బయ్య:—అధ్యక్షా, ఎవడు ఉంటే క్వశ్చన్ ఎజెండాలో చేర్చబడిందో అది హౌస్ యొక్క పార్టిపర్టీ కాబట్టి మంత్రిగారు జవాబు ఇవ్వాలి. హౌసీలో అన్సర్ చేసే ముందు విత్‌డ్రా చేసుకొనేదానికి వీలు లేదు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:—పాయింటాఫ్ ఆర్డరు లేదు. There is no point of order during the question hour.

Sri Poola Subbaiah:—It has been a traditional matter. I am the last man to raise point of order. I very sparingly use it. In spite of it, I have to. ఎందుకంటే క్వశ్చన్ అసెంబ్లీలో వచ్చింది. ఆయన ముందుగా విత్‌డ్రా చేసివుంటే వుండేవాళ్ళము కాదు. ఆన్సర్ చేయాలి. జవాబు చదివే ముందు విత్‌డ్రా చేసుకొనేదానికి వీలు లేదు

Mr. Deputy Speaker:—The Member may not know hat it will come in todays agenda.

(శ్రీ పూల సుబ్బయ్య:—ఇది హౌస్ పార్టిపర్టీ. మంత్రిగారు సమాధానము చెప్పాలి. మంత్రిగారిని ఏమయినా సమాధానము యివ్వమనండి He cannot withdraw at this stage.

Mr. Deputy Speaker :—The rule position is : A member may, by notice given at any time before the meeting for which his question has been placed on the list, withdraw his question with the consent of the Speaker or postpone it to a later day to be specified in the notice and on such later day the question shall be placed on the list after all questions which have not been so postponed : provided that a postponed question shall not be placed on the list until two clear days have expired from the time when the notice of postponement has been received by the Secretary.

(శ్రీ సి.హెచ్. రాజేశ్వర రావు:—ఈ చిన్న విషయంలో మీరు రూల్స్ రెగ్యులేషన్స్ చూడవలసిన అవసరము లేదు. నిర్ధారణ చేయబడిన సాంప్రదాయమిది. It is the property of the House.

Sri E. Ayyapu Reddy :—So far as the Government is concerned the hon. Minister is ready to answer. We do not have any difficulty It is purely and simply a right of a member.

Mr. Deputy Speaker :—The Leaders of opposition are more legal-mind.

Sri Poola Subbaiah :—It is not the question of legal-mind; it is the right of the House.

Improvement of Inter-State Roads

109—

*8686- Q.—Sarvasri Siva Rao Shetkar, S. Lakhma Reddy and K. Narasimha Reddy:— Will the Minister for Roads and Buildings be pleased to state:

(a) whether it is a fact that the Andhra Pradesh Government recommended a list of Inter-State Roads during 1979-80 to the Government of India for sanction of grant for improvement of the roads;

(b) whether it is also a fact that the Government of India has Sanctioned a sum of Rs. 1.25 crores for the roads, in the same year in which the State Government recommended them;

(c) whether it is also a fact that Government of India released the amount also ;

(d) whether it is also a fact that because of redtapism inefficiency and unimaginable querries, the Department could not spend even single pie even after the lapse of more than one year;

(e) whether it is also a fact that the entire amount will lapse by the end of March 1982 ; and

(f) if so, the action taken by the Government to utilise the grant with out lapsing the amount ?

రోడ్లు భవనాల శాఖ మంత్రి (శ్రీ దివి కొండయ్య చౌదరి):—(ఎ) అవునండి.

(బి) కాదండి.

(సి) కేంద్ర ప్రభుత్వం క్రింది విధంగా సైశాలను విడుదల చేసింది :—

1979–80	రూ 45.00 లక్షలు
1980–81.	41.40 లక్షలు
1981–82.	రూ 50.00 లక్షలు

(డి) కాదండి.

(ఇ) కాదండి.

(ఎఫ్) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

(శ్రీ ఎం. వెంకయ్య నాయుడు :— 1978–79,80 సంవత్సరాలలో వచ్చిన డబ్బులో ఇప్పటివరకు ఎంత ఖర్చు చేశారు ? మిగిలిన మొత్తం ఎంత ?

(శ్రీ దివి కొండయ్య చౌదరి :—కేటాయించిన డబ్బుకంటే ఎక్కువ ఖర్చు చేయడం జరిగింది. (బెల్) 1979–80లో రు. 45 లక్షలు యివ్వగా 75 లక్షలు 1980–81లో 41.45 లక్షలకు గాను 64.18 లక్షలు, 1981–82లో 50 లక్షలకు గాను ఆగస్టువరకు 12.28 లక్షలు ఖర్చు చేశాము.

(శ్రీ పి. హెచ్. విఠల్ రెడ్డి :—ఆ రోడ్ల పేర్లేమి ? ఎక్కడనుండి, ఎవుడ ప్రారంభ మయినాయి?

(శ్రీ దివి కొండయ్య చౌదరి:— ఈపంచవర్ష ప్రణాళిక కోసము 8.70 కోట్ల రూపాయలు 8–9–81 నుండి వచ్చింది.

(శ్రీ పి. హెచ్. విఠల్ రెడ్డి :— తమరు ఖర్చుచేసింది చెబుతున్నారు. వేస అడిగింది అదికాదు, రోడ్డు ఎక్కడనుండి ప్రారంభమయింది. వివరాల చెప్పండి ?

(శ్రీ దివి కొండయ్య చౌదరి :—డబ్బు లాప్స్ అయిందా లేక ఖర్ పెట్టారా అని అడిగితే లాప్స్ కాలేదు, ఖర్చు ఎక్కువగా జరిగిందని చెప్పాను.

(శ్రీ పి. హెచ్. విఠల్ రెడ్డి :—ఆ రోడ్డు పేరేమి ? ఎక్కడనుండి ప్రారంభ మయింది ? రోడ్లులేకుండా ఖర్చు చేశారా ?

(శ్రీ దివి కొండయ్య చౌదరి :—రోడ్డు వివరాలు కావాలంటే చెబుతాను అది చాలా పెద్దదిగా వుంది.

(శ్రీ పి. జనార్ధన రెడ్డి :—రాష్ట్ర ప్రభుత్వము సిఫారసు చేసిన రోడ్లు ఏవి

(శ్రీ కె. గోవిందరావు :—రోడ్లు లేకుండా ఖర్చు అయిందా అని అడుగుతున్నారు. ?

(శ్రీ దివి కొండయ్య చౌదరి :—రోడ్డు లేకుండా ఖర్చు కాలేదు. రోడ్ మీదనే ఖర్చు చేశాము.

(శ్రీ పి. హెచ్. విఠల్ రెడ్డి :—రాష్ట్ర ప్రభుత్వ రహదారులను అంతర్జా యంగా సిఫారసు చేయబడినవి. ఆ రోడ్ల పేరేమి ? ఎక్కడ నుండి ప్రారంభిం బడినవి ? ఎంత ఖర్చు అయింది ?

Sri D. Kondaiah Chowdary:—Improvements to the road fro 0/0 to 20/9 on Asheerabad (A.P.) to Chincholi (in Karnataka) Road; Improvements to Narayanakahed to Digulwadi road (via) Chap Vasar Kangli; 3) Construction of high level bridge on Adilabad-Be Road across river Sathnala at Km. 1/6 (Adilabad Dist); 4) Improv ments to road from Bhadrachalam to Venkatapuram in (A.P.) connect Bhopalapatnam in (M.P.) road; 5) Construction of maj bridges on Venkatapuram on Bhopalapatnm Road): i) Constructi major bridges across Kongala Vagu; ii) Constructing major brid

across Chikupalli vagu; iii) Constructing major bridge across Krishnapuram vagu; iv) Constructing major brdige across Pavuralavagu; v) Constructing major bridge across Lettipittagundi 6) Construction of minor bridges on the Venkatapuram to Bhopalapatnam Road; 7) Improvements to Interstate Road from Bhainsa to Kubbir and thence to State Border to connect road leading to Nanded Road; and 8) Improvements to the road from Km. 0/0 to 16/0 of Narayankhed to Shantapur Road.

Providing Permanent Employment to the Villages Submerged under Srisailam Waters

110—

*8740 Q Sri M. Jayaramulu :—Will the Minister for Rehabilitation be pleased to state:

Whether there is any proposal to provide permanent employment to the people of the villages which will be submerged under Srisailam Water ?

(శ్రీ ఎ. వీరప్ప :—గవర్నమెంటు ఎంప్లాయీస్ భూములు పోయిన వాళ్ళకుగాను ఒక జి.ఓ. యిస్యూ చేయడం జరిగింది. పోస్టింగ్సులోని ఎల్.డి.సి.లకు సైపిస్టులకు సమానమైన పదవులలోనూ అంతకు క్రింది కేడరుకు చెందిన పదవులతోనూ నియామకాలు చేసేటపుడు నిర్వాసితులైనటువంటి వ్యక్తులకు లేదా వారి ఆశ్రితులకు యీ 17-11-1978 జి. ఓ. ప్రకారం ప్రాధాన్యత యివ్వాలని ఆ ఉత్తరువులో చేర్చడం జరిగింది. 9-40 a.m.

(శ్రీ పూల సుబ్బయ్య :—ఇపుడు రిహాబిలిటేషన్ చాలా నామకార్థంగా జరిగింది. జయరాములుగారు యిచ్చిన ప్రశ్నలో ఏమి ఉన్నదంటే శ్రీశైలం జలములతో మునిగిపోయే గ్రామాలలోని ప్రజలకు స్థిరమైన ఉపాధి కలుగ చేసే పరిశీలన ఏమైనా ఉన్నదా అని అడిగారు. దాదాపు 100 ఎకరాలు భూమిని ఖాళీ చేయించి అందులో ఉండేవారిని పంపించి వేశారు. ఇంటికి ఒక ఉద్యోగి అన్నదాని ప్రకారం సానుభూతితో చూసి ఖాళీ చేయించిన వారికి ఇంటికి ఒక్కరికైనా ఉద్యోగం లభించేట్లు చూస్తారా ?

(శ్రీ ఎ. వీరప్ప :—ఆధ్యక్షా, 17-1-1978 లో జి. ఓ. యిస్యూ చేయడం జరిగింది. అయితే పబ్లిక్ సర్వీసు కమీషన్ వారినే తీసుకోవలెననే సమస్య వస్తే మేము పబ్లిక్ సర్వీసు కమీషనుకు సంబంధం లేకుండా ఉండేందుకుగాను ఇనస్ట్రక్షన్స్ యిచ్చాము. ఎవరు అయితే డిసిస్డ్ ఎంప్లాయీస్‌కు వారి సర్వీసు వారు పోయినప్పుడు యిస్తున్నారో ఆ జి. ఓ. ప్రకారంగానే యీ శ్రీశైలంలోని భూములను ఖాళీ చేయించిన కుటుంబాలకు యివ్వాలని చెప్పాము. ఆ విధంగా పొవైడ్ చేయడం జరిగింది.

(ఇంటరప్షన్)

శ్రీ పూల సుబ్బయ్య :—మంత్రిగారు యిచ్చిన జి. ఓ. ను ప్రక్కన పెట్టి హ్యూమనసేరియన్ గ్రౌండ్సు మీద రివోకిచేట్ చేసే కుటుంబాలకు సంబంధించిన ఒక సభ్యునికి ఉద్యోగము కలిగించడానికి ప్రయత్నం చేస్తారా ? ఇపుడు మంత్రిగారు చెబుతున్నట్లు పబ్లిక్ సర్వీసు కమిషన్ వారు యిచ్చేది అవన్నీ కూడా ప్రక్కకు పెట్టి వీరికి యిస్తే బాగుంటుంది పబ్లిక్ సర్వీస్ కమిషన్ అంటే జరిగే పనికాదు.

శ్రీ ఎ. వీరప్ప :—నేను యిదివరకే చెప్పాను. పబ్లిక్ సర్వీసు కమిషన్ అవసరం లేకుండా డిసీజ్డ్ ఎంప్లాయీస్ పన్స్‌కు యిచ్చే విధంగా వీరికి కూడా యివ్వాలని చెప్పాము.

శ్రీ వి. సాంబిరెడ్డి — నాది ఒక పాయింటు ఆఫ్ ఆర్డర్. క్వచ్చన్ అవర్ లోపల పాయింటు ఆఫ్ ఆర్డర్ రైజ్ చేయడానికి వీలు ఉందా ?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—వీలు లేదు. కాని అది అమలు జరగడం లేదు.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :—ఇంతకముందు క్వచ్చన్ అవరులో పాయింటు ఆఫ్ ఆర్డర్ రైజ్ చేసినది 4, 5 సందర్భాలు ఉన్నాయి.

శ్రీ ఎన్. కైపాల్ రెడ్డి :—లీడర్ ఆఫ్ ది హౌస్ పాయింటు ఆఫ్ ఆర్డర్ రైజ్ చేసారు. అందువల్ల మాకు కూడా ఆ హక్కు ఉంది. రూల్సు కమిటీలో ఏమి చేసారో రూల్ పొజిషన్ చెబితే బాగుంటుంది.

powers exercised by them being within the limits prescribed and by following the procedures correctly."

What is the follow up action taken to unearth this well con:-cealed affairs behind this?

(శ్రీ ఎం వెంకయ్యనాయుడు:—నన్న చేతిలుపై పెట్టిన రిపోర్టు పై ఏమి చర్య తీసుకున్నారో చెప్పలేదు. It is a fit case to be referred to a House Committee. ప్రైమా ఫేసీ కేసు ఉందని ఎం. ఆర్. పాయిగారు కూడా చెప్పారు. దీనిని సమగ్రంగా పరిశీలించడానికి హౌస్ కమిటీ అవసరం. అందుకు ప్రభుత్వం అంగీకరించాలని కోరుతున్నాను. 12-00 noon

(శ్రీ నిపెంచ్. రాజేశ్వరరావు:—నేను ఈ రిపోర్టును డిటైల్డ్‌గా చదవక పోయినప్పటికి సమరీ చూచినా, గోఎంకరావు గారు ఇప్పుడు చెప్పింది గమనించినా, ఈ వ్యవహారం కరి ప్రమింగిన వెలగపండు మాదిరి ఉందని అర్థమవు తుంది. ఈ వ్యవహారాన్ని మరింత సమగ్రంగా పరిశీలించి ఇట్లా ఎందుకు జరిగిందో కారణాలు, ఇక ముందు జరుగకుండా జాగ్రత్తలు సూచించడానికి హౌస్ కమిటీ వేయడం అవసరం. అందుకు అంగీకరించాలని కోరుతున్నాను.

Sri G. Sundararamaiah:—Without stating what action is being taken on the Report, mere laying the Enquiry Report on the Table is of no use. Let there be a statement as to the action that is being aken on the Report.

రిపోర్టు చేరిన తరువాత ఏమి చర్యలు తీసుకున్నారో చెప్పాలని కోరు తున్నాను.

Sri G. V. Sudhakara Rao:—Sir, I may inform the House that on the basis of Mr. Pai's Report, the matter is entrusted to the A. C. B. for further investigation. Parallel to the A. C. B. investigation, a departmental investigation is also going on.

(Cheers)

So, I do not think there is any need for further discussion much less for a House Committee.

presentation of The Report of the Committee on Welfare of of Backward Classes:

Presentation of the fifth Report

Sri Jakkamsetti Venkateswera Rao, Chairman, Committee on Welfare of Backward Classes:

Sir, I beg to present a copy of the fifth Report* of the Committee on Welfare of Backward Classes (1981-82) on the implementation of rule of reservation for Backward Classes in services and admissions in private Educational Institutions and other Welfare measures for the uplift of Backward Classes etc.

*(One typed copy of the Report was kept on the Table of the Secretary)

Message from the Council

Mr. Deputy Speaker: In accordance with rule 147 of the rules of procedure and conduct of Business in the Andhra Pradesh Legislative Council, I transmit a copy of the Andhra Pradesh (Telangana Area) Money Lenders (Amendment) Bill, 1981 (L.A. Bill No. 32 of 1981) as passed and agreed to by the Legislative Council on the 18th November, 1981 without any amendment and signed by me.

Chairman Legislative Council.

Government Bills—

The Andhra Pradesh appropropriation (No. 3) Bill, 1981 (L.A. Bill No. 40 of 1981)

and

The Andhra Pradesh appropriation (No. 4) Bill, 1981 (L.A. Bill No. 41 of 1981)

The Minister for Finance (Sri K. Prabhaker Reddy): Sir, I beg to move:

That the Andhra Pradhsh Appropriation (No. 3) Bill, 1981 be taken into consideration.

"That the Andhra Pradesh Appropriation (No. 4) Bill, 1981 be taken into consideration.

Mr. Deputy Speaker:—Motions moved.

శ్రీ ఎం. ఓంకార్ :—అధ్యక్షా, సప్లిమెంటరీ గ్రాంట్లకు ఎక్సెస్ గ్రాంట్లకు ఎప్రాప్రియేషన్ బిల్లు తీసుకువచ్చారు. వీటి క్రింద రు. 146,89,95,976 లు అడుగుతున్నారు. మొదటి విషయం, ఏమిటంటే—ముఖ్యమంత్రిగారు కాన్సిలులో ఒక ప్రకటన చేసినట్లు తెలుస్తున్నది. కొత్త పన్నులు వేయబోతున్నామని ఆయన చెప్పినట్లు తెలుస్తున్నది. వేసే పన్నులు ధనికుల మీద వడాలే తప్ప పేద ప్రజలపై వడకూడదని మనవిచేస్తున్నాను. ఎక్సెస్ గ్రాంట్లు మంజూరు చేసే సందర్భంలో ఒక విషయం దృష్టిలో పెట్టుకోవాలి. మంజూరు అవుతున్న గ్రాంట్లు సక్రమంగా వినియోగం అవుతున్నాయా లేదా అనేది చూడాలి. మేజరు ఇరిగేషను క్రింద పలేరు రిజర్వాయరు పై సభలో సమర్పించిన నివేదిక అందులో జరిగిన కుంభ కోణం బహిర్గతం చేస్తున్నది. దానిని యాంటీకరప్షన్ బ్యూరోకు అప్పగించడం జరిగింది. ఇంకా అనేకమైన అవకతవకలు జరుగుతున్నాయి. శ్రీ పైలం రైట్

బ్యాక్ కెనాలుకు సంబంధించిన ఎప్రోచ్ కెనాలుకు సంబంధించిన కుంభకోణం చాలా పెద్దదిగా ఉంది. ఒరిజినల్ ఎస్టిమేటు రు 8,81,61,000 లు కాగా అవినీతికి పేరు పెడ్డ ఒక అధికారిని అక్కడ వేసారు. ఆయన ప్రత్యక్షం జరుగుతున్న మట్టి వార్డ్ రాక్ సాయిల్ అని పేరు పెట్టి రు. 7,50,08,510 లకు దానిని పెంచారు. అంటే 48 శాతం పెరిగింది అన్నమాట. ఒక రీచ్‌లో పెండరు రు. 87,55,067 లు కోట్ చేస్తే రివైజ్డ్ ఎస్టిమేట్సులో 77 లక్షలకు పెంచారు. ఈ ఎక్సెస్ డబ్బు అంతా గుత్తదారులకు లంచగొండి ఉద్యోగులకు పోతున్నది. దీనిని అరికట్టవలసి వుంది. శ్రీ లైం రైట్ బాంక్ కెనాలుకు సంబంధించిన ఎప్రోచ్ కెనాలు వివిధ రీచెస్‌లో జరుగుతున్న కుంభకోణం మీ దృష్టికి తెస్తున్నాను. విచారణ చేయించండి.

(శ్రీ సి. ఎస్, రెడ్డి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

మెత్తము కాలువ తవ్వకాలలో చాల పెద్ద భాగము రివైజ్డు ఎస్టిమేటు చేసి ఇప్పుడున్న దానికన్న 4.5 రెట్లు పెంచాలని చూస్తున్నారు. అది జరగకుండా 12-10p.m.
చూడాలని మనవిచేస్తున్నాను. ఫారెస్ట్ డిపార్టుమెంటు, పోయినసారి ఇక్కడ చెప్పాను. వరంగల్లు జిల్లా మహబూబ్‌నగర్ తాలూకాలో భూస్వాములు 6000 ఎకరాల ఫారెస్ట్ భూమిని ఆక్రమించుకొని చాల మందికి అమ్ముకొని పట్టాలు చేసుకొంటున్నారు, దానిని ఆపాలి. సీనియర్ రెవెన్యూ అధికారిని పంపి స్వాధీనం చేసుకోవాలని చెప్పాను. కాని ఈ రోజు వరకు ఆ పని చేయలేదు. గత 2 సంవత్సరాలలో వరంగల్లు జిల్లా సౌత్ డివిజన్‌లో చేకు కట్టెను దొంగ తనంగా కొట్టి రైలు, లారీలలో బహిరంగంగా ఎగుమతి చేస్తున్నారు. స్పెషల్ అథారిటీస్‌ని పంపించి ఇన్వెస్టిగేట్ చేయాలని మంత్రిగారికి, చీఫ్ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్‌కి కాన్ఫిడెన్షియల్ లెటర్ వ్రాస్తే ఎవరైతే దొంగతనంగా ఎగుమతి చేయిస్తున్నారో వారికే విచారణ నిమిత్తము పంపించారు. రకంగా వాస్తవం బయటకు రాకుండా చేశారు. ఇప్పుడు ఆర్థిక మంత్రిగారు ఫారెస్ట్ డిపార్టుమెంటు మీద గ్యాంటు ఆడుగుతున్నారు. నా నియోజకవర్గములో పాకాల అభయారణ్యంలో గవర్నమెంటు డబ్బు యిచ్చి పెంచుతున్న 200 ఎకరాల లోని 80 లక్షల విలువ చేసే చేకు కర్రిమి దొంగతనంగా కొట్టి మొన్నటి వరకు అమ్ముతున్నారు. ఈ రోజు వరకూ జరుగుతున్నది. ఎవరు విచారిస్తున్నారు ? ఎండోమెంట్స్ డిపార్టుమెంటు. ఈ శతాబ్ది పెద్ద కుంభకోణము ఆ అప్పన పల్లి దేవుని గుడిలో సిమెంటు బస్తాలు—చాల పెద్ద కుంభకోణము ఈ రోజుక పత్రికల ద్వారా బయట పడింది. ఎన్. రామస్వామి గుత్తాధిపతి అయినారు. సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వత్తాసుగా వుంటూ కుంభకోణము జరుగుతోంది. తిరుపతి దేవస్థానము కంటె మించిన ఆదాయం వస్తున్న దేవాలయం అంటున్నారు. సంవత్సరానికి 50 లక్షల వరకు వస్తుందంటున్నారు. ఆ గుడిలో దేవుడు వుండడు. అయినా బ్రహ్మాండంగా జరుగుతోంది. ఇప్పటివరకు ఆ దేవాలయం మీద వస్తున్న ఆదాయం ఎంత ? ఆది ప్రభుత్వానికి రాకుండా ఆయనే తినేస్తున్నారు. దానిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవచ్చు. చట్టం ప్రకారం

స్వాధీనం చేసుకోకుండా ఎవరు అడ్డువడుతున్నారు ఎవరో కారు కారకులు ! రాష్ట్రస్థాయిలో వున్న పాలక వర్గములో వున్న ముఖ్యా వారే అని బహిరంగంగా చెబుతున్నారు. మేము ఫలానా వారికి సంబంధము వున్న వ్యక్తులము అని చెబుతున్నారు. కేంద్ర మంత్రి పేరు తీసుకుంటున్నారు.. హుండీ ప్రొద్దున తీయరు. రాత్రి పూట తీస్తారు. కైంకర్యము చేయడం అనలు ఉద్దేశ్యము. డిపార్టు మెంటు అజమాయిషీ లేదు.ట్రస్టీ లేడు. శనివారం రోజున సగటున 1 లక్ష 40 వేలు ఆదాయం వస్తుంది. బుధవారం రోజున సగటున 40 వేలు ఆదాయం వుంటుంది. దానికి వస్తున్న ఆదాంపైన వివిధమైన అజమాయిషీ లేదు. దీనిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని కోరుతున్నాను, రామస్వామికి సంబంధించిన కొడుకులు, బంధువులు గుండాయిజమ్ జరపడం స్త్రీలపై అత్యాచారం జరపడం జరుగుతున్నది. ఒకప్పుడు శ్రీశైలం దేవాలయాన్ని పుష్పగిరి పీఠాధిపతికి అప్పగించాలని నిర్ణయిస్తే ఛాలెంజ్ చేసి వారికి పోకుండా ఎండోమెంటు డిపార్టుమెంటు క్రింద వుంచడం జరిగింది. శిక్షణ్ లేకుండా కోర్టు చేసినప్పటికి గవర్నమెంటు ఖచ్చితముగా వుంటే మనము తీసుకొనడానికి అవకాశం వుంటుంది. ఈ ఆదాయాన్ని ప్రజల అవసరాలకు వినియోగించడానికి అవకాశం వుంటుంది. ఈ పేపరు స్టేటుమెంటును మీద్వారా మంత్రిగారికి పంపిస్తున్నాను. పోలీసు డిపార్టుమెంటు విషయం మనవిచేశాను. జైలులో వున్నవారిని విడుదల చేయాలి. వారి డిమాండ్స్‌ని అంగీకరించాలి. సస్పెన్షన్స్‌ని విత్‌డ్రా చేసుకోవాలి ఇళ్లలో వుండేటట్లు చూడండి. ఎన్.జి.ఓ యూనియన్‌ని గుర్తించాలని చెప్పాను. వారికి సంబధించిన నోట్‌ని కూడ మంత్రిగారికి పంపిస్తున్నాను1 దానిని సంబంధించిన డిపార్టుమెంటుకు పంపించి చర్య తీసుకోవాలి. శాంతిభద్రతలు రాష్ట్రములో క్షీణించాయి, ప్రజల ధన, మాన, ప్రాణాలకు రక్షణ లేకుండా పోతున్నది. ఎవరో ప్రవేటు వ్యక్తులు చేసినది కాదు. పోలీసు వైఖరి ఎంత తీవ్రముగా వుందో సభ దృష్టికి తీసుకువస్తాము. జమీన్ జాప్రియ 14 సంవత్సరాల ఆమె శవం హుసేన్‌సాగర్‌లో దొరికిన సంగతి తెలుసు. నా బిడ్డ తప్పి పోయింది అని ఆమె తల్లి దరఖాస్తు పెట్టడానికి పోలీసు స్టేషనుకు పోయింది. ఒక దరఖాస్తు వ్రాసుకుపోతే ఈ కాగితము పనికి రాదు, ఇంకొక కాగితముమీద వ్రాసుకురా అన్నారు. ఇంకొక కాగితముమీద వ్రాసుకుపోతే పేరు సరిగా లేదు, మరల వ్రాసుకురా అంటే మరల వ్రాసుకుపోతే గుర్తులు లేవు అని ఇట్లా 6 సార్లు తిప్పుకొని 6 వపారి పెడితే చీకటి పడింది, లైటులేదు ఏ పోలీసు స్టేషనుకు తెలుపలేము, రేపు రావాల అన్నారు. హబీబ్‌నగర్ పోలీసు స్టేషనులో వున్న శావాయిగారు భేషన ఏనే. అయన ఆ పోలీసు స్టేషనులో సబ్ ఇనస్పెక్టరుగా వున్నారు. ఈ అమ్మాయిని రేప్ చేయడానికి ప్రయత్నించినపుడు అంగీకరించక పోతే కాల్చి చంపారు. ఫోటోలు ఉన్నాయి. అవి కూడ తమద్వారా పంపిస్తున్నాను. డోర్నకల్‌లో ఒక మేజరు వర్ణాంతర వివాహము చేసుకొంటే ఎఫ్.ఐ. వారిని యిబ్బంది పెడుతున్నారు. ఇది [illegible] జరుగుతోంది: ఇది ఎఫ్.ఐ.లెక్కా ? చిత్రహింసలు పెడుతున్నప్పటి, ఫోటోలు వున్నాయి.

వాటిని పంపిస్తున్నాను. గిరిజ అనే అమ్మాయి. ఆమె వ్యక్తిగత విషయాలతో నాకు సంబంధం లేదు. వృత్తితో సంబంధం లేదు? ఆమెను పోలీసులు ఈ మధ్య పట్టుకొని వారం రోజులుపోలీసు స్టేషనులో నుంచి చిత్రహింసలు పెట్టి విడిచిపెట్టారు, ఆమె మెదక్ జిల్లాకు చెందిన మనిషి. వరంగల్ జిల్లా డోర్నకల్ తాలూకా తొర్రూరు పోలీసు స్టేషను వెనుక 50 గజాల దూరంలో పడిచినవ్యక్తిని పోలీసు స్టేషనుకో అప్పగిస్తే అతనిని వదిలివేశారు. ఈ రోజువరకు పట్టుకొనలేదు. రాజేంద్రప్రసాద్ అనే వ్యక్తి మాజీ స్పెషల్ జడ్జి కొడుకు, వరంగల్లులో ఆయన పార్టనర్స్ ఆయనను చంపారు. తల్లి వివరాలు. ముసలామె. ఆమె అధికారుల దగ్గరకు తిరుగుతూవుంటే ఈ రోజువరకు వేరస్థులను పట్టుకొని విచారించిన దిక్కు లేదు. రాజకీయ కక్షలతో చేసే పనులు చెప్పాము. చౌటుప్పల్‌లో లారీ డ్రైవర్లను పోలీసులు కొడితే వారు రోడ్ని బ్లాక్ చేసినపుడు,ఎం.ఎల్.ఎ స్వరాజ్యంగారు ఆమె సోదరుడు. మాజీ యం ఎల్.ఎ.బి.ఎన్. రెడ్డిగారు కలుగచేసుకొన సమాధానపర్చారు. ఎస్.ఐ. పైన యాక్షన్ తీసుకొంటాను అని వాగ్దానం యిచ్చిన సి.ఐ. సంవత్సరం తరువాత అతనిపైన చర్య తీసుకోకపోగా స్వరాజ్యంగారిపైన బి. ఎన్. రెడ్డిగారిపైన తప్పుడు కేసులు బనాయించి కోర్టులో నడుపుతున్నారు. హుజూరునగర్ తాలూకా పెనుగోడు గ్రామంలో సి.పి.ఎం. వారిని అణచిపెట్టాలని అనలు వేరస్థులను ఏమీ నియ్యకుండా కల్లోలిత ప్రాంతముగా ప్రకటించారు. ప్రజలమీద వివక్షతమైన జరిమానా విధించి నష్టపరశాతనే రకంగా చూస్తున్నారు. వీటన్నింటికి మించి మరొక విషయం వుంది. వరంగల్లు జిల్లాలో పోలీసులు సృష్టించే దౌర్జన్యాల గురించి పిటిషనులు, ప్రైవేటు కంప్లయింట్లు అనుకుంటే అలా ఫిర్యాదులు ఇచ్చిన వారికి పట్టుకొని కొట్టడం జరుగుతుంది. కోర్టులో ఫిర్యాదులు వున్నప్పటికి పోలీసు అధికారులు కోర్టుకు హాజరుకారు. అటువంటి కేసులు మావద్ద ఎనిమిది వున్నాయి. 1979 నుండి ఈనాటి వరకు వారం వారం నోటీసులు పెడుతున్నా బాన్ బెయిల్ వారంట్స్ పెడుతున్నవారు హాజరు కారు. ప్రతి నోటీము ప్రకారం ఎస్. పి. పోయినా లెక్క చేయడం లేదు. రెగ్యులర్‌గా డ్యూటికి ఎట్టెండ్ అవుతారు. లంచాలు తీసుకుంటూనే వుంటారు కాని కోర్టుకు మాత్రం హాజరు కారు. అంజానాయక్, పంతోమ్‌నాయక్, చంద్రభానూరావు సబ్‌ఇన్స్‌పెక్టర్లు ఇలా వ్యవహరిస్తున్నారు. మా జిల్లా నాయకుడు జగన్నాధము 27-7-81 న కాంగ్రెసు ఐ వారు. వక్సలైట్సు చిత్రవధ చేశారు. నాము మాత్రంగా కేసు రిజిస్టరు చేసినా ఇంతవరకు ఎలాంటి చర్య తీసుకోలేదు. వాంతకులు కాంగ్రెస్ ఐ. నాయకుల ఇండ్లలో, భూస్వాముల ఇండ్లలో దాక్కుంటున్నారు. విచారణకు ఒక డి.ఎస్.పి. ని పెట్టారు. డి ఎస్.పి. ఎట్లాంటివాడంటే రాత్రులు రోడ్డుమీద నిలబడి వాహనాల్ లారీల వారివద్ద రూపాయి అడుకొన్నట్లు ఈయన లారీల వారి వద్దనుండి రూపాయి, రెండు రూపాయలు వసూలు చేసుకుంటున్న ములుగు డి ఎస్. పి. ఈయన. అటువంటి ఆయనను విచారణకు పెట్టారు. వరంగల్లు జిల్లాలో గత రెండు సంవత్సరాలుగా మా వుద్యమం మీదా, నా మీదా, మా పార్టీ కార్యకర్తలమీద జరుగుతున్న

దౌర్జన్యాలమీద ఎన్నో మెమొరండములు ఇచ్చాము. దానిపై విచారణ లేదు. వారిపై సుందరయ్యగారు ఒక పుస్తకం, నేను ఒక పుస్తకం వ్రాశాము. నేరస్తులను పట్టుకొని శిక్షించండి అని కోరాము. మా జిల్లాలో 40 మందిని చంపారు. 15 లక్షల ఆస్థిని కాజేశారు. 15 మంది స్త్రీలను చెరిచారు. 8 వేల మందిపై కేసులు పెట్టారు. మేము ఇవన్నీ తెలిసినా ఎలాంటి చర్య తీసుకోవడం లేదు. ఆ రికార్డులన్నీ తమకు అందచేస్తున్నాను. వారిపై విచారణ జరిపించాలని కోరుతున్నాను. ఇక ట్రిబ్యునల్స్ విషయం వుంది. 84 కేసులు వున్నవి. కోర్టు తీర్పులను గవర్నమెంటు వ్యతిరేకిస్తున్నది. ట్రిబ్యునల్ తీర్పుమీద అప్పీలు పెట్టండి. లేకపోతే ట్రిబ్యునల్స్‌ను తీసివేయండి. ఈ ఎడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్స్‌లో కేసులు నాలుగైదు సంవత్సరాలకు పైగా నడుస్తున్నాయి. వాటికి టైమ్ లిమిట్ పెట్టి వాటిలాగా పూర్తి చేయాలని చెప్పండి. వాటిపై అప్పీలుకు పై కోర్టుకు అవకాశం కల్పించండి. ఎడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ తీర్పు ఎలా వున్నా గవర్నమెంటు తన ఇష్టప్రకారం నిర్ణయం తీసుకోవడం అంటే ఉద్యోగులను అబ్బందిలో పెట్టటానికే అది పనికివస్తుందని మనవిచేస్తున్నాను. మొత్తం మీద ఈనాడు రాష్ట్రంలోని శాంతి భద్రతల పరిస్థితి చాలా గా శిక్షించండి. స్త్రీలకు, బలహీన వర్గాలకు రక్షణలేదు. సామాన్య ప్రజల ధన, మాన, ప్రాణాలకు రక్షణలేదు. ఈ రోజు పత్రికలో చూశాము. హుసేన్ సాగర్‌లో స్త్రీ శవం దొరికిందని, చెరచి మురికి కాల్వలలో పడేస్తున్నారు. అన్ని డిపార్టుమెంటులలో లంచగొండితనము విపరీతంగా పెరిగిపోతున్నది. ఫారెస్టు సంపదను తమ ఇష్టం వచ్చినట్లు వాడుకుంటున్నారు. ప్రభుత్వం వీటినన్నిటిని శాపల చేసి ప్రజలకు న్యాయం కలుగచేయాలని కోరుతూ వాటికి సంబంధించిన కాగితాలన్నిటిని ఆర్థికశాఖా మంత్రిగారికి అందచేస్తున్నాను. వాటిని మీరు ఆయా శాఖల మంత్రులకు పంపి తగిన చర్యలు తీసుకొనేటట్లుగా ప్రయత్నించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. వెంకటేశ్వరరావు:—అధ్యక్షా, మంత్రిగారు ప్రవేశపెట్టిన ఎప్రోప్రియేషన్ బిల్లును బలపరుస్తూ కొన్ని విషయాలను వారి దృష్టికి తీసుకురాదలచుకున్నాను. ముఖ్యంగా నా నియోజక వర్గానికి సంబంధించిన విషయాలను వారి దృష్టికి తీసుకురాదలచుకున్నాను. ఈ సంవత్సరం వివిధ ప్రాంతాలలో ప్రకృతి అనుగ్రహించిన కారణంగా పరిస్థితి ఆశాజనకంగా వున్నాయి. కాని దురదృష్టవశాత్తు మహబూబ్‌నగర్ జిల్లా కొల్లాపూర్ తాలూకా నా స్వంత నియోజక వర్గం. అక్కడ ఈ సంవత్సరం ప్రకృతి కటాక్షించని కారణంచేత తీవ్రమైన దుర్భిక్ష పరిస్థితులు ఏర్పడ్డాయి. కాటక పరిస్థితులు ఏర్పడడం ఇది వరుసగా మూడవ సంవత్సరం. అందువల్ల మా ప్రాంత ప్రజలు భీకరమైన, భయానకమైన పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. ఈ పరిస్థితుల గురించి నేను ఈ ఎసంబ్లి సమావేశాలకు కొద్ది రోజులు ముందే పత్రికా ముఖంగా తెలుపు కోవడం జరిగింది.

రాష్ట్ర ముఖ్యమంత్రి గారికి ప్రత్యేకంగా వినతి పత్రం కూడా సమర్పించుకున్నాను. జిల్లా యంత్రాంగం నిర్వహిస్తున్నటువంటి అధికారవర్గాలు కూడా యీ పరిస్థితులను గురించి చాలా వివరంగా రిపోర్టు కూడా రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చారు. ఆ రిపోర్టు ద్వారా ఎంత తీవ్రమైనటువంటి పరిస్థితిని మేము అనుభవిస్తున్నామో తెలియ జేయడం జరిగింది. ఈ అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న తొలిరోజుల్లో, నేను లేని సమయంలో మిత్రులు కామ్రేడ్ పూల సుబ్బయ్య గారు ఒక సావధాన తీర్మానం తీసుకురావడం, దానిమీద రెవిన్యూ శాఖ మంత్రిగారు ఒక స్టేటుమెంటు కూడ చదవడం జరిగింది. వారు ఇచ్చినటువంటి స్టేటుమెంటు ద్వారా కొల్లాపూర్ తాలూకాలో కాటక పరిస్థితులు ఏర్పడినాయి అని చెప్పకుండా చెరువుల్లో, బావుల్లో నీరు లేదని పునాస పైరులు జొన్న వగైరా బాగానే వుందని కందిచేను మోళాలు లోతువరకు పెరిగిందని, వారు పూనుకున్నటువంటి స్టేటుమెంటును చదివారు.

వాస్తవం చెప్పాలంటే మొత్తం పునాస పైరులు 20 వేల ఎకరాలలో జొన్న చేను మొత్తం దోమదాడివల్ల విత్తనం కూడా యింటికి రాకుండా సంపూర్ణంగా సంహరించబడిందని మీ దృష్టికి తెస్తున్నాను. 15వేల ఎకరాలలో వేరుసెనగ వేస్తే మోళ్ళానికి మొత్తం విత్తనం కూడా యింటికి రాకుండా పోయింది అయినా పైరులు మెరుగా వున్నాయని ఆ రిపోర్టు అందిస్తే భాధ్యతగల మంత్రి గారు గానీ ఫ్లోర్ మీద చదివితే మా బోటి వారికి అక్కడ పరిజలకు ప్రాతినిధ్యం వహిస్తున్న మా బోటి వారికి బాధాకరంగా వుంటుంది. వాస్తవంగా సెక్రటరీ, రెవిన్యూ కమీషనరు క్రింద పని చేస్తున్నటువంటి ఐ.ఎ.ఎస్. కేడరుగల సెక్రటరీ మా ప్రాంత పరిస్థితులను తిలకించి వచ్చారు. వారు వచ్చి చూచినపుడు గ్రామల్లోని రైతులు వారి బాధలు, గాధలు చెప్పకుంటూ వారికి రిప్రజెంటేషన్లు యిచ్చారు. ఈ నాటికి రిమిషన్ ప్రకటించలేదు. పరిస్థితి నానాటికి దిగజారి పోతుందని మనవి చేస్తున్నాను. కాటక పరిస్థితులు ఏర్పడి భయంకరమైనటువంటి వాతావరణం సృష్టించబడిన తరువాత పరిజలు తిరుగుబాటు చేసే ధోరణి అవలంభిస్తున్న దశలో భాధ్యతగల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే, ఉపేక్ష చేస్తే దాని దుష్పలితాలు అధికారములో ఉన్నపార్టీపై, ఆ పార్టీ ప్రతినిధిని అయిన నా పైన పడుతాయి. నేను అనుభవించవలసి వస్తుంది. ప్రభుత్వం వారు స్టేటుమెంటు చదివినప్పుడు పరిస్థితి అధ్వాన్నంగానే ఉంది. సర్వేసర్వత్రా వ్యాపించి ఉన్నటువంటి ఫెనామెలెస్ కాదు గాబట్టి కేవలం ఒక ఏరియాకు పరిమితం అయినందువల్ల దానికి ప్రత్యేక పదుపాయాలు ప్రత్యేక నిధులు కేటాయించే అవసరం లేదనే భావం వెల్లడి చేశారు. అది దురదృష్టకరము.

అంటే ప్రకృతి వక్రించి మా పైన కటాక్షించవప్పుడు మిగతావారు సుఖాలు అనుభవిస్తున్న దశలో మేము కాటక విశాచపు విషకోరలలో యిరుక్కునిపోతే మీరు గమనించి సహిస్తారా? అది ఉంతవ్యం కాదని మనవి చేస్తున్నాను. ఈవిషయములో మమ్ములను అన్యాక్రాంతులుగా చేసే వైకరిని అవలంభించకూడదు. ఈ తరుణములో ఒక ప్రత్యేకమైనటువంటి బెల్టులో ప్రకృతి వైపరీత్యం యీ విధంగా వున్నప్పుడు ప్రత్యేకంగా సహాయ కార్యక్రమాలు చేపట్టి మమ్ములను ఆదుకోవలసిన బాధ్యత ఎంతైనా వుందని దీనాతి దీనంగా వున్న మమ్ములను దీనబంధువులుగా రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోడానికి ముందుకు రావాలని కోరుతున్నాను.

మీరు ఇచ్చినటువంటి స్టేటుమెంటు మూలంగా రిలీఫ్ మెజర్సు తీసుకోడానికి సిద్ధంగా వున్నట్లు తెలుపలేదు. ఐ.ఆర్.డి.పి. నుండి అదనంగా నిధులు కేటాయిస్తే కేటాయించవచ్చు. కాని స్పెషల్ నిధులు యివ్వకపోవడం వల్లనా అభ్యంతరాన్ని తెలుపుతున్నాను. రాష్ట్ర పరిభుత్వానికి యీ అవకాశాన్ని పురస్కరించుకొని మరొకసారి విజ్ఞప్తి చేస్తున్నాను. కొల్లూరు తాలూకా ప్రత్యేకమైనటువంటి పరిస్థితులలో భయంకరమైనటువంటి పరిస్థితులలో యీనాడు వుండి ప్రాంతములో వుండే జనం ఆకలి యాత్రలు చేసే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. కార్మికులు కర్షకులు పని పాటలు లేక వలస పోయే పరిస్థితి వచ్చింది. ముఖ్య మంత్రిగారు అయినవారి ప్రతినిధి యెవరైనా ఆ పాంతాన్ని సందర్శించి చూడండి. ప్రతి గ్రామములోను స్మశాన శాంతిని అనుభవిస్తున్నారు. ఈ దుర్భరమైనటువ టి దుస్థితి గురించి తమకు తెలియజేయడానికి, యీ సభ దృష్టికి తీసుకురావడానికి గౌరవనీయ స్పీకరుగారి ద్వారా ప్రభుత్వానికి తెలుపడానికి ఆ ప్రాంతములో వున్న పరిస్థితులను చిత్రీకరిస్తూ కొన్ని ఫిక్చర్సు తీయించాను. ఆ ఫిక్చర్సును మీకు సమర్పించుకొంటున్నాను. ఈ సందర్భములో ప్రభుత్వం గారిపిటీ ఆఫ్ ది సిట్యుయేషనును, సీరియస్‌నెస్ ఆఫ్ ది సిట్యుయేషనును ఆ ప్రాంత పరిస్థితులను తుణ్ణంగా పరిశీలించి సానుభూతితో మాకు సహాయం చేయాలని కోరుతున్నాను. మాకు తాగునీటి సమస్య ఎక్కువ భయంకరంగా వుంది. ఈనాడు పల్లెలకు పని పాటలులేవు పల్లెస్తుతం అమలులో వున్న పనులకు గాను గణ జనాభాకు అదనంగా రెండు కోట్లు స్పెషలు రిలీఫ్ నిధులు కేటాయించాలని, యీ ప్రపోజిషనును ఎమోంటు నుండి రెండు కోట్లు యిప్పించాలని సవినయంగా కోరుతూ యీ ఫోటోస్‌ను దయచేసి కన్‌సర్వ్డ్ మినిస్టరు గారికి పంపించాలని కోర్టు సెలవు తీసుకొంటున్నాను.

(శ్రీ పూల సుబ్బయ్య :— అధ్యక్షా, ఈ ఎప్రోపి్రియేషను బిల్లుద్వారా 12-40 p.m.
1,99,10,700 రూపాయలు ప్రభుత్వం వివిధ పద్దులపైన ఖర్చు పెట్టడానికి
మోదం కోరింది. ఇప్పుడే కొల్లాపూరు శాసనసభ్యులు శ్రీ వెంకటేశ్వరరావు
చెప్పారు, కొల్లాపూరులో చాలా త్వరమైన కరువు. వీటి కొరత పీర్చడి ఉందని
చెప్పారు. వారు ప్రభుత్వ పక్ష సభ్యులు కూడా. ప్రతిపక్ష సభ్యులు, ప్రభుత్వ
పక్ష సభ్యులు కరువు గురించి చెబితే మంత్రిగారు దానికి విరుద్ధంగా ప్రకటించడం
సోచనీయం. ఫైనాన్స్ మినిస్టరుగారు గ్రావిటి ఆఫ్ ది సిట్యుయేషనును అర్థం
చేసుకొని వెంటనే వారికి రిలీఫ్ మెజర్సు అందజేయాలని కోరుతున్నాను. 4
సంవత్సరాలనుంచి ఎమ్. బి. బి ఎస్. డాక్టర్ల నెలతము జరుగుతూ ఉన్నది.
కానుమంతుని తోకకు అయినా హద్దు ఉన్నది కాని ఆ నెలతనుకు హద్దు లేదు,
ఇంతవరకు ఇచ్చిన హద్దిష్టమైన రూల్సు ఎయారుచేసి వీరిని నెలక్టు చేయడమనేది జరుగ
లేదు. ఈనాడు గ్రామాలలో 600 డాక్టర్సు పోస్టుల ఖాళీలు ఉన్నాయి. ఇక
ఆరోగ్య పరిస్థితులు ఎలాగుంటాయో ఆలోచించండి. వెంటనే ఈ ఖాళీలు భర్తీ
చేస్తున్నాము, రాష్ట్రంలో ఆరోగ్య పరిస్థితులు మెరుగు పరుస్తాము అని ఎప్రోపి్రి
యేషను బిల్లులో కనబరిచారా? లేకపోతే దీని విషయంలో వెంటనే తగు శ్రద్ధ
తీసుకోవాలని మనవి చేస్తున్నాను. రీజనల్ బోర్డులకు ఎక్కడా డబ్బు కేటాయింపు
లేదు. డబ్బు లేకపోతే వాటిని రద్దు చేయండి, లేకపోతే డబ్బు ఇచ్చి వాటిని
కొనసాగించండని అన్నాము. వారు డబ్బు లేదని అన్నారు. డబ్బు లేకపోతే
వాటిని రద్దు చేయండి. మనకు 84 కార్పొరేషన్సు ఉన్నాయి. వాటిలో
ఉన్నటువంటి స్టాఫ్‌కే సరిపోతున్నది కాని అక్కడ ప్రజల కార్యక్రమం కొన
సాగించడానికి డబ్బు ఎక్కడుందని అడుగుతున్నాను? ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొ
రేషనుకు ఏమైనా డబ్బు కేటాయించారా? అది ఈనాడు అభివృద్ధి చెందుతున్నది
ఉన్నటువంటి నష్టాలను భర్తీ చేసుకొని అది ముందుకు పోతున్నది. మేము
పబ్లిక్ అండర్ టేకింగ్స్ కమిటీలో మెంబర్సుగా ఉండి అది చూశాము. దానికి
ఒక కోటి రూపాయలు అయినా ఈక్విటీ షేరు క్రింద ఇవ్వండని చెబితే దానికి
మచ్చుకైనా కనబడలేదు. వెంటనే ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషనుకు మీరు
కేటాయింపులు చేయండి. ఫుడ్ ఫర్ వర్క్ క్రింద అతుల రూపాయల కార్య
క్రమం జరిగింది. అది బయిలలో ఉంది. ఆ విషయం ప్రతి శాసన సభ్యునికి,
మంత్రికి తెలుసు. ఆ వర్కును చేసినవారు డబ్బు అడుగుతూ ఉంటే అక్కడున్నటు
వంటి బి.డి.ఓ.లు డబ్బు లేదని అంటున్నారు. వర్కును చేసినవారు ఇబ్బందులలో
ఉన్నారు.

Sri K. Prabhakara Reddy ;— We have released 1/4th of the amount out of 1.5 crores to be paid to various units.

(శ్రీ పూల సుబ్బయ్య: మిగిలినది కూడా వెంటనే రిలీజు చేయండి. ఎంప్లాయిమెంటు గ్యారంటీ స్కీములు తీసుకుంటామని అన్నారు ఒక్కొక్క
నియోజక వర్గంలో 8 గ్రామాల పేర్లు చెప్పమన్నారు. అక్కడ కార్డులు

తయారు చేయమని అన్నారు. దానికి కేటాయింపులు లేకపోతే ఏ విధంగా ఈ కార్యక్రమం కొనసాగుతుంది.

Sri K. Prabhakar Reddy :—We have already released the amount and the Collectors are giving the amounts. Ofcourse it is not spent, because the lean season is ahead. They will spend from March.

శ్రీ పూల సుబ్బయ్య :—8 గ్రామాల పేర్లు ఇవ్వండని సంవత్సరం క్రింపట అడిగారు. ఆ 8 గ్రామాల పేర్లు ఇచ్చాము. వాటికి ఇంతవరకు 10 వేల రూపాయలు మాత్రమే కేటాయింపు చేసారు. దానితో ఆ కార్యక్రమం ఏ విధంగా కొనసాగించగలరు? దానిని కొనసాగించడానికి డబ్బు లేదని బిడిటలు అంటున్నారు. కాబట్టి వెంటనే వాటిని కేటాయింపులు చేయాలని మనవి చేస్తున్నాను. వాటికి కంటిన్యువస్‌గా గండ్లు ఇవ్వండి. మన రాష్ట్రంలోని వర్కు చార్జిడు ఉద్యోగులు 16, 17 తేదీలలో అందోళన కార్యక్రమం చేబట్టారు. ప్రభుత్వం వారి ఎడల సానుభూతి చూపడం లేదు. వారికి 0 సంవత్సరాల సర్వీసు అయితే కాని రెగ్యులరైజు చేయడం లేదు. వారు ఎన్నో ప్రాజక్టులలో పనిచేస్తున్నారు. సంపద సృష్టించే ప్రాజక్టులలో వారు పని చేస్తున్నారు. కాని వారి పరిస్థితి దీనాతిదీనంగా ఉంది. అందుచేత 8 సంవత్సరాలు సర్వీసు చేసిన వారిని రెగ్యులరైజు చేయండి. తమిళనాడులో వర్కు ఛార్జిడు ఉద్యోగులు అనే వారు లేకు డా అందరిని రెగ్యులరైజు చేసారు. ఇక్కడ కూడా 8 సంవత్సరాలు ఎన్ ఎమ్ఆర్‌గా పనిచేస్తే వారిని రెగ్యులరైజు చేయాలి. ఉదయం విజయవాడలోని కీతంపేటలో ఉన్న వర్కు షాప్‌లో 800 మంది ఉద్యోగులు ఉంటే వారిలో 871 మందిని పర్మనెంటు చేసామని మంత్రిగారు అన్నారు. మిగిలిన వారి పరిస్థితి ఏమి కావాలి. ఈ 94 కోట్ల చిల్లరలో ప్రాజక్టులలో పనిచేసే వారికి ఖర్చు పెట్టేది చాలా తక్కువ. ఇది చాలా అన్యాయం. వర్కు ఛార్జిడు కార్మికులకు మీరు వెంటనే వేతనాలు కలుగజేయండి. వారికి హౌసు రెంటు ఇవ్వడం లేదు. వారికి ఆ జీవో వర్తించడం లేదు. వారిని కట్టుబానిసలుగా చూడవద్దని మనవి చేస్తున్నాను. ఈ విషయాలన్నింటిని ప్రభుత్వం దృష్టిలో ఉంచుకొని ఈ ఎప్రాప్రియేషను బిల్లులో పాస్ చేసిన మొత్తాన్ని సకాలంగా అన్ని వర్గాలకు కేటాయించాలని మనవి చేస్తున్నాను. మనం ఇక్కడ పాస్ చేస్తున్నాము. ఈ పాస్ చేసినటువంటి డబ్బు సకాలంలో ఆయా డిపార్టుమెంట్సుకు పోవడం లేదు. ఆఖరి నిముషములో ఇవ్వడంవల్ల హడావిడిగా ఖర్చు చేస్తున్నారు దానివల్ల దుబారా ఖర్చు జరుగుతున్నది. దానివల్ల అది రాష్ట్రానికి ఉపయోగ పడడం లేదు, ప్రజలకు ఉపయోగ పడడం లేదు ఏ డబ్బు అయితే మా ద్వారా ఆమోదానికి పెడుతున్నారో ఆ డబ్బును వెంటనే రిలీజు చేయాలి. ఉపాధి పెన్న నుదారులకు ఇంతవరకు డబ్బు పోలేదు ఆ కార్యక్రమానికి విధులు సక్రమంగా ఇవ్వడం లేదు. వాటికి కూడా విధులు కలుగజేయాలని మనవి చేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎమ్. జయరాములు :—అధ్యక్షా, ఈ సప్లిమెంటరీ అప్రోప్రియేషన్ బిల్లును నేను సమర్థిస్తున్నాను శ్రీశైలం ప్రాజెక్టుకు క్రింద 98 గ్రామాలు మునిగి పోయాయి. అక్కడనుంచి వారిని బలవంతంగా బైటకు వెళ్ళగొట్టారు. వారికి ఏమి సహాయం కలుగజేసారు? వారి పొలాలు మునిగి బైటకు వస్తేవారికి జీవనాధారం ఏమి ఉంటుంది? వారు ఏమి పనులు చేసుకుంటారు? వారికి పునరావాసం. ఎందుకు కలుగజేయడం లేదు. వ్యవసాయ కూలీలు పనులు లేక అల్లాడి పోతున్నారు వారికి అటవీ భూమి 5 ఎకరాలు ఇస్తే పని అయినా చేసుకుంటారు. అటువంటి సౌకర్యం ప్రభుత్వం కలుగజేయాలని మనవి చేస్తున్నాను. ఆ విధంగా చేస్తే వారు జీవితకడానికి అవకాశం కల్పించినట్లు అవుతుంది. వారు గ్రామాలు వదిలి వెళ్ళారు. పూరి గుడిశలలో ఉన్నారు. పూరి పాకలు 12-50 p.m వేసుకుందాము అంటే కమ్మలు లేవు. ఐ.సి.ఎస్.లకు ఎస్.సి.లకు ఇచ్చినట్లుగా వీరికి అందరికి భూములు మునిగి పోయిన వారందరికి వెయ్యి రూపాయాలు ఇవ్వాలని మనవి చేస్తున్నాను. అర ఎకరం ఉందని, ఆదాయం ఉందని ఇవ్వము అంటున్నారు అట్లా రాబడి నిబంధన పెట్టకుండా అందరికి వెయ్యి రూపాయలు ఇవ్వాలని కోరుతున్నాను. వారందరికి మంచినీళ్ళు లేవు. ప్రభుత్వము ఏమీ ఏర్పాటు చేయలేదు. మనం ఒక రోజు కుళాయి బందు అయితే ఎంతో బాధ పడతాము. మరి వారికి మంచినీళ్లు ఇవ్వాలనే ఆలోచన ప్రభుత్వానికి ఉండవద్దా? మరి వారు ఏ నీళ్ళు త్రాగి జీవితకుతారు? వారికి రోడ్లు వేయించి ఎలక్ట్రిసిటీ సౌకర్యం కూడా కల్పించాలి. పాఠశాల భవనాలు కూడా ఏర్పాటు చేయాలి. వారికి పాత గ్రామాలలో ఏ యే సౌకర్యాలు ఉండేవో అవి అన్ని వెంటనే కల్పించాలని మనవి చేస్తున్నాను. వారికి ఈ క్రొత్త గ్రామాలలో దేవాలయాలు కూడా ఏర్పాటు చేయాలి.

ఇక ఎక్సయిజు విషయంలో చాల గోలగా ఉంది. పల్లెలలో. చిన్న చిన్న గ్రామాలు గ్రూపుగా వేరుగావుండేవి ఇది వరకు. ఇప్పుడు షాలూకాలై పోగా ఉంది. దీని వల్ల అక్కడ ఉండే చిన్న చిన్న వారికి పనిలేకుండా పోయింది. లైసెన్సు లేని గ్రామాలలో కూడా దుకాణాలు పెట్టి అమ్ముతున్నారు. అది న్యాయం కాదు. గీత పారిశ్రామిక సంఘాలు, గీత పారిశ్రామిక సంఘాలు అనబడడంలేదు. మధ్యదళారీలు వాటిని కొనుక్కుని 60 పైసలు ఉండే సీసాను 1.20 కి అమ్ముతున్నారు. కాబట్టి ఈ అమ్ముకునే పద్ధతి రద్దు చేయాలి. తరువాత ఎక్కడ లైసెన్సు ఉందో అక్కడనే అమ్ముకునేట్లు చూడాలి. దీనిపై ప్రభుత్వం చర్య తీసుకోవాలని మనవి చేస్తూ శలవు తీసుకుంటున్నాను.

డా. వి. శివరామకృష్ణారావు:— అధ్యక్షా, గౌరవనీయులు ఆర్థికశాఖా మాత్యులు ప్రవేశపెట్టిన సప్లిమెంటరీ అప్రోప్రియేషన్ బిల్లుని బలపరుస్తూ కొన్ని ముఖ్యమైన విషయాలు సభా దృష్టికి మీ ద్వారా తీసుకువస్తాను. ముఖ్యమంత్రి శ్రీ అంజయ్య గారు వారు ముఖ్యమంత్రి అయిన ఈ సంవత్సరకాలంలో వారు ఎన్నోమంచి కార్యక్రమాలు చేపట్టి నిర్వహించారు.

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి:— మీరు ఇట్లా మారిపోతే ఎట్లా...

(ఇంటరప్షన్)

డా. వి. శివరామకృష్ణారావు:— ప్రభుత్వంవారు చేసిన కార్యక్రమాలను గురించి వారు చేసిన మంచి పనులను గురించి చెబుతుంటే ఇట్లా చేస్తే ఎట్లా? వారు సంవత్సర కాలంలోనే ఎన్నో వాగ్దానాలు చేసారు. చేసినవి మాటికి మూరు పాళ్ళు నిలుపుకోవడం కూడా జరిగింది. ఎన్నో వాగ్దానాలు నెరవేర్చారు. ముఖ్యంగా పూర్ మాట్టింగు ప్రోగ్రాము, కాంప్రహెన్సివ్ ఎడ్యుకేషన్ బిల్లు, లోకాయుక్త బిల్లు ఇటువంటివి చేయడం జరిగింది. ఎన్నో వివాదాలకు గురి అయిన కృష్ణావాటర్ విషయంలో కూడా అందరిని సమావేశ పరచి నిన్ననే ఒక నిర్ణయం తీసుకున్నారు. రాయలసీమకు తెలంగాణాకు కూడా నీరు ఇవ్వడానికి నిర్ణయం జరిగింది. ఈ సభాముఖంగా నేను ఈ ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. కేవలం తప్పులు చెప్పడమే కాదు. చేసిన మంచి పనులు కూడా చెప్పాలి. ప్రతిపక్షంవారు కూడా ఒకసారి ప్రభుత్వం వారు చేసినవి చెబితే బాగుంటుంది. చేసినప్పుడు వాటిని ఎవరైనా మెచ్చుకోవచ్చు. ఇంకా ప్రభుత్వం చేయవలసిన పనులుకూడా చాల ఎక్కువ ఉన్నాయి. కాదు అనడంలేదు. ఒక సంవత్సర కాలం అంటే చాల తక్కువ. ఎన్నో కార్యక్రమాలు చేయడం ఎన్నో కోట్ల రూపాయలు ఖర్చు పెట్టడం జరిగింది. రాయలసీమ తెలంగాణా ప్రాంతాలకు ఇంకా కావలసినన్ని నిధులు చేకూరలేదు. మొత్తం 6, 8 కోట్లు ఇరిగేషను బడ్జెట్ ఉంటే రాయలసీమకు చాల స్వల్పంగా ఇవ్వడం కళ్లనీళ్ళు తుడవడం జరుగుతూ ఉంది. వెనుకబడిన ప్రాంతాలకు ఇంకా ఇరిగేషన్ కొరకు నిధులు ఇవ్వాలని మనవి చేస్తున్నాను.

1-00 p. m. ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ గురించి చెప్పవలసి ఉంది. మనము రెండు మూడు పర్యాయాలు రేట్స్ పెంచడం జరిగింది. ఇంకా నష్టాలు వస్తున్నాయని పర్మియాణికుల మీద మరల రేట్లు పెంచే ప్రమాదం ఉందని అనుకుంటున్నాము. అటువంటి ప్రమాదం వస్తే చాలా భయంకరమైన పరిస్థితులు ఏర్పడతాయి. దీనికి కారణం ప్రభుత్వం బలహీనత అని ప్రజలు గుర్తిస్తున్నారు. ప్రజలలో ఆ విధమైన అభిప్రాయంరాకుండా ఆరేట్లు పెంచకుండా ఉండాలని మనవి చేస్తున్నాను. ఇంకొక విషయం యేమిటంటే యిదివరకు మంత్రులు యేవయితే బస్సు స్టేండ్‌ను నిర్మించడానికి శంకుస్థాపన చేసినారో వాటికి డబ్బు లేదని నిర్మించకుండా విలిపివేసినారు. వాటికి ప్రభుత్వం నుంచి సబ్సిడీ అయినా తీసుకొని పూర్తి చేయాలని కోరుతున్నాను. హెల్త్ డిపార్టుమెంటుకు ఒక సూచన చేయదలచుకున్నాను. బేక్‌వర్డ్ యేరియాలతో కంట్రిబ్యూషన్ ఇస్తేనేకాని ఎల్. ఎఫ్. డిస్పెన్సరీ ప్రొవెన్స్‌లైజేషన్ కావని ఒక చట్టం తీసుకొని రావడం జరిగింది అది చాలా అన్యాయం. రాయలసీమ, తెలంగాణా ప్రాంతాలలో యెన్నో బేక్‌వర్డ్ యేరియాస్ ఉన్నాయి. అక్కడ 50 పర్సంటు డబ్బులు కంట్రిబ్యూషన్ చేయడానికి వీలులేని ప్రాంతాలు కూడా కొన్ని ఉన్నాయి. అందువల్ల అక్కడ

ఆ కంట్రిబ్యూషన్‌ను వెంటనే రద్దుచేసి నామినల్‌గా కొంత డబ్బు డొనేషన్ రూపకంగా యిస్తే చాలునని అది కూడా యివ్వలేని పరిస్థితిలో ఉంచే ప్రభుత్వం వారి ఎల్.ఎఫ్. డిస్పెన్సరీస్ యేవైతే ఉన్నాయో వాటిని అన్నిటిని ప్రొవిన్షలైజ్ చేయాలని కోరుతున్నాను. ఆర్థిక మంత్రిగారు ఫుడ్ ఫర్ వర్క్ ప్రోగ్రాం క్రింద ఒక కోటి రూపాయలు యిచ్చినామని చెప్పినారు. కాని యీ స్కీము క్రింద మొత్తం రాష్ట్రం మీద దాదాపు 10, 15 కోట్ల రూపాయలు దాకా మూడు సంవత్సరములనుంచి చెల్లించవలసి ఉంది. మేము మా నియోజక వర్గాలకు వెళ్ళినప్పుడు వారు ఫుడ్ ఫర్ వర్క్ ప్రోగ్రాం క్రింద తమకు రావలసిన డబ్బు వస్తుందా? లేదా? అని ఆందోళన చెందుతూ అడుగుతున్నారు. అందువల్ల మీరు యీ ఒక కోటి రూపాయలు యిస్తే ఒకరికి యిచ్చి యింకొకరికి యివ్వలేని పరిస్థితి వచ్చి చాలా విషమపరిస్థితులు సంభవిస్తాయి. కనుక వారికి మొత్తం ఎంత ఇవ్వవలసి ఉందో, అంతా యివ్వాలని కోరుతున్నాను. ముఖ్యంగా కృష్ణానదీ జలాల గురించి తీసుకున్న నిర్ణయంవైన రూ. 10 లక్షలు, 20 లక్షలు కేటాయింపులు కాకుండా దాదాపు 200. 800 కోట్ల రూపాయలతో స్టార్ట్ చేసి సి.డబ్లు సి. పర్మిషన్ తీసుకొని రాయలసీమ, తెలంగాణా ప్రాంతానికి తొందరగా నీటిసరఫరా అయ్యేటట్లు చేసి ఆ బీదప్రజానీకాన్ని ఆదుకోవాలని కోరుతూ వెలువు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్. చంద్రమౌళి:—దాదాపు 95 కోట్ల రూపాయలు శాంక్షన్ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నప్పటికీ అవి సరియైన విధంగా అమలు జరుగుతాయా అనే భయాందోళన ఉంది. ఎందుచేతనంటే ఇదివరకు జరిగేవి చూస్తూ ఉంటే చాలా అవినీతికరంగా జరుగుతున్నాయి. ముఖ్యంగా మెడికల్ సర్వీసెస్ విషయం చూస్తే ఇంతవరకు జరుగుతున్నటువంటి పరిస్థితి చూస్తూ ఉంటే ప్రతిఒకరికి వయాసైన మందు అయినా దొరుకుతోందా అనే అనుమానం ఉంది. అందువల్ల బీదప్రజలకు సేల్స్‌టేక్స్, లేకుండా తక్కువ ధరలకు మందులు సప్లయిచేయాలి. ఇటీవల చేనేత పారిశ్రామికులకు రిబేటు తీసివేశారు. ప్రయిమరీ సొసైటీలు 5 లక్షలు రూపాయలు బిజినెస్ చేయాలంటున్నారు. కనీసం 8 లక్షల రూపాయలు బిజినెస్ చేసే పరిస్థితిలో లేని ప్రయిమరీ సొసైటీలు ఉన్నాయి. ఇటువంటి పరిస్థితులలో వాటికి మీరు వేయబోయే భారం కనీసం చేనేత పరిశ్రమల మీద, వ్యవసాయ కూలీల మీద పడకుండా చూడాలి. అంతేకాకుండా ముఖ్యమంత్రిగారు మన రాష్ట్రానికి 25 లక్షల రూపాయలతో ఒక హెలికాప్టర్‌ను కొనివించినారు. దాని మెయిన్‌టెనెన్సుకు, పైలట్‌కు ఎంత ఖర్చు అవుతుంది? ఇన్ని లక్షల రూపాయలు దుర్వినియోగం చేయడమేనా? అన్నది ఆలోచించాలి. అంతేకాదు పోలీసు డిపార్టుమెంటు వ్యవహారం చూస్తూ ఉంటే లా అండ్ ఆర్డరు గురించి డిస్కస్ చేసినాము ఎక్కడ చూసినా లా అండ్ ఆర్డరు లేకపోవడానికి కారణం కానిస్టేబుల్స్ సంఖ్య తక్కువగా ఉండడం, అనేక రకాల అక్రమాలు జరిగితే వాటిని అరికట్టకపోవడం. ముఖ్యంగా నల్గొండ జిల్లాలో గార్లె వెంకటేశ్వరరావు గారు సర్పంచ్‌గా ఎన్నిక అయితే ఆయన గ్రామానికి పోవడానికి అవకాశం లేని

పరిస్థితి కనపడుతోంది. అట్లాగే కొల్లు వెంకట్రామయ్యనర్సయ్య అయన భార్య ఆదిలక్ష్మి అనే యిద్దరిని 11—9—81 న వేణుగోపాలపురం నల్గొండ జిల్లా కోదాడులో హత్యచేస్తే దానిమీద ఇంతవరకు కూడా సరియైన చర్యతీసుకోలేదు. అట్లాగే గ్రామాలలో అనేక రకాల ఎట్రాసిటీస్ జరుగుతున్నాయి. పోలీసు వైపు నుంచి కూడా జరుగుతున్నాయి. పోలీసులకు దుండగులకు సంబంధం ఉందనేది ప్రజలలో వ్యాపించి ఉంది. ముఖ్యంగా హవుసింగ్ కార్పొరేషన్ గురించి చెప్పారు. కొన్ని గ్రామాలలో ఇళ్ళు కట్టిస్తే అవి లీక్ అవుతున్నాయి. వారికి ఏ విధంగాను ఉపయోగపడడం లేదు. ముఖ్యంగా ఓడరేవులో 280 యిళ్ళు కట్టిస్తే అవి కారిపోతున్నాయి. 5 కోట్ల రూపాయలతో ఏర్పాటు అయిన సంగం డెయిరీ కార్పొరేషన్ ఒకటి ఉంది. రైతులకు సహాయకారిగా ఉన్న ఈ సంగం డైయిరీ కార్పొరేషన్‌కు చైర్మన్‌గా ఉన్న ఆయన ఆ 5 కోట్ల రూపాయలు స్వాహా చేసి ఆయన చైర్మన్ పదవి కాలం అయిపోయినప్పటికీ తానే చైర్మన్ అని చెప్పుకుంటూ ఆ కార్పొరేషన్ కారు, ఫండ్స్ అనుభవిస్తూ ముఖ్యంగా కోఆపరేటివ్ సొసైటీ ఎన్నికలలో ఆయన పదవిని దుర్వినియోగం చేసుకోవడం జరుగుతోంది. అదే విధంగా టూరిజం గురించి చెప్పాలంటే దీనికి ఓడరేవు చాలా ముఖ్యమైన కేంద్రం. సెంట్రల్ గవర్నమెంట్ దానిని డెవలప్ చేసి టూరిస్టు కేంద్రంగా ఏర్పాటు చేయడానికి ముందుకు వస్తే అప్పుడో పి.వి. నర్సింహ్మారావుగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు దీనిని టూరిస్టు కేంద్రంగా యేర్పాటు చేస్తామని ఎస్యూరెన్స్ యిచ్చి దీనికి యే విధమైన సౌకర్యాలు లేకుండా ఉన్నాయి. ఫిషరిస్ కార్పొరేషన్ వారు ముఖ్యంగా ఓడరేవులలో ఒక బిస్ ఫ్యాక్టరిని నిర్మించడం జరిగింది. దానికి 1979 లో పూనాది వేస్తే యింతవరకు కూడా అది పూర్తి కాలేదు. ఆక్కడ షెట్కీమియర్స్‌కు నెలకు రూ. 50,000 జీతం యివ్వడం జరుగుతోంది. కాని దానికి కావలసి వచ్చిన యే చిన్న సామాను అయినా నెలల తరబడి నప్లయి కాకుండా అన్యాయం జరుగుతోంది. అట్లాగే పోరంబోకు లేండ్స్ విషయం తీసుకుంటే కొంతమంది కౌడిస్ కౌడింతో వాటిని 400, 500 గజాలు హవుస్ సైట్స్ తయారుచేసి యితరులకు అమ్ముకొని లాభపడడం జరుగుతోందని మనవి చేస్తున్నాను.

(శ్రీ పి. జనార్థనరెడ్డి :—100 కోట్ల రూపాయలు మన ఆర్థిక మంత్రి గారి చేతిలో పెడుతున్నాము. ఈ 100 కోట్ల బీద ప్రజలకు చాలా తక్కువ. నేను మనవి చేసేదేమిటంటే యీ బడ్జెట్టులో దాదాపు 60, 65 పర్సంటు మేజర్ యిరిగేషన్‌కు పోతుంది. ఈ మేజరు యిరిగేషన్ డిపార్టుమెంటు యెట్లా నడుస్తున్నదో 10,20 సంవత్సరముల నుంచి చూస్తున్నాము. ఆ డిపార్టుమెంటులో ఉన్న రాతకరప్షన్ యింక యెక్కడా లేదు నిన్న మొన్నటి విషయాలు జరుగుతున్నవి చూస్తే అవి నిర్మాణం చేస్తున్నవి కూలిపోతున్నాయి. అటువంటివి జరుగకుండా ఉండాలంటే యీ డిపార్టుమెంటుకు విజిలెన్సు సెల్ పెట్టి ఆ డబ్బు దుర్వినియోగం జరగకుండా చూడాలని, ఈ సెల్‌ను యిరిగేషన్ మినిస్టరు గారు వేయకపోయినా

ఫైనాన్స్ డిపార్టుమెంటు డబ్బు యిస్తున్నది కనుక ఆ డిపార్టుమెంటు దీనికి ఒక సెల్‌ను వేసి ప్రజల డబ్బు దుర్వినియోగం కాకుండా చూడాలని కోరుతున్నాను. తెలంగాణాలో మేజరు ప్రాజక్టు అయిన పోచంపాడు ప్రాజక్టుకు యెప్పుడో 10 సంవత్సరముల క్రిందట పండిత జవహర్‌లాల్ నెహ్రూ గారు వూనాది వేస్తే ఆది యిప్పటికి పూర్తి కాలేదు. ఎపుడు వస్తుందో కమ్మకము లేదు. వరంగల్‌కు ఎపుడు నీళ్లు వస్తాయో తెలియదు. 1-10 p.m.

(శ్రీ) కె. వర్ధాకర రెడ్డి :—ఉగాదికి వస్తుంది.

(శ్రీ) పి. జనార్ధన రెడ్డి :—ప్రాజెక్టు క్రింద 16 లక్షల ఎకరాలకు నీరు కావాలని అంటే 5 లక్షలకు మాత్రమే మీరు ఇస్తున్నారు. ఇంకా 11 లక్షలకు వెకండ్ ఫేజ్‌లో నీరు నల్గొండ దుర్భిక్ష ప్రాంతానికి వచ్చేటట్లు చేస్తే మీకు మంచి పేరు వస్తుంది 60 పర్సెంట్ ఆక్కడ మేజర్ ఇరిగేషన్ క్రింద పాగవుతూ వుంది. పరిశ్రమలకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారు. దీని గతి కూడా ఎట్లా వుందంటే In the case of 13 companies with a paid up capital with 6744 lakhs the accumulated loss up to 1980 amounted to 8596 akhs. మీరు 18 కంపెనీలలో 6,744 లక్షలు పెట్టుబడి పెడితే అక్యుములేటెడ్ లాస్ 8,596 రూపాయలు వుంది. ఇక చెప్పండి. ఆర్థిక శాఖా మాత్యులు ఎంత మంచిగా అజమాయిషీ చేస్తున్నారో తెలుస్తుంది. మేజరు ఇరిగేషన్ పరిస్థితి అట్లా వుంది., మేజరు పరిశ్రమ పరిస్థితి ఇట్లా వుంది. ఉదాహరణకు పంగరేణి చూస్తే 8311 పెయిడప్ కాపిటల్ అయితే అక్యుములేటెడ్ లాస్ 3821 వుంది. అందుచేత మీకు ఎందుకు మంజూరు యివ్వాలని అడుగుతున్నాను. ఆంధ్రప్రదేశ్ కన్‌స్ట్రక్షన్ కార్పొరేషన్ చూస్తే 600 పెట్టుబడి పెడితే 848 లాస్ వచ్చింది ఎందుకు మీకు డబ్బు మంజూరు చేయాలి ? ప్రజల ధనం ఎందుకు దుర్వినియోగం చేయాలి ? ప్రజలు ఎందుకు టాక్సెస్ రూపములో వే చేయాలి ? ఏ.పి. స్టీల్ లిమిటెట్ 150 పెట్టుబడి పెడితే 474 లాస్ వచ్చింది? ఆఫీసర్లను ఎందుకు పోషిస్తున్నారు ? డబ్బు దుబారా అవుతున్నది. ఏ. పి స్కూటర్స్‌కు 12 లక్షలు ఖర్చు పెడితే 118 లక్షలు లాస్ వుంది. హైదరాబాదు కెమికల్స్ ఇది నాలా టిపికల్‌గా వుంది. 25 లక్షలు ఖర్చు పెడతే 124 లక్షలు లాస్. కాంగ్రెసు (ఐ) సభ్యులను నోట్ చేసుకొమ్మని చెబుతున్నాను. ఇలాంటప్పుడు ఎందుకు మాస్టేజ్ చేస్తారో అర్థము కాకుండా వుంది. చేతకాకపోతే దిగిపోండి. లేదా మూసివేసేదానికి ఫైనాన్స్ మినిష్టరు గారికి అజమాయిషీ అయినా వుండాలి అదీ ఇదీ లేకపోతే ఎందుకు ? 120 కార్పొరేషన్స్‌ను క్రియేట్ చేశారు. కార్పొరేషన్స్ చైర్మన్‌కు కారు, ఒక ఇల్లు యిచ్చారు. వాని క్రింద సంవత్సరము 10 లక్షలు ఖర్చవుతున్నది 120 కార్పొరేషన్స్ అయితే 10 కోట్లు దాకా పోతుంది. వట్టి ఎస్టాబ్లిష్‌మెంట్ పోషే కార్పొరేషన్స్ నడుస్తాయా ! కార్పొరేషన్‌లో లక్ష రూపాయలు కూడా పెట్టుబడి లేదు. కూర్చోడానికి కుర్చీలు లేవు. ఆఫీసర్లు లేరు, ఫోన్స్

లేవు. వట్టి వదవులను పోషించడానికి, కార్లు, ఆఫీసర్లను పోషించడానికి, పెట్టుబడి లేని 120 కార్పొరేషన్స్ దుబారా కాదా? అని ఫయినాన్స్ మినిష్టరుగారిని అడుగుతున్నాను. డబ్బు మీకు ఎందుకు యివ్వాలని కోరుతున్నాను కరీంనగర్ జిల్లా వుంది. సింగరేణి కాలరీస్ ద్వారా మాకు కోల్ సైట్ కోటి 50 లక్షలు రావలసి వుంది. ప్రయత్నం చేయగా చేయగా 50 లక్షలు యిచ్చారు. యింకా కోటి యివ్వాలి. ప్రతి గ్రామం వెళ్ళితే 'జనతా పార్టీ హయాములో మాకు ఈ రోడ్డు అయింది, అక్కడ బడి పెట్టారు, వుడ్ ఫర్ వర్క్ వుండేది' అని అంటున్నారు. ఇదే మా జనతా పార్టీ గెలవడానికి కారణం. ఇప్పుడు వుడ్ ఫర్ వర్క్ తీసి దాన్ని ఇపుడు ఎన్. ఆర్. ఇ. పి. అన్నారు. సెంట్రల్ గైడ్ లైన్స్ ప్రమిటంచే ఎన్. ఆర్. ఇ. పి. లో ఎం. ఎల్. ఏ. లను అడిగి కార్యక్రమాలను తీసుకోవాలని అన్నారు. కాని మంత్రివర్యులు ఈ స్టేట్ లో కొత్త గైడ్ లైన్స్ పెట్టారు. ఆఫీసర్సు ద్వారా, యింకో కమిటీ ద్వారా కార్యక్రమాలను జరపాలని అన్నారు. అందువల్ల కార్యక్రమాలలో సూపర్ విజన్ లేక సరిగ్గా జరగడం లేదు. సెంట్రల్ గైడ్ లైన్స్ తు.చ. తప్పక ఎన్.ఆర్.ఇ.పి. లో పాటించాలని కోరుతున్నాను.

శ్రీ బి. మచ్చేందర్ రావు :—అధ్యక్షా, ఈ అపాప్రియేషన్ బిల్లును నేను సమర్థిస్తూ కొన్ని సూచనలు చేస్తున్నాను. ఈ ప్రభుత్వము ముఖ్యంగా ఈ నాడు పంచాయతీ ఎలెక్షన్స్, మునిసిపల్ ఎలెక్షన్స్ దాదాపు 18 కోట్లు ఖర్చు చేసి జరిపించింది. ఏకగ్రీవంగా వచ్చిన పంచాయతీలకు లక్ష రూపాయలు యిస్తామని ప్రభుత్వము హామీ కూడా యిచ్చింది ఇందుకు డబ్బు కూడా కేటాయించారు? యు.డి.ఎ. కు కోటి రూపాయలు అడిషనల్ గ్రాంటు యిచ్చారు. అదే విధంగా మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్‌కు, డెవలపమెంటుకి, రోడ్లు వెడల్పు చేయటకుగాని, ఇంకా వేరే ఇతర పద్దుల క్రింద 4 కోట్లు ప్రభుత్వము కేటాయించింది ఎస్. సి. పిల్లల స్కాలర్ షిప్స్‌కుగాను అడిషనల్ అమౌంట్ శాంక్షన్ చేశారు ఇందుకు దాదాపు కోటి రూపాయలు కేటాయించారు. ఎన్.ఆర్.ఇ.పి. ప్రోగ్రాము క్రింద 40 కోట్లు కేటాయింపు జరిగింది. ఓల్డేజి పెన్షన్ స్కీము పద్ధతిలో నడవడానికి సోషల్ వెల్ ఫేర్ డిపార్టుమెంట్ డబ్బు కేటాయించింది. ఓల్డేజి పెన్షన్‌ను పెంచాలని మంత్రిగారు హామీ కూడా యిచ్చారు. కొన్ని డిపార్టుమెంట్స్‌లో నక్రమ పద్ధతిలో పద్దులు కేటాయించరని కొందరు అన్నారు. దాని విషయంలో ఆర్థిక శాఖా మాత్యులు ఏ డబ్బు ఏ విధంగా కేటాయించాలి అనేది సకర్మ పద్ధతిలో చూచి చేయాలని మనవి చేస్తున్నాను. రంగారెడ్డి జిల్లాలో గాని, వేరే జిల్లాలో వేరే పంచాయితీల్లోగాని ఉద్యోగస్తులను నక్రమ పద్ధతిలో అప్పాయింట్ చేయాలని కోరుతున్నాను. రంగారెడ్డి జిల్లాలో మల్కాజ్‌గిరి నా ఏరియాలో 25,895 జనాభా వుంది. అక్కడ త్రాగడానికి మంచి నీళ్ళు లేవు. డబ్బు కేటాయించాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. అక్కడ ఒక ఆసుపత్రి కూడా లేదు. ఆసుపత్రికి కూడా డబ్బు కేటాయించాలని కోరుతున్నాను. మనకు సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ పెట్టిన్ స్కీము వుంది.

పాతనగరములో ముస్లీములు 65 పర్సెంట్ వున్నారు. వారి విరుద్యోగ నిర్మూలన నిమడానికి డబ్బు కేటాయించి సక్రమ పద్ధతిలో సెట్విన్ సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ స్కీము నడవడానికి డబ్బు కేటాయించాలని మంత్రిగారిని కోరుతూ ఈ అవకాశ మిచ్చినందులకు తమకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకొంటున్నాను.

(శ్రీ ఎం. వెంకయ్యనాయుడు:— అధ్యక్షా, ఇపుడు సప్లిమెంటరి గ్రాంట్స్ పేరుతో రు. 90 కోట్లు పైచిలుకు డబ్బుకావాలని ఆర్థికశాఖా మంత్రి గారు సభ ముందు వచ్చారు. ఒక విచిత్రమైన పని ఏమంటే 1975–76 లో మేము ఎవరిని అడగకుండా ఖర్చు చేశాము. దాన్ని కూడా రెగ్యులరైజ్ చేయకుండా మేము ఇల్లీగల్ గా ఖర్చు పెట్టామని అన్నారు. దీని సంగతి ఇట్లా వున్నప్పుడు ఎందుకు అదనంగా గ్రాంట్ చేయాలని అడుగుతున్నాము? ఆంధ్రప్రదేశ్ లో పరిపాలన వుందా? ఈ పరిపాలనకు డబ్బు అవసరమా? ఒక సారి ఆర్థిక శాఖా మంత్రిగారిని రాష్ట్ర పరిస్థితిని పరిశీలించుకోవాలని కోరుతున్నాను. మంత్రులు, ముఖ్యమంత్రి, అదే విధంగా కార్పొరేషన్స్ చైర్మన్లు, పార్లమెంటరీ సెక్రెటరీలు వీళ్ళంకా ఈ నాడు అసంతృప్తితో వున్నారు. వారికి నిద్రపట్టలేదు. వారికి ఏదో ఒకటి రావాలని, అది వస్తే, దాని తరువాత యింకా పై పదవికి పోవాలని ఈ విధంగా అందరిలోనూ అసంతృప్తి అనేది ఆవరించి వుంది. ముఖ్యమంత్రిగారు మనకొక ఆదర్శాన్ని ఏర్పాటు చేశారు. ఏమిటంటే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రి పదవి లేకపోయినా పరిపాలన సాగించ వచ్చునని వారు బాగా ఆచరణలో చూపించారు. ముఖ్యమంత్రిగారు అసెంబ్లీకి రావలసిన అవసరము లేదు. ప్రశ్నలకు సమాధానాలు చెప్పవలసిన కవసరము లేదు. ఇపుడు వస్తున్నారు లెండి. ఫయిళ్ళు చూసి, దానిపై నోట్ చేయవలసిన అవసరము లేదు. పోర్టు ఫోలియోల విషయము చూస్తే అసెంబ్లీలో సమాధానాలు యివ్వడానికి ఒక మంత్రి, డిపార్టుమెంట్స్‌లో ఫయిల్స్ డిస్పోజ్ చేయడానికి యింకో మంత్రికి పని హాండోవర్ చేశారు. ఫయిల్ చదవవల్కార లేదు. డిస్పోజ్ చేయవలసిన అవసరము లేదు. ప్రాయనవసరము లేని ముఖ్యమంత్రిగారు ఏమి పని చేస్తున్నారో నాకు అర్థము కావడము లేదు. ఈ పదవిని రద్దు చేసి, ఇంకా ఉన్నతమైన పదవికి పంపిస్తే బాగుంటుందని నేను అనుకొంటున్నాను. రీజినల్ డెవలప్‌మెంట్ కమిటీలు ఒకటి రాయలసీమకు, రెండవది తెలంగాణాకు, మూడవది ఆంధ్ర రీజిన్‌కు అభివృద్ధి బోర్డులున్నాయి.

Sri K. Prabhakar Reddy:—Under Supplementary Budget only such items as are coverd by it are discussed. The hon. member going beyond that is not relevant,

(శ్రీ ఎం. వెంకయ్య నాయుడు:—జనరల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్టుమెంట్ వుంది. దానిలో మీరు గ్రాంట్ కూడా పెట్టారు. చూడండి. Nothing is irrelevant.

Sri S, Jaipal Reddy:— Under the discussion on Appropriation Bill, anything under the sun can be discussed.

Sri M Venkaiah Naidu :— Take these Regional Committees. They are a sheer waste because they have no duties to perform and they have no money to spend and no allotment is coming from the centre ఈ మూడు రీజినల్ కమిటీలలో డబ్బు లేదు కాబట్టి దానికి సంబంధించిన చైర్
1-20 p.m. మెన్స్‌ను కంటిన్యూ చేయడం మియర్ వేస్టు అని నా అభిప్రాయం. ఎందుకంటే సెంటర్ నుంచి యీ కమిటీలకు గాను ఎలాటుమెంటు ఏమీ రావడంలేదు. అందు వల్ల యీ కమిటీల చైర్ మెన్స్‌కు ముఖ్యమంత్రిగారు అసంతృప్తి కలుగకుండా చేయాలంటే ఆ మూడు రీజినల్ కమిటీలను తీసివేస్తేనే మంచిది. అంతేకాకుండా యీ చైర్ మెన్స్‌కు యిస్తున్న కారులు, డ్రైవర్స్, ఫ్యూన్స్ అంతా కూడా వేస్టుకాకుండా ఉంటుంది. మీరు రైతులకు బోనస్ యివ్వమని అడిగితే డబ్బు లేదు అంటున్నారు, మరొక ప్రక్క డబ్బు లేకుండా రీజినల్ కమిటీస్‌ను ఎందుకు కంటిన్యూ చేస్తున్నారు? దీనికి ముఖ్యమంత్రిగారు సూటిగా సమాధానం చెప్పాలి. తరువాత యీ మూడు కమిటీల చైర్ మెన్స్‌కు చైర్ మెన్ షిప్ ఉంది కాని వారి చైర్ పేరు ఉంది కాని డబ్బులేదు. అట్లాగే పార్లమెంటరీ సెక్రటరీస్ యిస్తుడు మనకు శిగురు ఉన్నారు. అసలు వారు పార్లమెంటు సెక్రటరీలుగా ఉన్నారో లేదో యీ సభ్యులకు తెలియదు. బహుశా ఆ పార్లమెంటరీ సెక్రటరీస్ కూడా మరిచిపోయి ఉంటారు. వారికి ఏమైనా ట్రేయినింగు యిచ్చినారా? అట్లాగే మంత్రుల విషయంలో కూడా ఎంతమంది మంత్రులు సెక్రటేరియట్‌లో కూర్చుంటున్నారు? వారు అసెంబ్లికి కూడా ఇన్ టైము రావడంలేదు కదా? నేను చెప్పేది ఎమిటంటే సెక్రటేరియట్‌కు సగం మంది మంత్రులు కూడా వారి పనులు చూసుకునేందుకు రావడంలేదు. ఇకపోతే మంత్రులు ఇక్కడఅసెంబ్లీలో బిజినెస్ ఉన్నా లేకపోయినా రావడంఅనేది జరగాలి కదా? కాని అట్ల జరగడంలేదు. ఉదాహరణకు మన మంత్రి హోమ్ గారి ముఖారవిందం యిటీవల రోజులలో ఎట్లాగ ఉందో మాకు తెలియడంలేదు. అట్లాగే యీ కార్పొరేషన్ చైర్ మెన్ విషయంలో కూడా జరుగుతున్నది. నిన్న నన్ను ఉమెన్స్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్ మెన్ కలిసారు. పాపం ఆవిడ మహిళ. ఏదో పోస్టు యిచ్చి ఆవిడను గౌరవించారు. అట్లాగే ఒక కారు యిచ్చారు కాని కారు నడపడానికి డ్రయివర్‌ను యివ్వలేదు. ఆమె కంప్లెయింట్ ఏమిటంటే కారు యిచ్చారు కాని డ్రయివర్ యివ్వలేదని. ఈ విషయం సెక్రటేరియట్‌లో ఆఫీసర్సును అడిగితే పోస్టు శాంక్షన్ చేస్తూనూ, కారు యివ్వాలని జి.ఓ.లు యిచ్చారు కాని కారుకు డ్రెయివర్ యివ్వాలని అంటే జి.ఓ. లేదంటున్నారట. మేము ఏమి చేసేది అని ఆఫీసర్సు అంటున్నారు. ఈ వయసులో ఆ వుమెన్ వెల్ ఫేర్ ఫయినాన్స్ కార్పొరేషన్ చైర్మన్ కారు నడపగలరా? ఇందాకా జయపాల్ రెడ్డిగారు అడిగినట్లు అది ఎకానమీ దృష్టిలోపెట్టుకొని చేసినారా? అదే అయితే మీరు కార్పొరేషన్స్ మీద చైర్ మెన్స్ మీద ఖర్చు పెడుతున్నదంతా కూడా మియర్ వేస్ట్. తరువాత ఈ మంత్రులమీద ఖర్చు అజమాయిషీ ఏమీలేదు. ఒక్కక్క మంత్రిపై టి. ఏ. బిల్లు కొరకు 40 వేలు ఖర్చు అయినది. ఈ విషయంలో ముఖ్యమంత్రిగారు విచారణ జరిపించాలని కోరుతున్నాను. ఇది ఒక వ్యక్తిని ఉద్దేశించి చేసిన విమర్శకాదు. ఇపుడు ఆంధ్ర రాష్ట్రంలో 45 మంది

మంత్రులు ఎందుకు ? ఇపుడు స్వాతంత్రం వచ్చి 34 సంవత్సరాలు అయినా ఒక స్కూలు బిల్డింగు లేదు. గ్రామాలలో హాస్పటల్స్ లేవు. గాంధీ మహాత్ముడు ఈ గ్రామాలలో విద్యుత్ ప్రాధాన్యం యివ్వాలన్నారు. కాని ఆ గ్రామాలలో పాఠశాలకు బిల్డింగులు లేక స్కూల్సులో పగలు సూర్యుడు, రాత్రిళ్ళు చంద్రుడు కనపడుతున్నారు. అక్కడ స్కూల్సు చెట్టుక్రింద నడుపుకుంటున్నారు. విద్యా శాఖా మంత్రిగారిని ఈ విషయం ఆడిగితే మేము ఏమి చేయమంటారు, పాఠశాలలో చదువు చెప్పేందుకు తెలుగు పండితులు 2842 మంది కావాలి అంటారు ఇక తెలుగు పండితులు కావాలని ఆడిగితే ఉపాధ్యాయులు రెండు వేలమంది కావాలి డబ్బు లేదు అంటారు. ఈ పాఠశాలల కొరకు రెండు కోట్ల రూపాయలు యిస్తే యివన్ని జరుగుతాయంటారు. ఆర్థిక మంత్రిగారిని ఆడిగితే ఫయినాన్షియల్ ప్రిన్సిపిల్స్ అంటారు. అట్లాగే రోడ్లు వేయించండి అని ఆడిగితే దివి కొండయ్యచౌదరిగారు నిధులు లేవంటారు. వారికి నిధులు లేవు, వారు చేసే విధులూ లేవు. ఇపుడు విద్యకు సంబంధించి విద్యా మంత్రిగారు మొన్న పంగారెడ్డిలో ఒక డిగ్రీ కళాశాల ఓపెన్ చేశారు. విద్యా మంత్రిగారు చాలా తెలివైనవారు. ఆయన ఎసెంబ్లీలో ప్రశ్నలకు చాలా తెలివిగా సమాధానం యిస్తారని ప్రతీతి. అటువంటి ఆయన 8 మందితో ఒక మహిళా కళాశాలకు సంగారెడ్డిలో ఎందుకు ప్రారంభించారు ? ఆ 8 మంది మహిళలు ఆ కళాశాలలో అష్టదిగ్గజాల మాదిరిగా ఉండాలనా ? గ్రామాలలో ఎలిమింటరీ స్కూల్సు ఏర్పాటు చేయడానికి డబ్బు లేదు అని అంటూ యిటువంటి క్రొత్త కళాశాలలను తక్కువ సంఖ్యలో ఎందుకు తెరవాలి ?

శ్రీ బి. వెంకట్రామిరెడ్డి :—ఈ ఎలిమెంటరీ స్కూల్సుకు, కళాశాలకు కూడా డబ్బు యిస్తాము. ఈ రోజున సంగారెడ్డి వుమెన్స్ కళాశాలలో విద్యార్థినులు లేకపోయినా, వచ్చే సంవత్సరం రావచ్చును. బాక్‌వర్డ్ ఏరియాస్‌లో మొట్టమొదటి సంవత్సరం లేకపోయినా తరువాత వస్తారు. అనే ఆశతో ఓపెన్ చేయడం జరుగుతుంది.

మిష్టర్ డిప్యూటి స్పీకర్ :—సభ్యులు చెప్పేది ఏమిటంటే అక్కడ కళాశాలలో స్టూడెంట్సుకంటే కూడా స్టాఫ్ ఎక్కువగా ఉన్నారని చెబుతున్నారు.

శ్రీ పి. కాయపరెడ్డి :—ఎడ్యుకేషన్ మినిష్టరుగారు బాక్‌వర్డ్ ఏరియా కింబట్టి అక్కడ కళాశాల పెట్టామని అంటున్నారు. మా జిల్లాలో లేడీస్‌కు ఫిషింగ్ నెట్స్ అల్లికలో ఓపెన్ చేయమంటే డబ్బు లేదు అంటున్నారు.

శ్రీ బి. వెంకట్రామిరెడ్డి :—నేను కాయపరెడ్డిగారిని రిక్వస్టుచేసినా వారు ఆ ఏరియాలో కళాశాల ప్రారంభానికి శ్రద్ధ తీసుకోలేదు. వాళ్ళ కాలూశాలో ఫిషింగ్ నెట్స్ అల్లికలని పెట్టడానికి ఏమీ అభ్యంతరంలేదు.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :—ఇదివరకు ముఖ్యమంత్రి శ్రీచెన్నారెడ్డిగారు ముగ్గురు మంత్రులకు టి. ఏ. బిల్సు విషయంలో ఖర్చు పెరిగినందుకు మినిష్టర్సు

అందరికీ కూడా లెటర్సు వ్రాసి ఖర్చు తగ్గించుకోమన్నారు. అందువల్ల మీరు యీ టి ఏ. బిల్సు విషయంలో వేలు ఖర్చు చేస్తూ ప్రజల దగ్గరకు డబ్బు కోసం వెడితే వారు ఏమనుకుంటారు ? మీరు చేసే దుబారా ఏమిటో మరొక ఉదాహరణ యిస్తాను. ఆంధ్రప్రదేశ్ జర్నల్‌కు సర్కులేషన్ చేస్తూ చాని పేరు మీదనే సత్యసూర్య అనే పత్రికను గూడా పోస్టు ఖర్చులతో పంపించిన సంగతి నిన్న కౌన్సిల్‌లో ప్రస్తావనకు వచ్చింది. ముఖ్యమంత్రిగారి దగ్గర పని చేసే పర్వతాలరావుగారే స్వయంగా ఎడిట్ చేసి యీ సత్యసూర్య పత్రిక ఆంధ్ర ప్రదేశ్‌కోపాటు ప్రభుత్వ సర్వీసుల నిమిత్తం అనే ముద్రతో పంపిస్తున్నారు. అట్లా గవర్నమెంటు డబ్బు వృధా చేస్తున్నారు. హరిజనులు, గిరిజనుల కోసము పేదల కోసము డబ్బు లేదని చెబుతూ యిటువంటి పనులు చేయడం ప్రభుత్వానికి ఏమీ మంచి పని కాదు. తరువాత మన ముఖ్యమంత్రిగారు సమాచార భారతి అనే న్యూస్ ఏజెన్సీకి రెండు లక్షల రూపాయలు యిచ్చారు. అది సక్రమంగా ఉందా ? పేదలకు డబ్బు లేదంటూ వారు యీ విధంగా న్యూస్ ఏజన్సీలకు డబ్బు యివ్వడం ఏమిటి ? ఆయనకు పేపర్ల మీద కోపం అంటారు. అందువల్ల యీ విధంగా డబ్బు వృధా కాకుండా చూడాలని కోరుతున్నాను. తరువాత వేరొక ఉదాహరణ ఏమిటంటే నెల్లూరు జిల్లాలోని ఒక సూపరెంటెండెంటు ఇంజనీరు పైన రెండు కోట్లు దుర్వినియోగం జరిపిన ఫలితంగా సి. ఇ. గారి చేత ఎంక్వయిరీ చేయించారు. ఫ్లడ్, డ్రయినేజ్ రిలీఫ్ కోసమని ఓ కోటి రూపాయలు, కాలవల అంచులమీద చెట్లు వాటేందుకు ఒక కోటి రూపాయలు శాంక్షన్ చేసిన దానిమీద ఆయన దుర్వినియోగం చేసారు. అక్కడ చీఫ్ ఇంజనీరు ఎంక్వయిరి జరిపి సూపరెంటెండు ఇంజనీరు నుంచి 40-50 లక్షల రూపాయలు రకవరీకి రికమెండు చేసారని విశ్వసనీయంగా తెలుస్తున్నది. ప్రభుత్వం దీనిమీద ఎందుకు చర్య తీసుకోవడం లేదు, మీరు యిటువంటి దుబారాలు చేస్తూ వాగార్జునసాగర్, శ్రీశైలం లెఫ్టు కెనాల్, రైట్ కెనాల్స్‌కు డబ్బు యివ్వమంటే డబ్బు లేదంటున్నారు. మీరు ఇటువంటి పెద్ద ప్రాజెక్టులకు డబ్బు లేదంటున్నారు. పోనీ మైనర్ ఇరిగేషన్ విషయంలో చూద్దామా అంటే మైనర్ యిరిగేషన్‌కు 8½ కోట్ల రూపాయలు మాత్రం యిచ్చారు. అట్లా చేయడం అన్యాయమని చెబుతున్నాను. చిన్న నీటివనరులకు డబ్బు యిచ్చి ఉపయోగకరమైన దానికి డబ్బు ఖర్చు పెడితే సంతోషిస్తాము. మీరు వరల్డ్ బ్యాంకునుంచి డబ్బు తీసుకు వచ్చి అయినా నెల్లూరు జిల్లాలోని కనిగిరి, ఉదయగిరి కాలూకాలోనికి చిన్ననీటి వనరులు సదుపాయాలు కల్పించాలి. ఎందుకంటే వాగార్జునసాగర్ వాటర్ మాకు వస్తుందని నమ్మకంలేదు. పోనీ కె. సి. కెనాల్ వాటర్ వస్తుంది అనుకుంటే అది మా పార్టుకాని. కడప ప్రాంతానికి, చిత్తూరు ప్రాంతానికి కాని నీరు రాదు. అందువల్ల యీ మైనర్ ఇరిగేషన్‌కు ప్రాముఖ్యం ఇచ్చి గ్రాంట్సు విడుదల చేయాలని కోరుతున్నాను. మీరు అగ్రోఇండస్ట్రీస్ డెవలప్ మెంటుకు డబ్బు కేటాయించలేకపోతున్నారు. అక్కడ మేనేజింగు డైరెక్టరు యితర

నిబ్బంది కూడా బాగా పని చేసి వారు నష్టాలు తగ్గించి లాభాలను తెస్తున్నారు. అటువంటి కార్పొరేషన్‌కు మీరు యీక్విటీలో షేర్ కాపిటల్ అడిగితే యివ్వలేక పోతున్నారు. మీరు లెదర్ ఇండస్ట్రీ కొరకు ఒక కోటి 20 లక్షల రూపాయలు యిచ్చారు. కాని ఆది నష్టపడితే దానికి మరల విరాళం ప్రకటించారు. మన పాత ముఖ్యమంత్రి శ్రీ చెన్నారెడ్డిగారు, ఫిషరీస్ డెవలప్‌మెంటు కార్పొరేషన్‌కు ఒక కోటి ఇరవై లక్షల రూపాయలు యిచ్చారు. లాభాలు వచ్చే ఆగ్రో ఇండస్ట్రీస్‌కు నిధులు యివ్వకుండా నష్టాలు వచ్చే కార్పొరేషన్స్‌కు నిధులు ఇవ్వడంలో అర్థము ఏమిటో నాకు బోధపడడంలేదు.

క్లస్టర్ స్కీమ్స్ క్రింద ఆర్.ఓ.సి.కి కేంద్ర ప్రభుత్వం డబ్బు యిస్తున్నది. 1-30 p. m.
వారు యిచ్చిన డబ్బు ఎలక్ట్రిసిటి బోర్డ్ వారు తీసుకొని ఆ స్కీములకు ఖర్చు చెట్టకుండా వారి ఇష్టం వచ్చినట్లు డిపార్టుమెంట్‌లో ఖర్చు చెట్టుకుంటున్నారని నా నిర్దుష్టమైన ఆరోపణ. నా నియోజకవర్గంలో 1979 సంవత్సరము లో 80 లక్షల రూపాయలు కేంద్ర ప్రభుత్వం ఆ వాడు ఉన్న జనతా పార్టీ గవర్న మెంట్ ఆర్. ఇ. సి, వారు శాంక్షన్ చేసిన క్లస్టర్ స్కీమ్స్ ఆములు పరచమంటే చేయకుండా దానికి యిచ్చిన డబ్బు ఎలక్ట్రిసిటి బోర్డు మిగతా వాటికి డైవర్టుచేసి ఆ స్కీమ్స్ ఆములు పెట్టే విధంగా చేస్తున్నారు. గ్రామాలలో కనీవము వెలుతురు యివ్వండి, ఈ చీకటినుంచి వెలుతురు కల్పించండి, అన్నం పెట్టకపోతే పోయారు అని జవం ఆర్తనాదం చేస్తూ ఉంటే వాటికి ప్రయారిటీ యివ్వకుండా మిగతా వాటికి డైవర్టు చేయడం న్యాయమైన పద్ధతి కాదు. పి.డబ్ల్యు.డి. గురించిన వచ్చిన ఆరోపణలు—వచ్చిన ఆరోపణ విజం ఉన్నదని ఎ. పి. బి.కి యిస్తున్నాము అన్నారు, వీటి మీద కాన్‌స్టెంట్ విజిలేన్స్ ఉండాల్సిన అవసరము వున్నది.

We are spending crores and crores on P.W.D. Projects, but all this is going waste.

సింగరేణి కాలరీస్ కంపెనీ వున్నది. మిత్రులు జనార్దనరెడ్డిగారు చెప్పారు. సింగరేణి కాలరీస్ వున్నది. ఎ పి. స్టీల్స్, ఎ.పి. స్కూటర్స్ వున్నది, అన్నీ నష్టంలో వున్నాయి. మనం అంతా ఈక్విటి, సోషలిజం అములు పరుస్తున్నాము. కాబట్టి సమానంగా నష్టాలు తీసుకువస్తున్నాము. సింగరేణి కాలరీస్ మేనేజింగ్ డైరక్టర్ పైన తీవ్రమైన ఆరోపణలు చేశాను ప్రాతఫూర్వకంగా. సభలోనే కాదు. సభ బైట కూడ చేశాను. సి.ఎన్. శాస్త్రిగారి మీద. ఇప్పటివరకు దాని మీద విచారణ లేదు. అతి గతి లేదు. డ్రిల్ బిట్స్ అని ఒక వస్తువు వున్నది. డ్రిల్ బిట్స్ సింగరేణి కాలరీస్‌కు సప్లయి చేయ వలసిన అవసరం వున్నది. వాటికి కాంట్రాక్టర్స్ లేకుండా, టెండర్స్ పిలవ కుండా నజరా ఎంటర్ ప్రైజెస్ సంస్థకు, వారికి గుర్తింపు లేకపోయినా, సెంట్రల్ ఎక్సైజ్ లైసెన్సు లేకపోయినా, వారు మాన్యుఫాక్చర్ చేయక పోయినా, కోటి రూపాయలు విలువ చేసే ఆర్డర్స్ యిటీవలనే వారం రోజుల క్రిందట సింగరేణి కాలరీస్‌లో యిచ్చారు.

Sri K. Prabhakar Reddy:— It is not fair to mention the name of the officer, he is not present in the House. Two months back he is transferred from the place.

Sri M. Venkaiah Naidu.—Transfer is not a punishment. What about the charges I have made one week back or 10 days back· అప్పుడు రు. 20 లక్షలకు ఆర్డర్సు యిచ్చారు. ఇప్పుడు 10 రోజుల క్రితం యివ్వడున్నటువంటి ఆఫీసర్ మరల కోటి రూపాయలు విలువచేవే క్రెడిల్ బిట్స్‌ను కౌండర్స్ లేకుండా ఆర్డర్స్ యిచ్చారు. ఈ విధమైన వాస్తు వర్క్స్ ఎందుకు అధికారులకు గుప్తన్నారు? ఈ డబ్బు అంతా ఎవరిది? ఆ విధంగా కౌండర్స్ పిలవకుండా యిచ్చే అధికారం ఎవరు యిచ్చారు? దానిపైన విచారణ జరిపించ మని ఆర్థిక మంత్రిగారిని కోరుతూ, వారు ప్రవేశ పెట్టిన గ్రాంట్స్ సక్రమంగా ఖర్చు పెట్టే బాధ్యత తీసుకోమని కోరుతూ ఎక్సైస్ గ్రాంట్స్ మంజూరుకు 5 సంవత్సరాల తరువాత నిద్ర మేలుకొనే పద్ధతి కాకుండా ఏ సంవత్సరము ఖర్చు పెట్టిన దానికి ఆ మరుసటి అసెంబ్లీలో పెట్టి పాస్ చెయించుకోమని సూచిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

(శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు :— అధ్యక్షా, అదనపు నిధుల యొక్క మంజూరు కొరకు మన ఫైనాన్స్ మినిష్టర్ మన ముందుకు రావడం, ఆమోదం చెప్పడం యిది ఎప్పటి అలవాటుగా తయారై పోయింది. నిన్న మనం చర్చించి నట్లు శాసనసభ యొక్క గౌరవాన్ని దాని విధులను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ముఖ్యంగా ఫైనాన్స్ డిపార్టుమెంటు సకాలంలో పెట్టి మంజూరు తీసుకొనే పద్ధతిని ప్రవేశపెట్టాలని, నిన్న అధ్యక్షుల వారు రూలింగ్ యిచ్చిన పద్ధతిలో జరిగినట్లయితే పని తొందరగా సాఫీగా సాగడానికి అవకాశం వున్నది. మన రాష్ట్ర ప్రభుత్వ యొక్క ముఖ్యమైన విధానాన్ని గురించి నాకు కొన్ని సందేహాలు. ఆ సందేహాలతో ఉత్పన్నం అయ్యే ప్రశ్న ప్రభుత్వానికి వేయదలచు కొన్నాను. ఏ ప్రభుత్వం అయినా పరిపాలన కొనసాగించాలంటే, 18 14 వందల కోట్ల బడ్జెట్‌ను కొనసాగించాలంటే మన రాష్ట్రంలోనే కాదు. అన్ని రాష్ట్రాలలో కూడా, దేశవ్యాప్తంగా కూడా, కేంద్రంలో కూడా వనరులు సమీకరించుకొనే కార్యక్రమం అవసరం. నాకు తెలుసు. మన ఫైనాన్స్ మినిష్టరుగారు, ముఖ్యమంత్రిగారు, ప్రభుత్వం ఈ వనరులసమీకరణ సమస్యపైన చాల దీర్ఘంగా లోతుగా అలోచిస్తూనే ఉన్నారు. వనరులు సమీకరించు కోటానికి కొన్ని ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రభుత్వ అలవాటు ప్రకారం ఈ శాసనసభ జరిగిన తరువాత కొన్ని ఆర్డినెన్స్‌ల పరంపర ద్వారా వనరుల సమీకరణ కార్యక్రమాన్ని మొదలుపెట్టిరి. 100 కోట్లు 150 కోట్లు వరకు డబ్బు సంపాదించుకొనే పద్ధతులు ఆలోచిస్తున్నట్లుగా అర్థంఅవుతున్నది. ఈ సందర్భంగా నేను రాష్ట్ర ప్రజల యొక్క సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని పన్నుల గురించి విధానం ఏమిటి, ఏ పద్ధతులలో ఎంత మేరకు వనరులు సమకూర్చు కోడానికి అలోచిస్తున్నారని ప్రశ్నిస్తాన్ని అడగదలచుకొన్నాను. అనేక సందర్భాలలో ప్రతిపక్షాల సలహా తీసుకొని సంప్రదింపులు చేసి విశ్వాసాన్ని చూరగొని వేస్తాము అంటున్నారు గదా? ఈ రాష్ట్రంలో వనరుల సమీకరణ సందర్భంలో మీ ఆలోచన

ఏమిటో ప్రతిపక్షాలకు చెప్పి చర్చించి ఏదైనా అవగాహనకు రావడానికో, కనీసం చర్చించడానికో, పబ్లిక్ దృష్టికి తీసుకురావడానికో అవకాశం ఉంటుంది గదా ? ఆ ప్రయత్నం ప్రభుత్వం యింకా ఎందుకు చేయడం లేదు ? ఇంకా ఆ సమయం అవసరం కాలేదా ? ఇంకా మీరే ఆలోచనలో ఉన్నారా ఆవిషయాన్ని ప్రభుత్వం వివరించాలి. ఇటువంటి ఏ సందర్భం వచ్చినా తప్పనిసరిగా ప్రతిపక్షాల యొక్క ఆలోచనతో, చర్చలతో ఈ కార్యక్రమం ముందుకు పోవాలి గాని ఏ పద్ధతులలో కూడ ప్రభుత్వం తొందరగా చేసినట్లయితే ఆ నిర్ణయాలు ప్రజలకు నష్టదాయకం కావచ్చుననే భయంతో మనవి చేస్తున్నాను. అసలు వనరులు లేకుండానే మన రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం ఇందిరాగాంధి గారి నాయకత్వంలో స్వావలంబన పథములో స్వర్ణోత్సవ సంవత్సరం చేస్తూ 6 వేల కోట్ల రూపాయల ఋణాన్ని యింటర్ నేషనల్ మానిటరి ఫండ్ నుంచి మంజూరి సంపాదించుకొన్నారు. మీకు వనరులు అక్కర ఉన్నా మీ వనరులు అంతర్జాతీయ వనరులుగా మారిపోతున్నాయి గదా ? ఎక్కడ ఎవరు ఋణాలు యిస్తే ఏ షరతుల పైన యిచ్చినప్పటికి అక్కడికి పోయి అప్లికేషన్ పెట్టి డబ్బు సంపాదించాము. మన దేశాన్ని నిర్మించుకుంటాము, స్వావలంబన సాధించాము అనే సిద్ధాంతాన్ని మీరు అర్థం చేసుకొన్నట్లుగా కనబడుతున్నది, నిజంగా యిది స్వావలంబనకు స్వస్తి చెప్పి, స్వతంత్ర ఆర్థిక విధానానికి నమస్కారం పెట్టి తిరోగమన పంథాలో ఈ దేశాన్ని పరాయి దేశాలకు కాలనీగా మార్చడానికి అడుగులు ప్రారంభిస్తున్నారని హెచ్చరిక చేస్తున్నాను. ఇంక ఈ దేశంలో పన్నులు వేసేది లేదు. ఈ డబ్బులు మీకు అవసరంలేదు. వేల కోట్ల రూపాయలు అమాంతంగా దొరికే అవకాశాలు మీ ముందర ప్రత్యక్షం కాబోతున్నప్పుడు దానికి ఎగబడి సంపాదించుకొనే పద్ధతిలో పోతున్నారు, ఇంటర్ నేషనల్ మానిటరి ఫండ్ గురించి అప్లికేషన్ పెట్టుకోవడం మంజూరు చేయించుకోవడము అది ఎంతవరకు సమంజసమో అర్థ శాస్త్రవేత్తలు గాని కేంద్ర మంత్రిగాని, ఇందిరా కాంగ్రెస్ పార్టీగాని ఆలోచిస్తున్నారా ? మన దేశానికి సిగ్గు చేటు అని మన స్వతంత్ర విదేశాంగ విధానికి, స్వావలంబన ఆర్థిక విధానానికి గొడ్డలిపెట్టు, ప్రారంభం అయిందని ఈ సందర్భంగా దానిని ఖండించడం అవసరం అని మనవి చేస్తున్నాను. ఇది మన రాష్ట్ర శాసనసభ కావచ్చు. మన ఆర్థిక విధానానికి కేంద్ర ఆర్థిక విధానానికి దగ్గర సంబంధం వున్నది. అవినాభావ సంబంధంవున్నది. వారు చేసే ప్రతి పని మన పైన రిఫ్లెక్టు అవుతుంది. కాబట్టి ఈ శాసనసభలో ఈ అభిప్రాయాన్ని చెప్పడం సముచితం అని మనవి చేస్తూ ఈ విషయాలు చెపుతున్నాను.

ఇక మన వద్ద, ఇంతగా డబ్బు వస్తున్నప్పటికి యింకా పన్నులు వెయ్యాలని 1-40 p.m.
ఎందుకు యోచిస్తున్నారు? కేవలం డబ్బు సంపాదించుకోవడం గురించి మాత్రమే ఆలోచించడమేనా, లేక ఎట్లా సంపాదించాలనుకుంటున్నాం, మన టాక్సేషన్ విధానం ఏవిధంగా వున్నది? అనే ఆలోచన వుందా, లేదా? అని నేనడుగుతున్నాను. ఒక ప్రోడిపియస్ టాక్సేషన్ సిస్టమ్, ప్రోగ్రెసివ్ టాక్సేషన్ సిస్టమ్ అమలుజరిపి సంపాదించవచ్చునని అనేక పర్యాయాలు మా పార్టీ యిక్కడ

చెప్పడం ఒరిగింది. వనరులు అవసరమే, వనరులు లేనిదే ఏ ప్రభుత్వం కూడా కొనసాగదు. అలే వనరుల సమీకరణలో సోషల్ జస్టిస్ కూడా చూడవలసి వుంది. సంఘంలో వున్న యీ ధనిక వర్గాలైన, పెట్టుబడిదారీ వర్గాలైన, భూస్వామ్యం వర్గంపైన—వారిపైన మీరు పన్నులు వేసే ఒక ప్రధానమైన పద్ధతి అనుసరిస్తే బాగుంటుంది. ఆ విధంగా మీరు డబ్బు సంపాదించవచ్చు, తద్వారా యీ వర్గాల యొక్క డామినేషన్ తగ్గించడానికి ప్రయత్నించినవారు కూడా అవుతారు. అలా చేయండి. మీరలా చేస్తే మాకు అభ్యంతరంలేదు. ఎందుకని ఆ ప్రయత్నం చేయడానికి యిష్టం లేదు ? ఎందుకంటే పెద్దవారిపై పన్నులు పెంచడానికి పెద్దవారు అంగీకరించేందుకు సిద్ధంగా లేరు. అందుకు శాశ్వారం చేస్తున్నారు. తమ బాధ్యతను విస్మరించి ప్రవర్తిస్తున్నారుతప్ప, బాధ్యత గుర్తించి చేస్తున్న పని కాదిది. ఉదాహరణకు మన రాష్ట్రంలో ఆహారధాన్యాల ఉత్పత్తి పెద్దయెత్తున ఒరుగుతున్నది: ఆహారధాన్యాల ఉత్పత్తి, వ్యాపార పంటల ఉత్పత్తి మన రాష్ట్రంలో ఒక పెద్ద పరిశ్రమగా వుంది. దీని ద్వారా మనకు చాలా ఆదాయం వుంది. ఈ ఆహారధాన్యాలు, వాణిజ్య పంటలు—యీ టోకు వ్యాపారాన్ని మొత్తం రాష్ట్ర ప్రభుత్వం గనుక హస్తగతం చేసుకుంటే ఎంతో ఆదాయం రావడానికి అవకాశముంది, అది రు. 150 కోట్లకు తక్కువ వుండదు. ప్రభుత్వ బొక్కసానికి చాలా పెద్ద ఆదాయం వస్తుంది. ఎందుకని ఆ ఆలోచన చెయ్యరు? అది చెయ్యడానికి పెద్దయెత్తున పాలసీలో మార్పు తీసుకురావాలి. మాటలు వల్లించడం తప్ప అమలుజరపడానికి కఠిన చర్యలు తీసుకోవడానికి సిద్ధంగా లేరు. పెత్తందారి వర్గంపై, కోటీశ్వరులపై, బలవంతులపై వేసి, డబ్బు సంపాదించి తద్వారా రాష్ట్రాభివృద్ధికి కృషి చేయడానికి సిద్ధాంత పటిమ లేదు మీకు. మీరు చెప్పేది సోషలిజం, చేసేది పెట్టుబడిదారి పద్ధతి. సోషలిజం సాధించడానికి మీ వద్ద డబ్బాలేదు, పాలసీ లేదు. ఉదాహరణకు భూసంస్కరణల చూడండి. దాని గురించి ఇప్పుడు అంత లోతుగా పోనుగాని, ఆ సమస్య వేరెత్తగానే తక్షణ మంత్రులు చాలా జాగ్రత్తగా జవాబు చెప్పి, అంకెలు చెప్పి తప్పించుకుంటారు గాని, అంజయ్యగారికి మాత్రం భయం పట్టుకుంది. ప్రతి చానికీ వారు కుట్ర అంటూ వుంటారు, విదేశీ హస్తం, స్వదేశీ హస్తం, విదేశీ కుట్ర – అందరూ ఏకమవుతున్నారంటారు. ఈ భూసంస్కరణలు అమలు జరపడానికి సమర్థవంతమైన చర్య తీసుకొని ముఖ్యమంత్రిగాని, ఆ ప్రభుత్వం గాని, ఆ ముఖ్యమంత్రి వుంటేనేమి, పోతేనేమి ? ఆ ప్రభుత్వం వుంటేనేమి, పోతేనేమి ? మాకేమి అక్కరలేదు. మాకు కావలసింది – మీ పాలసీ ఏమిటి ? మీరు తీసుకువస్తున్న మార్పు ఏమిటి ? ఈ దేశంలో నున్న కోట్లాది పేద ప్రజల యొక్క సమస్యలు పరిష్కరించడానికి తీసుకునే ఇదమిద్దమైన చర్య లేమిటి ? ఏమీ లేదు. కాలం గడిపెయ్యడం తప్ప, '82 లో నా గతేమిటి అని ఒకాయన, '84 లో నా గతేమిటి అని మరొకాయన కొత్త ముఖ్యమంత్రి ఎవరు ? అని ఒకళ్లు, యీ విధంగా కాలం గడుపుతున్నారు తప్ప యీ రాష్ట్ర సాంఘిక, ఆర్థిక ప్రగతి పట్ల ఎవరూ ఆలోచించడం లేదు, మాటలు మాత్రం చాలా చెబుతారు, క్రియ మాత్రం శూన్యం.

ఈ కుప్ర-ప్రియాలూ శూన్యహస్తాలతో, యీ వాగ్దాన భంగాలతో, యీ శాధ్యశారహితమైన విధాన ప్రకటనంతో యీ రాష్ట్రి ప్రజల కడుపు నిండాలనుకు టున్నారా ? భూమి లేని వారికి భూమి యిస్తామని, ఇళ్ళు లేని వారికి ఇళ్ళు కట్టిస్తామని, ఇన్ని వేల గుడిశెలు కడతు న్నామని ప్రకటనలు చేస్తు న్నారు. ఇళ్ల స్థలాలు యివ్వడం, గుడిశెలు వేయించడం - అదజయ్యగారి ప్రభుత్వమే కాదు, ఎవరు ముఖ్యమంత్రిగా వచ్చినా వారా పనులు చెస్తారు. నేవడిగేది - మౌలికమైన మార్పు ఏమిటి ? ఈ రాష్ట్రాన్ని, యీ దేశాన్ని ఒక దిశలో ప్రయాణించేటట్లు చెయ్యడానికి ప్రజలు సర్వ రంగాలలోను అభివృద్ధి సాధించడానికి, పెద్ద ఎత్తున అంగలు వేస్తూ ముందుకు పోవడానికి అవసరమైన పాలసీ ఏమిటి ? పనరులు కావాలి కేంద్రం యిచ్చే డబ్బుపై ఆధారపడితే లాభం లేదు. స్వంత వనరులపై ఆధారపడకతప్పదు స్వంత వనరుల కోసం యీ రాష్ట్రంలో మీరేమి చేస్తున్నారు ? ధనికవర్గాలపైన - సేల్సుటాక్సు, ఇన్‌కం టాక్సు, లాండ్ హోల్డింగ్సు టాక్సు - భూ సంస్కరణల చట్టాన్ని తప్పించుకుని అనేక వందల ఎకరాలు గల భూస్వాములున్నారు - బయటికి తియ్యండి , కరణాలపై ఆధారపడకుండా తియ్యండి. అనేక వందల హోల్డింగ్సు గలవారింకా వున్నారు. వారిపై ఇప్పుడు తరిపై, ఖుష్కిపై వున్నది పెంచండి వంద, రెండువందలు చెయ్యండి, అప్పుడు మీకు పన్నులు చెల్లించలేక వారు భూములు అమ్ముకుంటారు. తద్వారా కొంత మార్పు వస్తుంది అటువంటి మౌలికమైన మార్పులు లేకుండా ప్రభుత్వం యీ రాష్ట్రంలో ఏమీ చెయ్యలేదు. అటువంటి కఠిన చర్యలు తీసుకోకుండా ఏ కార్యక్రమం అమలు చెయ్యలేదు. ఈ ప్రభుత్వం చేస్తున్న పనులు ఒక దిశలో వున్నాయని, పంతో ప్రికరంగా సాగుతున్నాయని చెప్పే పరిస్థితి లేదనడానికి నేను విచారిస్తున్నాను. అధ్యక్షా, ఇంక పన్నులు వేసి ఆదాయం పెంపొందించుకోవడం గురించి చెప్పాలి. ఎక్సయిజ్ పన్ను ఒకటి మీరు ప్రధానంగా వేస్తున్నారు, కల్లు, సారాయి పై పన్ను అన్నమాట. ఈ పన్ను ఆదాయం సంవత్సరానికి పెరుగుతున్నదే తప్ప తగ్గడం లేదు. కరీంనగర్ జిల్లాలో యారక్ పై పన్నువల్ల గత సంవత్సరం 82 లక్షలుంటే యీ సంవత్సరం ఒక కోటి 80 లక్షలకు పెరిగింది. ఏది రెట్లు పెరిగింది. గ్రామ గ్రామాన ఒకటికి ఐదులు మూడు దుకాణాలొచ్చాయి. సాంఘికంగా వెనుకబడిన వారు, రోజుకు నాలుగైదు రు. లు సంపాదించే వారు అందులో రెండు మూడురు. లు క్రాగుడుపై ఖర్చు పెడుతున్నారు. క్రాగుడుకు విపరీతంగా అలవాటుపడి, ఎక్షన్సు వస్తే క్యూగుడు మామూలు అయిపోయి, మళ్లీ ఎలక్షన్సు వస్తున్నాయా ?అని ముఖ్యుల్ని అడుగుతున్నారు. మళ్లీ ఏదైనా ఎలక్షన్సు పెట్టమని అంజయ్యగారికి చెప్పనున్నారు ఇంత దివాళాకోరు దిగజారుడు పద్ధతిలోకి మన సాంఘిక జీవితం దారితీసే పద్ధతిలోకి వెళ్లింది.ఇంక, ఈ క్యూగుడు ఇంతగా అలవాటు చేసే పద్ధతి నుంచిది కాదు ఇంక, యీ క్రాగుడు వలన-ఇలిసిట్, ప్రమాదకరమైన తయారీ వలన, మహబూబ్‌నగర్ జిల్లాలో 20-25

ఏళ్ల వయస్సు గలవాడు చనిపోవడం మనకు తెలుసు. ఇందులో ఎడల్టరేషన్ విపరీతంగా జరుగుతున్నది. అందు వలన, కాల్చిన వాడు చనిపోతున్నాడు. అనేక గ్రామాల నుంచి వార్తలు వస్తున్నాయి. దీని వలన ఆదాయం వస్తున్నదని ప్రభుత్వం సంతోషిస్తూ వుండవచ్చు. కాని, అనేక మందిని క్రిమినల్స్‌గా అలవాటు చెయ్యడం, అనేక దురాచారాలకు తద్వారా అలవాటు చెయ్యడం, నాగరిక ప్రపంచంలో వారికి స్థలం లేకుండా చెయ్యడం, కుటుంబాలు పాడు కావడం, ఇది అర్థరహితమైన పద్ధతి. దీనిని స్ట్రిమ్‌లైన్ చెయ్యాలి. దీనిని ఎడల్టరేషన్ లేకుండా, ఇతర పద్ధతులు లేకుండా కంట్రోల్ చెయ్యాలి. డబ్బు సంపాదించడమే ప్రధానంగా యీ విషయంలో ఆలోచించకూడదని వేను మనవి చేస్తున్నాను.

ఇంక, ప్రభుత్వం అనేక వాగ్దానాలు చేస్తున్నది. దానిపై అనేక విమర్శలు వస్తున్నాయి. ఆర్డినెన్సులు తెస్తున్నారు. నేను ఒక విషయం మనవిజేస్తాను. ఈ విధంగా తీసుకురావడం ఎంతవరకు అవసరం. అవసరం అనేది చర్చించే చేస్తున్నారా ? అని నేనడుగుతున్నాను. ఈ సందర్భంలో ఒకటి చెబుతాను. తెలంగాణా ఇనాం ఎబాలిషన్ యాక్టుకు సవరణ చేయవలసిన అవసరముంది. నేను మూడు సంవత్సరాల నుంచి—చెన్నారెడ్డి గారు వున్నప్పటి నుంచి-చెబుతున్నాను. అప్పుడు హైకోర్టు కొట్టి వేసింది తెస్తామన్నారు. కాబినెట్ ఎప్రూవల్ అయిందన్నారు, పత్రికలలో వచ్చింది, దానికి ఆర్డినెన్సు తేవచ్చును గదా, అనేక పనికి రాని ఆర్డినెన్సులు జారీ చేస్తున్నారు, ఇలాంటి పనికి వచ్చేది తీసుకురావచ్చునుగదా శాసన సభ మొదలైన తరువాత సభా నాయకులకు
1-50 p. m. ఆర్థిక మంత్రిగారికి చెప్పాను. ఇది అవసరం తొందరగా పెడితే పాస్ చేస్తాం, దీనికి సంబంధించి చిన్న రైతులకు చాలా సమస్యలున్నాయి అని చెప్పాను. అది ఏ దశలో ఉన్నదో తెలియదు. ఇప్పుడైనా శాసన సభలో పెట్టండి, మేము పాస్ చేయడానికి తయారుగా ఉన్నాం. విజయవాడ, విశాఖపట్టణం కార్పొరేషన్లు చేసారు. హైదరాబాదు కార్పొరేషను ఉంది. ఇంకా వేటికైనా కార్పొరేషన్లు చేస్తే చేయండి. కార్పొరేషన్లకు సంబంధించి సమగ్రమైన చట్టం అవసరం. మేయర్లు ఉన్నారే కాని వారికి అధికారాలంటూ ఏమీ లేవు. విదేశాల్లో ఉండే పెద్ద పెద్ద నగరాల్లో ఉండే పద్ధతులలో మన కార్పొరేషను చట్టాన్ని చేసుకున్నామే కాని మన దేశ అవసరాలు, ప్రజల అవసరాలు దృష్టిలో పెట్టుకుని చేసుకున్న చట్టాలు కావు. అందువల్ల కార్పొరేషనుల చట్టంలో సవరణలు చేయవలసిన అవసరం ఉంది. ఇందుకై ఒక పరిశీలన కమిటీని వేసి కొన్ని చోట్ల పర్యటన చేసి అయినా సమగ్రమైన కార్పొరేషను చట్టాన్ని తీసుకువచ్చే ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. నేను ముగించే ముందు మరొక సారి ఒక విషయం తీసుకువస్తాను. రాష్ట్రంలో ముమ్మందు పన్నులు వేయడానికి తలపెట్టే ప్రతి సందర్భంలోను ఈ సభను ప్రతివక్షాలను విశ్వాసంలోనికి తీసుకుని చేయాలే తప్ప మరొక విధంగా చేయడానికి కాదు. భూమి శిస్తు రెట్టింపు చేయబోతున్నారని నీటి తీరువ రెట్టింపు చేయబోతున్నారని వింటున్నాము. ఈ విధంగా పన్నులు

పెంచితే అశాస్త్రీయమైన ఎటువంటి పన్నులనైనా ఎదిరించి ప్రభుత్వంతో పోరాడుతాం తప్ప వాటిని భరించడానికి తయారుగా లేమని మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

(శ్రీ కె. ప్రభాకరరెడ్డి :—అధ్యక్షా, గౌరవ సభ్యులు చాలా సూచనలు చేసారు. ఖర్చు చేయకుండా సభ ముందు అనుమతికి వస్తే ఎందుకు వచ్చారంటారు. తరువాత తీసుకువస్తే ఇంత ఆలస్యం ఎందుకు అనడంటారు. రాజేశ్వరరావుగారు దీనిని గ్రహించినందుకు సంతోషం. సుమారు రు.94 కోట్లు అంచేచిన్న మొత్తం కాదు. బడ్జెటు సమావేశంలోనే సప్లిమెంటరీ బడ్జెటు పెట్టే ఆచారం ఉంది. ఈ సమావేశంలో మీ ముందు పెట్టి అనుమతి పొందాలనే ఉద్దేశంతో రావడం జరిగింది. గౌరవ సభ్యులు జనరల్ బడ్జెటులో మాట్లాడినట్లే యథావిధిగా విమర్శ చేయడమే ప్రధానంగా భావించారు. తప్ప నిర్మాణాత్మకమైన సూచనలు తక్కువే చేసారని చెబుతున్నాను. రు 94 కోట్లలో 52 కోట్లు మాత్రమే రాష్ట్రానికి సంబంధించినది. మన బడ్జెటు నుంచి వచ్చేది. మిగతాది కేంద్ర ప్రభుత్వం నుంచి కాని ఇతర పంస్థల నుంచి కాని మన మేరు కాపిటలు ఇవ్వవలసిన వాటికి సంబంధించి కాని ఉంది. ఓంకార్ గారు రు. 140 కోట్లు అని చెప్పింది వాస్తవం కాదు. సెంట్రల్లీ స్పాన్సార్డ్ స్కీముల క్రింద మనం రు.18.87 కోట్లుఇవ్వవలసి ఉంటుంది. ఎన్.సి.డి.సి. వంటి మిగతా ఏజెన్సీలకు 26.05 లక్షల వరకు ఉంటుంది. కరీంనగర్ జిల్లా కలెక్టరేటు పెట్టడానికి స్థలాన్ని అమ్మారు కనుక రాష్ట్ర ప్రభుత్వం తరపున నిధులు ఇవ్వడం జరగడం లేదు. మనం ఎడ్వాన్స్‌గా కంటింజెన్సీ ఫండు నుంచి తీసుకుని ఈ విధంగా పెట్టే ఆచారం ఉంది. దాని క్రింద రు. 282 లక్షల చిల్లర ఉంది. రాష్ట్ర బడ్జెటులో రెండు మాత్రమే ఇంప్లాంటు స్కీములున్నాయి. అగ్రికల్చరల్ యూనివర్సిటీలో డివ వగైరాకు సంబంధించి 8.75 లక్షలు పెట్టాం. ప్లానులో ఎడిషనల్ ఎలకేషన్సు చెక్స్ బుక్ ప్రెస్సు మెషినరీకి వగైరాలకు ఖర్చుకు పెట్టడం జరిగింది. ఈ రకంగా కొన్ని ముఖ్యమైనవి ఉన్నాయి. ఎన్ఆర్ఇపి కి 6 లక్షలు రాష్ట్రం తరపున ఇవ్వవలసి ఉంటుంది. నాన్-ప్లాన్ స్కీమ్సు క్రింద కూడా ముఖ్యమైనవి ఉన్నాయి. ఆర్‌టిసికి లోను క్రింద 600 లక్షలు, ఎంప్లాయిమెంటు గారంటీ స్కీము క్రింద 110 లక్షలు ఉంది. డ్రాట్ ఎఫెక్టెడ్ ఏరియాలలో ఫీజు మొదలైనవి ఎగ్జెంప్టు చేసాం. అది కూడా ఇందులో వచ్చింది. పంచాయతీ రాజ్ స్టాఫ్‌ను ప్రావిన్షియలైజ్ చేయడం వల్ల రు. 949.50 లక్షలు ఎడిషనల్ ఖర్చు వచ్చింది. పంచాయతీ ఎన్నికలు వగైరాలకు రు 188 లక్షలు వచ్చింది అదే విధంగా మునిసిపాలిటీలకు సంబంధించి కూడా. ప్రభుత్వం ఏమీ చేయడం లేదు, హామీలు అమలు చేయడం లేదనే దానిపై ముఖ్య మంత్రి గారు నిన్న చాలా వివరంగా సమాధానం చెప్పారు. బలహీన వర్గాలకు సంబంధించి కాని ఇండ్ల నిర్మాణ కార్యక్రమం గురించి కాని పెద్ద ఎత్తున తీసుకోవడం జరుగుతోంది. ప్రతి ఇండ్ల చొప్పున అన్ని జిల్లా లను కలిపించే కార్యక్రమం తీసుకుంటున్నాము. వెయ్యి రూపాయలు ఖర్చు చేసి సెమి-పర్మనెంటు ఇండ్లు కట్టదలచుకున్నాము. సుమారు 40 కోట్ల రూపాయలు ఎన్ఆర్ఇపి క్రింద ఖర్చు

చేయాలని అనుకుంటున్నాము. ఇందులో 50 శాతం మనకు వస్తుంది కనుక మనం రు.19.5 కోట్లు ఇందులో పెట్టాం. మొత్తం 80 కోట్లు ఖర్చు చేస్తున్నాం. ఇదంతా గ్రామాభివృద్ధికి ఖర్చుచేయడం అవుతుంది. ఇందులో హౌసింగ్, కండ్ల స్థలాలు, లెవెలింగు, స్కూలు బిల్డింగ్స్ వస్తాయి. ఇందులో ఏమీ జరగడం లేదని చెప్పారు కాని ఇదివరకే కలెక్టర్లకు ఇవ్వడం జరిగింది. పంచాయతీ సమితులు వారి వారి కార్యక్రమాలకు రూపం ఇచ్చి జిల్లా పరిషత్తుల పర్మిషను పొందడం జరిగింది. పనికి–ఆహారం పథకం క్రింద ఇదివరకు జరిగిన పనికి చెండింగ్ బిల్సు క్రింద 9.5 కోట్లు పెట్టాము. తరువాత కేంద్ర ప్రభుత్వం నుంచి రికూప్ చేసే ఉద్దేశంతో దీనిని ఏర్పాటు చేసాము. 2.5 కోట్లు అప్పుడే కలెక్టర్లకు ఇవ్వడం జరిగింది. వృద్ధాప్యం పెన్షన్లు గురించి నిన్న చెప్పారు. ఈసంవత్సరం రు. 8.48 కోట్లు ఇందు నిమిత్తం కేటాయించాము. జిల్లా కలెక్టర్లకు డబ్బు రిలీజ్ చేయడం కూడా జరిగింది. అందులో చాలా భాగం ఇంకా ఖర్చు కాలేదు. అదనంగా 2 కోట్లు కావాలని అడిగారు. అవసరమైతే వారికి ఇవ్వడం జరుగుతుంది అందరికి యూనిఫారంగా ఉండాలనే ఉద్దేశంతో వృద్ధాప్యం పెన్షను రు. 80 లకు పెంచాము

2-00 p.m.

హౌస్ సైట్స్. మన రాష్ట్రములో సుమారు 70 లక్షల పైన హరిజనులు వున్నారు. సుమారు 11.55 లక్షల కుటుంబాలు వున్నాయి. 7 లక్షల కుటుంబాల వరకు ఇళ్ల స్థలాలు యిచ్చే కార్యక్రమాన్ని పూర్తి చేసుకొన్నాము. 1981–82లో దీనికి 8 కోట్లు పెట్టాము. కొంత వరకు రిలీజ్ చేశాము. ఇది పూర్తి కావడానికి 18.87 లక్షలు కావాలని కలెక్టర్లు రిపోర్టు పంపించారు. అవసరమైన డబ్బును ప్రభుత్వం రిలీజ్ చేస్తుంది. హౌసింగ్ కార్యక్రమాలని 7 కోట్లు పెట్టాము. దీనిలో ఒక కోటి రూపాయలు నర్సాపురం జిల్లాలో హౌస్ సైట్స్ లెవెలింగ్ కోసం అవసరం వుంటుంది. ఎన్. ఆర్. ఇ.పి. క్రింద వాడుకోవాలని ఆదేశాలిచ్చాము. పక్కా ఇళ్ల నిర్మాణము 2500 రూపాయలతో నిర్మించే ఇళ్లు అర్బన్ ఏరియాలలో గాని, రూరల్ ఏరియాలలో గాని నిర్మించడానికి హౌసింగ్ కార్పొరేషన్ పెద్ద ఎత్తున ప్రయత్నం చేస్తున్నది. ఓంకార్ గారు మాట్లాడుతూ రాష్ట్రములో లా అండ్ ఆర్డరు బాగా లేదని చెప్పారు. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే ఇక్కడ ఎంత బాగా వుందో తెలుస్తుంది పంచాయతీ రాజ్ ఎన్నికలను జరిపించాము.

(శ్రీ ఎన్. కైపాల్ రెడ్డి :—ఇతర దేశాలతో పోలుద్దాము.

(శ్రీ కె. ప్రభాకరరెడ్డి -బాగా వుంది. అనడానికి నిదర్శనము పంచాయతీ ఎన్నికలే. సహకార సంస్థలకు ఎన్నికలను జరుపుకొంటున్నాము. 6 కోట్ల ప్రజలలో ఎన్నో రకాల వారు వుంటారు, అక్కడక్కడ ఏదో జరిగినంత మాత్రాన అంతా బాగా లేదనడం న్యాయం కాదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :—బాగా వుంది అంచే ట్విన్ సిటీస్‌లో కార్పొరేషన్ ఎలక్షన్స్ పెట్టండి.

శ్రీ కె. ప్రభాకరరెడ్డి :— మన కలహాలు. అందరూ సహకరిస్తే తప్పక పెడతాము. నాకు స పూర్ణమైన విశ్వాసం వుంది. పంచాయతీలకు ఎన్నికలు పెట్టాము. సహకార సంఘాలకు పెడుతున్నాము. కార్పొరేషన్‌కు పెట్టడం కష్టము కాదు ప్రజాస్వామ్యములో ఎవరు గెలిచినా అందరికి స్వాగతము చెబుతాము కార్యక్రమాన్ని తీసుకొనడానికి మాకేమీ భయం లేదు. ఓంకార్ గారు చౌటుప్పల్ గురించి చెప్పారు. ఇది వరకే స్టేటుమెంటు చేశాము. ఇతర మిత్రులకు సంబంధించిన విషయాలు వారికి పంపుతాను.

శ్రీ ఎం. ఓంకార్ :—స్థగియిక్ చేసిన పోలీసుకు సంబంధించిన డిస్మిసల్స్, సస్పెన్షన్స్ రద్దు చేసి జైలులో వున్నవారిని విడుదల చేసి రీ ఇన్‌స్టేట్ చేయడం జీవకారుణ్య దృష్టితో చూసి చేస్తామని హోమీ యిస్వాలని మనవి చేస్తున్నాను.

శ్రీ కె. ప్రభాకరరెడ్డి :—ముఖ్యమంత్రిగారికి అందచేస్తాను. పరిశీలన చేస్తాను. కరస్షన్ గురించి చెప్పారు. లోక్‌యుక్త బిల్లుయొక్క కమిటి రిపోర్టును ఇక్కడ పరిశీలకెట్టాము. వచ్చే సమావేశములో బిల్లును తెచ్చి ఆక్టు చేస్తాము. వెంకటేశ్వరరావుగారు కొల్లాపూర్ మాట చెప్పారు. నేను ఆ జిల్లా ఇన్ ఛార్జి మినిష్టరుగారుగా కలెక్టరుతో మాట్లాడి నిధులు యిచ్చే విషయం చూస్తాను సబ్ మెర్జుడ్ ఏరియాల గురించి చెప్పారు. ఆలోచిస్తున్నాము. పూల సుబ్బయ్యగారు రీజినల్ బోర్డుల గురించి చెప్పారు. 6 పాయింట్ ఫార్ములాకు అనుగుణంగా వీటిని ఏర్పాటు చేసుకొన్నాము. దానికి రు.100 కోట్లు పరిధానమంత్రి యివ్వడం, దానిని తెలంగాణా, రాయలసీమ, ఆంధ్రా ప్రాంతాలలోని వెనుకబడ్డ ప్రాంతాలకు 6: 3: 2 రేషియోలో కేటాయించుకొన్నాము. ఇంకా 200 కోట్లు కావాలని ముఖ్యమంత్రిగారు పరిధాన మంత్రిగారికి వ్రాశారు. శివరామన్ కమిటీ రిపోర్టు మేండేషన్స్ రాగానే నిర్ణయం తీసుకొని చేయాలి. బడ్జెటులో 10 శాతము డబ్బు వెనుకబడిన ఏరియాలకు ఏ విధంగా పంచి పెట్టాలని ఆలోచిస్తున్నాము. గౌరవ సభ్యుల అందరి సలహాలను తీసుకొని 10 శాతమే కాకుండా అదనంగా కొంత ప్రత్యేకముగా కేటాయించి ఏ విధంగా ఉపయోగించుకోవాలనేది ఆలోచిస్తాము. నార్మల్ వర్క్స్ పెద్ద ఎత్తున తీసుకొంటున్నాము. వాటిని పర్యవేక్షించి సలహాలను యిస్తే జిల్లా పరిషత్తులు మంచిగా పనిచేయడానికి వీలుటుంది. కార్పొరేషన్స్ గురించి చెప్పారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశానుసారము, వారిచ్చిన మార్గదర్శక సూత్రాలను అనుసరించి ఏర్పాటు చేయబడినవే. ఇట్లా ఆన్ని రాష్ట్రాలలో వున్నాయి. సింగరేణి కాలరీస్‌కి నష్టం వచ్చింది అన్నారు. ఇప్పుడు బాగానే పని చేస్తున్నది. లాభదాయకంగానే పని చేస్తున్నది. ఆగోరి ఇండస్ట్రీస్ గురించి చెప్పారు. మెరుగు పరిస్థితికి తీసుకు వచ్చారు. 1981-82 లో 50 లక్షల వరకు ప్లానులో పెట్టాము. స్టేట్ కో ఆపరేటివ్ బ్యాంక్ ద్వారా యివ్వడానికి కోటిరూపాయలు మంజూరు అయినది. ఫైనాన్స్ డిపార్టుమెంటులో రిలీజ్‌లో ఆలస్యము జరుగుతున్నదన్నారు. వర్షి క్వార్టర్‌కు రిలీజ్ ఇస్తున్నాము జయరాములు (శ్రీ [illegible] గిజట్టు కిందా సబ్ మెర్జుడ్ ఏరియాస్ వారికి

కోటి రూపాయలు అదనంగా యివ్వాలని చెప్పారు. పదుపాయాలు సకర్మిముగా కల్పించే చర్యలను తీసుకొంటున్నాము. శివరామకృష్ణరావుగారు లోకల్ ఫండ్ డిస్పెన్సరీలు తీసుకోవాలని చెప్పారు. కన్సర్వర్డ్ డిపార్టుమెంటుకు పంపిస్తాను. చంద్రమౌళిగారు సోషల్ సర్వీసెస్ గూర్చి చెప్పారు. ముఖ్యమంత్రిగారు చెప్పారు. మన బడ్జెట్‌లో 70 శాతం ఇరిగేషన్ అండ్ పవర్ మీద ఖర్చు పెడుతున్నాం. సోషల్ సర్వీసెస్ విద్యకు గాని, వైద్యానికి గాని, ఇతర సంక్షేమ కార్యక్రమాలకు ఎక్కువ ఖర్చు పెట్టలేకపోతున్నాము. ఏ పాపా జట్టుకు తగ్గించే పరిస్థితి లేదు. పోలవరం, శ్రీశైలం కుడి, ఎడమ కాలువలకు ఖర్చు పెట్టాలనుకొన్నాము. ఉన్న వనరులను ఏ విధంగా ఉపయోగించుకోవాలనే పద్ధతిలో ప్రయత్నం చేస్తున్నాము. హెలికాప్టర్ గురించి చెప్పారు. అట్లా అయితే మోటారు కూడ అక్కర్లేదు. నడిచిపోతే సరిపోతుంది. హెలికాప్టర్ వుండుటవల్ల 18 జిల్లాలకు ముఖ్యమంత్రిగారు 8 రోజులలో తిరిగివచ్చారు. జిల్లా పరిషత్తు సమావేశాలలో 4 గంటలసేపు కూర్చొని సుధీర్ఘమైన చర్చలలో పాల్గొనడానికి అవకాశం కల్గింది. ముఖ్యమంత్రిగారు ఏ ప్రాంతానికైనా టూర్ వెడుతున్నపుడు దానిపొడుగునా పోలీసు బందోబస్తు. ఎన్నో కార్లు వెడతాయి, వాటికయ్యే పెట్రోల్ మిగులు ఇంకా 2 హెలికాప్టర్స్ కావాలని చూస్తున్నాము. విజిలెన్స్ డిపార్టుమెంటు కావాలన్నారు. ఇరిగేషన్ అండ్ పవర్ డిపార్టుమెంటులలో దుబారాఖర్చు అవుతున్నదనే ఉద్దేశ్యముతో సెంట్రలైజ్డు విజిలెన్స్ డిపార్టుమెంటును పెట్టాము. ఏ డిపార్టుమెంటు కా డిపార్టుమెంటుకు పెడితే ఉపయోగకరముగా పనిచేసే అవకాశం వుండదని ఒక సీనియర్ ఆఫీసర్ అధ్వర్యాన సెంట్రలైజ్డు విజిలెన్స్ డిపార్టుమెంటును పెట్టాము. అని జనార్దనరెడ్డిగారికి మనవి చేస్తున్నాను. వరంగల్లు నీటి గురించి, పోచంపాడు గురించి చెప్పారు. ఆవన్నీ తీసుకోబడినాయి. కోల్ సెస్ గురించి చెప్పారు. కలెక్టరుతో మాట్లాడాను. సింగరేణి కాలరీస్‌నుంచి వసూలు చేసిన డబ్బు ఆ ఏరియాకే వెళ్ళాలి, వారికి ఒకటిన్నర కోట్లు రావలసిఉంటుంది. కంతుల వారీగా యివ్వడానికి నిర్ణయం తీసుకున్నాము. 60 లక్షలు యిచ్చాము. మచ్చీంద్రరావుగారు మల్కాజిగిరి ప్రాంతములో నీటి సరఫరా గురించి చెప్పారు. మంజీరా స్కీము పోయే దారిలో వున్న గ్రామాలకు నీరు యివ్వాలని నిర్ణయం తీసుకున్నాము, దానికి కావలసిన ఏర్పాటు జరుగుతున్నది. ముఖ్యమంత్రిగారి ఉద్దేశ్యం కాని, ప్రభుత్వ ఉద్దేశ్యం కాని రైతుల సంక్షేమానికి పాటు పడాలనే. లోన్స్ విషయంలో కాని, క్రాప్ ఇన్సూరెన్స్ విషయంలో కాని, వారికి సహాయపడాలనే అనుకంటున్నది. మధ్య దళారీలు, మిల్లర్లు పెడద లేకుండా రైతులకు లాభం కలగాలనే ఇంపుట్స్ విషయంలో కాని, ఎరువుల విషయంలో కాని, ఎలక్ట్రిసిటి విషయంలో కాని ప్రభుత్వం అన్ని చర్యలూ తీసుకుంటున్నది. ఒక్క ప్యాడి వరకే బోనస్ ఇస్తే మిగతా వాటి విషయంలో కూడా సహాయపడే పద్ధతి కూడా చూడవలసివుంది. సమగ్రమైన పథకాలు వేసి

రైతాంగానికి సకల సదుపాయాలూ కలుగజేయాలనే ఉద్దేశ్యంలో ప్రభుత్వం ఆలోచిస్తున్నది. మూడు నాలుగు రోజులలో ప్రతిపక్ష నాయకులతో ముఖ్య మంత్రిగారు ఒక సమావేశం ఏర్పాటు చేసి తగు నిర్ణయాలు తీసుకుంటారని మనవి చేస్తున్నాను.

Sri K. Bapiraju :— A burning problem of mine is there. That is in levelling the house sites in four districts of Krishna, Guntur, East Godavari and West Godavary, the Hon. Minister also stated that he is going to provide more NREP. Regarding levelling of house sites, he is undertaking for "Food for Work". Specifically the instructions are that they cannot use under NREP. My constituency is situated in Kolleru area.

Sri K. Prabhakara Reddy :— I cannot follow the hon. member. 7 కోట్ల రూపాయలు హౌసింగ్‌కు పెట్టాము. ఇంకా అదనంగా ఒక కోటి రూపాయలు లెవెలింగ్‌కు యిచ్చాము. ఎన్. ఆర్. ఇ. పి. క్రింద 40 కోట్లు ఖర్చు పెడుతున్నాము. ఇంకా అదనంగా ఖర్చు పెట్టి ఆ కార్యక్రమం పూర్తి చేయాలనుకుంటున్నాము. తొందరగా రైతుల గురించి ముఖ్యమంత్రిగారు నిర్ణయం తీసుకుని మీ అందరకూ తెలియ చేస్తారు. మైనర్ ఫారిజేక్టుల గురించి 82-88 వ సంవత్సరంలో పరిశీలిస్తాము. నెల్లూరు విషయంలో రిపోర్టు వచ్చిన తరువాత తగిన చర్యలు తీసుకుంటాము. ఎక్సైసిటి బోర్డు గురించి చెప్పారు. అది జాగానే పని చేస్తున్నది. ఆర్. సి. ఇ. ఫండ్స్ డైవర్టు చేస్తారా అన్నారు. అది అవసరం లేదు. డబ్బు చాలా వుంది అది చేయడం సమంజసం కాదు. సింగరేణి కాలరీస్‌లో జరిగిన మిస్ యూజ్ గురించి చెప్పారు. దానికి సంబంధించిన మంత్రిగారికి ఆ విషయం తెలియ చేస్తాను. రాజేశ్వరరావు గారు నిర్మాణాత్మకమైన సూచనలు చేశారు. వనరుల సమీకరణ గురించి చెప్పారు. ప్లానింగ్ కమిషన్‌కు 82-88 బడ్జెటు ప్రతిపాదనలు పంపేటప్పుడు 14 కోట్లు అదనంగా పెంచాలనుకున్నాము. అవి చర్చలు జరుగుతున్నాయి.

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి :— మెహబూబ్‌నగర్ జిల్లాలో కొన్ని ప్రాంతాలలో కామం వుంది. రిలీఫ్ కార్యక్రమాలు చేపట్టలేదు.

Sri K. Prabhakara Reddy :—If the Collector has to go ahead, the Government certainly provide funds. ఐ. ఎ. ఎఫ్. లోన్స్ గురించి ఒక గౌరవ సభ్యుడు మాట్లాడారు. అది ఏ స్థాయిలో వున్నదో, ఎక్కడ వచ్చిందో మాకు తెలియదు. ఢిల్లీలో ప్రయత్నిస్తున్నారు. దాని స్వయం ప్రతిపత్తిలో కాని, విధానంలో కాని మార్పు జరుగుతున్నదనుకోవడం పొరబాటు. ప్రభుత్వ పాలసికి అనుకూలంగానే చేస్తారనే విశ్వాసం వుంది. ఎక్సైజ్ గురించి చెప్పారు. ఇలిసిట్ లిక్కర్ జరుగుతున్నది. మేము కాదనడం లేదు. కేరళలో 40 మంది, వెస్టు బెంగాల్‌లో దీనివల్ల చాలా మంది చనిపోయారు, ప్రొహిబిషన్

పెట్టినంత మాత్రాన దీనిని అవగలమా అనేది కూడా ఆలోచించాలి. పెద్ద పెద్ద కంట్రాక్టర్లను ప్రోత్సహించకుండా టూవర్స్ సొసైటీలకు ఇచ్చి ప్రోత్సహిస్తున్నాము. మంత్రుల సహకారంతో, అధికారుల సహకారంతో ఈ సంవత్సరం సుమారు 10.2 కోట్లతో వాక్సులు వేయకుండా ఈ కార్యక్రమాలు చేయగలిగాము. ముఖ్యమంత్రిగారు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని, కమ్మర్షియల్ టాక్సు గాని, సేల్స్ టాక్స్ కాని, ఎక్సైజ్ డిపార్టుమెంటు, రిజిస్ట్రేషన్ డిపార్టుమెంటు వీటి నుండి 10 2 కోట్ల అదనంగా వనరులు పెంచుకోవటానికి కృషి చేశారు. అవసరమయితే వచ్చే సంవత్సరం ఇంకా పెంచుకొని, వనరులు సమీకరించుకొని, వచ్చే ప్లానులో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు, ప్రత్యేకంగా వీకర్ సెక్షన్స్‌కు కావలసిన కార్యక్రమాలు, ఇందిరాగాంధి గారి 20 సూత్రాలు కార్యక్రమాలు తీసుకోటానికి ప్రయత్నిస్తామని మనవిచేస్తూ ఎపొప్రియేషన్ బిల్లును ఆమోదించవలసిందిగా కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి జి. ధనలక్ష్మీవతి :—ఫుడ్ ఫర్ వర్క్ క్రింద ఫండ్స్ ఇచ్చి పనులు ఎప్పుడు తీసుకుంటారు?

శ్రీ కె. వెంకటేశ్వరరావు:—కొల్లాపూర్‌లో మా పరిస్థితులు వున్నాయి కనుక వాని గురించి మంత్రిగారు స్పెసిఫిక్‌గా ఏదైనా ఏస్యూరెన్స్ ఇస్తారా?

Mr. Deputy Speaker :—The question is.

That the Andhra Pradesh Appropriation (No.3) Bill, 1981 be taken into consideration.

The Opposition memberes pressed for division. the House divided. thus.

Ayes: 32 Noes: 13 Neutrals: Nil.

The motion was adopted and the Bill was considered.

Mr. Deputy Speaker :—The question is:

That Clauses 2, 3, Schedule 1, Enacting Formula and long title do stand part of the Bill.

The motion was adopted and Clauses 2, 3, Schedule 1, Enacting Formula and long title were added to the Bill.

Sri K. Prabhakara Reddy :—I beg to move.

"That the Andhra Pradesh Appropriation (No.3) Bill, 1981 be passed.

Mr. Deppty Speaker :—Motion moved.

The question is:

"That the Andhera Pradesh Appropriation (No.3) Bill, 1981" be passed.

The motion was adopted and the Bill was passed.

Mr. Deputy Speaker:—The question is:

That the Andhra Pradesh Appropriation (No.4) Bill, 1981 be taken into consideration.

The motion was adopted and the Bill was considered.

Mr. Deputy Speaker:—The question is:

That Clause 2, Schedule 1, Enacting formula and Long Title do stand part of the Bill,

The motion was adopted and Clause 2, Schedule 1, Enacting Formula and Long Title were added to the Bill.

Sri K. Prabhakara Reddy:—I beg to move:

That the Andhra Pradesh Appropriation (No.4) Bill, 1981 be passed.

Mr. Deputy Spaker: Motion moved.

The question is:

That the Andhra Pradesh Appropriation (No.4) Bill, 1981 be passed.

(Many Opposition members pressed for division)

The House divided thus:

Ayes:31 Noes:13 Neutrals:Nil.

The motion was adopted and the Bill was passed.

Mr. Deputy Speaker:—The left over business will be taken up in the afternoon. Now the House stands adjourned to meet again at 4-30 p.m. to-day. 2-23 p.m.

(The House then adjourned till 4-30 p.m.)

(The House reassembled at 4.30 P. M.)

Mr. Deputy Speaker in the Chair

The Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of Disqualifications (Second Amendment) Bill, 1981 (L. A. Bill No. 29 of 1981)

Mr. Deputy Speaker:—I request the Minister for Law, Courts and Legislative Affairs to move the Bill.

Sri E. Ayyapu Reddy :—Sir, I beg to move:

That the amendment made by the Andhra Pradesh Legislative Council in the Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of Disqualifications (Second Amendment) Bill, 1981 be taken into consideration.

Mr. Deputy Speaker:—Motion moved. The question is:

That the amendment made by the Andhra Pradesh Legislative Council in the Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of Disqualifications (Second Amendment) Bill, 1981 be taken into consideration.

The motion was adopted.

Sri E. Ayyapu Reddy:—Sir, I beg to move:

"In sub-clause (2) (b) of clause 1 for the figures and word "73 and 74", substitute the figures and word "73 to 76".

Mr. Deputy Speaker:—Motion moved.

శ్రీ ఇ. అయ్యపు రెడ్డి:— ఇక్కడ మనం చేసుకున్నటువంటి అమెండు మెంట్సులో 75, 76 ఐటమ్స్ యాడ్ చేసుకున్నాము. అయితే అది ఎప్పుడు ఫోర్సులోకి వస్తుంది? 75, 76 అనేది కాన్సిక్వెన్షియల్‌గా క్లాజు 1, 2(బి)లో చేర్చ వలసి ఉంది. పొరపాటున అది మరచిపోయి మనం చేర్చుకోలేదు. కాన్సిలులో ఈ డెఫిక్టు పాయింటు అవుట్ చేస్తే ఆ సవరణను ప్రతి పాదించి ఆ సవరణతో అక్కడ బిల్లు పాస్ అయింది. ఇప్పుడు ఆ సవరణను అమోదించ వలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాము.

Mr. Deputy Speaker.—The question is:

In sub-clause (2) (b) of clause 1 for the figures and word "73 and 74" . substitute the figures and word "73 to 76".

The motion was carried and the amendment was agreed to.

BILL

Sri Krishnadevaraya University Bill, 1981 (as passed by the Legislative Council) (L. C. Bill No. 6 of 1981)

Sri M. Omkar :—Sir, I am not moving and not pressing my statutory resolution.

Sri B. Venkatarama Reddy :—Sir, I beg to move:

That the Sri Krishnadevaraya University Bill, 1981 (As passed by the Legislative Council) be taken into consideration.

Mr. Deputy Speaker :—Motion moved.

(శ్రీ బి. వెంకటారామ రెడ్డి :—అధ్యక్షా, ఎంతోకాలంగా మనం ఎదురు చూస్తున్నటువంటి కృష్ణదేవరాయ యూనివర్శిటీని ఆర్డినెన్సు ద్వారా మనం ఏర్పాటు చేసుకున్నాము. ఈ కృష్ణ దేవరాయ యూనివర్శిటీ బిల్లు కౌన్సిలులో ప్రవేశ పెట్టడం జరిగింది. కౌన్సిలులో చాలా విపులమైన చర్చ జరిగిన తరువాత వారి కొన్ని సూచనలను ఇందులో ఇన్‌కార్పొరేట్ చేసిన తరువాత ఈ సభవారి కన్సిడరేషను కోసం సభా సమక్షంలో ఉంచుతున్నాను. ఇటీవల యూనివర్శిటీ అమెండుమెంట్సు యాక్టు పాస్ చేసుకున్నాము. దానిలో ఎలక్షను ఎలిమెంటు టు సెనేట్, సిండికేట్-ఇవన్నీ ప్రవేశపెట్టడం జరిగింది. మనం ఈ అసెంబ్లీలో మాట్లాడుకున్నప్పుడు గౌరవ సభ్యులు కొన్ని సూచనలు చేయడం వాటిని నేను ఇన్‌ప్రిన్సిపుల్ ఒప్పుకొనడం జరిగింది. ఉదాహరణకు లైఫ్ మెంబర్సు విషయం చూడండి. లైఫ్ మెంబర్సును హానరరీగా పెట్టాలనే మాట అన్నప్పుడు ఆ యూనివర్శిటీ అమెండుమెంట్సు యాక్టులో అప్పుడు తీసుకొని వచ్చేదానికి అవకాశం లేక రూల్సులో ఇన్‌కార్పొరేట్ చేస్తామనిచెప్పాను. అయితే ఇప్పుడు ఈ కృష్ణదేవరాయ యూనివర్శిటీ బిల్లు చర్చకు వచ్చింది కనుక లైఫ్ మెంబర్సు హానరరీ మెంబర్సుగా ఉంటారనే మాట ఇందులో చేర్పించ బడింది. ఆ విధంగా శాసనసభకు మొన్న అమెండుమెంట్సు యాక్టు ప్రవేశ పెట్టినప్పుడు జరిగిన చర్చలు ఇచ్చినటువంటి హామీని ప్రభుత్వం నిలబెట్టుకొన్నదని మనవి చేస్తున్నాను. కృష్ణదేవరాయ యూనివర్శిటీ, కాకతీయ యూనివర్శిటీ, నాగార్జున యూనివర్శిటీ ఈ మూడు టీచింగు యూనివర్శిటీలుగా పరిమితమైన జూరిస్‌డిక్షనులో ఉంటాయి. ఈ మూడు యూనివర్శిటీలకు వెంకటేశ్వర, ఉస్మానియా, ఆంధ్రా యూనివర్శిటీలకు ఉన్నంత ఎక్కువ పరిధి లేనందువల్ల సెనేట్‌కు, సిండికేటుకు సంబంధించి ఒక రకమైన సభ్యత్వం ఉండాలని ప్రభుత్వానికి ఉంది. నాగార్జున, కాకతీయ యూనివర్శిటీలలో మనం ఏవైతే పొందువరచామో వాటిని ఇప్పుడు స్టాట్యూట్సు ద్వారా పొందువరచే అవకాశం ఉంది. ఈ బిల్లులో కూడా స్టాట్యూట్సు ఏర్పాటు చేస్తున్నాము. కాబట్టి సెనేట్ సిండికేటు ఇవన్నీ స్టాట్యూట్సులో వచ్చే స్వరూపం ఇవ్వడం జరుగుతున్నది. ఆ విధంగా ఈ కృష్ణదేవరాయ యూనివర్శిటీ

బిల్లులో కొన్ని ముఖ్యమైన సవరణలు చేయడం జరిగింది. ఎక్కువ ప్రయోజన కరంగా ఉండేట్లు, ఎక్కువ ప్రజాస్వామిక పద్ధతిగా ఉండేట్లు ఈ కృష్ణదేవరాయ యూనివర్సిటీ బిల్లును ప్రవేశపెట్టామని మనవిచేస్తున్నాను. సభ్యులంతా దీనిని ఏకగ్రీవంగా ఆమోదిస్తే దీనికి ఒక ప్రత్యేకత ఉంటుంది. దీనికి ఉభయ సభలు ఏకగ్రీవంగా ఆమోదిస్తే బాగుంటుంది. మరి కారణం ఏమిటంటే అక్కడ 20 కిలో మీటర్ల దూరములోనే పరిధిలోనే ఉండేటటువంటి కాలేజస్ మాత్రమే ఉంచాలని చెప్పి యు. జి. సి. అన్నారు గాని మరి ఈ యూనివర్సిటీ అసలు బిల్డింగ్ అనంతపురానికి 11, 12 కిలో మీటర్ల దూరములో ఉన్నాయి కాబట్టి ఆ ఉద్దేశంతో జిల్లా మొత్తాన్ని కూడా పరిధిలోనికి తీసుకోవాలనే ఉద్దేశంతోటి అట్లా ప్రవేశ పెట్టడం జరిగింది. కాబట్టి ఉభయ సభల యొక్క గౌరవ సభ్యుల అందరి యొక్క ఏకగ్రీవ ఆమోదం పొందినటు వంటి ఏక్టు అని అంటే దానికి ఒక విశిష్టత ఉంటుంది అనే ఉద్దేశంతో ఏకగ్రీవంగా దీనిని ఆమోదిస్తారని చెప్పి ఆశిస్తున్నాను. సుందరయ్యగారు ఒక ఎమెండుమెంటు సూచించారు. పోయినసారి కూడా నేను చెప్పినాను. ఎసంబ్లీకి సంబంధించినంత వరకు హౌస్‌ను కమిటీలు వాటిల్లో ఎట్లా అయితే ఎల్లను జరుపుకుంటారో ఆ ప్రిన్సిపుల్ మేము సూత్రప్రాయంగా అంగీకరిస్తున్నాము. భిన్నంగా చెప్ప నందుకు అది ఏమీ లేదు అని మనవిచేస్తున్నాను. అయితే సిండికేటుకి సంబం ధించినటువంటి ఎలక్షనులో ఈ సింగిల్ ట్రాన్సఫరబుల్ ఓటులో ప్రపోర్షనల్ రిప్రజంటేషను ఇస్తున్నాము అని చెప్పి అనే మాట అన్నాము కాబట్టి సిండికేటుకి సంబంధించి కూడా ఆ మాట అనకపోతే ఏమైనా ఇబ్బంది వస్తుందేమో అనే ఉద్దేశముతోటి సుందరయ్యగారు ఈ ఎమెండుమెంటు సూచన చేసి ఉంటారను కుంటాను. అది వారు ఈ ఎమెండుమెంటు మువ్ చేయక పోయినా దాని భావము ఇంతకు ముందుగా నేను ఒప్పుకున్నట్లుగానే ఇది వరకు ఎలాగయితే ఎసంబ్లీలో ఎలక్షనుజరుగుతున్నదో అదే విధంగా జరుగుతుంది అనే మాట మనవి చేస్తున్నాను కాబట్టి దీనిని రూల్సులో మనం సూచన చేయవచ్చు ఎమెండుమెంటు చేయవలసిన అవసరం లేదని చెప్పి మనవి చేస్తున్నాను. అట్లాగే ఇక్కడ 280 మంది ఇక్కడ మనకు ఉండేటటువంటి సంఖ్య ఇక్కడ ఆ సంఖ్య ఈ సంఖ్య రెండూ చూసుకుంటే ప్రపోర్షనేటుగా మనకు రిప్రజంటేషను లేదేమో అనే భావము తోటివారు ఇక్కడ సిండికేటుకి సంబంధించి సభ్యత్వములో వాలుగు పర్సన్స్ అని అనమన్నారు. త్రీ పెర్సన్సు అని అన్నాము. ఇంతకు ముందు ఉస్మానియా ఆంధ్ర వెంకటేశ్వరా ఈ మూడు యూనివర్సిటీస్‌కి కూడా 5 పెర్సన్స్ ఉండాలి అని అనుకున్నాము. ఇవి మూడు చిన్న యూనివర్సిటీస్ కాబట్టి మూడు ఉంటే సరిపోతుందని అనుకున్నానుగాని ఇట్లా 1:3 అనేటటువంటి రేషియోలో చూసుకునేట్లయితే వాలుగు పెర్సన్సు ఉంటే మంచిది అనే ఉద్దేశముతో ఈ సవరణ సుందరయ్యగారు ఇచ్చినట్లుగా కనబడుతోంది, ఇట్లాగే ఎస్.టి.ఎస్.సి. డివిజనులో పర్సంట్ ఉన్నారు. ఉన్నారు కాబట్టి ఎస్. సి. ఆర్ ఎస్. టి. అని ఉండాలి అనే ఉద్దేశముతో వారు మాచవ

ారు. అది ఇన్ ప్రిన్సిపుల్ నేను ఏక్సెప్టు చేస్తూ ఉన్నాను. అందువల్ల ద్ద ఇబ్బంది ఏమీ రాదు. కాబట్టి అది ఎట్లా ఇన్‌కార్పొరేటు చేయాలో విధంగా రూల్సులో ఇన్‌కార్పొరేట్ చేస్తాము. ఆ కాకతీయ గార్జున యూనివర్సిటీలలో కూడా కృష్ణదేవరాయ యూనివర్సిటీలో ఏ రకంగా అయితే ఇపుడు మనం ఏర్పాటు చేస్తూన్నామో ఆ రకమైనటువంటి పద్ధతిని అక్కడ స్టాట్యూట్ ద్వారా వారు సరి అయిన ఎమెండుమెంట్సు ప్రవేశ పెట్టేటట్లుగా చేస్తామని మాత్రం మనవి చేస్తూ గౌరవ సభ్యులు సుందరయ్య గారు ఈ ఎమెండుమెంట్సు రెండూ కూడా నేను ఇప్పుడు చెప్పిన దానిని పుర్కరించుకుని విత్‌డ్రా చేసుకున్నట్లయితే దానికి తగినటువంటి పద్ధతిలో ఇన్ ప్రిన్సిపుల్ మేము ఏక్సెప్టు చేస్తున్నాము కాబట్టి వీటిలో మేము ఏ రకముగా పొందువరచవలసి ఉంటే ఆ రకంగా పొందువరుస్తామని మాట ఇస్తూ ఉన్నాను. కాబట్టి సభ్యులు తప్పకుండా ఏకగ్రీవంగా ఆమోదించాలిసందని నేను పరిశ్యేకమైన విజ్ఞప్తి చేస్తూ ఉన్నాను.

(శ్రీ పి సుందరయ్య :—అధ్యక్షా, నా సవరణ గురించి మంత్రిగారు చెప్పిన హామీ ప్రకారం వోటింగుకి నేను ఏమీ ప్రెస్ చేయడంలేదు. రికార్డులో మాత్రం అది మూవ్ చేసినట్లు ఉంటుంది. దాని యొక్క ప్రిన్సిపుల్ బట్టి చేయాలి అనేది మంత్రిగారు ఒప్పుకున్నారు. రికార్డు ఉండే దానికోసమే. వారి దృష్టికి తీసుకురావాలనే ఉద్దేశంతోనే ఇది పెట్టడం జరిగింది. అదే రీతిగా లీగల్‌గా ఇబ్బంది లేకపోతే, అది కూడా నేను ఏమీ ప్రెస్ చేయడంలేదు, రికార్డు ఉంది. ఆయన ఇన్‌కార్పొరేట్ చేస్తాము అన్నారు. అంతవరకు సంతోషం. బిల్లు మాత్రం ఏకగ్రీవంగానే ఆమోదించాలని మేము కూడా కోరుతున్నాము. దీంట్లో లోపాలు ఉంటాయా, ఇంకా ముందు ముందు ఎక్కువ చేసుకుంటాముగాని మనకు యూనివర్సిటీ కావాలి. ఇందాక మంత్రిగారు ఉపన్యాసము చెబుతూ ఇది అనంతపురానికి మాత్రం టీచింగు పెట్టుకున్నారు 20 కిలోమీటర్లు, 15 కిలోమీటర్లులోను, బిల్లాకి అంతా వ్యాపింపచేయాలని నేను ఇన్‌కార్పొరేటు చేశాను కేంద్రంలో అంగీకరిస్తారని చెప్పి ఆశిస్తున్నాము అని చెప్పారు. ఆ సందర్భంలోనే, మంత్రిగారు చేయగలిగింది ఏమీ లేదనుకోండి, యూనివర్శిటీ గ్రాంట్స్ కమీషన్ మీద లేక ఇంటర్‌లో ఎడ్యుకేషన్ దాని మీద యూనివర్సిటీ బోలసీ మీద కొంత మా అభిప్రాయాలు చెప్పక తప్పదు. అసలు బాగా అభివృద్ధి చెందివటువంటి యూరపు దేశాలలో ఎఫిలియేటెడ్ టీచింగు యూనివర్సిటీ అని పెట్టడంలో అర్థము ఉంది. న్యాయం ఉంది. ఎందుకంటే ఒక యూనివర్సిటీకి అనేక డిపార్టుమెంటులు పెట్టి స్పెషలైజేషన్ పెట్టి నప్పుడు ఆక్స్‌ఫర్డు యూనివర్సిటీ కానివ్వండి, కేంబ్రిడ్జి యూనివర్సిటీ కానివ్వండి, అదేరకంగా ఫ్రాన్సులో ఉన్నటువంటి యూనివర్సిటీ అది ఒక పెద్ద ఇన్‌సిట్యూషన్ వేలమందికి చదివే దానికోసం ప్రత్యేకంగా చేయడానికి వచ్చాయి. దానితో కూడా ఎఫిలియేటెడ్ యూనివర్సిటీస్ కూడా ఉంటున్నాయి. కాని మనం కూడా ఏ

యూనివర్సిటీస్ పెట్టినా టీచింగు యూనివర్సిటీస్ జిల్లాకి ఒకటి పెడదామా రెండు జిల్లాలకు ఒకటి పెడదామా అటువంటి ప్రత్యేకమైన టీచింగు యూనివర్సిటీస్‌కి — కనిసం మన ఆంధ్ర రాష్ట్రంలో లేవు. పేరుకి టీచింగు యూనివర్సిటీ స్పెషలైజేషను యూనివర్సిటీ అన్నాముగాని అది ఇంకా డెవలప్ కాలేదు. జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ ఢిల్లీలో కానివ్వండి లేకుంటే ఆలిఘర్, బెనారసు యూనివర్సిటీ లాంటివి కొంతకాలము తరువాత డెవలప్ అయినాయి. కాని ఆక్కడ కూడా వీటికి ప్రత్యేకంగా కూడా ఆ రకమైన ప్రత్యేకమైన ఇన్‌స్టిట్యూషన్సు డెవలప్ చేయడానికి కావలసిన డబ్బు అవసరం. యూనివర్సిటీలు మనం ఏర్పాటు చేసుకునే దాకా ఈ టీచింగు యూనివర్సిటీ అనే పేరుతో యూనివర్సిటీ విద్యావిధానాన్ని అందరికి సాధ్యమైనంత అందుబాటులో ఉండేటట్లు చేయవలసింది పోనిచ్చి అదే భిక్షం ఎత్తినట్లుగా బ్రతిమిలాడి బ్రతిమిలాడి ఒత్తిడి చేయగా చేయగా నామమాత్రంగా 20 కిలోమీటర్లు అని టీచింగు అని ఈ రకముగా పెట్టడం సరి అయిన పద్ధతి కాదని మాఅభిప్రాయం. న్యాయంగా మనకు ఉన్నటువంటి ఐదు యూనివర్సిటీలు తీసుకున్నప్పుడు ఆంధ్ర యూనివర్సిటీ యొక్క జూరిస్‌డిక్షన్ వెంకటేశ్వరా యూనివర్సిటీ జూరిస్‌డిక్షను ఉస్మానియా యూనివర్సిటీ యొక్క జూరిస్‌డిక్షను ఈ మూడు యూనివర్సిటీస్‌కి కొన్ని జిల్లాలు పెట్టారు. పరీక్ష విధానంలో కానివ్వండి, సిలబస్ విధానంలో కానివ్వండి వారికి ఏ మాత్రం ఇచ్చిన ఇన్ని జిల్లాలకు మాత్రం పెట్టాను. మన కున్నటువంటి ఈ నాగార్జున యూనివర్సిటీ అని బెజవాడ, తెనాలి, గుంటూరు, నాగార్జునకొండ ఇంకా చాల దూరములో ఉంది. అది నాగార్జున ఇంజనీరింగు కాలేజీ అని పెట్టి దానిని ఇక్కడ హైదరాబాదులో పెట్టారు. అక్కడ నాగార్జున కొండ అని పేరు మాత్రం ఉంది. అక్కడ మాత్రం యూనివర్సిటీ లేదు. కాని అక్కడ ఉండడం మంచిదా లేకుంటే జనాభాకి సమీపంగా ఇక్కడ గుంటూరు విజయవాడ అటువంటి కేంద్రాలకు సమీపంగా 10కిలో మీటర్లో 20 కిలోమీటర్లో అక్కడ పెట్టుకుంటాము అనే సంగతి నేను ఆ చర్చకు పోవడంలేదు. కాని టీచింగు యూనివర్సిటీ అనే పేరుతో చుట్టుప్రక్కల అందుబాటులో ఉన్న జిల్లాలకు దానిని వర్తింప చేయకుండా ఈ పేరుతో మాత్రం దీనిని పెట్టి కుదించే విధానం నాకు ఏమీ తలా తోక లేని విధానంగా కనబడుతోంది. న్యాయంగా ఆంధ్ర యూనివర్సిటీ జూరిస్‌డిక్షన్ శ్రీకాకుళం నుంచి విజయవాడదాక, అదే రకంగా ఉస్మానియా యూనివర్సిటీ యొక్క జూరిస్‌డిక్షన్ తెలంగాణాకి అదే ఒక కాకతీయ యూనివర్సిటీలో ఉన్న కొద్ది పాటి ప్రాంతాన్ని పోనిచ్చి శ్రీ వెంకటేశ్వరా యూనివర్సిటీ నెల్లూరు.——

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—అది యూనిటరీ టైపు యూనివర్సిటీ కదా?

శ్రీ పి. సుందరయ్య :—అయ్యా అటువంటిది అనవసరం ఇప్పుడు మన దేశానికి అలాంటి లేదు. ఈ యూనివర్సిటీలు అన్నీ కూడా జూరిస్‌డిక్షన్ 2, 3 జిల్లాలకు, మన 5 యూనివర్సిటీలు కూడా, అక్కడ ఎడ్యుకేషన్ యూనివర్సిటీ చేసేదానికి 2, 3 జిల్లాలు, ప్రతి జిల్లాకి పెట్టుకుంటే ప్రతి ముఖ్యమైన కేంద్రంలో

అఫిలియేటింగు యూనివర్సిటీ పెట్టుకునే పరిస్థితి వచ్చినప్పుడు చూసుకుందాము. అ ఏమి అన్నట్లయితే కృష్ణదేవరాయ యూ ని వ ర్సి టీ అనంత జిల్లా, వారు అనంతపురానికి 15 కిలోమీటర్లు అన్నారు, మంత్రిగారు జిల్లా టికి వర్తింప చేశారు. నాగార్జున యూనివర్సిటీ అది గుంటూరు, తెనాలి విజయవాడ, మిగిలిన గుంటూ జిల్లా అంతా, కృష్ణా జిల్లా అంతా కూడా దాని జూరిస్‌డిక్షన్‌కి లేదు. దానికి మనం ఆంధ్ర యూనివర్సిటీకి పెట్టాము. ఎందుకు ఈ డిఫరెన్సియేట్ చేయాలో దాని స్పెషాలిటీ ఏమిటో మనకు అర్థము కాదు. ఇంకా ఎక్కువ టీచింగు యూనివర్సిటీస్ పెట్టుకుని పరిధి చేసి అక్కడ స్టూడెంట్సు అందుబాటులో ఉండి స్పెషలైజేషను ఉన్నప్పుడు వస్తుంది. అందు కేత ఏమైనా ఎడ్యుకేషనుకి ఎడ్యుకేషనిస్టులు మాకు అన్ని తెలుసు అనుకుంటారు. ప్రజలయొక్క కోరికలు అక్కడ విద్యార్థులయొక్క కోరికలు అన్నీకూడా సమాన యూనివర్సిటీకి కావలసిన ఫండ్సు నుంచి ప్రొవైడు చేయకుండా ఉన్నాయి. మా అభిప్రాయం మాత్రం ఏమిటంటే ఇప్పుడు ఆంధ్ర యూనివర్సిటీ కొద్దిగా అటు ఇటు మార్పు చేసుకోండి ఒక 4, 5 జిల్లాలకు. తూర్పు గోదావరి జిల్లాకు ఒకటి పెట్టి పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు ఇంకా వీలైతే ప్రకాశం జిల్లా-ఇప్పుడు ప్రకాశం జిల్లా ఇటు ఉందో అటు ఉందో తెలియదు.

శ్రీకాకుళం నుంచి కావలి దాకా యీ రకంగా పెట్టుకోండి మాకు అభ్యంతరం లేదు. నాగార్జునలో ఉన్నటువంటి దీనికి 8, 4 జిల్లాలు కలప కూడదా? ప్రకాశం, గుంటూరు, కృష్ణా, వెస్ట్ గోదావరి నాలుగు జిల్లాలు మెయిన్‌టైన్ చేసుకుంటే ఎడ్యుకేషన్ యినిస్టిట్యూషన్ వస్తుంది అనంతపురంకు పెట్టుకున్నారు. తిరుపతి యూనివర్సిటీ ఒకటి ఉంది. దీనికి దగ్గరగా అందుబాటులో ఉన్నటువంటి 2, 3 జిల్లాలకు పెట్టండి. ఇంకొక 2, 3 జిల్లాలకు శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీ వస్తుంది. కాకతీయ యూనివర్సిటీ ఉందంటే అది 20 కిలోమీటర్లు వరంగల్లు టౌన్‌కు కవ్‌టైన్ చేస్తే అర్థం యేమిఉంది? వ్యాయానికి తెలంగాణా జిల్లాల్లో యిన్ని జిల్లాలు ఉన్నప్పుడు ఖమ్మం, వరంగల్లు, కరీంనగర్, ఆదిలాబాదు యిది యెక్కడనో దూరంగా ఉంది కాబట్టి దీనిని రెండు జిల్లాలుగా చేసి ఆదిలాబాద్ జిల్లాను ఒకటి క్రింద చేసి యీ నాలుగు జిల్లాలు యీ కాకతీయ యూనివర్సిటీ క్రింద, అదేరకంగా నల్గొండ, మహబూబ్‌నగర్, మెదక్, రంగారెడ్డి జిల్లా, ఆదిలాబాద్ కనుక కలిపి ఉస్మానియా యూనివర్సిటీ క్రింద చేసి వీటినన్నింటిని సమానంగా చేసి అందుబాటులో విద్యార్థులకు అపిలియేటెడ్ కాలేజీలు ఉండేటట్లు చేసి దానికి కావలసిన ఫండ్స్ యిచ్చి డెవలప్ చేస్తే ఆంధ్రప్రదేశ్‌లో ఉండే విద్యార్థులందరికీ యీ యూనివర్సిటీ ఎడ్యుకేషన్ దాదాపు పరిసమానంగా అందుబాటులో ఉండేటట్లుగా చేస్తే వీలుంటుంది. అని చదవడానికి వీలుంటుంది. నేను యు.పి. విషయం తీసుకుంటాను. మాకు స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి కేవలం యు.పి లీడర్స్ ఇందిరాగాంధి గారిని అనాలని కాదు కాని అక్కడ యెంత అవకతవకగా ఉందో చూడండి. ఆగ్రా యూనివర్సిటీ అఫిలియేటింగ్ యూనివర్సిటీ. ఈ ఆగ్రా యూనివర్సిటీలు

దాదాపు ఢిల్లీ నగర నుంచి ఘోరక్‌పూర్ దాకా అక్కడున్న టీచింగ్ స్టేఫ్ యినిస్టిట్యూషన్ ఒకటే ఉంది. అదేరకంగా బెనారస్ యూనివర్సిటీ, అలహాబాద్ యూనివర్సిటీ అస్థి కొద్ది కొద్దిగా పెట్టి మొత్తం యు.పి.లో ఉన్న యూనివర్సిటీ యు.పి.లో ఉన్న యూనివర్సిటీలు అన్నిటిలో ప్రధానంగా ఆగ్రా యూనివర్సిటీ కిందం చేర్చారు. దానివల్ల ప్రయోజనం యేమి ఉంది? అందరికీ అందుబాటులో ఉంటుందో ఎక్కడనో దూరంగా ఉన్నటువంటి కాలేజీలు తీసుకొని వచ్చి ఒక సెంటర్‌కు అఫిలియేట్ చేయడం మరి విక్రతంగా ఉంది. అదే కాకుండా ఉన్న యూనివర్సిటీకే ఫండ్స్ యిచ్చి అందరికీ అందుబాటులో ఉండేటట్లు కాలేజ్ అడ్మినిస్ట్రేషన్ ఆఫిలియేటెడ్ కాలేజీలు, కానిస్టిట్యుయంట్ కాలేజీలు నిర్మాణంగా ఉండేటటు డెవలప్ చేస్తే అర్థం ఉంది. లేక చాలా స్పెషాలిటీగా వచ్చినటువంటి జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ, ఒక దశలో బెనారస్ యూనివర్సిటీ అలీఘర్ యూనివర్సిటీ యింకొక రకంగా ఉందనుకుంటే అటువంటివి వదిలిపెట్టినా 2, 3 జిల్లాకు టీచింగ్ యూనివర్సిటీ అన్నిటిలో తయారు చేయడం మంచిది గదా యు.పి.లో యేమి చేసుకుంటారో మనకు అనవసరం. కాని మన రాష్ట్రంలో ఎన్నటువంటి యూనివర్సిటీలు 2, 3 జిల్లాలకు యీ అఫిలియేటెడ్ కాలేజీలు, కానిస్టిట్యుయంట్ కాలేజీలు రెండూ సమానంగా పెంచేదానికి విద్యార్థులు అందరికి పోస్టుగ్రాడ్యుయేట్, అండర్ గ్రేడ్యుయేట్ కోర్సులు సక్రమంగా ఉండి సరియైన అడ్మినిస్ట్రేషన్ చేసే దానికి 2, 3 జిల్లాలు కలిపి అందుబాటులో ఉండేటట్లు చేయడం మంచిది. కాని యీ టీచింగ్ యూనివర్సిటీ పెట్టి యీ పరిధిలో చేయడం మంచిది కాదు. అయితే దురదృష్టవశాత్తు మన రాష్ట్రం పరిక్షుభ్వానికి అధికారం ఉంది. కంకరెన్సు పబ్లిక్ అని పెట్టి యూనివర్సిటీ ఎడ్యుకేషన్ ఢిల్లీ అనుమతి రానిదే రావడం లేదు. వారి దయాదాక్షిణ్యాల పైన అధారపడి ఉంది ఏమైనా కాని యీ వర్ధతి మానుకొని విద్యార్థులు అందరికీ యీ యూనివర్సిటీ ఎడ్యుకేషన్ దాదాపు సమాన స్థాయిలో అందుబాటులో ఉండేటట్లు ఉంటే మంచిది మంత్రిగారు ఆయన చెప్పిన ఉపన్యాసం బట్టి ఆయన కూడా దానిని చేయడం మంచిదని, స్పెషలైజేషన్ చేసే దానికి యి నివర్సిటి ఉంటే వేరు అని అంగీకరించినారు. దానిని మా తరుపున చెప్పినాము. కేంద్రంలో యిందిరా కాంగ్రెసు ఉంది. మన రాష్ట్రంలో కూడా ఇందిరా కాంగ్రెసు ఉంది. కాబట్టి దానిని ఆ రకంగా చేస్తారని ఆశిస్తూ మా పార్టీ తరపున మా పార్టీ అభిప్రాయాలు చాలా క్షుణ్ణంగా చర్చించడం జరిగింది. మన సవరణలు పెట్టడంలో అర్థం లేదు. దానిలో చేసిన 2, 3 సవరణలు మంత్రిగారు యిదివరకే అంగీకరించినారు. జరిపారు. అది ఆచరణలో చేస్తామని అన్నారు. అందువల్ల ఓటింగు నేను సవరణలు పెట్టకుండా యీ బిల్లును యేకగ్రీవంగా అంగీకరిస్తూ భవిష్యత్తులో దీనిని యింప్రూవ్ చేయాలని మనవిచేస్తున్నాను.

శ్రీ పి. సుబ్బయ్య :—అధ్యక్షా, రాయలసీమ ప్రజలు శ్రీ కృష్ణదేవరాయ యూనివర్సిటీ కావాలని కోరుతూ వచ్చారు. దీనికి రూపకల్పన చేసి బిల్లు రూపొం

అఫీసు ముందుకు తెచ్చినందుకు చాలా సంతోషం. అయితే మంత్రిగారు దీని ఆర్బిట్రేషన్ యొంత అని అంటే 20 కిలో మీటర్లు పరిధి, ఆ తర్వాత జిల్లా అని అన్నారు. జిల్లా, 20 కిలో మీటర్లు పరిధిలో ఉండే యూనివర్సిటి.

శ్రీ వి వెంకట్రామరెడ్డి :—పరిజిసిల్ గా వారు యిచ్చింది 20 కిలోమీటర్ల పరిధి. మనము జిల్లా అని పెట్టినాము.

శ్రీ పి. సుబ్బయ్య :—జిల్లా, అని చెప్పారు. ఆదికూడా మనము ఆనుకున్నదే కాని యు.జి.సి వారు ఒప్పుకోవాలి. తర్వాత వాళ్ల కండిషన్స్ లిస్టులో ఉంది కాబట్టి కేంద్ర ప్రభుత్వం అమోదం, చదనుగణంగా సుందరయ్య గారు చెప్పినట్లు యింకొక పద్ధతి యిక్విటబుల్ డిస్ట్రిబ్యూషన్ కూడా ఉండాలి ప్రకాశం జిల్లా తీసుకొనిపోయి విశాఖ పట్టణంలో ఉంచే యేర్పాటుగా అందులోటులో ఉంటుందో ఆలోచన చేయాలి. వారు చెప్పినట్లు స్పెషలైజేషన్ యూనివర్శిటీ ఉంచే అది కేవలం స్పెషలైజేషన్ యూనివర్శిటీ ఒకటే వచ్చింది ఎట్లా కాకుండా జిల్లా విభజన కూడా యూనివర్శిటీకి అనుగుణంగానే ఉండాలి యూనివర్సిటీ అనే పదానికి విశ్వ విద్యాలయాలు అనేటటువంటి న్యాయంగా లేకుండా యేదో కొద్ది పరిధిలో ఉండే అంత కావ్యం ఉండదు. పోతే అనంతపురం శ్రీకృష్ణదేవరాయ యూనివర్శిటీ వస్తోంది. అక్కడ వేసేటటువంటి వైస్ ఛాన్సలర్ కాని ప్రొఫెసర్స్ కాని ఆ ప్రాంతపు అభిరుచులను దృష్టిలో పెట్టుకొని అక్కడ పరిస్థితులు సజావుగా కొనసాగే విధంగా వేస్తే బాగుంటుంది. సుందరయ్యగారు తెచ్చిన సవరణలు రూల్సు రూపకంగా చేస్తామని చెప్పారు. బాగానేఉంది. మా పార్టీ తరపున యీ బిల్లును యేకగ్రీవంగా బలపరస్తున్నాము.

శ్రీ ఎల్. ఈశ్వరరావు :—అధ్యక్షా, యెన్నో సంవత్సరాల నుంచి 5-00p.m.
రాయలసీమ ప్రజలు కలలు కంటున్న శ్రీ కృష్ణదేవరాయ యూనివర్శిటి విద్యా శాఖా మంత్రి గారు భవను వెంకట్రామరెడ్డిగారి సహాయంలో వచ్చినందుకు చాలా సంతోషిస్తున్నాము. యూనివర్శిటీని యేర్పాటు చేయగానే పరిగాదు. దానికి కావలసిన యు.జి.సి. గ్రాంట్ మీట్ కావడానికి కావలసిన ఫండ్స్ మన రాష్ట్ర ప్రభుత్వం సమకూర్చవలసి ఉంది. మనము రెండు కోట్ల రూపాయలు యు.జి.సి. గ్రాంట్‌ను మీట్ కావడానికి కావలసిన ఫండ్స్ సమకూర్చినప్పుడే మనము యు.జి.సి. గ్రాంట్స్ వచ్చిన తర్వాత యూనివర్శిటీలు అభివృద్ధి అవుతాయి. ఉదాహరణకు నాగార్జునా యూనివర్శిటీకి యింకా 89 లక్షల గ్రాంట్ మన రాష్ట్ర ప్రభుత్వం యిస్తేనే కాని యు.జి.సి. గ్రాంట్‌ను మీట్ అయ్యే పరిస్థితి లేదు. ఉదాహరణకు మన నాగార్జున యూనివర్శిటీ 5 ఏండ్ల క్రిందట పెట్టారు 89 లక్షల గ్రాంటు యి కనూ రాష్ట్ర ప్రభుత్వము యిస్తేగాని యు. జి సి. మీట్ అయ్యే పరిస్థితిలో లేము. 5 సంవత్సరముల క్రింద పెట్టిన నాగార్జున యూనివర్శిటీ ఇంతవరకు అభివృద్ధి పరచలేదు. ఈ విధంగా కృష్ణదేవరాయ యూనివర్శిటీని కూడా అదే పరిస్థితికి తీసుకొని పోతారేమో నేది ఒక సందేహము కలుగు

తుంది. ఈ పరిస్థితికి రాకుండా యూనివర్శిటీని అభివృద్ధి పరచడానికి కావలసిన ఫండ్సును రాష్ట్ర ప్రభుత్వము ప్రత్యేకంగా కేటాయించవలసిన అవసరముంది. సిండికేట్‌లో, సెనేట్‌లో నియామకము జరిగేటప్పుడు లేదా ఎలెక్షన్ జరిగేటప్పుడు ఒక సూచన చేయదలచుకొన్నాను. ఎందువలనంటే అధ్యాపకులల్లో గాని, ప్రొఫెసర్స్ గాని, రీడర్స్ గాని, వాళ్ళపై నిబంధించిన బ్లడ్ రిలేషన్ ఎవరయినా పోటీ చేసేవాళ్లలో వుంటే, వాళ్ళు సెనేట్‌లోగాని, సిండికేట్‌లోగాని గెలిచినపుడు యూనివర్శిటీలో అక్కడున్న వారి బంధువులు అధ్యాపకులుగాని ఉపాధ్యాయులు గాని వారికి అనుకూలంగా సిండికేట్ గాని, సెనేట్‌లోగాని, ఏయినా సెలెక్షన్స్‌లోగాని ఎగ్జామినేషన్స్‌లో గాని, అపాయింట్‌మెంట్స్‌లోగాని స్కాలర్‌షిప్స్ విషయంలోగాని, మరి యూనివర్శిటీకి సంబంధించిన మరే వ్యవహారములో గాని తీర్మానాలు చేయడం గాని, లేదా వారికి సంబంధించిన వారిని తీసుకొని రావడంగాని, చేసి, గుత్తాధిపత్యం వహించి, అధికార్లపై ఒత్తిడి చేసే అవకాశము ఎంతయినా వుంది. కాబట్టి దాన్ని దృష్టిలో పెట్టుకొని రక్తసంబంధము గల వారిని సిండికేట్‌కు గాని, సెనేట్‌కు గాని పోటీ చేయకుండా విద్యాశాఖ మంత్రి గారు ప్రయత్నము చేస్తారని ఆశిస్తున్నాను. యు.జి.సి. గ్రాంటును మీట్ అవుటకు, 89 లక్షలు త్వరలో రిలీజ్‌చేసి, యు. జి. సి. గ్రాంటు నుండి వచ్చే ఫండ్సును త్వరలో రప్పించి, యూనివర్శిటీని అభివృద్ధి పరచాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎం వెంకయ్య నాయుడు :—అధ్యక్షా, కృష్ణదేవరాయ యూనివర్శిటీ సాధించినందుకు రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రత్యేకంగా విద్యా శాఖ మాత్యులను అభినందిస్తున్నాను. రాయలసీమ ప్రజల చిరకాల వాంఛలలో ఇదొకటి. ఆ ప్రాంత ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా వుంటుందనే విషయంలో సందేహం లేదు. యూనివర్శిటీ బిల్లు పాస్ చేసే సందర్భముగా విద్యా శాఖ మంత్రిగారిని రాష్ట్రములో వున్న విశ్వ విద్యాలయాలకు ఎన్నికలు జరిపే హామీని యివ్వాలని మనవి చేస్తున్నాను. వెంగళరావు గారి హయాములో ఎమర్జెన్సీలో ఎన్నికలు రద్దుచేసి, రాజకీయవాదులను నామినేట్ చేసి, యూనివర్శిటీని కలుషితము చేశారు. దీన్ని మంత్రిగారి దృష్టికి తెస్తున్నాను. ఈశ్వరరావు గారు చెప్పినట్లు, వైస్ ఛాన్సెలర్స్‌ను గాని, ఆఫీసర్సును గాని వేసే టప్పుడు ఆ రీజియన్‌లో వాళ్ళయొక్క ఐడెంటిఫికేషన్ వున్నప్పటికీ కూడా, అక్కడ లోకల్ పాలిటిక్స్‌తో, కమ్యూనల్ టెన్షన్‌తో సంబంధములేని వ్యక్తులను వేయాలని కోరుతున్నాను. ఎందుకంటే నాగార్జున యూనివర్శిటీ రెండుగా తయారైంది. అదే విధంగా అనంతపురం పి.జి. సెంటర్ క్యాస్టు మీద విభేదాలు వచ్చి, రెండుగా గ్రూప్స్ ఏర్పడ్డాయి. ఆంధ్ర యూనివర్సిటీలో అదే పరిస్థితి వచ్చింది. ఇప్పుడు అదృష్టవశాత్తు వైస్ చాన్సెలర్ సమర్థవంతంగా పని చేస్తున్నాడు కాబట్టి చాలా వరకు ఆంధ్ర యూనివర్శిటీ మెరుగుపడింది. ఇదే పరిస్థితి కొనసాగాలి. ప్రతి యూనివర్శిటీ క్యాస్టు బేస్డు ప్రొడక్షన్స్‌ని తయారుచేసే సెంటర్స్ క్రింద తయారవుతున్నవి. దురదృష్టకరమైన విషయం, హైస్కూలు, కాలేజి లేవెల్‌లో కులం

అభి: ...గతి ఎవరూ అనుకోరు. యూనివర్శిటీకి వెళ్ళేసరికి క్యాస్టిజమ్‌లో పడిపో
ఆ: ...న్నారు. వైస్ చాన్సెలర్ స్థాయిలో వున్న వ్యక్తులు కొందరు ఇటువంటి వాటిని ప్రోత్సహించడం జరిగింది, అందుకే వైస్ చాన్సెలర్ మీద పుస్తకాలు వ్రాసి, అందులో తెలుగు భాష ప్రాపీణ్యతనంతా చూపించారు. వైస్ చాన్సలర్స్‌ను గాని, రిజిస్ట్రార్స్‌ను గాని ఏఫిషియంట్ సర్వన్స్‌ని, రికగ్నిషన్ వుండే వ్యక్తులను చూచి వేయవలెను. ఆంధ్ర ప్రదేశ్‌లో విశ్వవిద్యాలయాలకు సెనెట్‌కు, సిండికేట్‌కు, అకడమిక్ కౌన్సిల్‌కు వీలైనంత త్వరలో ఎన్నికలు జరిపించవలసిందిగా కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

(శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు :—అధ్యక్షా, ఈ బిల్లును ప్రవేశపెట్టినందుకు హర్షాన్ని వెలిబుచ్చుతూ, కొన్ని సూచనలు మంత్రిగారి దృష్టికి తేదలచుకొన్నాను. ఈ విశ్వవిద్యాలయానికి అనంతపురాన్ని కేంద్రంగా ఏర్పాటు చేస్తున్నారు. వాకు తెలిసినంతవరకు అనంతపురంలో వున్న వుమెన్స్ కాలేజీని (శ్రీ సత్యసాయి అధ్వర్యాన పుట్టపర్తిలో నడుస్తున్న కాలేజీని యూనివర్శిటీ చేయడానికి ఈ మధ్యనే యు.జి.సి. ఒప్పుకున్నది. పేపరులో కూడా వచ్చింది. దాని పర్‌ప్యూలోకి తీసుకొంటారని తెలుస్తున్నది. అట్లా కాకుండా అనంతపురంలో యూనివర్శిటీని పెడుతూ అక్కడ స్థానికంగా వున్న కాలేజీని కృష్ణదేవరాయ యూనివర్శిటీలో పెడితే మంచిదని నేను అభిప్రాయపడుతూ మంత్రి గారికి తెలియజేస్తున్నాను.

రెండవది అక్కడి అంకిరెడ్డి అనే ఒక రిజిస్ట్రార్ గా పనిచేస్తున్న ఆయన మీద చాలా ఆరోపణలు వచ్చాయి. వైస్ చాన్సెలర్ గాని ఎంక్వయిరీ చేయమని వ్రాశారు. ఆయన క్రింద పనిచేస్తున్న రిజిస్ట్రార్ మీద వైస్ చాన్సెలర్ న్యాయంగా నిష్పాక్షికంగా ఎంక్వయిరీకండక్టు చేయాలంటే సాధ్యమయ్యేపనికాదు. కాబట్టి బయటివారితో ఎంక్వయిరీ చేయిస్తే న్యాయం జరుగుతుంది. ఈ యూనివర్శిటీకిసంబంధించిన రూల్సు విషయంలో ఒకటి మనవి చేయవలసిన అవసరముంది. సిండికేట్‌కు, సెనేట్‌కు అప్పుడప్పుడు ఎలెక్షన్స్ జరుగుతూ వుంటాయి. కొందరు ఎంనికి తగిన మనుషులు పోటీ చేస్తూ వుంటారు. అయితే వాళ్ళకు యూనివర్శిటీలో పనిచేస్తున్న లెక్చరర్స్‌తోగాని, లేదా మరేకాటాగరీలో పనిచేస్తున్న వారితోగాని, రక్తసంబంధములేని వారినే పోటీలో పాల్గొనేటట్లు చేయడం మంచిదని వా అనుభవంలో కనబడుతున్నది. ఎందుకంటే, ఉస్మానియా యూనివర్శిటీకి ఇక్కడ పుల్లారెడ్డి అనే ఒకాయనను సిండికేట్ మెంబరుగా నామినేట్ చేశారు. ఆయన భార్య అక్కడ లెక్చరర్ గా పనిచేస్తున్నది. ఆయన్ని దృష్టిలో పెట్టుకొని, రీడర్ పోస్టుకు సాధారణంగా పి.హెచ్.డి. క్వాలిఫికేషన్ అడుగుతూ వుంటారు. అయితే అది అవసరం లేదని ఒకనిర్ణయం చేయించి ఆయన ఇం డైరెక్టుగా ఈ విషయ లో ఇన్‌ఫ్లుయెన్స్ చేయించడం జరిగింది. It is desirable that some modification should be made in the Rules, stating that the persons who are having his/her relatives/close blood relatives among the workers either as teaching or non-teaching staff should not be eligible to contest for Syndicate or Senate or Academic Council'. అనేటటు

వంటిది రూల్సులో మార్పు తీసుకొని రావలెనని కోరుతున్నాను. వుమెన్ కాలేజీలో చాలా మంది మగ లెక్చరర్స్ పనిచేస్తున్నారు. ఒకవైపు లేడీస్‌లో నే చాలా మంది ఎం.ఎ:, ఎం.ఎస్‌సి., ఎం.కాం., పాసయి అనేక సంవత్సరాలుగా నిరుద్యోగులుగా బాధపడుతూ ఏకారణంవల్లనో....

(శ్రీ బి. వెంకట్రామ్ రెడ్డి :— అది యూనివర్శిటీ బిల్లులో లేదు. అది సెపరేట్ ప్రశ్న రూపములో వచ్చింది. వారి అభిప్రాయంతో నేను ఏకీభవిస్తున్నాను. ఎందుకంటే యూనివర్శిటీలో భర్తలు కూడా పనిచేయవలసిన పరిస్థితి వుంటే నే వేయడం జరిగివుంటుంది. లేడీస్ వుంటే వేయాలని గౌరవ సభ్యులయొక్క భావమని నేను అనుకొంటున్నాను.

(శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు:— పరిస్థితి ఇక్కడ అట్లా లేదు. భవిష్యత్తులో అట్లాలేకుండా చేయండి.

(శ్రీ బి. వెంకట్రామ్ రెడ్డి :— అది నేను ఒప్పుకుంటున్నాను. ప్రస్తుతం ఎక్కడయినా లేకపోతే వేస్తున్నామంతవ్, మరేమీకాదు. ఎక్కడయినా లేడీస్ లేనిచోట లేదా కెంట్స్ విషయంలో ఎక్కడయినా పేరెంట్స్ 80-90 ఏండ్లు వుండి కదలలేని పరిస్థితి వుండి ప్రత్యేకమైన కారణాలు వుంటేత్ప మగవారిని వేయడం లేదు.

(e) By and large we are very careful about it.

మేము ఆ రకంగా ఇన్‌స్ట్రక్షన్స్ కూడాయిచ్చాము. వీదయినా వారి దృష్టికి వస్తే నాకు తెలియజేయండి. దీనిలో పైం వృధా చేయవద్దు.

(శ్రీ వి. శోభనాద్రీశ్వర రావు:—మంత్రిగారు నాభావాన్ని అర్థము చేసుకొన్నారు. సంతోషం. అదే లైనులో ప్రికాషన్స్ తీసుకొన్నామని అన్నారు సంతోషం.

Mr. Deputy Speaker:—The question is: that Sri Krishnadevaraya University Bill, 1981, as passed by the Legislative Council be taken into consideration.

The Motion was adopted and the Bill was considered.

Mr. Deputy Speaker:—The question is:

that Clauses 2 to 47 do stand part of the Bill.

The Motion was adopted and clauses 2 to 47 were added to the Bill.

Mr. Deputy Speaker:—There are two amendments to schedule given by Sri P. Sundaraiah. I think, they are not pressed.

Sri P. Sundaraiah:—Sir, I am moving my amendments.

అఫీ "In item (iii) of Class-II under the heading 'The Syndicate' in
ఆ' schedule for the words 'three persons ..... backward classes'
bstitute the following:—

'four persons elected from among themselves by the members of the Andhra Pradesh Legislative Assembly of whom one shall belong to the scheduled caste or scheduled tribe and one shall belong to backward classes."

'In item (iii) of class-II under the heading. The Syndicate' in the schedule add the following at the end of the said item (iii) (before the proviso)

'In accordance with the principle of proportional representation by means of the single transferable vote."

Mr. Deputy Speaker :—Amendments moved.

(శ్రీ) వి. సుందరయ్య —అధ్యక్షా, యీ ఎమెండు మెంట్సు అన్ని రూల్సు లో చేయడము కష్టము. మరొ అట్లా చేసి కౌన్సిల్ కు పంపించడం కూడా సాధ్యం కాకపోవచ్చు అవసరము అయితే తరువాత నెక్సు సెషన్ లో చట్టంలో లేనిది ఏమైన ఉంటే వాటిని తీసుకొని ఎమెండ్ మెంట్సు తీసుకురావచ్చును. ఇపుడు నేను తెచ్చిన ఎమెండ్ మెంటు సూత్రప్రాయంగా మీరు అంగీకరించారు. మేము అంగీకరించాము. ఇది చిన్న యూనివర్సిటీ అని తలంచి ఇదివరకు యీ చిన్న యూనివర్సిటీస్ కు ఏ విధంగా నడుపుతారో అదే విధంగా యీ (శ్రీ) కృష్ణదేవరాయ యూనివర్సిటీని కూడా సమర్థవంతంగా నడుపుతారనే ఆశతో యీ ఎమెండు మెంటును నేను వట్టు జట్టడంలేదు. మిగిలా చిన్న యూనివర్సిటీలో ఏ విధమైన సూత్రాలను పెడతారో యిక్కడ అవే సూత్రాలను పెట్టండి. ఈ ఎమెండు మెంటు మూవ్ చేసినట్లు రికార్డులో ఉండనివ్వండి. కాని ఓటింగ్ కు పెట్ట నవసరం లేదు. మేము ప్రెస్ చేయడం లేదు,

Mr. Deputy Speaker:—The question is :

That leave be granted to withdraw the following amendmetns.

In item (iii) of class–II under the heading 'The Syndicate' in the schedule for the words three persons .... backward classes substitute the following :–

"four persons elected from among themselves by the members of the Andhra Pradesh Legislative Assembly of whom one shall belong to the scheduled tribe and one shall belong to backward classes".

"In item (iii) of class–II under the heading 'The Syndicate' in the scheduled add the following at the end of the said item (iii) (before the proviso)

"In accordance with the principle of proportional representation by means of the single transferable vote".

The amendments were withdrawn.

Mr. Deputy Speaker :—The question is:

That clause 1, enacting Formula and long title do stand part of the Bill.

The motion was adopted and clause 1, enacting Formula and long title were added to the Bill.

Sri B. Venkataram Reddy: I move:

"That Sri Krishnadevaraya University Bill, 1981 as passed by the Legislative Council, be passed".

Mr. Deputy Speaker:—Motion moved.

(శ్రీ) వి. సుబ్బయ్య:— (శ్రీ) కృష్ణదేవరాయ యూనివర్సిటీకి నిధులు కొరత ఉండకుండా చూడవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను. తరువాత అన్ని ఫాక్యుల్టీలకి కూడా ప్రొఫెసర్సును వేయాలని కోరుతున్నాను. అట్లా అన్ని హంగులతో దీనిని సమర్థవంతమైన యూనివర్సిటీగా చేస్తారని భావిస్తున్నాను.

(శ్రీ) బి. వెంకట్రామిరెడ్డి:— ఇంతకుముందు యీ విషయం మీదే (శ్రీ) ఈశ్వరరావుగారు మాట్లాడారు. వేను చెప్పేది ఏమిటంటే నాగార్జున యూనివర్సిటీకి సంబంధించి క్లియరన్సు యివ్వడం జరిగింది. దీనికి 25 లక్షల రూపాయలు శాంక్షను చేస్తున్నాము. ఈ (శ్రీ) కృష్ణదేవరాయ యూనివర్సిటీకి 15.50 లక్షలు కావాలని అన్నారు. అది కూడా ఏర్పాటు చేస్తున్నాను. అందువల్ల యీ యూనివర్సిటీకి నిధుల కొరత ఏమీ ఉండదు. రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం, యూనివర్సిటీ గ్రాంట్సు కమిషను ముగ్గురం కలిసి అన్ని ప్రయత్నాలు చేస్తున్నాము.

Mr. Deputy Speaker:—The question is:

"That Sri Krishnadevaraya University Bill, 1981 as passed by the Legislative Council be passed."

The motion was adopted and the bill was passed.

STATUTORY RESOLUTION

Sri M. Omkar:—I move:

This House disapproves the Andhra Pradesh Sugarcane (Regulation of supply and purchase) Amendment ordinance, 1981 (Andhra Pradesh ordinance No. 30 of 1981).

Mr. Deputy Speaker: Resolution moved.

6) Andhra Pradesh Sugarcane (Regulation of Supply and Purchase) Amendment Bill, 1981 (L. A. Bill No. 31 of 1981).

Minister for Sugar Industries (Sri T. Balagoud):—Sir, I move: That the Andhra Pradesh Sugarcane (Regulation of supply and purchase) Amendment Bill, 1981 be taken into consideration

Mr. Deputy Speaker:—Motion moved.

(శ్రీ) ఎం. ఓంకార్ :—ఇటువంటి విషయాల మీద అంత అత్యవసరంకాని వాటి మీద ఆర్డినెన్సులు తీసుకురావడం మంచిది కాదని మరొకసారి చెబుతున్నాను దీనిలో ప్రధానంగా ఉన్న విషయాలు ఏమిటంటే యీ పంచదార ఫ్యాక్టరీ యజమాని మీద ఏమి పన్ను కాని, భారం కాని పడదని మీరు అంటున్నారు కాబట్టి మాకు ఏమాత్రం అభ్యంతరం లేదు. పైగా అదనపు పన్నులు ఏమైనా యీ యజమానులు నుంచి మాత్రము వసూలు చేస్తే మా సంపూర్ణమైన సహకారం ఉంటుంది. కాని మీరు చెరకు పండించే రైతులకు గిట్టుబాటు ధర విషయంలో 8 1/2 శాతం దిగుబడి వచ్చే టన్ను షుగర్ కేన్‌కు 250 రూపాయలు టన్నుకు నిర్ణయించాలని ముక్త కంఠంతో అన్ని పార్టీలవారు రైతాంగం కూడా కోరుతున్నారు. దానిని గ్యారంటీ చేయకపోవడంతో యీ రైతులకు చాలా ఇబ్బంది వస్తున్నది. అట్లాగే మీరు షుగర్ ఫ్యాక్టరీ యజమానుల మీద పన్నులు వేయదలచుకున్నది వేయాలి కాని యీ ఖండసారి షుగర్ యజమానుల మీద వేయకూడదు. వారిని మినహాయించకపోతే వారు యీ పన్నులు భరించలేరు. చక్కెర ఫ్యాక్టరీల వారు వారికున్న యంత్రాలతో ఎక్కువ మోతాదులో వారు ఉత్పత్తి తీయకలుగుతారు. కాని ఖండసారి మిల్లులలో అట్లాగే చేయలేరు కాబట్టి వారిని మినహాయించాలి. తిరిగి వీరి మీద పర్చేజ్ టాక్సు పడే పరిస్థితి లేకుండా చేయాలని కోరుతున్నాను.

(శ్రీ) వి. కోభనాద్రీశ్వరరావు :—ఈ షుగర్ కేన్ పర్చేజ్ టాక్సు విషయంలో ప్రభుత్వం తెచ్చిన ఎమెండుమెంటును నేను బలపరుస్తున్నాను. ప్రధానంగా యీ పర్చేజ్ టాక్సులో 10 నుంచి 6 రూపాయల వరకూ రైతుల మీద భారం పడుతున్నది. చాలా ఫ్యాక్టరీ యజమానులు యీ షుగర్ మీద చాలా లాభాలు గడిస్తున్నారు. ఇతర రాష్ట్రాలలో యీ పర్చేజ్ టాక్సు ఎక్కువ ఉంది. ఇక్కడ తక్కువ ఉంది. అందువల్లనే లెవీ షుగర్ తక్కువ నిర్ణయించడం జరిగింది. దీని మీద 6 రూపాయలు అదనంగా పెంచడంవల్ల భవిష్యత్తులో లేవీ షుగర్ పెంచడానికి అవకాశం ఉంటుంది. కాని యీ పెంచిన 16 రూపాయలు టాక్సు కూడా కేవలం ప్రభుత్వం ఖజానాలు నింపుకోవడానికి ప్రయత్నం చేయరాదు. షుగర్ ఫ్యాక్టరీస్ పరియాలలో రోడ్లు అభివృద్ధి చేయడానికి దీనిని ఉపయోగించాలని కోరుతున్నాను. ఎందుకంటే యీ షుగర్ ఫ్యాక్టరీ పరియాస్‌లో షుగర్ కేన్ తీసుకురావడానికి గాను 600, నుంచి 750 కిలోలు మోసే ఐరన్ వీల్ బులక్ కార్టులను ఉపయోగిస్తారు. అందువల్ల యీ రోడ్సు ఎక్కువగా పాడు అయ్యే అవకాశం ఉంది. ఇప్పుడిప్పుడే కేన్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ యీ విషయాన్ని గుర్తించింది. ఇపుడు యీరోడ్లమరమ్మత్తులకు

షుగర్ కేన్ టాక్సులనుంచి కేటాయించిన 2 శాతం కూడా సరిపోద ఎందువల్లనంటే యీ రోడ్లు వేర్ అండ్ టేర్ ఎక్కువగా ఉంటుంది. రోడ్ల అభివృద్ధి కొరకు వసూలు చేస్తున్న టాక్సులో 50 శాతం అయినా ఖర్చు పెట్టాల ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఇపుడు మీరు 35 శాతం ఆర్ అండ్ బి. కి శాతం మునిసిపల్ ఏరియాస్‌లో రోడ్లకు ఇట్లా ఖర్చు చేస్తూ మిగిలిన నగ భా మీ రెవెన్యూ ఖాతాలో జమ చేసుకుంటున్నారు. ఇపుడు నేను చెప్పిన పద్ధ కూడా గవర్నమెంటు జమలు చేయడంలేదు. కృష్ణా జిల్లాలోని వుయ్యూర చల్లపల్లి షుగర్ ఫ్యాక్టరీలకు దాదాపు 22 లక్షలు ఒక దానికి, ఒక కోటి మూ లక్షలు చొప్పున అప్పటివరకూ రోడ్లకు రావలసిన బాకీ రానేలేదు. షుగర్ ఫ్యాక్టరీలకు యివ్వవలసిన డబ్బు యివ్వకుండా గవర్నమెంటు యిట లాభ్స్ చేస్తున్నది మీకు యీ షుగర్ ఇండస్ట్రీ డబ్బుకు కామధేనువు ఉంటున్నది. రైతులకు పండించిన షుగర్ కేన్ మీద కూడా సబ్సిడీ వస్తుం ఈ లేవీ షుగర్ మీద కూడా కేంద్ర ప్రభుత్వానికి చాలా డబ్బు వస్తున్న అంతే కాకుండా బోడాగాస్ మీద 6 రూపాయలు ఫ్రీ మార్కెట్ షుగర్ మీద 24 రూపాయలు లాభం వస్తున్నది. ఇట్లా మొ కేంద్ర ప్రభుత్వానికి ఒక టన్ను షుగర్ కేన్‌మీద 52 రూపాయ లాభం వస్తున్నది. అట్లాగే బస్తా పంచదారకు రాష్ట్ర ప్రభుత్వానికి టన్నుకు రూపాయలు ఆల్కహాల్ మీద వస్తుంది. అంతేకాకుండా ఆల్కహాల్ మీద నుం వచ్చే యారక్‌కు 20 రూపాయలు వస్తుంది. యిట్లా మొత్తం 540 రూపాయ టన్ను చెరుకు మీద గవర్నమెంటుకు ఆదాయము వస్తున్నది. అట్లాగే ఇండ యల్ ఆల్కహాల్ మీద 16.25 రూపాల చొప్పున 35,75 రూపాయలు వస్తున్న ఈ విధంగా గవర్నమెంటుకు లాభం వస్తున్నప్పుడు షుగర్ ఫ్యాక్టరీలకు వ పన్ను చేసెందుకు వీలుపడే రోడ్లను మరమత్తు చేయడానికి ఖర్చు పెట్టక వడం అన్యాయం. మీరు 65 పెర్సంటు జిల్లా పరిషత్తులకు, 10 శా మునిసిపాలిటీలకు 35 శాతం ఆర్. అండ్. బి. కి యివ్వనవసరం లే ఈ ఆబ్జక్టివ్స్‌లో ఒక మాట వ్రాశారు. చక్కెర రంగానికి యిచ్చిన ఈ ఆదన సహాయం రాష్ట్రంలోని చెరకు పరిశ్రమ అభివృద్ధికి ఎంతగానో దోహదం చేయగల వ్రాశారు. చెరకు పరిశ్రమాభివృద్ధికి యింకా లోనుంచి ఖర్చు పెట్టాల్సిన అవస లేదు. ప్రతి ఫ్యాక్టరిలో డెవలప్‌మెంట్ రిసోర్సెస్ అని పెట్టుకుంటున్నా శాచాలంటే చట్టం చేసి కొంత డబ్బు అందులో నుంచితీసుకొండి. క్రొత్తసీ డెవలప్ చేయండి. కర్ణాటకలో, మహారాష్ట్రంలో ఆరు నెలలో క్రషింగ్ చే వస్తున్నట్లు, కొత్త వెరైటీ డెవలప్ అవుతున్నట్లు చెప్పారు. డెవలప్‌మెం సందర్భంగా చేసేదానికి మా పరిహారం ఉంటుంది. ఫ్యాక్టరి వారి దగ్గర నుం తీసుకోండి. ఈ 16 రూపాయలు ఎక్స్‌క్లూజివ్ గా రోడ్ డెవలప్‌మెంటుకు ఖ పెట్టమని మనవి చేస్తున్నాను. ఈ చెరకు ఫ్యాక్టరి ఏరియాలో రోడ్లు చ త్వరితగతిని పాడైపోతున్నాయి. వాటిని ఎప్పటికప్పుడు బాగు చేసుకోవల అవసరం వున్నది. లేకపోయినట్లయితే రైతు చాల యిబ్బంది పడుతున్నా

అఫీ: ఁగిపోతున్నాయి. ఫైర్స్ పాడైపోతున్నాయి. ఎడ్ల కాళ్లు విరిగి అ ఁ ఁయి. బ్రిడ్జెస్ కట్టవలసిన అవసరం వస్తున్నది. ఈ పని చేయకపోతే , రైతుల నుంచి తీవ్రమైన విమర్శను, ఆరోపణను ఎదుర్కోవలసి వస్తుందని స్పరిస్తూ విరమిస్తున్నాను.

(శ్రీ కె. గోవిందరావు:— అధ్యక్షా, ఇది రిసోర్సెస్ మొబిలైజేషన్ కోసం పెడుతున్నట్లుగా ఆబ్జక్ట్స్ అండ్ రీజన్స్‌లో చెప్పడం జరిగింది. చాలా కాలం నుంచి కూడా మనం వసూలు చేసినటువంటిది యిందాక శోభనాద్రీశ్వరరావుగారు చెప్పినట్లు జనరల్ రెవెన్యూస్‌లో కలిసిపోవడం తప్ప యిందులోది షుగర్ ఫ్యాక్టరీ ఏరియాస్ డెవలప్ చేయడానికి ఉపయోగపడడం లేదనేది వాస్తవమైన విషయం. రిసోర్సెస్ మొబిలైజేషన్ ఏ పర్పస్ కోసం అయితే పెస్తున్నామో దానికే వినియోగ పడాలనేది మొదటి అంశం. రెండవది, షుగర్ కేన్ రెగ్యులేషన్ యాక్ట్ పెట్టిన తరువాత దానియొక్క యుటిలిటి ఏ విధంగా యంత్రాగం ఎలా పని చేస్తున్నదనేది మనం ఆలోచించక తప్పదు. అక్కడక్కడ షుగర్ కేన్ యినస్పెక్టర్స్ అని వేసి వారికి తగినటువంటి సిబ్బంది లేకుండా ఏ పర్పస్‌కు అయితే షుగర్ కేన్ రెగ్యులేషన్ పెట్టామో ఆ మెషినరి ఉపయోగపడడం లేదని తెలుస్తున్నది. ఆ మధ్య ఆ యినస్పెక్టరును అడిగాను. చెరుకు ఫ్యాక్టరికి లైసెన్స్ యిస్తాము, మిగిలిన వాటికి లైసెన్స్ ఎవరు ఇవ్వాలి అంటే మేము కాదు, కలెక్టరు ఇవ్వాలి అన్నారు. కలెక్టరు యివ్వవలసి వస్తే ఆ మెషినరి అదంతా, ఈ హెడ్ వెయిట్ అంతా మోయవలసిన అవసరం ఉన్నదా ? ఇదే రూపంలో ఉన్నప్పుడు దీనిని ఎందుకు చేయాలి అని అడుగుకున్నాను. రిసోర్సెస్ మోబిలైజేషన్ చేయాలి అన్నప్పుడు ఈ మెషినరి యిదే పద్ధతిలో కొనసాగించకుండా తీసివేయడం మంచిది. కొంత సేవింగ్ ఉంటుంది.

పర్‌చేజ్ టాక్సుకు సంబంధించి, మన రాష్ట్రంలో దాదాపు 180 ఖండసారి యూనిట్స్ ఉన్నాయి. చిన్నపరిశ్రమగా వున్నది. వారందరూ ఒక పెద్ద మెమొరాండం పంపించారు. టాక్స్ పెంచితే షుగర్ ఫ్యాక్టరీస్‌కు అది వేరు. ఖండసారి యూనిట్స్‌కు కూడా పర్‌చేజ్ టాక్స్ యిదే విధంగా వేస్తే టు దట్ ఎక్స్‌టెంట్ రైతుకు వచ్చే బెనిఫిట్ తగ్గిపోతుందనేది ప్రధానమైన అంశం. అది విజం అనుకుంటున్నాను. ఈ సంవత్సరం మినిమమ్ ధర ఎంత యిస్తారు అని ప్రభుత్వాన్ని అడిగినప్పుడు, ఎంత మంది అడిగినప్పటికీ, ఎన్ని వైపుల నుంచి అడిగినప్పటికి సబ్ కమిటీ వేసినాము. అది నిర్ణయిస్తుంది అంటున్నారు. కాని మొత్తంపైన న్యాయమైన ధర యివ్వలేదు అనేటటువంటిది. ప్రభుత్వం నిర్ణయించిన ధర ఏ మాత్రం రెమ్యూనరేటివ్ కాదు అనే దానిలో అనుమానంలేదు. ఆ వచ్చే దానిలో కూడా మరి కొంత తగ్గిపోయింది. ఆ పద్ధతిలో మనం చేయడం న్యాయమేనా అని ఆలోచించాలి. ఖండసారి యూనిట్స్‌కు ఏరియా రిజర్వేషన్ ఎందుకు ? చిన్న యిండస్ట్రీ. ఫ్యాక్టరీకి కావలసినది రిజర్వ్ చేసుకుంటున్నాము. మిగతాది కన్‌సంప్షన్ మీద చేసుకొనే దానికి ఏరియా రిజర్వేషన్ ఎందుకు ? మొలాసెస్ మీద ఉన్న రిస్ట్రిక్షన్స్ అన్నీ తొలగించి చిన్నచిన్న యూనిట్స్

వాటి ప్రతికు వాటిని ప్రకటనివ్వమని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఈ విధంగా షుగర్ కేన్ రెగ్యులేషన్ యాక్టులో మార్పు చేసి పర్ చేజ్ టాక్సు పెంచడం కోసం సూత్రీ రీత్యా షుగర్ ఫ్యాక్టరీస్‌కు అభ్యంతరం లేదు గాని ఖండసారి యూనిట్స్ పెట్టినప్పుడు రైతుకు వచ్చే ధర కూడ రాదని మనవి చేస్తూ, వాటిని ప్రభుత్వం దృష్టిలో పెట్టుకొని మార్పు చేయాలని మా సవరణలు అంగీకరించమని కోరుతున్నాను.

(శ్రీ) ఎస్. పి. వెంకటేశ్వర చౌదరి :—అధ్యక్షా, చక్కెర శాఖామాత్యులు ప్రవేశపెట్టిన బిల్లును బలపరుస్తూ ఈ సందర్భంలో వారి దృష్టికి ఒక విషయం తీసుకువస్తాను. షుగర్ ధర గురించి గౌరవ సభ్యులందరూ చెప్పారు. మంత్రిగారు యింతకు ముందు ప్రశ్నోత్తరాల సమయంలో జవాబు యిస్తూ పోయిన సంవత్సరం యిచ్చిన రేట్ కంటె ఈ సంవత్సరం తక్కువ ఇవ్వము, అదైనా యిస్తాము అన్నారు. చెరుకు ధర రూ. 185, 200, 250 లు ఏదైనా గాని కమిటి వేశాము అన్నారు. కమిటి డిసైడ్ చేసిన తరువాత పోయిన సంవత్సరం రైతులకు యిచ్చిన రాయితీలు, పోగా ఫ్యాక్టరీకి రాకుండా రెబ్బతింటుంది. ఈ సంవత్సరం కూడా ఫ్యాక్టరీకి రాకుండాపోయే అవకాశం వున్నది. కాబట్టి పోయిన సంవత్సరం యిచ్చిన రాయితీలు ఈ సంవత్సరం యివ్వాలని మనవి చేస్తూ శెలవు కుంటున్నాను.

(శ్రీ) పి. హెచ్. విఠల్ రెడ్డి :—అధ్యక్షా, కొనుగోలు పన్ను యింకా అదనంగా పెంచుతూ మంత్రిగారు బిల్లు ప్రవేశపెట్టారు. 95 వేల మంది చెరుకు ఉత్పత్తి చేసే రైతులు ఉన్నారు. వారి మీద పన్ను పడబోతున్నది. ఈ కొనుగోలు పన్ను పరిశ్రమ మీద పడుతున్నది అనుకుంటున్నాము. పరిశ్రమదారులు చెల్లించనే చెల్లించరు. ఉత్పత్తిదారులే చెల్లించవలసి ఉంటుంది. అది గమనించవలసిన అవసరం వున్నది. రైతుల మీద యిప్పటికే వివరీతమైన భారం పడుతున్నది. టన్నుకు 10 నుంచి 16 రూపాయలకు పెంచారు. రెండు మూడు సంవత్సరముల నుంచి 10 రూపాయలు పెంచిన దానిని ఖజానాలో పెట్టారు. ఆక్కడ పరియా అభివృద్ధికి గాని, రవాణారుల అభివృద్ధికిగాని తీసుకోలేదు. ఒక్క రవాణారి కూడ అభివృద్ధి చేయలేదు. మళ్ళీతిరిగి యింకా పెంచేటందుకు ప్రయత్నం చేస్తున్నారు. 95 వేల మంది రైతుల మీద పడే పన్ను అని గమనించవలసిన అవసరం వున్నది ఎందుకనో ఈ పర్ చేజ్ పన్ను ఒక్క ఆంధ్రప్రదేశ్‌లోనే పెంచుతున్నారు. గుజరాత్‌లో యిది లేదు. యు. పి. లో 8 రు. లు ఉంది. ఎం. పి. లో 8 రు. లు మహారాష్ట్రలో 8 రు. లు వుంది. ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం దీనిని 16 రు. లకు పెంచుతున్నారు. ఇది గమనించవలసిన విషయం. దీనిని పెంచవలసిన అవసరం లేదని, యీ భారమంతా రైతులపై పడుతుంది కాబట్టి, దీనిని నేను సంపూర్ణంగా వ్యతిరేకిస్తున్నాను. అంతే గాక, మీరు ఖండసారిపై వేస్తున్నారు, ఖండసారి పరిశ్రమ పై దీనిని మినహాయించాలని నేను కోరుతున్నాను. గత

అఫీషియల్ సంవత్సరానికి, యీ సంవత్సరానికి మధ్యలో ఉత్పత్తి ఖర్చు రైతుకు చాలా అధికంగా పెరిగిపోయింది. దీని గురించి మంత్రిగారు ఆలోచించడంలేదు. మంత్రిగారికి రెండు పరిశ్రమలున్నాయి, ఐనా రైతులపై ఎంత భారం పడుతున్నదో మంత్రిగారు ఆలోచించడ లేదు. ఉత్పత్తి ఖర్చులు డబుల్ అయినవి. అమ్మోనియా వంటివి గాని, పెస్టిసైడ్స్ గాని ధరలు విపరీతంగా పెరిగాయి. గతసారి ఇచ్చినదానికంటే వారికిచ్చే ధర డబుల్ చేయవలసి వుంది. 185 కు తక్కువ అయితే గిట్టుబాటు కాదని చెప్పడం జరుగుతున్నది. రైతులను, వారి పరిస్థితులను, ఖర్చులను దృష్టిలో పెట్టుకుని మంత్రిగారు మాట్లాడటంలేదు. ఖాండసారి పరిశ్రమకు సంబంధించి వివిధ రాష్ట్రాలలో యిస్తున్న ధరను ఒక పారి గమనించవలసిందిగా నేను వారిని కోరుతున్నాను యు. పి లో రు. 250, గుజరాత్‌లో 250, ఎం. పి. లో 220, మహారాష్ట్రలో 240 యీ విధంగా టన్నుకు వారు యిస్తుంటే యిక్కడ 185 యిస్తున్నామంటున్నారు. గతసారి కంటే యిది డబుల్‌గా ఇవ్వవలసి వుంది రెండవది—ఖాండసారి పరిశ్రమపై మన రాష్ట్రప్రభుత్వ యాజమాన్యం ఉంటుంది అందువలన మనకు అన్ని విధించే అధికారాలున్నాయి. కాబట్టి, ఖాండసారి పరిశ్రమకు కనీసం 250 రూపాయలు టన్నుకు యివ్వడానికి ఆర్డినెన్సు ఇస్యూ చేయవలసి వుంది. దానిని మనం పర్యవేక్షించవలసివున్నది. కాబట్టి, ఇది కూడా మనం పర్యవేక్షించవలసిన అవసరమున్నది కాబట్టి, యీ విషయాలన్ని దృష్టిలోపెట్టుకోవాలని నేను మనవి చేస్తున్నాను. ఖాండసారి పరిశ్రమకు సంబంధించి కొన్ని రాయితీలు ఆపారు. ఖాండసారి పరిశ్రమ యజమానులు కూడా గవర్నమెంటుకు నోటీసు ఇచ్చారు. మేము పరిశ్రమను నడిపించలేము-- అని. అది దృష్టిలో వుంచుకోవాలి. మొలాసస్‌పై వున్న రెస్ట్రిక్షన్స్ ఎత్తివేయాలి ఈ నాడు రైతులను ఈ పరిశ్రమ చారులు నిలువుదోపిడిచేసే పరిస్థితులున్నాయి. టాక్సేషన్ రేట్లు ఉదహరణగా చెప్పొచ్చు. దానిపై టాక్సేషన్ ఎత్తివేయవలసిన అవసరమున్నది. కాబట్టి యీ విషయం కూడా ఆలోచించాలి. అలాగే రాయితీలను కూడా రైతులకు ఎక్కువగా ఇవ్వవలసి వుంటుంది మంత్రిగారికి కూడా రెండు పరిశ్రమలున్నాయి, వ్యవసాయదారుగా వారికి కూడా రైతుల పరిస్థితి తెలుసు. ఈ విషయాలన్ని దృష్టిలో వుంచుకుని, రైతుకు గిట్టుబాటు ధర వచ్చేందుకు 250 రు. లు ఖాండసారి యాజమాన్యంతో యిప్పించవలసి వున్నది. అలాగే రాయితీలు కూడా యిప్పించాలి. మంత్రిగారు తమ సమాధానంలో యీ విషయాల గురించి చెప్పవలసిందిగా కోరుతున్నాను.

(శ్రీ వి. వి. తిరుమలయ్య :—అధ్యక్షా, మంత్రిగారు ప్రవేశపెట్టిన షుగర్ కేన్ బిల్లును బలపరుస్తూ కొన్ని సమస్యలు మీ ద్వారా మంత్రిగారి దృష్టికి తీసుకు వస్తున్నాను. ఈవాడు ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. 140 రు. లకు దొరికే మసాలా 170 కు పెరిగింది. వ్యవసాయదారుడు యీవాడు యీ పెరుగుతున్న ధరల వలన చాలా కష్టాలపాలైనాడు, అందువలన, ఖండసారి చక్కెర మిల్లుల యాజమాన్యం నుంచి రైతుకు ఎక్కువ ధర ఇప్పించేందుకు మంత్రిగారు ప్రయత్నించాలని నేను కోరుతున్నాను. ఆ యిచ్చేది కూడా ఆరు నెలల

తరువాత, సంవత్సరం తరువాతి యిస్తున్నారు. ఆలాగాక, కనీసం 15 రోజులలో ఎరియర్స్ యిప్పించేటట్లు, గిట్టుబాటు ధర యిప్పించేందుకు ప్రయత్నించాలని మంత్రిగారిని కోరుతున్నాను. చెరుకు వేసినప్పుడు రెండు మూడు సంవత్సరాలు తప్పనిసరిగా మసాల వెయ్యవలసి ఉంటుంది. అందువలన, గిట్టుబాటు ధర రైతుకు యిప్పించవలసిందిగా కోరుతూ, యీ బిల్లును నేను హృదయపూర్వకంగా బలపరుస్తూ విరమిస్తున్నాను.

శ్రీ టి బాలగౌడ్ :—అధ్యక్షా, ఓంకార్ గారు సెలవిచ్చారు, దీని గురించి వారికి తెలియనిది కాదు. వారు ఆ విషయం చెప్పారు కాబట్టి నేను చెబుతున్నాను, ఇప్పుడు ఆరు రు. లు పెంచుకున్నారు. యీ భారం రైతులపై వుండదని నేను మనవి జేస్తున్నాను. ఇది ఫ్యాక్టరీ వారికి వర్తిస్తుంది. రైతులపై మాత్రం వుండదు. విఠల్ రెడ్డిగారు చెప్పినట్లు వారికి గిట్టుబాటు ధర ఇప్పించడం, రాయితీలు ఇప్పించడం, వీటి గురించి ఖాండసారి వారిని కూడా పిలిపించాము. పర్ చేజ్ టాక్సు మినహాయించడం జరిగింది. గత సంవత్సరాలలో వారికి గిట్టుబాటు ధర ఇవ్వడం జరిగింది. రైతులకు ఇప్పుడు కూడా గిట్టుబాటు ధర ఇప్పించడానికి మేము తప్పక ప్రయత్నిస్తాము. డిసెంబరు ఫస్టు వీక్‌లో సీజన్ స్టార్ట్ అవుతుంది. వారితో మాట్లాడుతున్నాం. ఆ విషయంలో సభ్యులు కొందరవడవలసిన అవసరం లేదని నేను మనవి జేస్తున్నాను. ఇదివరకు రోడ్లు మొదలైన డెవలప్‌మెంటు వర్క్సుకోసం కలెక్ట్ చేస్తున్నది అందు నిమిత్తమే ఖర్చుచేయడం లేదని శోభనాదీశ్వర రావుగారు చెప్పారు. ఇప్పటి వరకు కలెక్టు చేస్తున్నది జనరల్ రివెన్యూలో చేర్చి అందులో నుంచి కొంతశాతం తీసుకొని చేస్తున్నట్లు చెప్పారు. ఏ ఫ్యాక్టరీ ఎంత కలక్షన్ చేసారో దానితో ఆ ఫ్యాక్టరీ కిందన పనులు జరగడం లేదని చెప్పారు. దీనిని దృష్టిలో పెట్టుకునే ఇటీవల కలెక్టర్లకు ఆదేశాలు ఇచ్చాం—— ఏ ఫ్యాక్టరీ కిందన ఎంత కలెక్టు చేస్తున్నది లెక్కలు పెట్టుకోవాలని. ఏ ఫ్యాక్టరీ కిందన ఎంత కలెక్ట్ చేస్తున్నారో దానిని ఆ ఫ్యాక్టరీలకే ఖర్చు చేయాలనే ఉద్దేశంతోనే పరిశీలన చేస్తున్నామని మనవి చేస్తున్నాను. ఆల్కహాలు కిందన చాలా ఆదాయం వస్తున్నది. చెరుకు మీదుగా వచ్చే ఆదాయాన్ని మొత్తం దృష్టిలో పెట్టుకుని చెరకు రైతుకు ఎక్కువ ధర ఇవ్వకపోవడం న్యాయం కాదని చెప్పారు. కన్‌స్యూమర్‌ను కూడా దృష్టిలో పెట్టుకోవలసి ఉంది. దీనిని ఇండియా ప్రభుత్వం చూస్తున్నది. చవక ధరకు చక్కర వప్లయి చేయాలంటే 65శాతం ఫాక్టరీల నుంచి తీసుకొని రు.365లు క్వింటాలు చొప్పున వప్లయి చేస్తున్నారు. ఇటీవలనే కిలోకు 15 పైసలు పెంచినట్లు విన్నాము. ఈ విషయంలో ఏమి చేసినప్పటికి భారత ప్రభుత్వం చేయవలసి వుంటుంది. ఆల్కహాలు నుంచివచ్చే ఆదాయం విషయంలో ఎక్సైజ్ వారితో అలోచిస్తామని మనవిచేస్తున్నాను, రు.రిలి రూపంగా వచ్చే ఆదాయం చక్కర పరిశ్రమ అభివృద్ధికి ఫ్యాక్టరీ ప్రాంతాలలో డెవలప్ మెంటు వర్క్సుకు ఇవ్వాలని సూచించారు. మన రాష్ట్రంలో సహకార చక్కర మిల్లులలో పిక్ గా ఉన్నవి చాలా ఉన్నాయి. సమయాను కూలంగా బ్యాంకుల నుండి ఫైనాన్సింగ్

అఫీ: గావడం లేదు. ఈ పరిశ్రమను బాగుచేయడానికి అక్కడ డెవలప్ మెంటు వర్క్సుకు అ: కొన్ని విధానాలు దృష్టిలో పెట్టుకున్నాం. ఆ ప్రయత్నం చేస్తామని మనవి చేస్తున్నాను. జిల్లాకు ఒకరు షుగర్ కేన్ ఇన్స్పెక్టరు ఉన్నాడు. లైసెన్సింగ్ కిలెక్టరు ఇవ్వవలసి ఉంటుంది. కొంత స్టాఫ్‌ను పెంచాలని కూడా మేము అనుకుంటున్నాము.

(శ్రీ) వి శోభనాద్రీశ్వర రావు:- ఎక్సైజ్ డ్యూటీక్రింద 200కోట్లకు పైగా ప్రభుత్వానికి వస్తున్నది. అది పెంచుకుంటూ పోతున్నారు పేదవాణ్ణి ఎక్స్‌ప్లాయిట్ చేయడం వల్ల వస్తున్న అదాయం ఇది, దీనిని పెంచకుండా ఉంటే పేదవాణ్ణి రక్షించినట్లు అవుతుంది. రు. 16 లు క్రింద వచ్చేది రోడ్ల అభివృద్ధికి ఖర్చు చేయండి అక్కడ ఎంత జాగ్రత్తగా వెళ్లినప్పటికి రోడ్లుచాలా తొందరలోపాడై పోతున్నాయి.

(శ్రీ) సిహెచ్, విఠల్ రెడ్డి:—పరియా ఫిక్షేషన్ చాలా ప్రమాదకరమైనది, దీనిని గురించి ఆయన చెప్పలేదు.

(శ్రీ) టి.బాలా గౌడు:. -ఖండసారి ఫాక్టరీలకు చెరకు ధర నిర్ణయించడం గురించి వారినిపిలిపించి మాట్లాడడం జరిగింది. ఆ ప్రకారం ధర ఇవ్వడం జరిగింది.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :— జాయింట్ ఇన్‌స్పెక్షన్ చేసి సవరించుకోడం మంచిది.

(శ్రీ) టి. బాలా గౌడు:— ఖండసారి ధర విషయమై పిలిపించాము. వారు తీర్మానం పంపారు. దానిపై మాట్లాడాము. అడిగిన రాయితీలు ఇస్తాం అన్నాం కాని ప్రజలకు ఎట్లా పాస్ ఆన్ చేయాలనే విషయంలో చర్చిస్తున్నాము డిసెంబరు మొదటి వారంలో ఫాక్టరీలు ప్రారంభం అవుతాయి. బోనస్ సిస్టం తీసివేయాలని విఠల్ రెడ్డిగారు అంటున్నారు. అది సాధ్యం కాదు. అది పెట్టక పోతే ఏ ఫాక్టరీ ఎంత ఆడాలనేది ఇబ్బంది వస్తుంది. విఠల్ రెడ్డిగారు వారి సూచనను విరమించుకోవాలని కోరుతున్నాను. శోభనాద్రీశ్వరరావు గారు రు. 16 లకు సంబంధించి రోడ్లపై ఖర్చు చేయడం గురించి పరిశీలిస్తామని మనవి చేస్తున్నాను.

Mr. Deputy Speaker:— Now the question is:

"that the Andhra Pradesh Sugarcane (Regulation of supply and Purchase) Amendment Bill, 1981 be taken into consideration.

The motion was carried and the Bill was considered.

CLAUSE–2

Sri Ch. Vittal Reddy:—I beg to move :

Add the the following at the end of clause-2

"(1) the Khandasari Industries shall be exempted from such purchase tax.

(2) the restriction on the molasses of Khandasari Industries shall be relaxed.

(3) fixation of area for sugarcane supply shall be removed.

(4) the minimum price of Rs. 250/—per ton of sugarcane shall be fixed for sugarcane growers."

Sri. K. Govinda Rao:— Sir, I beg to move:

Add the following as proviso at the end of clause-2.

"Provided that this enhancement shall not apply to Khandasari Sugar Units in the State."

Mr. Deputy Speaker:—Motion moved.

(శ్రీ) ఎం. ఓంకార్ :—గోవింద రావు గారి సవరణనైనా అంగీకరించండి. ఖండసారి పరిశ్రమను దీని నుండి మినహాయించండి.

(శ్రీ) టి. బాలా గౌడు :— రేటికి ఒకే యూనిఫారం వర్తింప చెట్టుకుంటూ వచ్చాం. 1978-79 లో ఖండసారి మిల్లుపై భారం పడితే ఎగ్జెంప్షన్ ఇచ్చాం, అట్లాగే ఇబ్బంది వచ్చినప్పుడు పరిశీలిస్తామని మనవి చేస్తున్నాను. ఖండసారికి వేరుగా ఉండదని మనవి చేస్తున్నాను.

(శ్రీ) ఎం. ఓంకార్ :— దీనికి కూడా అందరూ సమానమని ఆర్టికల్ 14 వర్తింపచేయకండి. ఖండసారి చిన్న పరిశ్రమ పోటీ తట్టుకోలేదు రైతులకు ఎక్కువ ధర వచ్చేది ఖండసారి ఫ్యాక్టరీల నుండే. కోదండరామేశ్వర రావు గారు లెక్కలు కూడా చెప్పారు. పెద్ద ఫ్యాక్టరీలకు ఆల్కహాల్ మీద మొలాసెస్ మీద ఎక్కువ లాభం ఉంటుంది. అందువల్ల గిట్టుబాటుగా ఉంటుంది. ఒకసారి చట్టంలో పెట్టిన తరువాత రిపెటెంట్ చేస్తే చూడవచ్చునంటే చాలా ఇబ్బంది కరమైన విషయం. ఇంతకు ముందున్నది అట్లాగే ఉంచి ఎన్‌హాన్స్‌మెంట్ వారికి లేకుండా చేయండి.

(శ్రీ) టి. బాలా గౌడు : —ఒకసారి ఆక్టు అయిన తరువాత వారిని మినహాయించడం కష్టము అన్నారు- వారికి తెలుసు. 78-79 లో మినహాయించడం జరిగింది. వారికి ఏదైనా కష్టముగా వుంటే రైతుల మీద ఆ భారం లేకుండా చూస్తాను అని మనవి చేస్తున్నాను.

(శ్రీ) నిహెచ్. విఠల్ రెడ్డి :— ఖండసారి పరిశ్రమ గురించి ఆలోచించి ఎగ్జంప్షన్ చేస్తామంటున్నారు. కాని బిల్లులో పెట్టారు. పెంచుతున్న భారం రైతుల మీద పడదు అంటున్నారు. బిల్లులో పెట్టిన చాని ప్రకారం రైతుల మీద భారం పడుతుంది కాబట్టి ఖండసారి పరిశ్రమను మినహాయింపు చేయాలని, బిల్లులో ఖండసారి అనే పదమును తీసివేయాలని మనవి చేస్తున్నాము.

అధ్యక్ష : శ్రీ టి. బాలాగౌడు :— విఠల్ రెడ్డి గారు నేను చెప్పినది అర్థము అ నడము లేదు. షుగర్ మిల్స్‌కి ఎక్కువ చెయవచ్చు. ఖండసారి మిల్స్‌కి ్కువ చేయడానికి వీలులేదు అన్నారు. ఏ ఫాక్టరీ అయినా రైతులకు రు. 180లు యివ్వాలని గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నిర్ణయం వచ్చింది. 180 రూపాయల రేటు గిట్టుబాటు రేటు కాదు. 185 రూపాయలు యివ్వాలని చెప్పాము. రైతులు అనుకొనే ధర యివ్వలేకపోయినా కనీస ధర యివ్వడానికి వారు ఒప్పు కొన్నారు. 18 రూపాయలు ఎక్కువ చేస్తున్నామనేది దృష్టిలో పెట్టుకొని మాట్లాడడం లేదు.

శ్రీ సిహెచ్. విఠల్ రెడ్డి :— 185 రూపాయలు యివ్వడానికి ఖండసారి పరిశ్రమల వారు అంగీకరిస్తున్నారా ?

అధ్యక్ష : శ్రీ టి. బాలా గౌడు :— ఖండసారి ఫ్యాక్టరీ వారికి కూడ గిట్టుబాటు ధర యివ్వాలని ఏమైనా వారికి కష్టాలు వుంటే చెప్పుకోవాలని చెప్పాము. 78—79 లో ఖండసారి పరిశ్రమల వారికి యివ్వవలసిన రాయితీలు యిచ్చాము.

Mr. Deputy Speaker:—Now, the question is:

"Add the following at the end of clause 2:

"(1) the Khandasari Industries shall be exempted from such purchase tax.

(2) the restriction on the molasses of Khandasari Industries shall be relaxed.

(3) fixation of area for sugarcane supply shall be removed.

(4) the minimum price of Rs 250/—per ton of sugarcane shall be fixed for sugarcane growers."

(Pause)

The amendment was negatived.

Sri K. Govinda Rao:—My amendment is similar to the previous amendment and I am not pressing.

Mr. Deputy Seapker:— Alright.

The qustion is:

"That clause 2, do stand part of the Bill."

(Pause)

The motion was adopted and clause 2 was added to the Bill.

Mr. Deputy Speaker:—The question is:

"That clause 3, 1, encating formula and long title do stand part of the Bill."

(Pause)

The Motion was adopted and clause 3, 1, enacting formula and long title were added to the Bill.

Minister for Sugar Industry:—(Sri T. Bala Goud) Sir, I beg to move:

"That the Andhra Pradesh Sugar cane (Regulation of Supply and Purchase) Amendment Bill, 1981 be passed.

Mr. Deputy Speaker:— Motion moved.

The question is :

"That the Andhra Pradesh Sugarcane (Regulation of Supply and Purchase) Amendment Bill, 1981 be passed."

(Pause)

The motion was adopted and the Bill was passed.

STATUTORY RESOLUTION AND GOVERNMENT BILL

The Andhra Pradesh Khadi and Village Industries Board (Amendment) Bill, 1981 (as passed by the Legislative Council)

Sri M. Omkar:—Sir, I beg to move:

"This House Disapproves the Andhra Pradesh Khadi and Village Industries Board (Amendment) Ordinance, 1981 (Andhra Pradesh Ordinance No. 6 of 1981)."

Mr. Deputy Speaker:—Motion moved.

The Minister for Commercial Taxes and Khadi and Village Industries

Sri M. Manik Rao :—Sir, I beg to move :

"That the Andhra Pradesh Khadi and Village Industries Board Amendment) Bill, 1981 as passed by the Legislative Council be taken into consideration."

Mr. Deputy Speaker :— Motion moved.

(శ్రీ ఎం. ఓంకార్ :—అధ్యక్షా, మొదటగా ఈ ఆర్డినెన్సును ప్రవేశపెట్టిన సందర్భాన్ని ఖండిస్తున్నాము. బిల్లు విషయానికి వస్తే అబ్జెక్ట్స్ అండ్ రీజన్స్‌లో ఒక విషయం చెప్పారు.

"The working of the Andhra Pradesh Khadi and Village industries Board constituted under the Andhra Pradesh Khadi and Village Industries Board Act, 1958 has not been found satisfactory as revealed by the reports of the several committees appointed by

అఫీ vernment from time to time, to go into the working of the Board అ suggest measures for its improvement. The report of Sri Amanyam Committee revealed that the Board incurred heavy ses due to ineffective provisions of the Act. Similarly ri .S R. Rama Murthy Committee made several suggestions for improving the working of the Board".

(Sri Poola Subbaiah in the Chair)

ఇప్పుడున్న ఆక్టులో సరియైన అధికారాలు లేకపోవడం వల్ల వారికి తీవ్రమైన నష్టాలు వస్తున్నాయిఅని చెబుతున్నారు. కమిటీవారి రికమెండేషన్స్ చెప్పారు. కమిటీ రికమెండేషన్స్ పాతిక సత్యాలు. ఆసలు వాస్తవము వేరు. ఈనాడు ఖాదీ అండ్ విలేజ్ ఇండస్ట్రీస్ మొత్తము మొత్తముగా దివాలా తీసినది. దీనికి కారణము అది పానకాలరాయుళ్ళతో నిండివుంది. వారు కాజేస్తున్నారు. ఉన్నట్టి పుట్ట దగ్గర ఉడుము కూర్చున్నట్లు మొత్తానికి మింగేసే మహానుభావులు వున్నారు. ఆసలు ఖాదీ అండ్ విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డును తినివారు వున్నారా అని లెక్క చూస్తే తిన్నవారి లెక్కే దొరుకుతుంది. తినివారి లెక్క దొరకడం లేదు, అంతా అవినీతిమయం. కుటీర పరిశ్రమల సహాయానికి కొన్ని స్కీములు పెట్టారు. సబ్సిడీ యిస్తున్నారు నగానికి సైగా లంచము యిచ్చినవారికే సబ్సిడీ శాంక్షన్ అవుతున్నది లేకపోతే లేదు. నేను ప్రయత్నముగా 1974 నుంచి 77 వరకు ఒక్క వరంగల్లు జిల్లా నుంచే కాకుండా మరొక 3, 4 జిల్లాలనుంచి అనేక కంప్లైయింట్స్ చేశాను. నా కంప్లైయింట్స్‌ని పట్టించుకొన్న నాథుడే లేడు 6, 7 సంవత్సరాలనుంచి దరఖాస్తులు పెండింగ్‌లో వున్నాయి. వరంగల్లు నుంచి వచ్చిన 400 దరఖాస్తులు 5,6 సంవత్సరాలనుంచి పెండింగులో వున్నాయి. వరంగల్లునుంచి హైదరాబాదు వరకు తిరుగుతూ అధికారుల దృష్టికి, మంత్రిగారి దృష్టికి తీసుకువచ్చాము. ఎమర్జన్సీ టైంలో నేను జైలుకు వెళ్ళే వరకు అవి శాంక్షన్ కాలేదు. తరువాత దరఖాస్తుదారులు ఆలోచించుకొని లంచము యిచ్చిన తరువాత మంజూరు అయినవి. బోర్డు ఏరకమైన పద్ధతిలో పని చేస్తున్నదనే సంగతి చెప్పడానికి ఇంతకంటె రుజువు అవసరం లేదు. లంచాలు ఒక్కటేకాదు. దానితోపాటు రాజకీయాలు ఏ పార్టీ వాడివి, ఏ గ్రూపుకు చెందినవాడివి అనేది వుంది. డబ్బుతోపాటు, గ్రూపు కూడా కలిస్తేనే మంజూరు లేకపోతే లేదు. ఈ రకమైన దుర్నీతి ఇందులో వుంది. 2 సంవత్సరాలనుంచి మంత్రిగారు ఎం.ఎల్.ఏ లకు ఉత్తరాలు వ్రాయడం మొదలు పెట్టారు. "మా ఖాదీ బోర్డు మీ నియోజకవర్గములోని ఒక గ్రామాన్ని దత్తత తీసుకొంటుంది. మీకు నచ్చిన గ్రామాన్ని సెలక్టు చేయాలని" అంటే నేను నా నియోజకవర్గంలోని తిమ్మంపేట గ్రామాన్ని సెలక్టు చేశాను. అది కమ్యూనిస్టు గ్రామము. నేను కమ్యూనిస్టుని. కాంగ్రెసు గ్రామానికి రు.8000, 6000 ఆవ్వ యిచ్చిన అధికారులు మాగ్రామానికి వచ్చేటప్పటికి 400, 600 యిచ్చి, ఇంతకంటె ఎక్కువ దొరకదు, ఇది వారి రూలు అన్నారు. ఇది కూడ రాళ్ళు, కత్తులు.

తోళ్ళు, గోలాలు హరిజనులు కొత్తవి కొనుక్కొంచే యిస్తామని, మంగలివారు కత్తులు కొత్తవి కొనుక్కొంచే యిస్తామని, చాకలివారు ఇస్త్రీ పెట్టె కొత్తది కొనుక్కొంచే యిస్తామని నిబంధనలు పెట్టారు. ఇంతకాలము వీరంతా పనిముట్లు లేకుండానే బ్రతుకుతున్నారా? 1980-81 లో ఖాదీబోర్డువారు యిస్తారనే యింతకాలముగా చూస్తున్నారా? ఈ రకమైన వరతులు ఎందుకు పెడుతున్నారు? 8 నెలల తరువాత ఈ గ్రామమువారు ఆ బోర్డుకు పోకూడదని నిర్ణయించుకొన్నారు. ఈ రోజుకూ ఆ గ్రామానికి బోర్డుమంచి ఏమీ ప్రయోజనం కలుగ లేదు. తరువాత మరికొన్ని గ్రామాలను యివ్వాలన్నారు. యిచ్చాను. కాని నేను యిచ్చిన గ్రామం కాలేదు. కాని నా పేరుతో ఒప్పుకొన్న 2 గ్రామాలలో కూడా డబ్బు యిచ్చి పైరవిచేసుకొన్న పైరవికారులకు మంజూరు అయినది. ఖాదీ బోర్డుకు పవర్స్ లేక ఆపింది అంటే అర్థము లేదు. అధికారులు తింటున్నారు. నేను ఆధారాలతో ప్రాతపూర్వకముగా యిచ్చిన కంప్లెయింట్స్ వున్నాయి. పాత రికార్డులు చూస్తే దొరుకుతాయి. వాటిని ఆ పైల్సునుంచి తీసివేస్తే చెప్పలేను. కాబట్టి వున్న అవకతవకలను తొంగించే విధంగా వారు చేసే సూచనలు వున్నాయా? ఒంటే, ఒంటే నీ అవయవంలో ఏ భాగము బాగుంది అని అడిగారుట. అన్ని అవయవాలు వంకరే అన్నట్లు అంతా అవినీతి, లంచాలు, ఆశ్రిత పక్షపాతం, అసమర్థత, రెడ్ టేపిజంతో, చెప్పడానికి వీలులేని దుష్టగుణాలతో కంపు కొట్టి, కుళ్లి నడుస్తున్నది. దానిని ఈ అధికారాలతో బాగు చేస్తామనుకొనడం పొరపాటు. నిజాయతిగల అధికారులు, అనధికారులు త్యాగదృష్టితో ప్రత్యేకమైన ప్రయత్నం చేస్తే ఒక దారికి వస్తుంది. అది కూడా దీర్ఘకాల కృషి మీద జరగాలి. కేవలం కొద్దిమందికి నజ్జీడీ యిచ్చే పద్ధతిలో కాకుండా కుటీర పరిశ్రమలను అభివృద్ధి చేయడానికి ప్రత్యేకమైన పథకము వేసుకోవాలి. కాటబెల్లం పరిశ్రమ మూలపడింది. ఆటవీ ప్రాంతాలలో కోయవారికి అటవీ సంపద ఆధారముగా పెంపొందించే పరిశ్రమలున్నాయి. గ్రామాల్లో వ్యవసాయాధారంగా చేసుకొనే పరిశ్రమలున్నాయి. ఒక బృహత్పథకము వేసుకొని అన్ని పార్టీల సహకారం తీసుకొని బాగు చేయాలి. ఆర్డోరణి లేకుండా ఏదో పైపైన మార్పు చేద్దామనుకొంటే జరగదు. అసలు బిల్లులో తెచ్చిన మార్పు ఏమిటి? మంత్రిగారు చైర్మన్‌గా వుండాలని అన్నారు. ఇప్పటివరకు మంత్రి పరోక్షముగానే నిందలకు గురి అవుతున్నారు. కాని ప్రత్యక్షముగా గురికాలేదు. ఏదైనా జరిగినా వారికి తెలియదనడానికి అవకాశం వుండేది. ఇప్పుడు మంత్రిగారే చైర్మన్ అయినపుడు పాపకాలరాయుళ్లు ఎవరో కాదు. మంత్రిగారు కూడ దీనిలో వున్నారనుకో వలసివస్తుంది. ఇక 8 మందికి మించకుండా ఒక కమిటీని ఏర్పాటు చేయాలన్నారు. 4 అధికారులు, 4 అనధికారులు. 4 అనధికారులను ప్రభుత్వంవారు నామినేట్ చేస్తారు. దానిని 10 కి పెంచండి. ముగ్గురిని శాసన సభ నుంచి, ఒకరిని శాసన మండలి నుంచి ఎంపిక చేయాలి. ప్రొపోర్షనల్ రిప్రజెంటేషన్ ప్రాతిపదికమీద యాలి. ఇద్దరిని కుటీర పరిశ్రమలలో అనుభవం వున్న త్యాగమూర్తుల్ని

ామినేట్ చేయాలి. అధికారులు 4 మందిని పెట్టండి. నామినేట్ చేయబడిన అనధికారులనుంచి ఒకరిని అధ్యక్షులుగా చేయండి. ఉపాధ్యక్షుడిని ఎన్నుకోడానికి అవకాశం కల్పించండి. ఇంతవరకు తప్పు చేస్తే ఎందుకు తప్పు చేశావు, దిద్దుకొంటావా లేదా అని షో కాజ్ నోటీసు యిచ్చి తరువాత విచారణం తీసుకొనడం జరిగేది. ఇప్పుడు అటువంటివేమీ లేకుండా రద్దు చేస్తారట రద్దు చేసినపుడు అపీలు లేదు. మరణ శిక్ష వేస్తే కూడ అపీలుకు అవకాశం వుంటుంది. ఇక్కడ అంతకంటె అన్యాయంగా పెట్టారు. ఎవరు రద్దు చేసేది? ఇప్పుడు తీసుకువస్తున్న సవరణ ప్రకారం మంత్రిగారే 4 మంది అనధికారులను నామినేట్ చేస్తున్నారు. మంత్రిగారు అధ్యక్షులుగా వుంటున్నారు. బోర్డు జవాబు చెప్పుకొనడానికి అవకాశం లేకుండా రద్దు చేస్తున్నారు. అంటే మంత్రిగారు అధ్యక్షులుగా వున్నప్పటికి సక్రమంగా నడవదు. నెలకొకసారి రద్దు చేయడం తప్పదు. ఎప్పుడు సంబంధించిన మంత్రి మారితే అప్పుడు బోర్డు మారడము, ఎప్పుడు ముఖ్యమంత్రి మారితే అప్పుడు బోర్డు మారడం, ఈ రకముగా రాజకీయ ఖాదములో పావులుగా ఉపయోగించుకొనే దురుద్దేశ్యము తప్ప ఏ ఉద్దేశ్యముతో ఈ మార్పును తీసుకువస్తున్నారో అర్థము కాదు. బోర్డు ఫంక్షనింగ్ పై సవరణలతో చక్కబడదు. అమూలాగ్రముగా సంస్కరించాలి. అన్ని రాజకీయపార్టీల సహకారం తీసుకొని, అన్ని స్థాయిలలోనివారికి ప్రాతినిధ్యము యిచ్చి డెవలప్ చేయవలసి వుంటుంది. ఇదివరకు నేరాలు చేసినవారిపైన కఠినమైన చర్య తీసుకోవలసివుంటుంది. సమగ్రతగల అధికారులను వేసి నేరాలను విచారణ చేసి తప్పులను సవరించుకోవాలి. మిగతా విషయాలు మా సవరణలు వచ్చినపుడు చెబుతాను. ఆ రకంగా ఓవర్ హాల్ చేస్తేతప్ప బాగు పడదు. మిత్రులు పరిశ్రమలో అనుభవం కలిగిన మాణిక్ రావుగారు బిల్లును పైలట్ చేస్తున్నారు. వారి వాయాములో ఇప్పటికే చచ్చి దుర్గంధముతో కూడిన బోర్డు శవాన్ని ఒయటికి తీస్తారో లేక దాని ప్రక్కన వారే పాతారో చెప్పవలసిన అవసరముంది.

శ్రీ యస్. చంద్రమౌళి:— అధ్యక్షా, గ్రామాల్లో ఖాదీ అండ్ విలేజ్ యిండస్ట్రీస్‌కు సంబంధించి ఎం ఎల్ ఎలను ఒకటి రెండు గ్రామాలను ఎన్ను కోవాలని చెప్పి లోన్సు ఇచ్చే ఏర్పాటు చేయడం చాలా లోపభూయిష్టంగా వుంది. స్క్రీనింగు కమిటీ బ్యాంకుల వారి వద్దకు ఎన్నిసార్లు వెళ్లి వచ్చినా కూడా వారు తగినటువంటి రెస్పాన్స్ యివ్వకుండా పది మందికే లిమిటేషను వుందని, అంతకంటే ఎక్కువ మందికి యిచ్చే అవకాశం లేదని చెప్పడం జరుగు తోంది. చేతివృత్తులవారు, కుమ్మరి, కుండలు తయారు చేసేవారు యిలాంటి వారు తిరిగి తిరిగి చాలించుకోవడం జరిగింది. వెంటనే యీ సబ్సిడి ఎమౌంటు పొందాలంటే లంచంయిస్తేగాని సాధ్యపడని విషయం కనబడుతోంది. ఇంకొక విషయం చేలరు వున్నారు. వారికి యీ పథకంక్రింద సహాయం అందడం

లేదు. ఎందుకంటే వారు విలేజి యిండస్ట్రీస్ కిందకారు. కార్పంటెర్స్ కరెంటు వాడి కుర్చీలు, బల్లలు, తయారుచేసేవారికి సబ్సిడి యివ్వడం మరి గుడ్డలు తీసుకువచ్చి కత్తిరించి లాగులు చొక్కాలు కుట్టే వారికి యివ్వకపోవడం విచారపూర్వకంగా వుందని మనవి చేస్తున్నాను. అందువల్ల దీనికిందకు చేలర్సును కూడా యింక్లూడ్ చేస్తే బాగుంటుందని సూచిస్తున్నాను.

శ్రీ కె.గోవిందరావు:— అధ్యక్షా, ఇంతకుముందు ఓంకారు గారు చాలా వివరంగా దీని గురించి చెప్పారు. నాకు జ్ఞాపకం వున్నంతవరను శ్రీ శ్రీ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి గారి కాలం నుండి యీ కంప్లేట్సు అన్ని కూడా రావడం ఏ స్థితికి చేరింది అంటే యీ ఖాది బోర్డు అంటే ఎవరో రివోలిషేట్ చేసి డబ్బు సమకూర్చడానికి వీర్పాటు అయిందనే దానిలో అతిశయోక్తి లేదు. నాకు గుర్తు మాణిక్ రావుగారికి కూడా గుర్తు. పర్తిక్యేక తెలంగాణ వుద్యమం జరిగినప్పుడు ఖాది బోర్డు తగలబడింది. అ సందర్భంలో చాలా గల్లంతు అయిపోయిందని మంచి బట్టలు అన్ని బయటకు పోయాయని, పనికి రానివి తగలబెట్టారని, దానికి పెద్ద చరిత్ర వుంది. ఈ మధ్య కాలములో కూడా అనేకం వింటున్నాము. అ కాలములో కాలిపోవడం, ఎక్కడెక్కడి వారినో ఇప్పుడు తీసుకురావడం అవధికారులను వేయడం అది ఎంత దూరం వెళ్లిందంటే అధికారుల మీద చేయి చేసుకోవడం వరకు, యీ చరిత్ర అంతా చూస్తే పుస్తకం వ్రాయవచ్చు. ఉన్నటువంటి డబ్బులో ఎక్కువ భాగం కేంద్రంనుండి వస్తుంది. రాష్ట్రం డబ్బు చాలా తక్కువ. వచ్చిన డబ్బును జాగ్రత్తగా వినియోగించడానికి బదులు దశాబ్ద కాలములో జరిగిందేమంటేమనకు కావలసిన వారికి డబ్బు ఏదో రూపంలో ఇవ్వడం దానిని శుభ్రంగా దిగమ్రింగడం తప్ప ఏ వుద్దేశముతో, ఏ పేదవారికి అయితే యీ ఖాదీ బోర్డును వినియోగించాలనుకున్నామో అది జరగడం లేదని చెప్ప వలసిన అవసరం లేదు. మా పూరిలో సంఘటన. అతనిది వ్రా ప్రాంతం కాదు. ప్రక్క జిల్లా నుండి వచ్చాడు. ఒక రోజు నా నియోజక వర్గంలోని ఒక గ్రామం పోతూ వుంటే కొప్పాక గ్రామంలో ఒక బిల్డింగు కట్టడం చూశాను. ఎవరిది యిది ఏమిటీ అని అడిగతే యిది ఖండసారి యూనిటు లోను తీసి కట్టడం జరుగు తుందని తెలిసింది. చిన్న బిల్డింగు కట్టాడు. చిన్న యంత్రం కొన్నాడు. 9 లక్షలు దిగమ్రింగాడు, ఖండసారి యూనిటు లేదు ఏమీ లేదు. ఇటువంటివి ఎన్ని జరుగుతున్నాయో చెప్పవలసిన అవసరం లేదు. అందుకని మనకు వున్నటు వంటి డబ్బును ఒక్కొక్క జిల్లాకు యిరవ అని కేటాయించి, రాజకీయ పక్షాలతో అధికారులతో అనధికారులతో కలిపి ఒక చిన్న కమిటీని వేసి న్యాయప్రకారం ఎవరికి కావలసింది అది చేయడం మంచిది కాని వారందరిని హైదరాబాదుకు వచ్చి చేసిపోవాలంటే కష్టం. చిన్న యిటుకల బట్టి పెట్టుకోవాలంటే యిక్కడికి రావాలంటే దానికి ఎన్నో యిబ్బందులు. క్రింది నుండి కాగితాలు రాకపోవడం వచ్చినవి పైకి పోకపోవడం, యిలాంటివి జరుగుతున్నాయి. అందుకని వివిధ

జిల్లాలకు డబ్బు యిచ్చి ఆ జిల్లాలో కల అనధికారులను అధికారులను పెట్టి వివిధ ప్రతివత్తులకు ప్రాతినిధ్యం యిచ్చి చేస్తే ప్రయోజనకరంగా వుంటుందని, ఆ విధంగా ఆలోచించుమని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

(శ్రీ పి. జనార్థనరెడ్డి మహాశయా.

(శ్రీ ఇ అయ్యవురెడ్డి :—అధ్యక్షా, ఒక్కొక్కరు యింతసేపు మాట్లాడితే యింకా రెండు బిల్లులు వున్నవి. తమరికి బెల్లు కొట్టే అలవాటు లేదు.

చైర్మన్ :—బెల్లు కొట్టకుండానే వారు పూర్తి చేస్తున్నారు.

(శ్రీ పి. జనార్థనరెడ్డి :—అధ్యక్ష మహాశయా, దీనివల్ల నేను చెప్పకుండానే బీడరు ఆఫ్ ది హౌస్‌కు ఖాదీ బోర్డుపైన ఎంత శ్రద్ధ వుందో తెలుస్తున్నది. ఇది మహత్తరమైనటువంటి ఉద్యమం, జాతిపిత మహాత్మాగాంధీ స్వరాజ్యం ముందు తరువాత దీనిని పెద్ద ఉద్యమంగా నడిపారు—ఖాదీ సిద్ధాంతం—దానిని మనం ఈ ధశకు తీసుకు వచ్చామంటే కాంగ్రెస్-ఐకి ఏమి చెప్పాలో అర్థం కావడం లేదు. రోజూ చెబుతూ వుంటాము యిందిరా కాంగ్రెస్ వారికి, కాని కుక్కతోక వంకరగానే వుంటుంది. సుబ్రమణ్యం కమిటీ నివేదిక ఏమంటే డబ్బు దుర్వినియోగం అవుతుంది అని. కాబట్టి యీ బిల్లును ప్రవేశపెట్టామని మంత్రిగారు మెమొరాండంలో వ్రాసుకున్నారు. చాలా సంతోషం. మాణిక్‌రావుగారు చాలా క్లియర్ టర్న్స్‌లో ముందుకు వచ్చి వ్రాసుకున్నాడంటే దానికి గర్వించాలి. కాని వారు ఒకసారి కమర్షియల్ టాక్స్‌కు సంబంధించి పోను చేస్తే టాటా, బిర్లాలు వస్తారు, మరి యిది గరీబ్‌లకు సంబంధించింది, గ్రామాల్లో వుండే వికలులకు సంబంధించింది, మరి దాని మీద శ్రద్ధ ఏమి వుంటుందని. మంచివాడు శ్రద్ధ వుంది, కాని కోటీశ్వరులతో మాట్లాడేవారికి పేదవాడి మీద శ్రద్ధ వుంటుందా ? అది మంత్రిగారు డిసైడ్ చేసుకోవాలి. చైర్మన్‌గా మంత్రి వుండడానికి బిల్లు ప్రవేశపెట్టారు. ఖాదీ అంటే ఖా అంటే తినడం ది అంటే యివ్వడం అని వారే సెలవిచ్చారు మధ్యాహ్నం.ముఖ్యమైనటువంటిఆ మెండుమెంటులో The Minister in-charge of Khadi and Village Industries is ex-Officio Member and Chairman. అని వుంది. అది ఆయనే నిర్ణయం చేసుకోవాలి, దానికి సైము కేటాయించడం జరుగుతుంది. ఈ దేశములో 50 వర్సంటు బిలో పావర్టీ లైను వున్నవారు వున్నారు. వారికి సేవ చేయడానికి యీ బిల్లు ప్రవేశపెట్టాలనే నిర్ణయం చేసుకుంటే ఆయన చైర్మన్‌గా వుంటే సంతోషమే. దానిలో వున్న వారందరు అఫిషియల్స్, సెక్రటరీ నుండి డైరెక్టరు, జాయింటు సెక్రటరీ అంటూ వారందరిని యీ బోర్డులో ప్రవేశపెట్టారు. వారందరికి కమిట్‌మెంట్ వుండాలి. మంత్రిగారు ఖాదీ తొడుగుతారు, తెలంగాణ ఉద్యమములో గాని, చిన్నప్పటి నుండి కూడ. జాయింటు సెక్రటరీ ఖాదీ మీద కమిట్‌మెంటు అయిన వాడు వుంటేనే Let them accept this post. Otherwise let them quit.

అందులో వుండేవారు కమిట్ మెంటు అసలు వుంటేనే గాని లాభం లేదు. ఇది స్వదేశీ ఉద్యమం. దీనిని నమ్మాలి. ఐ. ఎం ఎఫ్ డబ్బును ఆపాలంటే స్వదేశీ ఉద్యమం సాగాలి. ఈ స్వదేశీ మూవ్ మెంటు మీద ఎవరికైతే నమ్మకం ఉందో ఆ ఆఫీసరునే ఇందులో జాయిన్ కమ్మని చెప్పండి. లేకపోతే వారు అనవసరం. నేను ఖాదీ కమీషను చూస్తే మిగిలినవారందరూ తెల్లటి బట్టలు వేసుకొని కూర్చుంటారు. అటువంటప్పుడు ఈ మూవ్ మెంట్ ఎట్లాగ జరుగుతుంది? చైనాలో 7 మిలియన్ గోబర్ గ్యాస్ ప్లాంట్సు ఉన్నాయి. అది స్వదేశీ మూవ్ మెంటు. వాడు ఐ. ఎమ్. ఎఫ్. లోను తెచ్చుకోడు. నేను విదేశంనుంచి తెచ్చుకోవాలా, నా దేశాన్ని తాకట్టు పెట్టుకోవాలా అనేవిధంగా చైనావారు అంటారు. మనం కూడా అదేవిధంగా నేర్చుకోవాలి. ఈనాడు మన దేశంలో 60 కోట్లు జనాభా ఉంది. వారిలో చాలామంది బీదవారు ఉన్నారు. ప్రభుత్వం లెక్కల ప్రకారం 60% వేదవారు ఉన్నారు. వారిని అభివృద్ధి చేయడానికి ఇందులో ఏమైనా ప్రోగ్రాంలా? వీమీ ప్రాయలేదు, నేను చైర్మన్ అవుతాను, నా ఆఫీసర్సు ఇందులో సభ్యులుగా ఉంటారు అని మాత్రం వ్రాసారు. ఖాదీ బోర్డుకు కమీషను డబ్బు ఇస్తుంది. సంవత్సరానికి 4 కోట్లు వస్తుంది, ఇంకా ఎక్కువ కూడ రావచ్చు. మహారాష్ట్ర, కేరళ, మద్రాసు రాష్ట్రాలలో చూస్తే వారు 10, 12 కోట్లు తెచ్చుకొంటున్నారు, ఖర్చు చేస్తున్నారు. ఇక్కడ మన దగ్గర లాస్సు అవుతున్నది. ఆ 4 కోట్లు ఖర్చు చేయలేకపోతున్నాము. దాని విషయంలో చైర్మన్‌గారు తగు శ్రద్ధ తీసుకుంటే బాగుంటుంది అప్పుడు ఈ బోర్డు అభివృద్ధి అవుతుంది. ఇందులో కొన్ని క్లాజులు ఉన్నాయి, ఈ బోర్డును రద్దుచేసే అధికారం ఉండాలని అన్నారు. మెంబరు టరం తగ్గించేది, పెంచేది మంత్రిగారు పెట్టుకున్నారు. బోర్డు అంటే గవర్నమెంటు. Minister himself is Board. Official himself is Board. దానిని మీరు ఎందుకు రద్దు చేయాలి. మిమ్ములను మీరు ఎందుకు రద్దు చేసుకొంటున్నారు. అసలు ఈ బోర్డు కూడా అనవసరం. ఖాదీ కమీషను డబ్బు ఇస్తుంది. ఈ గవర్నమెంటు ఒక్క నయాపైసా కూడ ఇవ్వదు. ఆంధ్రప్రదేశ్‌లో దాదాపు 1400 ఖాదీ సొసైటీలు ఉన్నాయి. ఈ ఖాదీ సొసైటీలకు మనం ఖాదీ కమీషనువారు ఇచ్చిన డబ్బు ఇస్తాము. ఈ డబ్బు మేము ఇస్తామని మీరు చెబితే మేము నమ్మేది లేదు. ఆ డబ్బును పంచడానికి మీరు, మీ ఆఫీసర్సు ఎందుకు? మీ ఆఫీసర్సును పోషించడం ఎందుకు?

hairman:—Wha' is the agency then?

(శ్రీ) పి. జనార్ధనరెడ్డి:— ఖాదీ కమీషను డబ్బు ఇస్తుంది. గ్రామంలో ఉన్నటువంటి సొసైటీ డబ్బు తీసుకొంటుంది దీనిలో డిపార్టుమెంటు డ్యూయల్ రోల్సీ అవుతున్నది. ఇప్పుడు ఖాదీ బోర్డును రిజిస్టరు చేసేది ఇండస్ట్రీస్

ఆఫీసరు. ఖాదీ సొసైటిని ఏర్పాటు చేసుకోవాలంటే డిఐసి రిజిస్ట్రేషను చేస్తుంది. అక్కడ ఇండస్ట్రిస్ ఆఫీసరు—జాయింటు డైరక్టరో, డెప్యూటీ డైరక్టరో అజమాయిషి చేస్తారు వీరు మంత్రిగారు చెప్పిన పని చేయడానికి ఉంటారు. ఇది సూపర్ ఫ్లూయస్ ఫండ్ అవుతుంది ఖాదీ కమీషను ఇచ్చే డబ్బును ఇండస్ట్రిస్ డిపార్టుమెంటు వాళ్ళు వంచుతారు. అ దుచేత అందులో కమిట్ మెంటు ఉన్న ఆఫీసర్సును వేసి పనిచేయించుకోవాలి. అ విధంగా చేయకపోవడంవల్ల ఖాదీ బోర్డుమీద ప్రజలకు నమ్మకం తక్కువ అవుతూన్నది. నేను 6,8 జిల్లాలలో చూపాను డిస్ట్రిక్టు ఆఫీసరుగా ఒక యడిషిని వేసారు. అది విచిత్రంగా ఉంది. ఈయన ఏమి వని చేయగలుగుతాడు? ఆయన బ్యాంకుల దగ్గరకు పోవాలి, మాట్లాడాలి, కలెక్టరుతో మాట్లాడాలి, శాసనసభ్యులతో మాట్లాడాలి, వారికి సంవత్సరంనుంచి టి.ఎ, డి ఎ కూడా దొరకడం లేదు. కాని చీఫ్ ఎగ్జిక్యూటీవ్ ఆఫీసర్సు విమానాలలో తిరుగుతారు. ఆదేవిధంగా ఖాదీ మూవ్ మెంటు కూడా విమానాలలో తిరిగితే బాగుంటుంది. ఇక్కడ కమిషన్ చైర్మన్ ఉండి కొంత శ్రద్ధ తీసుకుంటే బాగుంటుంది. వారు గ్రామాలలో ఉండే ఎస్.ఆర్.ఇ.పి పండ్సును కూడా వాడుకోవాలని మనవి చేస్తున్నాను. ఈనాడు ఎక్కువ స్కీములు పెట్టి పేదలకు సహాయం చేయాలని మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. వి సుబ్బారెడ్డి—అధ్యక్షా, కొన్ని సవరణలతో ఖాదీ బోర్డు ఆర్డినెన్సు ప్రవేశపెట్టారు. గౌరవసభ్యులు దీనిలోని లోపాల గురించి చెప్పారు. ఖాదీ కమీషను గ్రాంటు ఇస్తున్నప్పుడు స్టేట్ గవర్నమెంటు కేవలం జీతభత్యాలు భరిస్తుంది. గ్రామీణ ప్రాంతాలతో ఉన్నటువంటి చేతివనుల వారికి సరైన గ్రాంట్సు ఇచ్చి, సబ్సిడి ఇచ్చి జీవనోపాధి కల్పించాలనే సదుద్దేశంతో ఈ ఖాదీ బోర్డును ఏర్పాటు చేయటం జరిగితే అది నిష్ప్రయోజకమై ఏ కొంతమందికో ఇది ఉపయోగపడుతున్నది. నిధులు దుర్వినియోగం అవుతున్నాయి. దీనికి ఒక బోర్డు ఉంటే ఎఫ్ క్టివ్‌గా ఇంప్లిమెంటు చేయవచ్చువనే సదుద్దేశంతో ఈ ఆర్డినెన్సు పెట్టినట్లు ఉంది. గ్రామపాంతాలలోని 16 చేతివృత్తులవారిని రికగ్నయిజు చేసారు. అందులో వడ్రంగి, కమ్మరి, కుమ్మరి మొదలైన వారు ఉన్నారు ఇందులో చెయిలర్సును కూడా ఇన్‌క్లూడ్ చేయాలి. గ్రామీణ ప్రాంతంలో నివసిస్తున్న చేతివృత్తుల వారికి తగిన లోన్సు అందజేయాలి. వారు ఏ చేతివృత్తులమీద అధారపడి జీవిస్తున్నారో వాటికి తగిన లోన్సు అందజేయాలి. అదేమీ చేయకుండా పోస్టాఫీసు బిజినెస్‌గా సబ్సిడి ఇచ్చి చేస్తున్నారు. బ్యాంకుల దగ్గరకు పోయి లోను సమకూర్చే పద్ధతి లేకుండా వారు ఇచ్చే అప్లికేషన్ తీసుకుంటే ఏమి లాభం? బ్యాంకుల దగ్గరకు వారు పోతే ఎవరు పలకరిస్తారు చెప్పండి. బ్యాంకులవారు దానికి గ్యారంటీ కావాలని అంటున్నారు. పేద వారికి ఎవరు గ్యారంటీ ఇస్తారు, అంచేత ప్రభుత్వమే బ్యాంకుల దగ్గరకుపోయి వారికి లోను ఇప్పించి, సబ్సిడి ఇచ్చి ఆ వృత్తులను బలపరచవలసిన

ఆవసరం ఉంది. సెంట్రల్ ఖాదీ కమీషనువారు ఇచ్చే 2½0. 500 రూపాయలు మీరు ఇచ్చి ఊరుకుంటే పేద ప్రజలకు అన్యాయం జరుగుతుంది. అందువల్ల ఈ ఖాదీ కమీషను ఉద్దేశం ఏదైతే ఉందో అది పూర్తిగా విఫలం అవుతుంది. ఈవాడు అగ్గిపెట్టెల ఫ్యాక్టరీలు, గోబర్ గ్యాస్ ప్లాంట్లు ఉన్నాయి. చాలామంది పేద వారు ఈ ఖాదీ బోర్డు తరపున కేవలోపాధి వేసుకోనుటకు ముందుకు వస్తున్నారు. అనాదిగా ఉన్నటువంటి చేతివృత్తులవాడికి సహాయం చేయడానికి మీరు ముందుకు రాకపోతే వారు నానా ఇబ్బందులకు గురి అవుతున్నారు. శ్రీ ఎన్.ఆర్. రామమూర్తిగారి కమిటీ రిక మెండేషన్సు ఉన్నాయి. వారు 1975లో రికమెండేషన్సు ఇచ్చారు. 6 సంవత్సరాల తరువాత ఈ విధంగా ఆర్డినెన్సుద్వారా చేస్తున్నామంటే దీనిమీద మనకు ఏవిధమైన శ్రద్ధ ఉందో ఆలోచించండి. ఆ బోర్డులో చైర్మన్ ఎవరు ఉన్నా ఈ చేతివృత్తులవారిలో అనుభవం ఉన్నవారు ఉన్నారు. వారిని కూడా ఈ కమిటీలో మెంబర్సుగా వేసుకోవాలి. ఒక అప్లికేషను ఎవరైనా ఇచ్చిన తరువాత ఇన్ని రోజులలోపల చానిని క్లియర్ చేయాలనే ఇనస్ట్రక్షన్సు లేకపోతే ఏమీ పని జరుగదని మనవిచేస్తున్నాను. ఎన్ని రోజులలోగా ఇవ్వాలి, ఎన్ని రోజులలోగా క్లియర్ చేసి అది ఆ అభాగ్యులకు చేరాలి అనేది చూడనట్లయితే దీనివల్ల మనం ఆశించిన ఫలితం శూన్యం. చైర్మన్‌గా మినిష్టరు గారు అనుభవముగలవారు, నిజాయతీగలవారు కాబట్టి దీనిని ఎఫెక్టివ్‌గా వారు తీసుకుని ఈ కార్యక్రమాన్ని ముమ్మరంగా సాగించినట్లయితే ఖాదీ కమిషన్ నుంచి ఇతర రాష్ట్రాలు ప్రక్క రాష్ట్రాలు ఏ విధంగా ఎక్కువ గ్రాంట్సుని తెచ్చుకుంటున్నాయో ఆ విధంగా ఈ ఆర్డినెన్సుని ఈ రోజు వచ్చిన దాని ఫలితం ఎఫెక్టివ్‌గా ఇచ్చి ఇప్పుడు ఉన్న అప్లికేషన్సు అన్ని సరి అయిన అప్లికేషన్సు మీరు సకాలములో ఒక తేదీ నిర్ణయించి వారికి అందే విధంగా చేయాలని కోరుతూ శలవు తీసుకుంటున్నాను.

6-30 p. m. శ్రీ ఎల్. ఈశ్వరరావు:— అధ్యక్షా, ఎక్కువగా ఖాదీబోర్డును విమర్శిస్తూనే చాలామంది పెద్దలు చెప్పడం జరిగింది. కాని ఖాదీబోర్డు మొన్న సైక్లోన్ ఎఫెక్టెడ్ ఏరియాస్‌లో కోస్తా జిల్లాలలో ఖాదీబోర్డు ఉద్యోగస్తులు నిర్విరామ కృషిచేసి అర్టిజాన్సు మెత్తాన్ని ఐడెంటిఫై చేసి వారికి కావలసిన సౌకర్యాలను కలుగచేయడంలో సహాయం చేశారు. వారి కృషిని మాత్రం మనం అభినందించవలసిన అవసరం ఉన్నది గుంటూరు, కృష్ణా, ప్రకాశం జిల్లాలో సైక్లోన్ ఎఫెక్టయిన ప్రాంతాలలో వారు అమోఘమైన కృషిచేశారు. తరువాత మహేంద్రులు అనబడే చేతి వృత్తులవారు ఈ 16 చేతి వృత్తుల జాబితాలో లేరు. వారు వెదురుబొంగులతో తట్టలు బుట్టలు అల్లుకొని జీవించే మేదరివారు. వారిని కూడా ఈ చేతి వృత్తులవారి జాబితాలో చేర్చి అది కూడా ఒక చేతి వృత్తిగా నిర్ణయించవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. దీనికి మంత్రిగారు అస్వతులు కనుక అయితే మరికొంత బాగుపడుతుందని చెప్పే అవకాశాలు మాత్రం ఉన్నాయి. ఎందుకంటే వారికి కొన్ని చట్టబద్ధమైన అధికారాలు

ఉంటాయి. ఉద్యోగస్తులమీద చర్య తీసుకోడానికి కూడా కొన్ని అధికారాలు ఉంటాయి. కాబట్టి వారు ప్రజా సమస్యలను పరిస్థితులను అర్థము చేసుకొని వాటికి అనుగుణ్యంగా అక్కడ చేయడానికి అవకాశం ఉంటుంది. అందుచేత మంత్రిగారు అధ్యక్షులుగా ఉండవలసిన అవసరం ఉంది. నాన్ అఫిషియల్స్ సంఖ్యను కొంచెం పెంచవలసిన అవసరం ఉంది ఈ ఖాదీబోర్డుని ఇంకా సంస్కరిస్తారని అభివృద్ధి చేస్తారని ఆశిస్తూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎం. శ్రీనివాసరావు:-అధ్యక్షా, సెక్షన్ 5. సబ్ సెక్షను (2)

In section 5 sub-section (2) the Government may, reduce the term of office of any member before the expiry of his term of office, without giving any notice to such member. and appoint any other person in his place." అది ఎంతవరకు రాజ్యాంగ పరముగా చట్టపరముగా వేలిడ్‌గా ఉంటుంది అనేది పరిశీలించమని విజ్ఞప్తి చేస్తున్నాను. రెండవది, In section 15 it is stated 'provided that the Government may, for reasons to be recorded in writing, hold that it shall not be necessary to give the Board any opportunity of making representation on the action proposed. అంటే డిసల్యూషన్ చేసినప్పుడు ఏమీ రీజన్స్ ఇవ్వకుండా చేయవచ్చు అనేది కూడా ఎంతవరకు రాజ్యాంగ పరముగా, చట్టపరముగా అది కోర్టులో నిలబడగలుగుతుందో పరిశీలించవలసిందని మంత్రివర్యులకు కోరుతున్నాను. మూడువది ఇది సిద్ధాంత రీత్యా, అనుభవరీత్యా మంత్రివర్యులే ఈ ఖాదీబోర్డుకి అధ్యక్షులుగా ఉండే విధానాలు, ఈ కార్పొరేషనులకు గాని లేక ఏ సంస్థలకు కాని ఎవరైతే రివిజినల్ పవర్సు అథారిటిస్ ఉన్నారో వారు దానికి అధ్యక్షస్థానాన్ని అలంకరించడం అనేది సూత్రీకరీత్యా ఎంతవరకు సబబు అయినట్టుంటిది. పరిపాలనా విషయంలోగాని ఆచరణలో వీటిని అమలు పెట్టే ఆ కార్యక్రమాలు చేయవలసిన విషయం ఎంతవరకు సబబుగా ఉంటుందో పరిశీలించవలసిన అవసరం ఉంది. మంత్రివర్యులు తమ శాఖ కార్యక్రమాల నిర్వహణలోనే నిమగ్నమయితే ఈ ఖాదీబోర్డు అధ్యక్షపదవి రాతిగుంబవలు పనిచేసి అది ఒక ఉద్యమరూపము కల్పించవలసి ఉంటుంది. అది హోలుసైము జాబు. అది పరిశీలించి తగు నిర్ణయం చేస్తే బాగుంటుందని మనవి చేస్తూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎం. జగన్నాధం:-అధ్యక్షా, ఖాదీ గ్రామీణ పరిశ్రమల సవరణ బిల్లును సమర్థిస్తూ ఒకటి రెండు సూచనలు మాత్రం ఈ సందర్భంలో చేస్తున్నాను. ఈ నాడు చేతి వృత్తులవారికి అనేక సౌకర్యాలు ఈ ఖాదీ బోర్డు ద్వారా అందించవలసి ఉంది. అయితే గ్రామ ప్రాంతాలలో దీని ప్రకారం చాల తక్కువ ఉంది. ఈ నాడు పంచాయతీ రాజ్‌లో అనేక కార్యక్రమాలు చేపడుతున్నప్పుడు ఒక విస్తరణాధికారిని పరిషత్ సమితిలో నియమించే అవకాశాలు పరిశీలించాలని ఈ సందర్భంలో మంత్రిగారికి సూచిస్తున్నాను. ఈ చేతివృత్తులవారికి, హరిజనులకు, వడ్రంగి, కుమ్మరి, కమ్మరి అటువంటి వారికి బ్యాంకులు

మనం ఎంత ప్రయత్నం చేసినా వారికి ఏమీ భూములు ఆస్తులు ఉండవు కనుక లోన్సు ఇవ్వడం లేదు కనీసం కొన్ని ఖాదీ గ్రామీణ పరిశ్రమలలో డైరెక్టు లోన్సు ఇస్తున్నాము, వేల రూపాయలు డైరెక్టు లోన్సు ఇస్తున్నాము బ్యాంకుల ఇన్వాల్వ్‌మెంటు లేకుండా. అటువంటప్పుడు ఈ చేతి వృత్తుల వారికి కనీసం 2500 వరకు అయినా డైరెక్టు లోన్సు ఇవ్వడం అభ్యంతర కరమైనది కాదు అని నేను అనుకుంటాను. దీనికి ఈ మంత్రిగారు అంగీకరించాలని కూడా నేను సూచిస్తున్నాను. రెండవది, అగ్గిపెట్టెల పరిశ్రమకు సంబంధించి నేను ఒక సూచన చేయదలచుకున్నాను. ఈ లైసెన్సు కావాలి అంటే ఈ అగ్గిపెట్టెల పరిశ్రమ శాంక్షను చేసినవారికి గంధకం లైసెన్సు కావాలి అంటే రెండు సంవత్సరాలు పడుతుంది. ఇది రెవెన్యూ బోర్డు కమిషనరు ఇచ్చే పరిధిలో ఉంది. జిల్లా కలెక్టరు స్థాయిలో ఈ లైసెన్సు ఉండాలి. అనేక లైసెన్సులు ఈనాడు జిల్లా కలెక్టరు చేతిలో ఉన్నాయి. ఈ గంధకపు పరిశ్రమకు సంబంధించిన విధానం కూడా సడలించవలసిన అవసరం ఉందని కోరుతూ ఈ ఖాదీ గ్రామీణ పరిశ్రమలను విస్తృతంగా ప్రచారములోనికి తీసుకురావలసిన అవసరం ఉంది జిల్లాలలో ఇప్పుడు రీజినల్ ఆఫీసులు ఉన్నాయి. వారు మూడు నాలుగు జిల్లాలు చూడాలి అంటే వారికి జీపు్సు గాని మోటారు సైకిలుగాని ఎలాంటి సౌకర్యాలు లేవు. పార్లమెంటరీ కార్యాలయాలకు ఎక్కువ అవకాశాలు కల్పించి అధికారులకు అస్సలు విధాల ప్రభుత్వం రంగంలో పనిచేసే ఉద్యోగులకు ఏ విధంగా అయితే సౌకర్యాలు మరం సమకూరుస్తున్నామో అదే విధంగా ఈ ఫేమిలీ బెనిఫిట్ ఫండు లాంటివి వీరికి కూడా కల్పించి వారు సేవలను కూడా విస్తృతంగా తీసుకోవాలని కోరుతూ ఈ అవకాశం ఇచ్చినందుకు తమకు కృతజ్ఞతలు తెల్పుకుంటూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ వి. మల్లీందర్‌రావు:-- అధ్యక్షా, ఈ ఖాదీ విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డు సవరణ బిల్లును సమర్థిస్తూ కొన్ని సూచనలు చేయదలచాను. సుబ్రహ్మణ్యంగారి కమిటీలో చెప్పారు. దీనిలో ఎన్ని అవకతవకలు జరిగాయో వారు చెప్పారు. ఎస్. ఆర్. రామమూర్తి కమిటీలో అనేక సలహాలు ఇవ్వడం జరిగింది. ఈ ఖాదీ విలేజ్ ఇండస్ట్రీస్ ముఖ్యంగా బలహీన వర్గాలవారికి బీద తరగతి వారికి ఇది ఉపయోగపడుతుంది. స్వదేశీ మూవ్‌మెంటు చేయాలని మహాత్మాగాంధీగారు ఈ ఖాదీ విలేజ్ ఇండస్ట్రీస్ ఎక్కువగా కుటీర పరిశ్రమల ద్వారా ఉత్పత్తి ఎక్కువ చేయాలని ఆశించారు. గ్రామీణ బ్యాంకుల ద్వారా రుణాలు ఇచ్చి చేతి పనులను గ్రామోద్యోగంగా చేస్తే మంచిదని కొన్ని కోవరేటివ్ సొసైటీస్ చేశారు ఈ సొసైటీలు ఈ డబ్బు అంతా దుర్వినియోగం చేస్తున్నారు. అవి సక్రమమైన పద్ధతిలో చేయడం లేదు ట్రక్ మాన్యుఫేక్చరింగ్ సొసైటీకి లెదర్ ఇండస్ట్రీ సొసైటీకి లోను ఇచ్చారు. అవి దుర్వినియోగం అయిపోయాయి. లెదర్ టానింగుకి ఇచ్చిన డబ్బు కూడా తీగిరాలేదు అగ్గిపెట్టెల పరిశ్రమ విషయంలో శ్రీ జగన్నాధంగారుచెప్పినట్లు ఎక్సయిజు కమిషనర్ దగ్గరికి పోయి వారి దగ్గర దరఖాస్తు పెట్టుకుంటే రెండు మూడు సంవత్సరాలు అవుతోంది.

కలెక్టరుగారికి ఈ లైసెన్సు ఇచ్చే అధికారం ఇచ్చి దానికి అవసరమైన పవర్ కేటాయించాలని ఇది తప్పకుండా మంత్రిగారు పరిశీలించాలని కోరుతున్నాను. ఇకపోతే ఖాదీ విలేజి ఇండస్ట్రీస్ బోర్డుకి మంత్రిగారు చైర్మన్‌గా ఉండడం మంచిది వానికి అనుభవం ఉంది ఆ విధంగా ఉన్నా సరే వైస్ చైర్మన్ ఎలక్షన్ చేయాలి. నామినేట్ చేస్తే మంచిది కాదు. అక్కడ ఉన్న 8 మంది మెంబర్లలో ఆర్టిజాన్సు అంటే ఎవరికయితే చేతి వృత్తులలో కుటీర పరిశ్రమలలో చాల అనుభవం ఉన్నదో వారిని నామినేట్ చేస్తే ఈ డబ్బు దుర్వినియోగం కాదు. వాను సక్రమ పద్ధతిలో నడిపిస్తారు. ఎం. ఎల్. ఏ గాని నాన్ ఆఫిషియల్సుగాని ఉంటే వారికి అనుభవం ఉండదు. యీ ఖాదీ విలేజ్ యిండస్ట్రీ బోర్డు ప్రతి సంవత్సరం లాస్‌లో రన్ అవుతోంది. అందువల్ల ఆర్టిజాన్స్‌లో ముగ్గురు, నలుగురుకి యీ బోర్డులో సభ్యత్వం యివ్వాలని కోరుతున్నాను ఖాదీ విలేజ్ యిండస్ట్రీ అంటాము కాని మనము ఖాదీ బట్టలను వాడము. మహారాష్ట్రలో పంజాబులో, కాశ్మీరులో చూసినట్లయితే ప్రతిగ్రామములో విలేజ్ యిండస్ట్రీలో ఖాదీ బట్టల కోసం పద్మశాలీలు మగ్గాలు ఉపయోగించుకుంటూనే ఉంటారు. మన ఆంధ్రప్రదేశ్‌లో ఖాదీ ఉత్పత్తి తక్కువ మనము ఖాదీ వస్త్రాలను వాడకుండా పెర్లిన్ కాని, పెరీకాట్ కాని వాడతాము. మనము పూర్తిగా కాంగ్రెసు వారము అయినందుకు కాంగ్రెసు సభ్యులు కాని, కాంగ్రెసు వర్కర్లు కాని ఖాదీ బట్టలనే ప్రోత్సహించి గ్రామగ్రామానికి కుటీర పరిశ్రమలు కాకుండా ఖాదీ ఉత్పత్తి చేసే కేంద్రాలు నెలకొల్పాలని సూచిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. బి తిరుమలయ్య :— అధ్యక్షా, యీ ఖాదీ యిండస్ట్రీ గ్రామీణ పరిశ్రమలకు సంబంధించింది కాబట్టి వీటిని యెక్కడనో సిటీలో కాకుండా వీటిని పల్లెలలో కూడా వచ్చేటట్లు చూసి పల్లెలలో ఉండే వడ్రవాళ్ళు కాని, కమ్మరి, కుమ్మరి వాళ్ళు కాని హరిజనులు, బేక్‌వర్డు వాళ్లకు బ్యాంకులు రుణాలు యివ్వడానికి ముందుకు రావడం లేదు కనుక డైరెక్టుగా ఖాదీ బోర్డు నుండి లోన్స్ యిప్పించడానికి మంత్రివర్యులు ప్రయత్నం చేయాలని మనవిచేస్తున్నాను. ఈ ఖాదీ బోర్డు యెన్నో సంవత్సరాల నుంచి ఉన్నప్పటికి దీని సంగతి పల్లెలలో యెవరికీ తెలియదు. కాబట్టి ప్రతి జిల్లాకు ఒక ఆఫీసరును వేసి ఆ లోన్స్ పల్లెలలోని బీద ప్రజలకు అందేటట్లు చూడాలి. నవాబ్‌పేట అనే గ్రామములో 80, 40 మగ్గాలు ఉన్నా వారికెవరికీ లోన్స్ యివ్వడం లేదు. వారికి లోన్స్ యిచ్చినట్లయితే అభివృద్ధిలోనికి వస్తారని మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వి. రామారావు — అధ్యక్షా, ప్రభుత్వం ప్రవేశపెట్టిన అమెండ్‌మెంట్‌ను బలపరుస్తూ రెండు సూచనలు చేయదలచుకున్నాను. ముఖ్యంగా యిది ఖాశీ బోర్డా, ఖాదీ బోర్డా అర్థం కాకుండా ఉంది. ఎందుచేతనంటే ఇవి వేను అన్న మాట కాదు. బ్యాంకర్స్ అన్న మాట ఎందుచేతనంటే ఖాదీ బోర్డు వారు సబ్సిడీ యిచ్చినప్పటికీ బ్యాంకర్స్ లోన్స్ యివ్వడానికి ముందుకు

రావడం లేదు. ఎవరయితే పల్లెలలో చేతివృత్తుల మీద జీవిస్తూ ఉన్నారో వారికి డైరెక్టుగా లోన్స్ యిప్పించాలి. బ్యాంకర్స్ లోన్స్ యివ్వడానికి ముందుకు రావటం లేదు కనుక వారికి వీలున్నంతవరకు వారికి డైరెక్టుగా లోన్స్ యిప్పించి అవసరం అయితే కొంత సెక్యూరిటీ కూడా యిచ్చి యీ పరిశ్రమలను అభివృద్ధి చేయాలి. ఖాదీ విలేజ్ యిండస్ట్రీస్ అన్నారు కాబట్టి పల్లెలలో చేతివృత్తుల మీద జీవించేవారి పురోభివృద్ధికి తోడ్పడాలనేది మన పార్టీ ధ్యేయం కాబట్టి తప్పనిసరిగా బ్యాంకర్స్ మీద ఆధారపడకుండా వారికి డైరెక్టుగా లోన్స్ యిప్పించే పద్ధతి చేయాలని చెప్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎం. మాణిక్యరావు అధ్యక్షా, గౌరవసభ్యులు 10 మంది దాకా వారి అభిప్రాయాలను వెలిబుచ్చినారు. మిత్రులు ఓంకార్ గారికి దీనిని గురించి ఉన్న అభిమానంతో కోపంతో చాలా గట్టిగా చెప్పినాడు. అది అంతా చెడిపోయింది, చెడ్డగా ఉంది అంటే కొంతవరకు చెడ్డగా ఉందని మనవిచేస్తున్నాను. కాని దీనికి సలహాలు యివ్వండి. 1974, 1976లో యిచ్చిన అప్లికేషన్స్ అట్లాగే ఉన్నాయని దాని మీద యింతవరకు యేమీ తెలియడం లేదని అంటే నేను మంత్రి అయిన తర్వాత వాటిని అంత డీటైల్డ్‌గా చూడలేదు. కాని యీ నాడు సభలో వారికి హామీ యిస్తున్నాను. కేంద్రశేషులయిన యీ శాఖకు మంత్రిగా ఉన్న శేషావతారం గారు కేంద్ర ఖాదీ కమీషన్ డబ్బు యిస్తుందని దానిని ఖాదీబోర్డు మొత్తంరాష్ట్రానికి ఇస్తుందని, దానిమీద ప్రతి జిల్లాలో ఒక్కొక్క గ్రామాన్ని ఒక్కొక్క ఎం. ఎల్. ఏ. మోడల్ విలేజ్‌గా తీసుకోవాలనే అభిప్రాయం వారికి ఉండింది. అందుకే కొన్ని గ్రామాలను తీసుకొని చేసినాము. డబ్బు సరిపోక పోవడం వల్ల పూర్తిగా చేయలేదు. కాని ఉంకా వేరే జిల్లాలో మన ఓంకార్ గారు చెప్పిన దానికి I am prepared to go into the details of the case. అని హామీ యిస్తున్నాను. ఒక విషయం మనవిచేస్తున్నాను. ఈ ఖాదీబోర్డులో కొన్ని చిక్కులు ఉన్నాయని నేనేఅనుకున్నాను. దీనికోసం ఎస్. ఆర్. రామమూర్తి గారు యిండస్ట్రీస్ సెక్రటరీగా వాటికి ఉన్న అనుభవం దృష్ట్యా 1976లో వారిని కమిటీ మెంబరుగా వేస్తే వారు కేరళ, తమిళనాడు యితర ప్రాంతాలకు వెళ్ళి వారు ఆలోచన చేసి, ఆ తర్వాత యిక్కొక సుబ్రమణ్యం కమిటీ వారిచ్చిన రిపోర్టు ప్రకారంగా దీనికి నలుగురు వాన్ అఫీషియల్స్, 4గురు ప్రభుత్వాధికారులు సభ్యులుగా ఉండి మంచిగా ఉండాలని, యిదేదో మోడల్ విలేజ్ పద్ధతి కావాలని నేను చేసింది కాదు, ఖాదీ కమీషన్ ఆ విధంగా ఉండాలని యీ ఒక్క ఆంధ్రప్రదేశ్‌కే కాదు, అన్ని రాష్ట్రాలకు ప్రాసి పంపించింది. వారొక నిర్ణయానికి యెట్లా వచ్చారంటే ఖాదీ బోర్డు లేక, మంత్రిలేక యింకేవరయినా దీనిని చేపట్టడం వల్ల లక్షలు, కోట్ల రూపాయలు క్రిందిమీదికి అవుతాయని ఆ విధంగా చేశారు. మాణిక్యరావుగారు కమర్షియల్ మినిస్టరుగా ఉండి కాకా, బిర్లాతో మాట్లాడడానికి సమయం ఉంటుంది కాని చిన్నవారితో మాట్లాడడానికి సమయం ఉండదని జనార్ధనరెడ్డిగారు ఆరోపించినారు. మిత్రులు జనార్ధనరెడ్డిగారికి

చెప్పేదేమిటంటే నాకు యీనాడు ఉన్న సంబంధం పేద ప్రజలమీదనే ఉందని చెబుతున్నాను. నేను పేద కుటుంబం నుంచి వచ్చిన మంత్రిని. కాని వ్యక్తిగతంగా నా ఆర్థిక పరిస్థితి బాగా ఉండడం వల్ల యీ వెనుకబడిన కులాల్లో వృత్తులు చేసుకొనే కమ్మరి, కుమ్మరి మున్నగు వారి ఆర్థికపరిస్థితిని మెరుగుపరచాలనే ఉద్దేశ్యంతో యీ ఎమెండ్ మెంట్ ను తీసుకొని వచ్చినాను. ఆ కమిటీలు అన్నీ రిపోర్టు యిచ్చినాయి. Khadi Commission at the National level said Let the Minister incharge liberally ask and we will give as much as he wants. Otherwise we will consider as to how much we have to give. We are getting 99% of the amount. వారిచ్చినడబ్బు ఖర్చు పెడుతున్నాము. మిత్రులు డబ్బులు సరిపోవడం లేదని అంటే ఈ సంవత్సరం బడ్జెట్టులో 5 కోట్ల రూపాయలు కేటాయించినాము ఇది ఒక నిర్ణయం ప్రకారం వద్దడం లేదని చెప్పివారు. తప్పులు జరుగుతున్నాయని అంటే దీనిని బాగు చేయాలనే వచ్చినాము దీనికి యిండస్ట్రీస్ డిపార్టుమెంటునుంచి నలుగురిని యెన్నికచేసి ఈ ఖాదీబోర్డు జిల్లా సెంటర్ కు మా ఆఫీసర్స్ను కన్వీనర్ గా పెట్టాలని గౌరవసభ్యులు 3-4 సార్లులనే పెట్టాలని అన్నారు. అనకాపల్లి నుండి గాని, యితర పార్లమెంటు నుండి గాని చిన్న చిన్న వృత్తులు చేసేవారు 2 వేల వరకు రావాలని ఒక నిర్ణయం తీసుకొన్నామని మనవి చేశాను. The Government have taken a decision. ప్రతి జిల్లాలో కమిటిని పెట్టి అక్కడున్న లోకల్ ఎం.ఎల్.ఏ.ను గాని లేకుంటే ఇంకా ఇతర వృత్తులలో వున్నవారిని గాని అక్కడ జిల్లా కమిటీలో మెంబర్లుగా పెట్టి, కన్వీనర్ గా జిల్లా డి.ఐ.సి. ఆఫీసరును పెట్టి, కమిషనర్ను పెట్టి, 20-25 వేల మందికి శిక్షణ జిల్లా కమిటీలలో యివ్వాలనే వుద్దేశము వాకుంది. ఖాదీ కమిషన్ ద్వారా ఎన్నో కొత్త యాక్టివిటీస్ను చేయాలని కొందరు మిత్రులు చెప్పారు. చంద్రమౌళిగారు పెయిలర్స్ గురించి చెప్పారు. ఇదే కాదు. 5-6 వృత్తులకు ఖాదీ కమిషన్ నేషనల్ లెవెల్లో తీసుకొమ్మని అన్నాము. టావర్స్, పెయిలర్స్ ఇటువంటి చిన్న చిన్న వృత్తులు గ్రామాలలో చాలా వున్నాయి. ఖాదీ కమిషన్ రికగ్నయిజ్ చేయకపోతే, నేషనల్ లెవెల్లో మేము వ్రాశాము. ఖాదీ కమిషన్ ఇన్సిడర్ చేస్తామని వారన్నారు. మిత్రులు ఖాదీ బోర్డు 'కాలీ' బోర్డు అయిందని అన్నారు. ఇది 'కాలీ' కాదు అని సవినయంగా మనవి చేస్తున్నాను. మ్యాచ్ యూనిట్ వుంది. 6 కోట్ల ప్రజలు ఆంధ్ర ప్రదేశ్లో వున్నారు. యింటి యింటికి ఖాదీ బోర్డు నుండి మ్యాచ్ యూనిట్ను తీసుకొంటే 4 లక్షల మందికి వృత్తి కల్పించవచ్చు. Best soap units are there. 'కుటీర్' అనే సోపు యూనిట్ వుంది. One of the best soaps we manufacture i. e., by Khadi Commission. కాని మనము 'వామామ్, లక్స్' కావాలని, పర్ఫ్యూమ్ వున్న సోప్స్ కావాలనే వుద్దేశముతో వున్నాము. Therefore in our own society, we are not using. అందుకే మొదట 'మేము వాడతాము' అని మీరు ప్రమాణం చేయండి.

(శ్రీ పి. జనార్థన రెడ్డి :— ముందుగా బోర్డు డైరెక్టర్సు ఆఫీసర్లను ఈ వస్తువులు తప్ప మరొకటి వాడమని ప్రమాణము చేయమనండి.

(శ్రీ ఎం. మాణిక్ రావు :— గౌరవ సభ్యులు చెప్పిందే నేనూ మనవి చేస్తున్నాను మనమిక్కడ 293 మంది గౌరవ సభ్యులము ఎలెక్టయి వచ్చాము. Why not we Support ?

(శ్రీ కె. శాపిరాజు :— మంత్రిగారికి లౌక్యము ఎక్కువయిపోయింది. మా నోళ్లను మూయించేటట్లు చాలా లౌక్యంగా మాట్లాడుతున్నారు. ఆ లౌక్యం తగ్గించి మాట్లాడాలని కోరుతున్నాను

(శ్రీ ఎం. మాణిక్ రావు :— శాపిరాజు గారు వారెవుడూ.....

(శ్రీ ఎం. ఓంకార్ :— మంత్రిగారి ప్రయత్నమేమంటే 'ఖద్దరు వేషం కడుపులో విషం' అనే ఆ అపవాదాన్ని తొలగించి 'ఖద్దరు వేషం కడుపులో అమృతం పోయాలని' చేస్తున్నారండి.

(శ్రీ ఎం. మాణిక్ రావు :— ఆ అమృతము పోయడానికే మిమ్ములను సహకరించండని అంటున్నాను. ఇందులో లోపాలుంటే మనందరం కలిసి చూద్దాము. సలహాలివ్వండని నేను మిమ్ములను కోరుతున్నాను. లోపాలుంటే సలహాలివ్వండి. ఎందుకంటే we have to create work in the Society. గ్రామాల్లో వున్నవారికి చేతివృత్తి పని కల్పించి, వారికి ఉపయోగపడాలని మనవి చేస్తున్నాను. రూ. 10 కోట్లకు గాను ఈ రోజు ఖాదీ కమిషన్‌కు 8 కోట్ల రూపాయలు సొసైటీల మీద ఇండివిడ్యువల్స్ మీద బాకీలున్నాయి. వాటిమీద గోవిందరావుగారు ఏమి చర్య తీసుకున్నారని అన్నారు. ఆర్. ఆర్. యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకొంటున్నాము. కోర్టులో కొన్ని కేసులు పెండింగులో వున్నాయి. మేము ప్రయత్నము చేస్తున్నాము. ఎన్ని సంవత్సరాల నుండో వుండిపోయినవి ఈ కేసులు. ఒక్క మాణిక్ రావే చక్కచేయాలని గోవిందరావు గారు అంటే ఎట్లా సాధ్యమవుతుంది ? మైండ్ కావాలి. నా స్థానములో ఓంకార్ గారిని తెచ్చి కూర్చోబెట్టినా, లేదా గోవిందరావు గారిని తెచ్చి కూర్చోబెట్టినా వారు కూడా ఇదే అంటారు. ఓంకార్ గారు, మిగతా సభ్యులు యిచ్చిన సలహాలు ఇది ఈ రోజు బాగులేదని అన్నదానికి ఒప్పుకున్నపుడు ఈ ప్రభుత్వానికి వారు ఎంత సహకారము చేస్తారో చెప్పండని మీ ద్వారా వారిని కోరుతున్నాను. మిత్రులు శ్రీనివాసరావు గారు బోర్డు నోటీసు కూడా యివ్వడం లేదని అన్నారు. ఇది నాది కాదు. ఈ రోజు బోర్డు, ఆల్ స్టేట్స్ కేరళ, వెస్టు బెంగాల్‌తో సహా వాళ్ళు ఇన్స్ట్రక్షన్స్ ఇచ్చారు. సభ్యులు అన్నట్లుగా బోర్డులో చిక్కులవల్ల ఏదయినా ఉపయోగములేకపోతే తీసివేయండి. అయ్యా, ఈరోజు మంత్రిగా వుంటే మాతం ఏమి చేస్తారు ? నేను మంత్రిగా వున్నాను. వలుగురు సభ్యులున్నారు. వాళ్లు ఏకారణముచేతనైనా బోర్డు ఇంటరెస్టుకు వ్యతిరేకంగా.

ఇంకా ఏమయినా చేస్తే, దాన్ని తీసేసే అధికారము ప్రభుత్వానికి వుండాలి. కాని, దాన్ని లేకుండా తీసివేయాలనే ఉద్దేశము ఏమీ లేదు. మిత్రులు ఓంకార్ గారు చెప్పారు. అసెంబ్లీ సభ్యులను తీసుకొన్నారు. కౌన్సిల్ సభ్యులను ఎందుకు తీసుకోలేదని అన్నారు. మంచి సలహా అది. దానికి వ్యతిరేకంగా లేము. It is a good suggestion. We can consider it. జిల్లా కమిటీలలో తీసుకొంటామని మనవి చేస్తున్నాను. మీరు చెప్పిన సలహాలన్నీ స్వీకరించాను. గ్రామాల్లోని బీద ప్రజలు 60 పర్సెంట్ వాళ్లు ఓట్లు వేయగా మనము ఇక్కడకు వచ్చి కూర్చున్నాము. వారి సహాయ సహకారము మనమిక్కడ వున్నాము. వారికి సహాయం చేయడానికి మీరు సలహాలు యివ్వండి. జిల్లా కమిటీలో గాని, మరే కమిటీలోనైనా రాకపోతే నాకు ప్రత్యేకంగా వ్రాయండి. ఈనాడు 5 కోట్ల రూపాయలు సరిపోదని, భవిష్యత్తులో రు 9 కోట్లు కావాలని అడిగాము. దానికి కావాలంటే స్టేట్ గవర్నమెంట్ డబ్బుతో స్టాపును పెంచుతున్నామని మనవి చేస్తున్నాను. జగన్నాధం గారికి ఖాదీ బోర్డులో పనిచేసే వారికి ఫెసిలిటీస్ యివ్వాలని అడిగారు. ప్రభుత్వ ఫెసిలిటీస్ అన్నీ ఇస్తున్నాము. మొన్ననే వారు ముఖ్యమంత్రి గారికి ఆర్జీ పెట్టారు. అది ప్రభుత్వ ఆలోచనలో వుంది. మీరిచ్చిన సలహాలకు ధన్యవాదాలు తెలుపుతున్నాను. ఖాదీ అంటే 'కాళీ' కాదు ....

శ్రీ ఎం. ఓంకార్ :— 'గుర్రం గుర్రీడిది అయినా చావాకు కొరువ లేదు' అన్నట్లు....

శ్రీ ఎం. మాణిక్ రావు:— అది మీరే వేశారు. వేద వాళ్లు, వీరు గ్రామాల్లో 80 పర్సెంట్ వున్నారు, అటువంటి వాళ్ళకు సహాయం చేసే అవకాశాన్ని భగవంతుడు మనకు ఇచ్చాడు. మనము పార్టీ విభేదాలు లేకుండా వారికి సహాయము చేద్దాము. అందువల్ల ఈ బిల్లును అందరూ ఏకగ్రీవంగా ఆమోదించాలని మీ ద్వారా వారిని కోరుతున్నాను.

Mr. Deputy Speaker:—Now, I put the statutory Resolution to vote.

The question is:-

"This House Disapproves the Andhra Pradesh Khadi and Village Industries Board (Amendment) Ordinance, 1981 (Andhra Pradesh Ordinance No.6 of 1981.)

(Pause)

The Motion was lost.

Mr. Deputy Speaker:—The question is:

"That the Andhra Pradesh Khadi and Village Industries Board (Amendment) Bill. 1981 as passed by the Legislative Council be taken into consideration.

(Pause)

The Motion was adopted and the Bill was considered.

Mr. Dy. Speaker:—There is no amendment to Clause 2.

The question is

"that Clause 2 do stand part of the Bill.

Motion was adopted and Clause 2 was added to the Bill.

Mr. Dy. Speaker:—There are 3 amendments in Clause 3.

Sri M. Omkar:—Sir, I beg to move: that

1. In sub-clause (2) (a) of clause 3 delete the words "who shall also be the Chairman"

2. For Sub-clause (2) (b) of clause substitute the following:

(b) Four members shall be elected from the Legislature one from the Legislative Council and three from the Legislative Assembly on proportional representation basis:

(c) Two non – officials having experience and interest in the Khadi and village industries shall be nominated by the Government.

(b) The following four officials shall be appointed by the Government; namely;

(i) the additional Director of Industries, A.P. Incharge of Khadi and Village Industries;

(ii) The Joint Secretary or Deputy Secretary to Government to the Industries and Commerce Department incharge of Khadi and Village Industries;

(iii) The Joint Secretary or Deputy Secretary to Government in the Finance and Planning (Finance-wing) Department incharge of Khadi and Village Industries;

(iv) The Chief Executive Officer".

3. In sub-clause (4) of clause 3 for the words "The Chairman — deems fit". substitute the words "The Government shall nominate a member, from among the non-official members to be the Chairman and the Vice-Chairman shall be elected by the non-official members from among themselves".

Mr. Dy. Speaker;—Amendments moved.

(శ్రీ) ఎం. ఓంకార్ :— సుదీర్ఘమైన ఉపన్యాసమిచ్చారు. నా అమెండ్ మెంట్ ల నుండి మీరు ఆళించలేదు. మంత్రిగారు దీనికి చైర్మన్‌గా వుండకూడ దని చెప్పినాను దానికి కారణాలేమో కూడా చెప్పాను. మరల చెప్పవలసిన అవసరం లేదు.

Mr. Dy, Speaker:— The question is : "In sub-Clause (2) (a) of Clause 3 delete the words" who shall also be the Chairman.

(Pause)

The amendment was lost.

(శ్రీ) ఎం. ఓంకార్ :— 2వ సవరణ ఏదయితే వుందో ఈ 2వ సవరణలో వారు ఏమన్నారంటే నలుగురు అధికారులను, నలుగురు అనధికారులను వారు నామినేట్ చేసే అధికారమును వారు దీనిలో తీసుకొంటున్నారు. నేను ఏమి చేశానంటే మంత్రి గారు ఎట్లాగూ ఒకరు వున్నారు. అది గాక నలుగురు సభ్యు లను ముగ్గురిని శాసన సభ మండి, ఒకరిని కౌన్సిల్ నుండి పార్టిసిపేషన్ రెప్రజెం టేషన్ మీద తీసుకోండి. ఇదిగాక, నలుగురు వాన్ అఫీషియల్స్‌ను మరొక అనుభవమున్న, నిజాయితీ పరులను ఇద్దరిని తీసుకోండి. ఆరుగురు అవుతారు. ఆఫీసర్లను మీరు యాక్ట్‌లో పెట్టిన నలుగురిని అట్లాగే తీసుకోండి ఇది మంచి సూచన. దీన్ని పాటించండి.

(శ్రీ) ఎం. మాణిక్‌రావు :— నలుగురిలో ముగ్గురిని అసెంబ్లీ నుండి, ఒకరిని కౌన్సిల్ నుండి తీసుకోమ్మని సలహా ఇచ్చారు. నా జవాబు చెప్పాను. బహుశా కొత్తగా ఖాడీ చేస్తున్నప్పుడు వారిచ్చిన సలహాను ప్రత్యేకంగా చూసి, చేస్తామని అంటున్నాను. వారు ఇద్దరు అనధికారులను అనుభవమున్న వారిని వేయగలని చెప్పారు. ఇద్దరు కాకుండా, జిల్లాలలో ఆక్కడి ఎం. ఎల్. ఎ. లను జిల్లా కమిటీలో పెట్టి, ఇద్దరు కాదు 6-7 వివిధ వృత్తులకు సంబంధించిన వారిని కూడా పెట్టి 20 వేల వరకు శాంక్షన్ చేసే అధికారము అందులో పెడుతున్నాము.

Sri M.Omkar :— I am not pressing amendment No. : 2;

ఇపుడు మూడవ ఎమెండుమెంటు ముందు పోయిన తరువాత అది ఆటోమెటిక్‌గా పోతుంది. చైర్‌మన్ అంటే మంత్రిగారు ఉన్నారు. పోనీ వైస్ చైర్‌మెన్ అయినా ఎన్నుకునే అధికారము సభ్యులకు యివ్వరాదా ? దానిని కూడా మీరు నామినేట్ చేయడం ఎందుకు ?

(శ్రీ) ఎం. మాణిక్‌రావు :— ఖాదీ కమీషన్ వారు యీ బోర్డులో చైర్ మన్‌గా మినిష్టరు ఉండాలని అభి ప్రాయపడ్డారు. ఇపుడు మీరు మంత్రులు యీత విజీగా ఉండి ఎట్లాగ అక్కడ చైర్‌మన్‌గా పనిచేయగలుగుతారు అంటున్నారు. వేనరీయితే యీ కమ్మర్షియల్ టాక్సు, ఖాదీబోర్డు ఉన్నా నాకు అభ్యంతరం లేదు. రెండూ కూడా చేస్తాను. కాని అందరు మంత్రులు అట్లా చేయగలుగుతారని

అనుకోకూడదు. The Chairman can nominate the Vice-Chairman within his powers for functioning. Among the members. he can delegate powers for the functioning of the Board.

Sri M. Omkar:-Yes Sir. I am not pressing my amendment No. 3.

(శ్రీ పి. జనార్ధనరెడ్డి:—ఇంతకు ముందు యిదే ప్లేసులో మెంబర్ సెక్రటరీ అని ఉండేది. కాని యిప్పుడు ఆ మెంబరు సెక్రటరీకి వీరికి గడబిడ జరిగిన తరువాత ఆయన కోర్టుకు వెళ్ళినాడు. ఈ మెంబరు సెక్రటరీని తీసివేసిన తరువాత వన్ను అనవసరంగా తీసేసారు అని కోర్టుకు వెళ్ళినారు. ఈ పొలిటికల్ పీపుల్ అంతా కలిసి ఆ పోస్టును పొలిటికలైజేషన్ చేసారు. అందువల్లనే ఆ మెంబరు సెక్రటరీ పనిచేసే ఆయన కోర్టుకు వెళ్ళడం జరిగింది. He will have his original place according to the Court jurisdiction.

అందువల్ల మినిష్టరుగారే యీ భారమంతా మోస్తే బాగుంటుంది కాని డిపార్టుమెంట్సుకు వదలడం మంచిది కాదని మనవి చేస్తున్నాను.

(శ్రీ ఎం. మాణిక్ రావు:—ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుకు బోర్డులో వర్కులోడు ఎక్కువగా ఉన్నందువల్ల యిట్లా పెట్టాము. ఇపుడుకి ఉన్న మెంబరు సెక్రటరీకి ఫంక్షన్స్ ఏమీ కూడా లేకుండా ఉన్నాయి. ఇక్కడ ఐ. ఏ. ఎస్. ఆఫీసరు ఒకరు ఉంటే బాగుంటుందని యిట్లా చేసాము. పైగా అక్కడ గౌరవ సభ్యులు అప్పర్ హౌస్‌లో వారిని వేస్తున్నారు వ్యూస్ యిస్తున్నారు, డ్రయివర్స్‌ను వేస్తున్నారు అంటున్నారు. మెంబర్సు సమస్యను తీర్చడానికి యిట్లాగ ఒప్పుకున్నామని చెబుతున్నాను.

Mr. Dy. Speaker: —The question is:

that Clause 3, do stand part of the Bill

Motion was adopted and Clause 3 was added to the Bill.

Mr. Dy. Speaker: —The question is:

that Clause 4 do stand part of the Bill,

Motion was adopted and clause 4 was added to the Bill.

Mr. Dy, Speaker: —We will take up Clause 5.

(శ్రీ ఎం. ఓంకార్:—ఇపుడు యీ క్లాజు 5 లో యీ బిల్లుకు సంబంధించి ఏమి తీసుకువచ్చారంటే

"Notwithstanding anything in sub-section (1) the Government may r duce the term of office of any member before the expiry of his term of office, without giving any notice to such member, and appoint any other person in his place." ఇంత ఆర్బిట్రరీగా అది ఉంది.

ఈ రకమైన కారణాలు చూపకుండా తీసివేయవచ్చును Therefore I move that "For such clause (2) of clause (5) substitute the following: (2) not withstanding anything in sub-section (1), the Government may reduce the term of office of any member before the expiry of his term of office when there is prima facie established that he has indulged in the embazzelment of the board money and or responsible for the creation of obstructing of the Board functioning without prejudice to the other action to be taken under the provisions of criminal and Civil Codes."

Mr. Deputy Speaker:—Amendment moved.

(శ్రీ ఎం. ఓంకార్ :—మీరు ఏ కారణము చేత యిట్లా తీసివేస్తున్నారు. ఆ మెంబరు సెక్రటరీ ఏమయినా న్యూసెన్సు క్రియేట్ చేసారా? లేకపోతే చట్ట రీత్యా ఏమైనా వ్యతిరేకమైన పనులుచేసారా ఆయన లేకపోతే బోర్డు ఫంక్షనింగుకు ఆయన ఏమైనా ఆటంకముగా ఉన్నారా? మీరు ఏ కారణము చూపి వారిని తొలగించారు. ఆటువంటి పనులు చేస్తే ఆ మెంబర్ సెక్రటరీని గాని, మరొకరిని గాని తొలగించడమే కాదు. మీరు క్రిమినల్‌గా చర్య తీసుకోవచ్చును. అట్లా కాకుండా మీ పొలిటికల్ ఇన్‌ఫ్లూయన్స్‌తో మీ యిష్టము వచ్చిన వారిని వేస్తే అది పొలిటికల్ ఎక్స్‌పీడియస్సీగానే ఉంటుంది మీకు అధికారము యివ్వవద్దని నేను అవడం లేదు. There must be some ground on which he has to be removed.

(శ్రీ ఎం. మాణిక్ రావు :—ప్రత్యేకంగా మెంబరు సెక్రటరీని తీసివేయాలని కీయలేదు. సాధారణంగా ఖాదీ బోర్డు నిర్ణయం చేసిన ప్రకారం యిట్లా శేపాము. The reason for the removal is with the evidence of the record we can do it and it can also help the Government. In other places there is no privilege like that. ఇందులో ఏమి ఉందో ఉదాహరణకు ఒకటి చెబుతున్నాను. that can also be produced in the Court if needed.

(శ్రీ పి. జనార్ధనరెడ్డి :—ఇపుడు నేను చెప్పేది ఏమిటంటే కోర్టులో మెంబరు సెక్రటరీ కేసు పెట్టి ఉన్నారు. అటువంటి ఉపయోగాలకు యీ క్లాజు పనిచేస్తుంది, తప్ప వేరొకందుకు ఉపయోగపడదు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—మీరు చెప్పి చెప్పి ఏమి ప్రయోజనం, మంత్రి గారు వినిపించుకుని చేసే పరిస్థితిలో లేరు.

Sri M. Manik Rao :—As per his suggestion I have to inform that for the present that is in the Court, and the Court proceeding is going on. When it is finalised, if necessary, I will come with the next amendment.

(శ్రీ) పి. జవార్ధనరెడ్డి :—ఇక్కడ ఎనాక్టుమెంటు చేసినపుడే చేయాలి. అటువంటిది చేసినపుడు తీసుకురాకుండా తరువాత చూద్దాము అని మంత్రిగారు అంటే యీ ఎం.ఎల్.ఏ లకు బుద్ధిలేదు అంటారు. మిమ్మల్ని కూడా యీ స్పీకరుగారు ఏమి చేసారు అని కూడా అక్కడ ప్రజలు అంటారు. కాబట్టి మేము చేసే సూచనలు యీ ఎనాక్టుమెంటు చేసేటపుడు ఆలోచించాలి.

(శ్రీ) ఎం. మాణిక్ రావు:—ఆ మెంబరు సెక్రటరీ గారు కోర్టుకు పోయినారు. మీరు ముందుగా నోటీసు యివ్వలేదని వారు అంటున్నారు. మీరు నోటీసు యిచ్చినా యివ్వక పోయినా ప్రతి 3 సంవత్సరాలకు కోర్టుకు పోతున్నారు. Because we adopt some principles for the board and for all entering the Board.

(శ్రీ) ఎం. ఓంకార్ :—ఇదివరకు ఉన్న వాటి గురించి యిపుడు చర్చకు ఎందుకు పెట్టాలి? సెక్షను 5 లో it is said:— "After the sub-section (1) thereof the following sub-section shall be added." they are going to add the new sub-section to the section 5- యిపుడు నేను చదివింది పెట్టారు. తరువాత అక్కడ సబ్ సెక్షనులో ఎట్లాగు ఉన్నదంటే "(2) Notwithstanding anything in sub section (1) the Government may, reduce the term of office of any member before the expiry of his term of office, without giving any notice to such member, and appoint any other person in his place."

Alright, that you can appoint any one in his place—but when you are going to remove him, there must be some grounds. Without show-cause notice or case, or without finding any fault, are you empowered to remove? How is it justifiable? ఈ ప్రకారంగా ఏ చట్టము కూడా ఒప్పుకోదు కదా? మోకాజ్ నోటీసు యిస్తున్నారు. మీకు యీ చట్టము లోపల ఏమి అధికారము వస్తుంది? నా సవరణను మీరు అందువల్ల అంగీకరించాలి.

(శ్రీ) ఇ. అయ్యపురెడ్డి:—ప్రిన్సిపుల్స్ ఆఫ్ నాచురల్ జస్టిస్ అనేది స్టాట్యూటరిలో లేనప్పుడు వస్తుంది. స్టాట్యూటరి రైట్ వున్నది. ఏ కండిషన్స్ పైన, ఏ వద్దతి పైన నియమిస్తున్నాము అనేది every member who is nominated knows that he can be removed even without notice. మనం యాక్టులో ప్రొవైడ్ చేసినప్పుడు ప్రిన్సిపుల్స్ ఆఫ్ నాచురల్ జస్టిస్ ఎందుకు వస్తుంది?

(శ్రీ) ఎమ్. ఓంకార్ :—గవర్నమెంట్‌కు తమంతట తాము పెట్టుకొనే అధికారం వున్నది. తీసివేసే అధికారంవున్నది. తీసివేసే సమ్యుక్తి నాచురల్ జస్టిస్ క్రింద తనను డిఫెండ్ చేసుకొనే అవకాశం ఉండాలి.

(శ్రీ) ఇ అయ్యపురెడ్డి:—నోటీసు యివ్వవలసినదే. కాని He knows fully well that he can be removed at any time. He agrees to be a

member on condition that he can be removed even without notice. అలాంటప్పుడు ఒప్పుకొనే మెంబర్ గా ఉండినారు. వారు ఏవైతే నీతి సూత్రాలు చెపుతున్నారో ఆ నీతి సూత్రాలు అమలు జరపాలంటే—వాడు పాపకాలరాయుడు అని తెలుస్తున్నది. అయినా ప్రైమఫేసియా కేస్ ఎస్టాబ్లిష్ అయి నోటీసు యివ్వమంటే మూడు సంవత్సరాలు పడుతుంది. ఈ లోపల చేయవలసిన కార్యక్రమం అంతా చేసి ఈ బోర్డును ఎంత రచ్చకు ఈడ్చాలో అంత రచ్చకు ఈడ్చడం జరుగుతుంది ఫుల్ కాన్ఫిడెన్స్ ఉన్న వారు బోర్డుకు వెళ్ళవలసిన అగత్యం ఉండదు. అందుచేత ఆది సక్రమంగా లేదు.

(శ్రీ ఎమ్. ఓంకార్ :—గౌరవనీయులైన మంత్రిగారితో అంగీకరించడం లేదు. నా ఎమెండ్ మెంట్‌ను ప్రెస్ చేస్తున్నాను.

Mr. Deputy Speaker:—The question is :

"For sub-clause (2) of clause 5 substitute following:—

"(2) Notwithstanding anything in sub-section (1), the Government may reduce the term of office of any member before the expiry of his term of office when it is prima facie established that he has indulged in the embezzlement of the Board money and/or responsible for the creation of obstructing of the Board functioning without prejudice to the other actions to be taken under the provisions of Criminal and Civil Codes."

The amendment was lost.

Mr. Deputy Speaker:—The question is:

"That Clause 5 do stand part of the Bill."

The motion was adopted and Clause 5 was added to the Bill.

Mr. Deputy Speaker:—The question is :

"That Clauses 6 and 7 do stand part of the Bill."

The motion was adopted and Clauses 6 and 7 were added to the Bill.

Sri M Omkar:— I move :

"For clause 8 substitute the following:—

"8. In Section 8 of the principal Act, omit the proviso and the explanation thereunder and insert the following proviso:—

'Provided that there shall be quorum and the quorum shall be 1/3 of the total members of eleven.'"

Mr. Deputy Speaker:— Amendment moved.

Sri M. Omkar:—The existing Section 8 reads—'No act or proceedings of the Board shall be invalid by reason only of the existence of any vacancy amongst its members or any defect in the constitution thereof; provided that no business shall be transacted at a meeting when by reason of any vacancy occurring, the strength of the non-official members present at the meeting, falls short of one half of the total number of non-official members.' Then the Explanation reads—'In calculating the number of one half of the members under this proviso fractions, if any, shall be ignored and the next lower number shall be construed as representing one half.'

అసలు దీనికి కోరం ఉంటుందాా ఉండదు. కనుక యిష్టం వచ్చిన పద్ధతిలో పోయేది ఉంది. ప్రొవిజన్, ఎక్స్‌ప్లనేషన్ రెండూ తీసివేసి ఈ క్రింది ప్రొవిజో చేర్చమని కోరుతున్నాను.

"Provided that there shall be quorum and the quorum shall be 1/3 of the total members of eleven."

(శ్రీ ఎమ్. మాణిక్ రావు:—అది రూల్స్‌లో పెట్టుకుంటాము.

(శ్రీ ఎమ్. ఓంకార్:—రూల్స్‌లో ప్రొవైడ్ చేస్తాము అనే హామి యిచ్చినందున ప్రెస్ చేయడం లేదు.

Mr. Deputy Speaker:—The question is:

"That leave be granted to withdraw the following amendment:—
'For Clause 8 substitute the following:—

"8. In section 8 of the principal Act, omit the proviso and the explanation thereunder and insert the following proviso:—
'Provided that there shall be quorum and the quorum shall be 1/3 of the total members of eleven."

The amendment was withdrawn.

Mr. Deputy Speaker:—The question is:

"That Clause 8 do stand part of the Bill."

The motion was adopted and Clause 8 was added to the Bill.

Sri M. Omkar:—The clause with the amendment proposed by Government reads – "The conditions of service of the Vice-Chairman and the terms and conditions of service of other members of the Board, including the salaries or honoraria and the allowances to be paid to them, shall be such as may be prescribed అని వున్నది. అక్కడ ఛైర్మన్ మంత్రిగారే అవుతున్నారు కనుక ఆటోమేటిక్‌గా ఎగిరిపోయింది.

(6) The A. P. Khadi and Village Industries Board (Amendment) Bill, 1981.

Mr. Deputy Speaker:—The question is:

"That Clause 9 do stand part of the Bill."

The motion was adopted and Clause 9 was added to the Bill.

Mr. Deputy Speaker:—The question is:

"That clauses 10 to 14 do stand part of the Bill."

The motion was adopted and Clauses 10 to 14 were added to the Bill.

Sri M. Omkar:—Sir, I move:

"In clause 15 for the proviso under sub-clause (1) (c) substitute the following:

'Provided that the Government shall give an opportunity to the Board to make representation to the Government on the action proposed within the prescribed time and the Government shall take final decision on the said representation within the prescribed time".

Mr. Deputy Speaker:—Amendment moved.

(శ్రీ ఎమ్. ఓంకార్ :—క్లాజ్ 15 మారుస్తున్నారు. బిల్లులో పేజ్ 7 లో "Provided that the Government may, for reasons to be recorded in writing, hold that it shall not be necessary to give the Board any opportunity of making representation on the action proposed."

Section 15 reads - "If at any time, it appears to the Government that the Board has failed to perform its functions, or has exceeded or abused any of the powers conferred upon it by or under this Act, the Government may communicate the particulars thereof to the Board and if the Board fails to remedy such defects, excess or abuse or to give a satisfactory explanation thereof within such time as the Government may fix in this behalf, the Government may suspend, dissolve or supersede the Board and cause any or all of the powers and functions of the Board to be exercised and performed by any specified person or agency for such period as they may think fit." ఈ అవకాశాలన్నీ తీసివేసి యిప్పుడు ఏమీ లేనుండానే చానిని వారు సూపర్‌సీడ్ చేయడం కోసం నిరంకుశమైన అధికారాన్ని పెట్టుకొన్నారు. చానికి నా సవరణ "Provided that the Government shall give an opportunity to the Board to make representation to the Goverment on the action proposed within the prescribed time and the Government shall take final decision on the said representation with in the prescribed time." ప్రైమ్ మినిట్ పెట్టండి ఆ ప్రైమ్ మినిట్‌లో వారు రిప్రజంటేషన్ పెట్టుకుంటారు. పెట్టిన తరువాత ఫైనల్ డెసిషన్ ప్రభుత్వం తీసుకుంటారు. ఫైనల్ డెసిషన్ ఎవరూ క్వశ్చన్ చేయడం లేదు.

ఇదే బిల్లులో ఒక చోట ఒక అవకాశాన్ని యిచ్చారు. పేజ్ 9 ప్రింటెడ్ బిల్లు చూడండి. "Provided further that the Government shall not pass any order adversely affecting any person unless such person has been given an opportunity of making his representation."

ఒక పర్సన్ గురించి అందులో ఉన్న మెంబర్స్ గురించి ఈ ప్రొవిజన్ ఉంచారు. కాని బోర్డ్ దగ్గరకు వచ్చేటప్పటికి ఆ ప్రొవిజో లేకుండా చేస్తున్నారు. ఇదివరకు ఉన్నటువంటి ఒరిజినల్ స్పిరిట్ లేకుండా మార్చి వేస్తున్నారు. బోర్డ్‌ను రద్దు చేయాలి అనుకున్నప్పుడు నోటీసు యివ్వండి 15 రోజులు టైము యివ్వండి. There must be an opportunity given to the Board so that they may make their representation. On their appeal you take a final decision. You can prescribe a time limit - say 10 or 15 days.

Sri M. Manik Rao:—As I mentioned, we are following the model suggested by the Commission. I argee with the hon. Member's sentiment, but we thought we had to bring this action.

Sri P. Janardhan Reddy:—When you are Chairman and when you have officers what is the difficulty?

Sri M. Manik Rao:—The Board includes the Chairman ; the reasons will be recorded in writting.

(శ్రీ ఎం ఠంకార్ :—ఇక్కడ మీరు బాగానే ఉంటారు. రేపు మేము ఏదయినా పని మీద వెడితే-ఏమిచట్టం చేశారయ్యా అని అడుగుతారు. చేసేటప్పుడు చట్టాలు మంచివిగా చెయ్యాలి,చట్టాలు చేసేటప్పుడు పరస్పర విరుద్ధంగా వుండకుండావుండాలి. నాచురల్ జస్టిస్‌ను దృష్టిలోకి తీసుకుని చూసినా, మరొక రకంగా చూసినా యిది విరుద్ధం. క్లాస్-18లో మీరొక ప్రొవిజో పెట్టారు, దాని ప్రకారం మీరు సుమోమోటో లేక అప్లికేషన్‌పై విచారించడానికి అధికారం తీసుకుంటున్నారు. ఎంత గార్డెడ్‌గా ఇందులో పెట్టారో ఒకసారి గమనించండి. "Provided further that the Government shall not pass any order adversely affecting any person unless such person has been given an opportunity of making his representation." But here you say "Provided that the Government may for reasons to be recorded in writing hold that it shall not be necesssary to give the Board any opportunity." పొలిటికల్లి మోటివేటెడ్‌గా ఇందులో వ్యవహరించడానికి చాలా అవకాశం వుంది. అధ్యక్షుడు నామినేటెడ్ మెంబర్సు. అధికారులు, అనధికారులు వున్నారు. దానిని రద్దు చేసే పరిస్థితి వచ్చినప్పుడు—అది స్టాట్యూటరీ బాడీ అయినప్పటికి—దానికి ఏమీ అవకాశం లేకుండా తోసివేస్తాం అనడం సరి కాదు. మీరు చెయ్యదలచుకున్నది ఒక పద్ధతిలో చెయ్యండి. హియరింగ్, చర్చిల్ మధ్య సంభాషణ మీకు గుర్తు వుండే వుంటుంది. చంపదలచుకున్నప్పుడు మెత్తని కత్తితో, త్వరగా కొయ్యండి అన్నాను. ఆ విధంగానైనా చెయ్యండి. ఇందులో

'గవర్నమెంట్' అన్నారు. దీని డెఫినిషన్ ఏమిటో నాకు అర్థం కావడం లేదు. మినిస్టరు చైర్మన్, తరువాత చాలాపైన చర్య తీసుకునేది గవర్నమెంటు-అంటే, ఇక్కడ గవర్నమెంటు నిర్వచనమేమిటో మాకు అర్థం కావడం లేదు, గవర్నమెంటు అంటే డెఫినిషన్ ఏమిటో చెప్పండి.

Sri M. Manik Rao:—I appereciate what Mr. Omkar says, but there are so many reasons for this provision. Sometimes the Government has miserably failed; it cannot dissolve the Board with a view to improve the Board's activities in future. Eventhough the Minister is the Chairman, if the Vice-Chairman and the members are working against the interests of the Board, the Government will have to dissolve the Board.

(శ్రీ పి. జనార్దన రెడ్డి :—మనం ఎన్నో విషయాలు మాడాలి. ఇందులో వున్న లొకూనా ఏమంటే-మినిస్టరుగారే దీనికి చైర్మన్, యీ బాడీని డిసాల్వ్ చేస్తే తద్వారా వారి మంత్రి పదవి కూడా పోతుంది.

Mr. Deputy Speaker:—That is another portfolio tagged on to him.

(శ్రీ ఎం. ఓంకార్ :— మీరు కరెక్టుగా ఒక విషయాన్ని అబ్జర్వ్ చేశారు. So far as that particular portfolio is concerned, it will cease to exist because being a Minister he has become ex-officio member and then Chairman. When the Board is dissolved naturally the ex-officio member will also go automatically. తరువాత, సెక్షను 27 (ఎ) కి చేసిన ఎమెండుమెంటు, సెక్షన్ 15కు చేస్తున్న అమెండుమెంటు పరస్పర విరుద్ధంగా వున్నాయి. ఆలిండియా పాటర్న్ అంటున్నారు. ఏ పాటర్న్ తీసుకున్నప్పటికి అందులో కన్‌సిస్టెన్సీ వుండాలి. అంతేగాక, ఇందులో గవర్నమెంటు అంటున్నారు గవర్నమెంటు-అంటే ఎవరు ? మొత్తం కాబినెట్ కావాలి. లేక సెక్రెటరీ టుది గవర్నమెంట్, ఇండస్ట్రీస్-అవుతారు. అప్పుడేమవుతుంది ? Minister is the Chirman of the Board. Secretary is representing the Government and he is empowered to supersede this Board. That means the Secretary to Goverment is exercising the powers over and above the Minister. How is it justifiable ? ఈ విషయంలో మమ్మల్ని కన్విన్స్ చెయ్యండి. మీకు పంచి ధించి చేసేదియినా సరిగా చెయ్యండి.

Sri M Manik Rao:—We have taken legal opinion and on that basis we have brought the Bill.

Sri M. Omkar:—With that assurance from the Minister, I am not pressing the amendment.

Mr. Deputy Speaker:—The question is:

"That leave be granted to withdraw the following amedment :—

"In Clause 15 for the proviso under sub-clause (1) (c) substitute the following:-

Provided that the Government shall give an opportunity to the Board to make respresentation to the Government on the action proposed within the prescribed time and the Government shall take final decision on the said representation within the prescribed time."

The amendment was withdrawn by leave of the House.

Mr. Deputy Speaker:—The question is :

"That Clauses 15, 16 and 17 do stand part of the Bill."

The motion was adopted and Clauses 15, 16 and 17 were added to the Bill.

Clause 18

Sri M. Omkar:—Sir, I move:

"In the first proviso of newly inserted section 27-A(1) under clause 18 for the words 'ninety days' substitute the words 'thirty days."

"Add the following at the end of second poviso of section 27-A(1)under clause 18.

"Within the prescribed time" "Delete sub-clause 18."

Mr. Deputy Speaker:- Amendments moved

Sri. M. Omkar:—In the proviso to clause 18, it is stated: Provideded that every application to the Government for the exercise of the power under this secton shall be preferred within ninety days from the date on which the decision, proceeding or order to which an applicantion relates was communicated to the applicant". My contention is, this 90 days is too much. We need not give so much time. It should be restricted Thirty days are sufficient.

Sri. M. Manik Rao:—The Hon. Member has given compliments to me and to my Department. There are so many complaints from districts and taluqs. we have to give minimum ninety days time

Sri M. Omkar:—I am unable to understand this intricacy. You are contemplating to supersede the Board without giving any

opportunity or showing any reason whereas an erring and delinquent person is being given a chance to manipulate by allowing him not to repesent his case for 90 days. I allege that this is not the time given for his representation. This is the time given to manipulate his entire case. Therefore, I want it to be restricted.

Similarly, in the second proviso it is stated; "Provided further that the Governmenf shall not pass any order adversely affecting any person unless such person has been given an opportunity of making his representation, Here also they did not put any time limit. There must be some time limit. If you leave this proviso vague he can utilise any time. Therefore, my amendment is "within the perscribed time". you can frame it in the rules. Either it may be 15 days or 20 days. If these two provisos are read together the Minister the Government who prepared this Bill are not seriously interested or in punishing the delinquent person or officer as such, but they want to provide some time to manipulate their entire misdeeds.

Sri M. Manik Rao:—I have already expressed my views.

Mr. Deputy Speaker:—Now the question is that:

In the first proviso of newly inserted section 27-A(1) under clause 18 for the words ninety days substitute the words thirty days.'

Add the follwoing at the end of second proviso of section 27-A (1) under clause 18.

"Within the the prescribed time."

The amendments were lost

Mr. Deputy Speaker:—Now the question is that:

Delete sub-clause (2) of clause 18

The amendment was lost

Mr. Deputy Speaker:—The question is that;

"The clause 18 do stand part of the Bill."

The motion was adopted and clause 18 was added to the Bil

Mr. Deputy Speaker;—The qustion is that;

The Clauses 19 to 22, 1, Enactiong Formula and long Title do stand part of the Bill. The motion was carried and clauses 19 to 22, 1, Enactiong Formula and long Title were addcd to the Bill.

Sri M. Manik Rao:—Sir, I beg to move that;

The Andhra Pradesh Khadi and Village Industsries Board (Amendment) Bill, 1981 be passed.

Mr. Deputy Speaker :—Motion moved.

7-30 p. m.

(శ్రీ ఎం. ఓంకార్:– అధ్యక్షా, నేను పెద్ద ఉపన్యాసం చేయదలచుకోలేదు కాని రెండు మాటలు చెబుతాను. ఈ చట్టం మంచిగా చేయాలనే ఉద్దేశంతో మేము సవరణలు ఇచ్చాం. లీగల్ ఒపినియన్ తెలుసుకుని ఇప్పటికైనా ప్రభుత్వానికి సూచనలు చేసుగులాడక అవసరమైన మార్పులు చేయాలని కోరుతున్నాను. రెండవది. జిల్లా లెవెలులో అన్ని రాజకీయపార్టీల సహాయ సహకారాలు తీసుకుంటామని అన్ని పార్టీలతో చేర్చి సలహా సంఘాలు వెడతా మని వారు చెప్పారు. ఆ మాటను వారు పాటించి మంచి పని ఎప్పుడు చేసినా మా సహకారం ఉంటుందని చెబుతున్నాను.

Mr. Deputy Speaker:—Now the question is that :

"The Andhra Pradesh Khadi and Village Industries Board (Amendment) Bill, 1981 be passed."

The motion was adopted and the Bill was passed.

Statutory Resolution

Sri M. Omkar:—Sir, I beg to move that :

"This House disapproves the Andhra Pradesh Slum Improvement (Acquisition of Land) Amendment Ordinance, 1981 (Andhra Pradesh Ordinance No.26 of 1981)."

Mr. Deputy Speaker:—Motion moved.

The A. P. Slum Improvement (Acquisition of Land) Amendment Bill, 1981.

Sri S. Alwar Das:—Sir. I beg to move that:

"The Andhra Pradesh Slum Improvement (Acquisition of Land) Amendment Bill, 1981 as passed by the Legislative Council be taken into consideration."

Mr. Deputy Speaker:—Motion moved.

(శ్రీ ఎం. ఓంకార్ :—అధ్యక్షా, ఈ బిల్లులోని ఉద్దేశాలతో మేము వ్యతిరేకం కాదు. ఆర్డినెన్సు రూపంలో తెచ్చినందుకు మా అసమ్మతిని తెలుపుతున్నాము. మేడిపండు చూడ మేలిమై ఉండును పొట్ట విచ్చి చూడ పురుగులుండు అన్నట్లు మురికి వాడల కార్యక్రమం అట్లా ఉంది. మురికి వాడల నిర్మూలన అన్నది పెద్ద కార్యక్రమం. భూమి ఆక్రమణ అన్నింటి కంటె ముఖ్య మైనది. మునిసిపాలిటీ చట్టాన్ని పాస్ చేసిన రోజున చెప్పిందే మరల చెబుతాను. హైదరాబాదుతో సహా అన్ని పట్టణాలలోను వేద ప్రజలు స్థలాలను ఆక్రమించుకుని గుడిసెలు వేసుకున్న సంగతి అందరికి తెలిసినదే. హైదరాబాదులోనైనా వరంగల్లులోనైనా ఏ పట్టణంలోనైనా పాత వీధుల్లో ఒక ఇంటిపై మరొక ఇల్లు ఉంటుంది అందువల్ల వేద జనం ప్రభుత్వ స్థలాల్లోను ప్రవేటు స్థలాలోను ఉంటున్నారు. అబ్జెక్ట్స్ అండ్ రీజన్స్‌లో ఒక మాట చెప్పారు—సుప్రీం కోర్టు ఒక మాట అన్నదట. You cannot discriminate between huts and buildings under art. 14. Therefore, we are applying this Section to all,

అందువల్ల రాజును రంగప్పను ఒకే గాటను కట్టేస్తున్నారు మన మంత్రులు. చట్టం విషయం ఏమైనప్పటికి, అనేక నగరాలలో పేద ప్రజలు ఆక్రమించుకుని నివసిస్తున్న స్థలాల నుండి వారిని తొలగించవలసి వచ్చినప్పుడు వారిలో ఎలిజిబిలిటీ ఉన్న వారికి, హరిజనులు, గిరిజనులు, వెనుకబడిన తరగతుల వారికి వేరే ఆల్టర్నేటివ్ ఏర్పాట్లు చేసిన తరువాతనే తొలగించండి. ఈ విధమైన హామీ ఇవ్వాలని కోరుతున్నాను. ప్రభుత్వ స్థలాలను విపరీతంగా గూండాలు ఆక్రమించుకుంటున్నారని అమ్ముకుంటున్నారని అనేకసార్లు చెబుతున్నాం. హైదరాబాదు పట్టణంలో ఇబ్రహీం ఖాన్ అనే అతడు ప్రభుత్వ భూములను అమ్ముకునే మోసగాళ్లకు చక్రవర్తి. ఈ రకమైన వారు 21 మంది ఉన్నారట. వారి క్రింద మరల 200 మంది పైగా ఉన్నారని వారు రెగ్యులర్‌గా ఇదే బిజినెస్ మీద ఉంటున్నారని వింటున్నాను ఈ విధంగా ఈ బిజినెస్ సాగుతూనే ఉంది.

ఏదో క్రైమ్ బ్రాంచికి అప్పగించాము అంటే కాదు. మీ డిపార్టుమెంటు నుంచి వెళ్లేవారు చేసిన ఆకర్షాలను పరిశోధించి తీసుకోవలసిన చర్యలను తీసుకోవాలి. ప్రైవేటు వ్యక్తులు, ఏమీ సపోర్ట్ లేనివారు వుంటే వారు ఉంటున్న ఇళ్లను వదలిపోవలసి వస్తున్నది. నా దగ్గర ఒక కాగితము వుంది, ఒక ముసలామె కోర్టుకు వెళ్లి ఇన్‌జంక్షన్ ఆర్డరు తెచ్చుకొన్నది. ఆ పరిస్థితులలో పోలీసు సహాయం యివ్వాలని వున్నప్పటికీ గూండాలు ఆమెను తన్ని ఇంట్లో నుంచి వెళ్లగొట్టారు, ఇబ్రహీంఖాన్‌కు సంబంధించిన మనిషే ఆక్రమించుకొన్నాడు. ఈ కాగితాన్ని మంత్రిగారికి పంపిస్తున్నాము. విచ్చల విడిగా జరుగుతున్నాయి. అదుపులో పెట్టే చర్యలు తీసుకోవాలి. పేదవారికి ఇళ్ల స్థలాలను కల్పించేది ముఖ్య సమస్య. ఒక్క హైదరాబాదు సిటీలోనే నాకు తెలిసినంత వరకు 4 లక్షల మంది ప్రజలు మునిసిపల్ స్థలాలలో గాని, మునిసిపల్ ఏరియాలోని ప్రైవేటు లాండ్స్‌లో గాని వుంటున్నారు. దీనిని ఏ రకంగా సర్దుబాటు చేస్తారో చెప్పండి. వీటిని పీకించకుండా పట్టణాభివృద్ధి చేయాలి కాని పేదవారి గుడిసెలకు నిప్పు పెట్టే పని చేయవద్దు. వారికి ఆధారం చూపించి మాత్రము కదపాలి.

(శ్రీ) పూల సుబ్బయ్య :—స్లమ్ అనగానే "To declare any area which is a source of danger to the public health and sanitation to be a slum area. స్లమ్ ఏరియాలలో వున్న పేదలు అనారోగ్యానికి గురియ్యే ప్రమాదం వుంది. అక్కడ వుంటున్నవారికి ఇంకా ఎక్కడా కొంప వుండదు. అక్కడనుంచి వారిని తొలగించి ఆల్టర్‌నేటివ్ కల్పిస్తే గుడిసెలను తీసివేయడం సంతోషమే. మద్రాసులో స్లమ్ ఏరియాలను అక్వైర్ చేశారు. అక్కడ చూశాము పక్కా కట్టడాలు కట్టించారు. నీరు, లైటు, స్కూలు మొదలైన అన్ని వసతులను కలుగచేశారు. అట్లా మన ప్రభుత్వం కూడ ప్రత్యామ్నాయ గృహ వసతి కల్పించి తరువాత వారు వుంటున్నవాటిని తీసివేయడం ధర్మము. అట్లా కాకుండా తీసివేస్తే ఎక్కడ వుండాలనేది ఆలోచించాలి. బిల్లు ఉద్దేశాన్ని ఒప్పుకొంటాము.

Sri P. Janardhan Reddy:—To declare any area which is a source of danger to the public health and sanitation to be a slum area. ప్రభుత్వం క్రింద అను హేజనిక్ స్థలాలకు ఉద్దేశించినది యిది. బస్ స్టాండ్, రైల్వే స్టేషన్స్, స్కూల్స్ దగ్గర ఎట్లా తయారయినవో చూడండి. మా హుజూరాబాద్ బస్ స్టాండ్ చూడండి. అక్కడ ఎట్లా వుండగలుగుతాము అన్పిస్తుంది. విజయవాడ తీసుకొంటే వందలు. డైరీనేజి సిస్టమ్ ఎక్కడ వుంది? హైదరాబాద్‌లో కూడా గవర్నరుగారి ఇంటివద్ద, శాసనసభ దగ్గర తప్ప ఎక్కడ వుంది? 60 శాతంఖాగానికి డైరీనేజి సదుపాయం లేదు. స్లమ్స్‌తో నిండి వుంది. ఈ చట్టమును ఎవరిమీద వర్తింపచేస్తారు? పబ్లిక్ స్థలాలను అక్వైర్ చేయాలి ఎక్కడ చూసినా దుర్వాసన. సరిగా అమలు చేయాలంటే ప్రభుత్వ స్థలాలను, పబ్లిక్ ప్లేసెస్‌ని హైజనిక్‌గా చేయాలి. దీనికి డబ్బు ఎక్కడిది? డబ్బు కేటాయించడానికి సంబంధించిన క్లాజు లేదు. అందువల్ల దీనిని అప్రూవ్ చేయకూడదు. ఎక్స్‌పెండిచర్ లేని స్టేట్ మెంటును అప్రూవ్ చేయకూడదు స్లమ్ క్లియరెన్సుకి డబ్బు కావాలి. 40 శాతం ప్రజలు స్లమ్స్‌లో వుంటున్నారు. వాటిని ఇంప్రూవ్ చేయడానికి డబ్బు కావాలి. అందువల్ల ఫైనాన్షియల్ క్లాజు గురించి మనవిచేయాలి.

(శ్రీ) కె. వి. సుబ్బారెడ్డి :—మునిసిపల్ ఏరియాలలో వుండేది ఇప్పుడు కార్పొరేషన్‌కు వర్తింపచేస్తున్నారు. స్లమ్స్ ఇంప్రూవ్‌మెంటుకు డబ్బు చాల అవసరం. మునిసిపాలిటీలు కొంత ఖర్చు పెట్టినప్పటికి అనుకొన్న విధంగా ఇంప్రూవ్ కావడంలేదు. కేంద్రమునుంచి గ్రాంట్ తెచ్చి అయినా మల్టీ స్టోరీడ్ బిల్డింగులు కట్టాలి. వారు పని చేసే స్థలాలకు దగ్గరలో స్థలాలను ఎక్వైర్ చేసి అన్ని సౌకర్యాలతో మల్టీ స్టోరీడ్ బిల్డింగులు కట్టాలి. ఎక్కడో దూరముగా కడితే నీరు యివ్వలేము, కరెంటు యివ్వలేము. లెవెలింగ్ చేయక పోవుటవల్ల స్లమ్స్‌ని క్రియేట్ చేస్తున్నాము. రోడ్ ప్రక్కన ఆక్రమిస్తున్నారు. ఇవన్నీ స్లమ్స్‌గా తయారవుతున్నాయి. రోడ్ ప్రక్కన వున్న స్లమ్ డ్వెల్లర్స్‌కి ఇంకొక చోట ప్రొవైడ్ చేసిన తరువాత తిరిగి వీటిని ఆక్రమించకుండా చూసుకోవాలి.

(శ్రీ) బి. మచ్చీంద్రరావు :—స్లమ్స్‌ని ఎక్వైర్ చేసి ఇంప్రూవ్ చేయడం అవసరం కాబట్టి ఈ బిల్లును నేను సమర్థిస్తున్నాను.

(శ్రీ) ఎస్. ఆళ్వార్ దాస్ :—పల్లెలలో భూమిమీద ఎక్కువ వత్తిడి అయి ఉద్యోగాలు లేక కడుపు చేతితో పట్టుకొని ఎంతోమంది నగరాలకు బ్రతుకుతెరువు కోసం వస్తున్నారు. నిలువ నీడ కోసము ఏ ఖరద గుంట ప్రక్కనో చిన్న గుడిసె వేసుకొనడం, ఎక్కువగా పైవేటు స్థలాలలో వేసుకొనడం జరిగి కనీస అవసరాలు కూడ లేకుండా జీవిస్తున్నారు. కనీస అవసరాలను కలుగ చేయాలంటే ప్రభుత్వం ఇటువంటివాటిని స్వాధీనం చేసుకొనవలసిన అవసరం వుంది

రోడ్స్ వేయాలి, లైట్స్ వేయాలి. వాటర్ యివ్వాలి. అంటే వాటిని ప్రభుత్వం స్వాధీనం చేసుకొనవలసి వుంది. మునిసిపాలిటీలకు అప్పగించవలసి వుంటుంది. ఆల్టర్‌నేటివ్ చూపించి స్వాధీనం చేసుకోవాలని పూల సుబ్బయ్య గారు అన్నారు రైట్. కట్టించడానికి డబ్బు ఏది? అయితే హైదరాబాదులోని 400 స్లమ్స్‌లో 815 ప్రైవేటు స్థలాల క్రింద వున్నాయి. వాటికి ఏమీ చేయడానికి లేదు. మామూలుగా లాండ్ అక్విజిషన్ క్రింద తీసుకోవాలంటే శ్రమ, మార్కెటు వాల్యూ యివ్వాలి. అది సాధ్యమయ్యే పని కాదు. స్లమ్ ఓనర్స్‌ని కదపలేరు. ఇండ్లలో కూర్చొన్న ఆ భూములు యజమానులకు ఎకరానికి 10 వేలు యివ్వడం న్యాయం కాదు. ఈ చట్టం యింక వరకు అన్ని మునిసిపాలిటీలకు వర్తిస్తుంది కాని హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్‌కు వర్తించలేదు. ఇప్పుడు హైదరాబాదు కార్పొరేషనుకు కూడ ఎక్స్‌టెండ్ చేయడానికి ఈ బిల్లును పెట్టాము. దీనిలో ఫిలాసఫీ మారిపోయింది స్లమ్స్ క్లియరెన్స్ కాదు. ఎక్కడ వున్నా లాండ్ అక్వైర్ చేసి లే ఔట్ వేసి గృహాలను నిర్మించడానికి వీలు అవుతుంది. హైదరాబాదు కార్పొరేషనుకు ఎక్స్‌టెన్షన్ తప్ప ఏమీ లేదు.

శ్రీ ఎం. ఓంకార్ :— అన్నీ వున్నాయి కుయిదోశనం లేదన్నారు. ఈ స్కీమ్ము డబ్బు లేకుండా అమలుజరుగుతాయా? ఎసేబ్లింగ్ క్లాజు దీనిని ఉపయోగించుకొని మునిసిపాలిటీలు ఇళ్లు కట్టవచ్చు. విశాఖపట్టణములో 20 ప్రైవేటు స్లమ్స్‌ని అక్వైర్ చేశారు. 8 వేల ఇళ్లు కట్టారు. 5000 కడుతున్నారు. డబ్బుకు కొదువ లేదు. హడ్కో లార్జు స్కేలులో సహాయం చేస్తున్నది. బ్యాంక్స్ సహాయం చేస్తాయి. 50, 50 స్లమ్స్‌తో విశాఖపట్టణంలో 10,000 ఇళ్ళు కడుతున్నారు. అట్లాగే ఇక్కడకూడా లార్జు స్కేలులో కట్టడానికి ఈ బిల్లును ఇంట్రడ్యూస్ చేస్తున్నాము. కాబట్టి ఏకగ్రీవముగా పాస్ చేయాలని కోరుతున్నాను.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:— పేదలకు వ్యతిరేకంగా చేసే అక్టు అంటున్నారు గుడిసెలను తీసివేస్తాము. ప్రైవేటు లాండ్ అయితే అక్కడనుంచి తొలగిస్తాము అన్నారు 10 మంది గుడిసెలు వేసుకొంటే స్లమ్ అని తీసివేస్తారా? వారికి ఇంకొక చోట కట్టి యిస్తారా లేదా? లేక వేరే వారికి యిస్తారా?

శ్రీ ఎమ్. అళ్వార్‌దాస్:— వారి కోసమే అక్వైర్ చేస్తున్నాము. సైట్ ఫ్రీగా అక్వైర్ చేసి వారికే ఇళ్ళు కట్టి యిస్తాము.

శ్రీ ఎం. ఓంకార్:— కొంతమంది దళారీలు ప్రభుత్వ భూములు, మునిసిపాలిటీల భూములు, బలహీనులైన పట్టేదారుల భూములను ఆక్రమించి ఇతరులకు అమ్ముతున్నారు, హయగ్రీవాచారిగారు 25 ఎకరాలు ఆక్రమించారు, అలాంటివారందరిని తొలగించి ప్రజలకు ఫంచే మార్గము ఏమిటి?

(8) The A. P. Town Planning (Extension an Amendment) Bill, 1981.

శ్రీ ఎస్. ఆళ్వార్ దాస్:— ఆది వేరే సమస్య. స్లమ్స్ ఆక్వైర్ చేయ టానికి ఉద్దేశించిన బిల్లు యిది. దురాక్రమణ చేశారు అంటే చట్టము ప్రకారమ జరుగుతుంది.

Mr. Deputy Speaker: The question is;

"This House disapproves the Andhra Pradesh Slum Improvement (Acquisition of land) amendment Ordinance, 1981 (Andh Pradesh ordinance No. 26 of 1981)"

The motion was negatived and the Statutory Resolution was lo

Mr. Deputy Speaker: The question is:

"That the Andhra pradesh Slum Improvement (Acquisition land Amendment Bill, 1981 as passed by the Legislative Council taken into consideration."

The motion was adopted and the Bill was considered.

Mr. Deputy Speaker: The question is:

"That clauses 2 to 7' clause 1, enacting formula and long title stand part of the Bill."

The motion was adopted and clauses 2 to 7. clause 1, enacti formula and long title were added to the Bill.

Sri S. Alwar Das:— Sir, I beg to move

"That the Andhra Pradesh Slum Improvement (Acquisition land) amendment Bill, 1981 as passed by the Legislative Council passed.

Mr. Deputy Speaker! Motion moved.

The question is

"That the Andhra Pradesh Slum Improvement (Acquisition land) amendment Bill, 1981 be passed.

The motion was adopted and the Bill was passed.

Statutory Resolution & Goverament Bill

The Andhra Pradesh Town Planning (extension and amendmer Bill, 1981 (As passed by the Legislative Council) L.C. Bill No10 of 19

Sri M. Omkar:— Sir, I beg to move:

This House Disapproves the Andhra Pradesh Town Planni (extension and amendment Ordinance, 1981 (Andhra pradesh Ordinan No. of 1981).

(8) The A. P. Town Planning (Extension and Amendment) Bill, 1981.

Mr. Deputy Speakar Resolution moved.

The Minister of State for Municipal Administration and Urban Developmrnt (Sri S. Alwar das) : Sir, I beg to move

"That the Andhra Pradesh Town Planning (extension and amend ment) Bill. 1981 as passed by the Legislative Council be taken into consideration."

Mr. Deputy Speaker:—Motion moved.

శ్రీ ఎం. ఓంకార్ :—ఇక్కడ ఈ బిల్లులోని కంటెంట్స్‌ని వ్యతిరేకము కాదు. ఈ కంటెంట్స్‌ని మేము అనుకూలమే. తెచ్చిన పద్ధతిని నిరసిస్తూ స్టాట్యుటరీ రిజల్యూషన్‌ని మూవ్ చేస్తున్నాను. టౌన్ ప్లానింగ్ వుండవలసినదే. అమలు జరుగుతున్న తీరు అసంతృప్తికరంగా వుంది. మొత్తముగా చూస్తే టౌన్ ప్లానింగ్ అని పేరు కాని నాన్ ప్లానింగ్‌గా ఆచరణలో దిగజారిపోయింది. మంత్రి గారు తీవ్రముగా ఆలోచించి ఈ డిపార్టుమెంటును ప్రక్షాళన చేయాలి. డబ్బు యిచ్చినవారికి ఒక తీరుగాను, డబ్బు యివ్వనివారికి మరొక రకంగా జరుగుతోంది. ఇదంతా డబ్బు, పైరవీవల్ల ప్రధానంగా జరుగుతున్నది. సమగ్రముగా నగర అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని చేస్తున్నది లేదు. అనేక చోట్ల స్థానిక అధికారులు, మునిసిపల్ అధికారులు, టౌన్ ప్లానింగ్ స్టాఫ్ కుమ్మక్కు అయినందువల్ల చట్టబద్ధము లేకుండా అమ్ముకోవడం, పెద్ద పెద్ద ఇళ్ళు కట్టుకోవడం జరుగుతున్నది. వాటి జోలికి ఎవ్వరూ పోలేరు. వేదవారు కట్టుకొంచే తినివేస్తున్నారు. ప్లానింగ్ వేసిన తరువాత ఫాలో అప్ యాక్షన్ లేదు. కొన్ని పట్టణాలకు 15 సంవత్సరాల క్రితం చేశారు. ఇంతవరకు అమలులోకి రాలేదు. కొన్ని పట్టణాలకు 8 సంవత్సరాలనుంచి గీతలు గీస్తున్నారు. సమగ్రమైన టౌన్ ప్లానింగ్ లేకపోవడంవల్ల సొంత భూములలో కూడ గుడిసెమీద గుడిసె వేసుకొని చాల ఇరుకు స్థలాలలో వుంటున్నారు. పారిశుధ్య సమస్య ఎక్కువైనది. పందులు చేరుతున్నాయి. పట్టణాలలో శానిటరీ ఇనస్పెక్టర్స్ అని పిలుస్తారు పందులను ఆపే శుభ్రం చేస్తాయి. కాబట్టి సమగ్రముగా ఆలోచించి ప్రభుత్వం యిచ్చిన అధికారాలు సద్వినియోగం అయ్యేటట్లు చూడండి వేదవారిమీద పడకుండా చూడాలని కోరుతున్నాను.

శ్రీ ఎస్. ఆళ్వార్ దాస :- అధ్యక్షా, యీ బిల్లును కూడ వెల్కం చేసినందుకు మిత్రులందరికీ నా కృతజ్ఞతలు. ఆర్డినెన్సు ప్రకారం పెట్టారన్నారు. క్రిందటిపారే అసెంబ్లీలో ఈ రెండు బిల్లులు పెట్టాలనుకున్నాము, కాని టైము లేకపోయింది. అర్జంటుగా పెట్టవలసి వచ్చింది. అందుకని తీసుకురావడము జరిగింది, తెలంగాణాలో పట్టణాలు వృద్ధి చెందుతున్నాయి. 8-00 p. m.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :— సమావేశాలు జరిపే ముందు ఆర్డినెన్సులు పెట్టవద్దు అంటున్నారు.

(శ్రీ ఎస్. ఆళ్వార్ దాసు:— వెంటనే చేయవలని వచ్చినందున ఆర్డినెన్సులు పెట్టాము. ఈ సభను ఆగౌరపర్చాలని కాదు. వారు చెప్పింది నిజమే.

Man is essentially a selfish creature. సిటిన్‌లో వున్నది చాలా కాస్టీలీ ల్యాండ్, ఏదో కక్కుర్తి పడుతున్నారు ఆది సక్రమంగా జరుగడము లేదు గనుక యాక్టు వుండాలి, ఆ ప్రయత్నం జరగాలి అనేదానితో అందరు ఏకీభవిస్తున్నారు.

(శ్రీ యం. ఓంకార్ :— న్యాయశాఖ మంత్రిగారికి మనవి యీ బిల్లుకు సంబంధించికాదు. అన్ని అయిపోయినవి, ఆమోదం అయిపోతుంది. కాని వాపాయింటు ఏమంటే యిన్ని ఆర్డినెన్సులు తెచ్చి యిన్ని బిల్లులు తెచ్చి పెట్టి టవ టవ వాలుగు రోజుల్లో పూర్తి చేశారు. కాని యింటర్‌డ్యూప్ చేసిన బిల్లులు చాలా కాలం నుండి మూడు ఏండ్ల నుండి ములుగుతున్నాయి.

(శ్రీ ఇ. అయ్యపురెడ్డి:— ఆర్డినెన్సులద్వారా త్వరగా చేస్తాము.

(శ్రీ యం. ఓంకార్ :— మీ ప్లానింగ్ లోపం. వాటి కొరకు ప్రత్యేకంగా ఒక సమావేశం 15 రోజులు పెట్టండి, ఒక రెండు రోజులు చర్చిస్తాము. మీ అలసత్వం, మీ నిర్లక్ష్యమే కారణం అనిపిస్తున్నది. నాకు యింకొకటి అనిపిస్తున్నది. చాలా అవసరంగా మీకు అగుపడితే పొలిటికల్ దృష్ట్యా ఏది అవసరమో అది తీసుకువచ్చి ఆర్డినెన్సులు చేస్తున్నారు. మిగతా బిల్లులను మేము వద్దు అనము కదా. కాకపోతే విమర్శలు వస్తాయి. ఆరగంట చర్చ జరుగుతుంది. మిమ్ములను ఆటంకపరచడం లేదు కదా. మంచి క్లాజులు వుంటే బలపరిచేవారమే, యిందాక దానికి ఆమెండుమెంట్సు పెట్టలేదు. ఇవ్వటికి నా సూచన, న్యాయశాఖ మంత్రిగారు వారు వున్నన్ని రోజుల్లో అయినా పాత బిల్లులను తీసుకువచ్చి చేయుమని కోరుతున్నాను.

(శ్రీ ఇ. అయ్యపురెడ్డి:— దయచేసి లిస్టు ఆఫ్ బిల్స్ యివ్వండి, నెక్స్టు అసెంబ్లీ ఏజండాలో తయారు చేసుకుందాము, చాలా ఎపెన్సియల్ బిల్స్. మీరు మేము మాట్లాడి చేస్తే త్వరత్వరగా కావడానికి వీలుంటుంది.

Mr. Deputy Speaker:—The question is :

"This House Disapproves the Andhra Pradesh Town Planning (Extension and Amendment) Ordinance, 1981 (Andhra Pradesh Ordinance No 9/ of 1981)"

The motion was negatived. and the Statutory resolution was lost.

Mr. Deputy Speaker:—The question is :

"That the Andhra Pradesh Town Planning (Extension and Amendment) Bill, 1981 as passed by the Legislative Council be taken into consideration."

(8) The A. P. Town Planning (Extension and Amendment) Bill, 1981.

The motion was adopted and the Bill was considered.

Mr. Deputy Speaker:– The question is :

"That clauses 2 to 13, clause 1, enacting formula and long title do stand part of the Bill."

The motion was adopted and clauses 2 to 13, clause 1, enacting formula and long title were added to the Bill.

Sri S. Alwar Das:—Sir, I beg to move :

"That the Andhra Pradesh Town Planning (Extension and Amendment) Bill, 1981 as passed by the Legislative Council be passed."

Mr. Depnty Speaker:—Motion moved.

(శ్రీ) వి. సుబ్బయ్య:— అధ్యక్షా, ఒక విషయం. ప్లానింగు అవసరం. కాని కొన్ని పట్టణాలలో 40, 50 సంవత్సరాలుగా యిండ్లు వేసుకొని వుంటారు, ఆ ప్లానింగు వేరుతో యిప్పుడు కొన్ని యిండ్లు తొలగించవలసిన పరిస్థితి ఏర్పడు తున్నది. మార్కాపురం గురించి స్పెసిఫిక్‌గా చెబుతున్నాను. 40 ఏండ్ల క్రింద వేసుకున్న యిండ్ల చుట్టూ రస్తాలు వున్నవి. ఇప్పుడు మధ్యలో రస్తా కావాలని అంటే అయిదారు మిద్దెలు పోతాయి. అలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలి; ఒకవేళ అంత అవసరం అనుకున్నప్పుడు వారికి కాంపెన్సేషను ఇవ్వవలసిన పరిస్థితి వుంటుంది. అలా కాంపెన్సేషను యిచ్చి అలాంటి పరిస్థితులు కల్పించడం మంచిది. అట్లా గాకపోతే పట్టాలురావు, కొను ప్లానింగు అయితే తప్ప పట్టాలు రావు. ఇండ్లు పడగొట్టినప్పుడు నష్టపరిహారం యివ్వాలి, దానిని దృష్టిలో పెట్టుకొని వేదవారికి మధ్యతరగతి వారికి యిబ్బంది కలగకుండా చూడాలని కోరుతున్నాను.

(శ్రీ) ఎస్. అళ్వార్ దాస్:— కొను ప్లానింగు ద్వారా మాస్టరు ప్లాను పాధ్యమైనంతవరకు ప్రజలకు యిబ్బంది కలగకుండా చూస్తారు. వారు చెప్పినట్లు కాంపెన్సేషను కూడా ఇస్తామని మనవి చేస్తున్నాను.

Mr. Deputy Speaker:— The question is:

"That the Andhra Pradesh Town Planning (Extension and Amendment) Bill, 1981 as passed by the Legislative Council be passed."

The motion was adopted and the Bill was passed.

Mr. Deputy Speaker:— The House now stands adjourned to meet again at 8.30 a.m. on Friday, the 20th November, 1981, 8-05 p.

(The House adjourned till 8.30 a.m. on Friday, the 20th November, 1981).